అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

శనివారం 6-5-2023 | సమగ్ర తెలుగు దినపత్రిక | www.navatelangana.com

సంపుటి : 9 | సంచిక : 125 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 10 పేజీలు | వెల : 6.50




రాహుల్ గాంధీని దోషిగా తేల్చిన

జడ్జికి పదోన్నతి

మరో 67 మంది గుజరాత్ జ్యుడిషియల్ అధికారులకూ..

- దీనిపై సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్
- 8న విచారించనున్న సర్వోన్నత న్యాయస్థానం



న్యూఢిల్లీ : పరువు నష్టం కేసులో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని దోషిగా తేల్చిన సూరత్ చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ (సీజేఎం) హరీష్ హస్ముఖ్‌భాయ్ వర్మ సహా 68 మంది గుజరాత్ దిగువ జ్యుడీషియల్ అధికారులకు పదోన్నతి కల్పించడాన్ని సవాలు చేస్తూ పిటిషన్ దాఖలైంది. దీనిపై మే 8న సుప్రీంకోర్టు విచారణ చేపట్టనుంది. "మెరిట్-కమ్-సీనియారిటీ సూత్రాన్ని" విస్మరించినట్టు ఆ పిటిషన్‌లో పేర్కొనబడింది.

గుజరాత్‌లో 68 మంది జ్యుడీషియల్ అధికారులను జిల్లా జడ్జిల ఉన్నత స్థాయికి ఎంపిక చేయడాన్ని సవాల్ చేస్తూ సీనియర్ సివిల్ జడ్జి క్యాడర్ అధికారులు రవికుమార్ మహేతా, సచిన్ ప్రతాప్రాయ్ మెహతా దాఖలు చేసిన పిటిషన్‌ను విచారించడానికి న్యాయమూర్తులు ఎంఆర్ షా, అహ్సనుద్దీన్ అమానుల్లాతో కూడిన ధర్మాసనం మే1న నిర్ణయించింది.

సూరత్ సీజేఎం అయిన వర్మ, జిల్లా దిగువ న్యాయవ్యవస్థలోని 68 మంది అధికారులలో ఒకరు. వీరి పదోన్నతిని కూడా మహేతా, మెహతా సవాలు చేశారు. వీరు ప్రస్తుతం గుజరాత్ ప్రభుత్వం యొక్క న్యాయ విభాగంలో అండర్ సెక్రటరీగా, రాష్ట్ర న్యాయ సేవ అథారిటీలో అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నారు. ఈ ఇద్దరు జ్యుడీషియల్ అధికారుల పిటిషన్‌పై ఏప్రిల్ 13న రాష్ట్ర ప్రభుత్వానికి, గుజరాత్ హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్‌కు నోటీసులు జారీ చేసిన అత్యున్నత న్యాయస్థానం, కేసు పెండింగ్‌లో ఉన్న విషయం తెలిసినా అధికారులు 68 మందికి పదోన్నతి కల్పిస్తూ ఏప్రిల్ 18న జారీ చేసిన నిర్ణయాన్ని ఏప్రిల్ 28న తన ఉత్తర్వుల్లో తీవ్రంగా విమర్శించింది. ప్రమోషన్ ఆర్డర్‌లో, రాష్ట్ర ప్రభుత్వం కూడా సుప్రీం కోర్టులో పెండింగ్‌లో ఉన్న ప్రొసీడింగ్‌ల ఫలితాలకు లోబడి ఉంటుందని పేర్కొంది.

సీనియారిటీ-కమ్-మెరిట్ లేదా మెరిట్-కమ్-సీనియారిటీ, స్థానం ఆధారంగా ప్రశ్నార్థకమైన పోస్టుకు పదోన్నతులు ఇవ్వాలా అనే దానిపై ప్రత్యేకంగా సమాధానం దాఖలు చేయాలని హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్‌ను అత్యున్నత న్యాయస్థానం కోరింది. దీనికి ముందు, ఇద్దరు జ్యుడిషియల్ అధికారుల పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఏప్రిల్ 13న నోటీసులు జారీ చేసింది.

రిక్రూట్‌మెంట్ నిబంధనల ప్రకారం, మెరిట్-కమ్-సీనియారిటీ సూత్రం ఆధారంగా 65 శాతం రిజర్వేషన్లు ఉంచి, అనుకూలత పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన వారితో జిల్లా జడ్జి పోస్టులను భర్తీ చేయాలని పిటిషన్‌లో పేర్కొనబడింది. అయితే, ఈ పిటిషన్ విచారణకు రానుండటంతో రాజకీయంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది.



ఆదివాసీ పదమంటే

మోడీకి భయం

అందుకే వనవాసి పదప్రయోగం

- ప్రమాదంలో ఆదివాసీ సంస్కృతి, భృతి
- గ్రామసభల స్థానంలో అదానీ సభలు
- మన్‌కీ బాత్ కాదు.. ఆదివాసుల బాధలు తెలుసుకోండి : ఆదివాసీ అధికార్ రాష్ట్రీయ మంచ్ నాయకురాలు బృందాకరత్
- టీఏజీఎస్ బహిరంగ సభ విజయవంతం

ఆదివాసీ పదం అంటేనే మోడీకి భయమనీ, అందుకే వనవాసీ పద ప్రయోగం చేస్తున్నారని ఆదివాసీ అధికార్ రాష్ట్రీయ మంచ్ జాతీయ నాయకురాలు బృందాకరత్ అన్నారు. బ్రిటీష్ ప్రభుత్వం లాగానే మోడీ ప్రభుత్వం కూడా అటవీ సంపదను కాజేస్తుందన్నారు. ఆదివాసీ హక్కులపై దాడి జరుగుతోందని చెప్పారు. ఆనాడు బ్రిటీష్ వారిపై పోరాడిన ఆదివాసీలు నేడు బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం (టీఏజీఎస్) రాష్ట్ర మహాసభల సందర్భంగా "భూమిపై హక్కు, ఉపాధి, అభివృద్ధి, సంక్షేమం, ఆదివాసీ హక్కుల రక్షణకై పోరాడుదాం" అనే నినాదంతో భద్రాచలం జూనియర్ కళాశాల మైదానంలో శుక్రవారం జరిగిన బహిరంగ సభలో ఆమె ప్రసంగించారు.

నవతెలంగాణ - ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

దేశవ్యాప్తంగా 750 తెగలు ఉన్నా, ఆదివాసీ అనే పదం రాజ్యాంగంలో లేదన్నారు. కానీ ఆ పదం భారతదేశ చరిత్ర, సంస్కృతికి నిదర్శనమని బృందా కరత్ చెప్పారు. బీజేపీని నడిపిస్తున్న ఆర్ఎస్ఎస్ ఇప్పుడు అదే పదాన్ని వనవాసి పేరుతో ప్రస్తావిస్తున్నదని వివరణ ఇచ్చారు.

మోడీ ప్రభుత్వం అటవీ హక్కుల చట్టం స్థానంలో అటవీ సంరక్షణ చట్టాన్ని తీసుకొచ్చి, అటవీ సంపదను కొల్లగొడుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అటవీ సంరక్షణ చట్టంలో గ్రామసభకు ప్రాధాన్యం లేకుండా చేసి, ఆ స్థానంలో అదానీ సభలు నిర్వహిస్తూ, అటవీ సంపదను కార్పొరేట్లకు దోచిపెడుతున్నారని ఆక్షేపించారు. ప్రభుత్వ సంస్థలను ప్రయివేటీకరిస్తూ ఎస్సీ, ఎస్టీల ఉద్యోగ అవకాశాలను దెబ్బతీస్తున్నారనీ, రైల్వేలో రెండు లక్షల ఉద్యోగ ఖాళీలు ఉన్నా భర్తీ చేయట్లేదని తెలిపారు. ప్రధాని మోడీ 'మన్ కీ బాత్'తో ఒరిగిందేం లేదనీ, ఆ స్థానంలో ఆదివాసీల మనసులో మాటలను వినాలని బృందాకరత్ కోరారు. ఆర్థిక, సాంస్కృతిక రంగంలో ఆదివాసీ హక్కులను హరిస్తున్నాయన్నారు. ఛత్తీస్‌గఢ్‌లో ఖనిజ వ్యాపారుల దోపిడీకి వ్యతిరేకంగా ఆ రాష్ట్ర ఆదివాసీలు పోరాడుతున్న విషయాన్ని గుర్తుచేశారు.

క్రిస్టియన్ మతం పుచ్చుకున్న ఆదివాసీలను ఆదివాసీ జాబితా నుంచి తొలగించాలని బీజేపీ, ఆర్ఎస్ఎస్ ప్రయత్నిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివాసీ గుర్తింపును రూపుమాపేందుకు మనువాదాన్ని ముందు కు తెస్తున్నారని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఆదివాసీలకు ఇచ్చిన మాట నిలుపుకోవాలన్నారు. పోడు భూములపై దాడులు ఆపాలని, గిరిజన విద్యార్థులకు మెరుగైన అవకాశాలు కల్పించాలని కోరారు. టీఏజీఎస్ మహాసభ ద్వారా డిమాండ్ల సాధనకు పోరాటాలు చేయాలని బృందాకరత్ పిలుపునిచ్చారు.

భద్రాద్రి వీధుల్లో రేలా హెూరు..

మహా ప్రదర్శనతో కదంతొక్కిన ఆదివాసీలు

- ఆకట్టుకున్న సంప్రదాయ వేషధారణలు
- అగ్రభాగాన ఆదివాసీ ఉద్యమ నేతలు

వివరాలు 2లో..



పోడుపై పోరే..

మాజీ ఎంపీ తమ్మినేని

బీజేపీ వ్యతిరేక పోరాటంలో బీఆర్ఎస్‌ను సమర్థిస్తామే కానీ పోడు పట్టాల పంపిణీ విషయంలో వెనక్కి తగ్గేది లేదని మాజీ ఎంపీ తమ్మినేని వీరభద్రం స్పష్టం చేశారు. పోడుపై పోరు కొనసాగుతుందని చెప్పారు. 11 లక్షల ...2లో

బీజేపీ తరహా

హిందూత్వ రాజకీయాలకు వ్యతిరేకం

ఓటమి భయంతోనే కాంగ్రెస్ ఆఫీసుల వద్ద ధర్నాలు



- టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

కర్నాటకలో బీజేపీ ఓడిపోతుందనే భయంతోనే కాంగ్రెస్ కార్యాలయాల వద్ద ధర్నాలు నిర్వహిస్తున్నదనిటీపీసీసీ అధ్యక్షులు ఎనుముల రేవంత్‌రెడ్డి విమర్శించారు. హిందూత్వ ముసుగులో బీజేపీ చేస్తున్న రాజకీయాలకు తమ పార్టీ వ్యతిరేకమని చెప్పారు శుక్రవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో రేవంత్‌రెడ్డి విలేకర్లతో మాట్లాడారు. కర్నాటకలో ఎన్నికలు జరుగుతుంటే, బీజేపీకి వ్యతిరేకంగా ...2లో

వీధి బాలలను

తరలించండి

జీ 20 సమ్మిట్ నేపథ్యంలో రాష్ట్రాలకు ఎన్‌సీపీసీఆర్ లేఖ

- దేశంలో వారి వాస్తవ పరిస్థితి తెలియకూడదనే ఈ చర్య : సామాజిక కార్యకర్తలు



న్యూఢిల్లీ : జీ20 శిఖరాగ్ర సమావేశానికి ముందే వీధి బాలలను తరలించాలని రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ (ఎన్‌సీపీసీఆర్) సూచించింది. ఈ మేరకు ఎన్‌సీపీసీఆర్ చైర్మన్ ప్రియాంక్ కనూంగో అన్ని రాష్ట్రాల శిశు సంక్షేమ శాఖలకు లేఖ రాశారు. దేశంలో సెప్టెంబర్‌లో జీ20 శిఖరాగ్ర సమావేశం జరగనుంది. వీధి బాలలకు పునరావాసం కల్పించేందుకు రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు ప్రణాళికలను సమర్పించాలని 2021, 2022లో జారీ చేసిన సుప్రీంకోర్టు ఆదేశాలను ఆయన ఉదహరించారు. 'రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో గుర్తించిన హాట్‌స్పాట్‌ల జాబితాను అందించాలి. మే 1 నుంచి 31 వరకు వీధుల్లో ఉన్న పిల్లల కోసం ప్రతి జిల్లాలో రెస్క్యూ ఆపరేషన్‌ను చేపట్టడానికి క్యాలెండర్‌ను అందించాలి. వీధుల్లో పిల్లలను రక్షించడాన్ని పర్యవేక్షించడానికి కమిషన్ తన అధికారిని నియమిస్తుంది' అని పేర్కొన్నారు. కమిషన్ ఇప్పటికే రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలతో సమావేశాలు నిర్వహించి, సూచనలు చేసిందని తెలిపారు. అయితే పురోగతి గురించి ఎలాంటి సమాచారం అందలేదని లేఖలో పేర్కొన్నారు. వీధుల్లో ఎక్కువ సమయం గడిపే వారు, యాచక చిన్నారులు, నిరాశ్రయులైన వారు, అనాథ పిల్లలు, అలాగే పాఠశాలలకు వెళ్లకుండా వీధుల్లో సంచరించే బాలలను తరలించాలని సూచించారు.

యూనిసెఫ్‌తో కలిసి పని చేయొద్దు

మరో లేఖలో ప్రియాంక్ కనూంగో ఐక్యరాజ్యసమితి చిల్డ్రన్స్ ఎమర్జెన్సీ ఫండ్ (యూనిసెఫ్)తో కలిసి పనిచేయవద్దని రాష్ట్రాలను కోరారు. కేంద్ర మహిళా, శిశు సంక్షేమ మంత్రిత్వ శాఖ సమ్మతి, ఆమోదంతో దేశంలో పని చేయడానికి, కార్యకలాపాలను చేపట్టడానికి అంతర్జాతీయ ఏజెన్సీని ఆదేశించాలని ...5లో

పంచాయతీ సిబ్బందిని

పర్మినెంట్ చేయండి

జీవో 60 ప్రకారం వేతనాలు పెంచాలి

- మల్టీపర్పస్ పనివిధానాన్ని రద్దు చేయాలి : మంత్రి ఎర్రబెల్లికి తమ్మినేని లేఖ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని గ్రామ పంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జీవోనెంబర్ 60 ప్రకారం వేతనాలను పెంచాలని కోరారు. మల్టీపర్పస్ పనివిధానం రద్దు చేయాలని తెలిపారు. ఈ మేరకు పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు శుక్రవారం ఆయన లేఖ రాశారు. రాష్ట్రంలో సుమారు 50 వేల మంది గ్రామ పంచాయతీ కార్మికులున్నారని తెలిపారు. వారు పంప్ ఆపరేటర్లు, ఎలక్ట్రీషియన్లు, డ్రైవర్లు, స్వీపర్లు, కారోబార్లు, బిల్ కలెక్టర్లు, కంప్యూటర్ ఆపరేటర్ తదితర కేటగిరీల్లో విధులు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. వారిలో అత్యధికులు దళితులు, గిరిజనులు, బలహీనవర్గాలకు చెందిన పేదలేనని వివరించారు. వారి ...5లో

విద్యార్థుల బతుకులు ఆగం..!

ప్రయివేటు వర్సిటీల ఇష్టారాజ్యం

ప్రయివేటు విశ్వవిద్యాలయాల యాజమాన్యాలు చేసిన తప్పులకు విద్యార్థులు బలికావాల్సి వచ్చింది. వారి బతుకులు ఆగమయ్యాయి. అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఏమీ పట్టించుకోవడం లేదు. ఆ ప్రయివేటు విశ్వవిద్యాల యాలపై ఎలాంటి చర్యలు చేపట్టడం లేదంటూ విద్యార్థి సంఘాలు విమర్శిస్తున్నాయి. విద్యార్థులకు నష్టం కలిగించిన వాటిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాయి.

- అనుమతి రాకుండానే అడ్మిషన్లు
- అబద్ధపు ప్రకటనలతో ప్రవేశాలు కల్పించిన యాజమాన్యాలు
- నిబంధనలు ఉల్లంఘించిన శ్రీనిధి, గురునానక్
- రూ.లక్షల్లో ఫీజులు వసూలు
- చోద్యం చూస్తున్న రాష్ట్ర ప్రభుత్వం



వివరాలు 5లో..

మతం పేరిట విషం

బీజేపీపై కేటీఆర్ ఫైర్

- గోదావరి జలాలతో రైతుల కాళ్లు కడిగిన నాయకుడు కేసీఆర్
- నెత్తురుబారిన, నేర్రలుబారిన ఈ ప్రాంతం..గౌరవెల్లి కల్పవల్లితో విముక్తి 5లో..
- హుస్నాబాద్‌కు రూ.25 కోట్లు మంజూరు : ఐటీ పురపాలక శాఖ మంత్రి

భద్రాద్రి వీధుల్లో 'రేలా' హెూరు..

నవతెలంగాణ-ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

భద్రాద్రి పురవీధుల్లో రేలా హెూరు కొనసాగింది. డోలు.. విల్లంబులు.. కొమ్ముల తలపాగలు.. నెమలి ఈకల కుసుడీ టోపీలు.. సంస్కృతీ సంప్రదాయాలు ఉట్టి పడే వేషధారణలతో ఆదివాసీలు కదం తొక్కారు.. తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం (టీఏజీఎస్) రాష్ట్ర మూడో మహాసభలను పురస్కరించుకొని శుక్రవారం జరిగిన బహిరంగ సభ, ప్రదర్శన ఆకట్టుకుంది. భూమిపై హక్కు.. ఉపాధి.. అభివృద్ధి.. సంక్షేమం... ఆదివాసీ హక్కుల రక్షణకై పోరాడుదాం.. అంటూ నినాదాలు చేస్తూ సాగిన ర్యాలీ అగ్రభాగంలో ఆదివాసీ అధికార్ రాష్ట్రీయ మంచ్ జాతీయ నాయకులు బృందాకరత్ సహా ఆదివాసీ ఉద్యమ నేతలు ఉన్నారు. వివిధ ప్రాంతాల ఆదివాసీ సంస్కృతి ఉట్టి పడింది. అడవి అందాలు పురవీధుల్లో విరబూశాయా అన్న చందంగా ప్రదర్శన సాగింది. వివిధ కళాశాలల విద్యార్థులు ర్యాలీని స్వాగతిస్తూ మద్దతు తెలిపారు.ప్రదర్శన జూనియర్ కళాశాల మైదానం వద్దకు చేరుకోవడానికి ముందు కొమరం భీమ్ విగ్రహానికి బృంద, టీఏజీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారు రవికుమార్ పూలమాలలు వేసి సభాస్థలానికి చేరుకున్నారు. ఆదివాసీ నృత్యాలతో అతిథులను సాదరంగా అహ్వానించారు.

సామాజిక బహిష్కరణపై హైకోర్టు విస్మయం

నవతెలంగాణ-హైదరాబాద్

నిజామాబాద్ జిల్లా వేల్పూరు మండలం రామన్నపేటలో సామాజిక బహిష్కరణ చేయడంపై హైకోర్టు విస్మయాన్ని వ్యక్తం చేసింది. సామాజిక బహిష్కరణకు పాల్పడిన వాళ్లపై చర్యలు తీసుకుని నివేదిక అందజేయాలని పోలీసులను ఆదేశించింది. జేజీ.నర్సయ్య ఇతరులు దాఖలు చేసిన పిటిషన్‌ను జస్టిస్.ఎం.సుధీర్ విచారించారు. బహిష్కరణ చర్యలు రద్దుకు, అందుకు బాధ్యులైన వాళ్లపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, ఎస్పీలను ఆదేశించారు. అదే విధంగా జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి క్షేత్ర స్థాయిలో వాస్తవాలు తెలుసుకుని నివేదిక ఇవ్వాలన్నారు. పిటిషనర్ కోరినట్టుగా విచారణ కమిషన్ అవసరం లేదన్నారు. 300 ముదిరాజ్ కుటుంబాలను మార్చి 20న బహిష్కరించారని పిటిషనర్ తరుపు న్యాయవాది చెప్పారు. బహిష్కరణకు గురైన వాళ్లను వ్యాపార దుకాణాల నుంచి ఖాళీ చేయించారని తెలిపారు. సుమారు ఎనిమిదిన్నర దశాబ్దాల క్రితం ఐదు ఎకరాల్లో నిర్మించిన ఆలయ ఆవరణలో ఇసుక నిల్వలు, బెల్ట్ షాపుల వ్యవహారంలో సామాజిక బహిష్కరణ జరిగిందన్నారు.

ధరణి సమస్యల్ని 4 వారాల్లోగా పరిష్కరించాలి

- హైకోర్టు ఉత్తర్వులు

నవతెలంగాణ-హైదరాబాద్

రెవెన్యూ శాఖలో భూమి హక్కులు, రికార్డుల సమస్యల పరిష్కారం పేరుతో తెచ్చిన ధరణి పోర్టల్ వల్ల ఆ సమస్యలు మరిన్ని పెరిగాయని హైకోర్టు అభిప్రాయపడింది. హైకోర్టులో దాఖలయ్యే కేసులను బట్టి చూస్తే ధరణిలో సమస్యలు 20కిపైగా ఉన్నట్టు అనిపిస్తోందని వ్యాఖ్యానించింది. వీటిని నాలుగు వారాల్లోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించింది. ధరణిలో సమస్యలపై కలెక్టర్ ద్వారా గ్రామ, మండల రెవిన్యూ ఆఫీసర్ల అభిప్రాయాలు తెలుసుకుని చట్ట ప్రకారం పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఆదేశించింది. ఈ మేరకు చీఫ్ సెక్రటరీ, సీసీఎల్ఎలకు ఇటీవల జస్టిస్ కె.లక్ష్మణ్ ఉత్తర్వులు జారీచేసిన విషయం తెలిసిందే. రెవిన్యూ శాఖలో రిజిస్టర్ సేల్ డీడ్స్, సర్టిఫైడ్ కాపీలు ఇవ్వడం లేదంటూ దాఖలైన పలు రిట్లను ఇటీవల విచారణ చేసిన హైకోర్టు పైవిధంగా ఉత్తర్వులు జారీ చేసింది. గడువులోగా ఈ-పట్టాదారు పాస్‌బుక్స్‌లో సవరణలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు, సర్వేకు దరఖాస్తులను స్వీకరించకపోవడం, బ్యాంకులు, ఆర్థిక సంస్థలు కొన్న ఆస్తుల దస్తావేజులను ఇవ్వకపోవడం, ధరణి పోర్టల్‌లో ఉన్న జీపీఏలను రిజిస్ట్రేషన్ సమయంలో పట్టించుకోకపోవడం వంటి వాటిని పరిష్కరించాలని చెప్పింది. రెవిన్యూ అధికారులు జారీ చేసిన ఉత్తర్వులపై అప్పీళ్లకు, రివిజన్ నిమిత్తం నిబంధనలు లేవని చెప్పింది. ఒక నిర్దిష్టమైన ఆస్తిపై స్టే విధిస్తూ కోర్టు ఉత్తర్వులు వస్తే మొత్తం సర్వే నెంబరును నిషేధిత జాబితాలో చేర్చడాన్ని తప్పుపట్టింది. యజమాని మరణించాక వాళ్ల వారసులు పట్టా పొందడానికి అవకాశం లేకపోవడం సరికాదని వ్యాఖ్యానించింది. సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుని, వాటిని జూన్ 15న జరిగే విచారణలో చీఫ్‌సెక్రటరీ, ఇతరులు నివేదించాలని ఆదేశించింది.

మద్యం వ్యాపారం ప్రాథమిక హక్కుకానే కాదు : హైకోర్టు

కల్లు, మద్యం వ్యాపారం చేయడం ప్రాథమిక హక్కు కాబోదని హైకోర్టు స్పష్టం చేసింది. డైజోపామ్ కలిపి కల్తీ చేసినట్టు ఆఫీసర్లు గుర్తించాకే నిజామాబాద్ జిల్లాలో 12 కల్లు దుకాణాల లైసెన్స్‌లను రద్దు చేశారని, ఆ నిర్ణయాన్ని అధికారులు వాపస్ తీసుకుకోవడం సరికాదని తేల్చి చెప్పింది. ఆఫీసర్లు నిర్ధారణ చేశాకే లైసెన్స్ రద్దు చేసినందున వాటిని పునరుద్ధరణకు ఉత్తర్వులు ఇవ్వలేమని చెప్పింది.

నిజామాబాద్‌లోని కల్లు దుకాణాల్లో ఫులిసిన పదార్థాలతో కల్తీ కల్లును తయారు చేశారని 12 షాపుల లైసెన్స్‌లను ప్రభుత్వం 2022 మార్చి 14న రద్దు చేసింది. తర్వాత డిసెంబర్ 31న అధికారులు తిరిగి లైసెన్స్‌లను పునరుద్ధరణ చేశారు. ఇది చట్ట వ్యతిరేకమంటూ నిజామాబాద్‌కు చెందిన రాజాగౌడ్ ఇతరులు వేసిన పిటిషన్‌ను గతంలో సింగిల్ జడ్జి సమర్థించారు. ఈ తీర్పును 12 షాపుల ఓనర్లు వేసిన అప్పీళ్లను చీఫ్ జస్టిస్ ఉజ్జల్ భూయాన్, జస్టిస్ ఎన్. తుకా రాంజీ డివిజన్ బెంచ్ డిస్మిస్ చేస్తూ పైవిధంగా ఇటీవల తీర్పు చెప్పింది.

పాట్నా హైకోర్టుకు జస్టిస్ అభిషేక్‌రెడ్డి బదిలీ

హైకోర్టు జడ్జి జస్టిస్ అన్నిరెడ్డి అభిషేక్‌రెడ్డి పాట్నా హైకోర్టుకు బదిలీ అయ్యారు. సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సులను కేంద్ర ప్రభుత్వం గురు వారం ఆమోదించింది. దీంతో హైకోర్టు జడ్జీల సంఖ్య సీజేతో కలిపి 30కి తగ్గింది. సుమారు 5 నెలల క్రితం ముగ్గురు హైకోర్టు న్యాయ మూర్తుల బదిలీకి సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సు చేసింది. గత నెలలో జస్టిస్ నాగార్జున్ మద్రాస్ హైకోర్టుకు బదిలీ అయిన విషయం విదితమే.

మార్గదర్శి కేసులో ఏపీ ప్రభుత్వానికి నోటీసులు

మార్గదర్శి చిట్ ఫండ్స్ ప్రయివేటు లిమిటెడ్ రోజువారీ విధుల్లో జోక్యం చేసుకుంటున్నారని ఆ కంపెనీ వేసిన పిటిషన్‌పై వివరణ ఇవ్వాలని ఏపీ సర్కార్‌ను తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. తనిఖీల పేరిట మార్గదర్శి రోజువారీ పనులకు అవరోధం కలిగిస్తున్నారని మార్గదర్శి చిట్ ఫండ్స్ ప్రయివేటు లిమిటెడ్, ఆ సంస్థ వైస్‌ప్రెసిడెంట్ .రాజాజీ వేసిన పిటిషన్లను జస్టిస్ ముమ్మినేని సుధీర్‌కుమార్ గురువారం విచారించారు. పైవిధంగా ఉత్తర్వులు జారీ చేసి విచారణను ఈ నెల 11వ తేదీకి వాయిదా వేశారు.

నోటిఫికేషన్‌పై స్టే

తెలుగు సినీ వర్కర్ల కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ ఇచ్చిన టెండర్ నోటీఫికేషన్ అమలును నిలిపివేస్తూ హైకోర్టు మధ్యంతర స్టే ఆదేశాలిచ్చింది. కోర్టు ఆదేశాలను ఉల్లంఘించేలా నోటిపికేషన్ ఉందంటూ ఎం.రమేష్‌బాబు, ఇతరులు వేసిన పిటిషన్‌ను జస్టిస్ విజయ్‌సేన్‌రెడ్డి విచారించారు.

గత నెల 24న ఇచ్చిన ఉత్తర్వులకు విరుద్ధంగా నోటిఫికేషన్ ఉందని పిటిషనర్ వాదనల తర్వాత హైకోర్టు స్టే ఆదేశాలిచ్చింది. విచారణను వచ్చే నెల మూడో వారానికి వాయిదా వేసింది.

కాంట్రాక్ట్ లెక్చరర్ల క్రమబద్ధీకరణకు బ్రేక్

నవతెలంగాణ-హైదరాబాద్

కాంట్రాక్టు లెక్చరర్లు, మహిళా, శిశు సంక్షేమ శాఖలోని కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణకు బ్రేక్ పడింది. క్రమబద్ధీకరణ ప్రక్రియ చేపట్టొచ్చునని, అయితే వాళ్లకు నియామక ఉత్తర్వులు ఇవ్వరాదని హైకోర్టు శుక్రవారం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. కాంట్రాక్టు లెక్చరర్లను క్రమబద్ధీకరణ జీవో నంబర్.16ను, మహిళా, శిశు సంక్షేమ శాఖలో కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ జీవో.18లను కొట్టేయాలని కోరుతూ ములుగుకు చెందిన బానోతు సునీత, ఇతర నిరుద్యోగులు వేసిన పిటిషన్‌ను గురువారం జస్టిస్ బి.విజయ్‌సేన్‌రెడ్డి, జస్టిస్ ఎ.సంతోష్‌రెడ్డిల డివిజన్ బెంచ్ విచారించింది. నిరుద్యోగులకు అన్యాయం జరిగే విధంగా ప్రభుత్వం జీవోలు ఇచ్చిందని పిటిషనర్ల తరఫున సీనియర్ లాయర్ సరసాని సత్యంరెడ్డి వాదించారు. వాదనల తర్వాత హైకోర్టు క్రమబద్ధీకరణ ప్రక్రియ కొనసాగించుకోవచ్చని, అయితే ఆ ప్రక్రియ తమ తీర్పుకు లోబడి ఉండాలని రాష్ట్ర ప్రభుత్వానికి స్పష్టం చేసింది. నియామక ఉత్తర్వులు ఇప్పుడే ఇవ్వవద్దని ఆదేశించడంతోపాటు విచారణను వాయిదా వేసింది.

ఐకేపీ వీఓఏల సమస్యను పరిష్కరించాలి

సీఎంను కలిసి పరిష్కారానికి కృషి చేస్తాం :సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం



నవతెలంగాణ- కొత్తగూడెం

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఐకేపీ వీఓఏలు వారి న్యాయమైన సమస్య పరిష్కరించాలని చేస్తున్న సమ్మెకు సీపీఐ(ఎం) పూర్తి మద్దతు ఇస్తుందని, ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావును కలిసి విన్నవిస్తామని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. ఇప్పటికే లేఖ రాసినట్టు చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా వీఓఏల సమ్మె కొనసాగుతోంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని బస్టాండ్ సెంటర్‌లోని చిల్డ్రన్స్ పార్కు వద్ద వీఓఏల దీక్ష శిబిరాన్ని తమ్మినేనితోపాటు సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు, జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య సందర్శించి సంఘీభావం తెలిపారు.

ఈ సందర్భంగా తమ్మినేని మాట్లాడుతూ.. ఐకేపీ వీఓఏలు రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక సమ్మె నిర్వహిస్తున్నప్పటికీ ప్రభుత్వం వారి సమస్యలను పరిష్కరించకుండా, చర్చలకు ఆహ్వానించకుండా మొండిగా వ్యవహరిస్తోందన్నారు. ఇప్పటికే వీఓఏలు, గ్రామ పంచాయతీ కార్యదర్శుల సమస్యలపై ముఖ్యమంత్రికి లేఖ రాశామని చెప్పారు. ఈ సమస్యల పరిష్కారం కోరుతూ త్వరలో ముఖ్యమంత్రిని కలువనున్నట్టు తెలిపారు. మీ సమస్యలు పరిష్కారం అయ్యేవరకు సీపీఐ(ఎం) అండగా ఉంటుందని, పూర్తిగా పరిష్కారం అవుతాయన్న నమ్మకం ఉందని చెప్పారు. వీఓఏలకు గౌరవ వేతనం కాదు, కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనేక ప్రభుత్వ పథకాలైన గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థలో రాష్ట్ర వ్యాప్తంగా 18వేల మంది వీఓఏలు గ్రామ సంఘాలకు సహాయకులుగా పనిచేస్తున్నారని తెలిపారు.

మిర్యాలగూడలో వీఓఏలు చేస్తున్న నిరవధిక సమ్మె శుక్రవారం 19వ రోజుకు చేరుకుంది. నిరవధిక సమ్మెకు ఐద్వా నల్లగొండ జిల్లా అధ్యక్షులు పోలబోయిన వరలక్ష్మి, జిల్లా సహాయ కార్యదర్శి, వేములపల్లి వైస్ ఎంపీపీ పాదూరి గోవర్ధన మద్దతు తెలిపారు.

బీజేపీ తరహా హిందూత్వ రాజకీయాలకు వ్యతిరేకం

(మొదటిపేజీ తరువాయి)

కేసీఆర్ ఎందుకు ప్రచారం చేయడం లేదని ప్రశ్నించారు. సీఎం కేసీఆర్ చర్యలు అంతిమంగా బీజేపీకి లాభం చేకూర్చే విధంగా ఉన్నాయని విమర్శించారు. తమ ఆరోపణలు తప్పని భావిస్తే, కర్నాటకలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి బీజేపీ ఓడించాలని పిలుపునివ్వాలని సీఎం కేసీఆర్‌కు రేవంత్ సవాల్ విసిరారు. కర్నాటకలో ఓడిపోతామన్న భయంతోనే బీజేపీ కాంగ్రెస్ కార్యాలయాల వద్ద నిరసనలు చేపట్టిందన్నారు. ఈ రకమైన పోకడలు తెలంగాణ రాజకీయ సంస్కృతికి మంచివా? బీజేపీ అధ్యక్షులు బండి సంజయ్, కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డికి విజ్ఞప్తి చేస్తున్నా.. ఇలాంటి చర్యలతో మీ గౌరవం పెరగదని వ్యాఖ్యానించారు. మీరు వస్తే కాంగ్రెస్ పార్టీ కార్యాలయం దగ్గర హనుమాన్ చాలీసా చదువుకుందామని సూచించారు. కర్నాటకలో 40 శాతం కమీషన్ ప్రభుత్వం ఆరోపణల నుంచి తప్పించుకునేందుకు బీజేపీ నేతలు ఇటువంటి నాటకాలాడుతున్నారని విమర్శించారు. హైదరాబాద్‌లో బీజేపీకి 50 మంది కార్పొరేటర్లు, కేంద్రమంత్రి, ఎంపీ ఉండి కూడా ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎంఐఎం అభ్యర్థిని ఎందుకు ఏకగ్రీవంగా చేశారని ప్రశ్నించారు. బీజేపీ మౌనంగా ఉండటంలో అంతర్యమేంటని నిలదీశారు. మీ పార్టీ అభ్యర్థిని ఎందుకు బరిలో దించలేదని ప్రశ్నించారు. కిషన్‌రెడ్డి, లక్ష్మణ్, బండి సంజయ్, బీజేపీ నేతలు ఎంఐఎంతో కలిసిపోయారని ఆరోపించారు. సచివాలయంలో నల్లపోచమ్మ దేవాలయాన్ని కూల్చితే మాట్లాడని కిషన్‌రెడ్డి హనుమాన్ చాలీసా గురించి మాట్లాడటం సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తం చేశారు.

సీఎం ప్రయివేటు సెక్రటరీగా మహారాష్ట్ర వ్యక్తా?

జీవో 647 రహస్యమెందుకు?

సీఎం కేసీఆర్ ప్రయివేటు సెక్రటరీగా మహారాష్ట్రకు చెందిన వ్యక్తి శరత్ మర్కట్‌ను ఎలా నియమిస్తారని రేవంత్ ప్రశ్నించారు. తెలంగాణ నిరుద్యోగులను పట్టించుకునేది లేదు కానీ పరాయి వ్యక్తులకు ఇక్కడి ప్రజల సొమ్మును వినియోగిస్తారా? అని నిలదీశారు. సంబంధిత జీవో 647ను కూడా రహస్యంగా ఉంచారని విమర్శించారు. ఏడాదికి రూ. 18 లక్షల జీతం ఇస్తున్నారనీ, పరాయి వ్యక్తులకు తెలంగాణ ప్రజల సొమ్మును జీతాల రూపంలో చెల్లిసున్నారని చెప్పారు. జీవోలను పబ్లిక్ డొమైన్‌లో పెట్టాలని హైకోర్టు చెప్పినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని చెప్పారు.

ముఖ్యనేతలతో రేవంత్ సమావేశం
8న యువ సంఘర్షణ సభపై చర్చ
హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ విడుదల

ఏఐసీసీ అగ్రనేత ప్రియాంక గాంధీ హైదరాబాద్‌కు రానున్న నేపథ్యంలో భారీ బహిరంగసభకు కాంగ్రెస్ ప్లాన్ చేస్తున్నది. ఈమేరకు శుక్రవారం గాంధీభవన్‌లో రేవంత్, రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మాణిక్‌రావు ఠాక్రే ముఖ్యనేతలతో సమావేశమయ్యారు. ఈనెల 8న సరూర్‌నగర్ స్టేడియంలో జరగనున్న సభకు 'యువ సంఘర్షణ సభ'గా పేరు నిర్ణయించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే నిరుద్యోగులకు, విద్యార్థులకు ఏం చేయబోతున్నదో 'హైదరాబాద్ యూత్ డిక్లరేషన్' పేరుతో ఓ పత్రాన్ని ప్రియాంకగాంధీ విడుదల చేయనున్నారు. సభను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

పోడుపై పోరే..

(మొదటిపేజీ తరువాయి)

ఎకరాలకు పట్టాలిస్తామన్న సీఎం కేసీఆర్ మూడు నాలుగు లక్షలకే దాన్ని పరిమితం చేయడం సరికాదన్నారు. శాటిలైట్ సర్వే ఆధారంగా నిర్ధారణ సరి కాదన్నారు. భూమి ఎంత ఉంటే అంత పట్టా ఇవ్వాల్సిందేనని చట్టం చెబుతున్నదని చెప్పారు. మూడు లక్షల ఎకరాలకు కూడా ఎప్పుడు పట్టాలిస్తారో స్పష్టం చేయాలని కోరారు. పోడు పట్టాల విషయంలో ఏ ఒక్క ఆదివాసీకి అన్యాయం జరిగినా భద్రాచలం నుంచి అంబేద్కర్ సచివాలయం వరకు పోరు యాత్ర నిర్వహిస్తామన్నారు. మోడీని గద్దెదించాలని కోరారు. తెలంగాణ కమ్యూనిస్టుల పోరాటాల అడ్డా అనీ, కుంజా బుజ్జి, సున్నం రాజయ్య వంటి నేతల స్ఫూర్తితో పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. భద్రాచలం నుంచి పోలవరం ముంపు పేరుతో విడిపోయిన ఐదు గ్రామ పంచాయతీలను తిరిగి తెలంగాణలో విలీనం చేయాలని కేంద్రాన్ని కోరారు. బహిరంగ సభలో ఆదివాసీ కళాకారుల సకినం కోయ, వివిధ నృత్యా లు ఆకట్టుకున్నాయి. వివిధ అంశాల్లో జాతీ య, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ చాటిన ఆదివాసీ బిడ్డలు, పోరాట తెగువ చూపిన ఆదివాసీ వనితలను బృందా కరత్ సన్మానించారు. మాజీ ఎంపీ మిడి యం బాబూరావు అధ్యక్షతన జరిగిన ఈ సభలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్య క్షులు పోతినేని సుదర్శన్, టీజేఎస్ రాష్ట్ర కార్యదర్శి తొడసం భీమ్‌రావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారు రవికుమార్, ఆహ్వా న సంఘం అధ్యక్షులు పాయం రవి వర్మ, ఉపాధ్యక్షులు బండా రు రవికుమార్, మచ్చ వెంకటేశ్వర్లు, కారం పుల్లయ్య, పి.సోమయ్య, ఏజే రమేష్, అన్నవరపు కనకయ్య, సరియం కోటేశ్వర రావు, దుగ్గి కృష్ణ, సున్నం గంగ, వజ్జా సురేష్, దుబ్బకట్ల లక్ష్మయ్య పాల్గొన్నారు.

సెప్టెంబర్ 4 నుంచి పాలిటెక్నిక్ లెక్చరర్ పోస్టులకు రాతపరీక్షలు

- 11న ఫిజికల్ డైరెక్టర్ ఎగ్జామ్ :టీఎస్‌పీఎస్సీ వెల్లడి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని సాంకేతిక విద్యాశాఖ పరిధిలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీల్లో లెక్చరర్ పోస్టుల భర్తీకి సెప్టెంబర్ నాలుగో తేదీ నుంచి రాతపరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) కార్యదర్శి అనితా రామచంద్రన్ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. పాలిటెక్నిక్ కాలేజీల్లో 247 లెక్చరర్ పోస్టుల భర్తీకి గతేడాది డిసెంబర్ ఏడో తేదీన టీఎస్‌పీఎస్సీ నోటిఫికేషన్‌ను జారీ చేసిన విషయం తెలిసిందే. కంప్యూటర్ ఆధారిత రాతపరీక్ష (సీబీఆర్టీ) విధానంలో ఈనెల 13న ఈ పరీక్షను నిర్వహించాలని టీఎస్‌పీఎస్సీ తొలుత నిర్ణయించింది. ఆ పరీక్షను సెప్టెంబర్ 4,5,6,8 తేదీల్లో నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు. సాంకేతిక విద్యాశాఖ, ఇంటర్ విద్యాశాఖలో ఫిజికల్ డైరెక్టర్ పోస్టుల భర్తీకి ఈనెల 17న నిర్వహించాల్సిన రాతపరీక్షను సెప్టెంబర్ 11న జరుపుతామని తెలిపారు. ఇతర వివరాలకు www.tspsc.gov.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు.

కరెంటుబిల్లు, ఇంటిపన్నుతో ముడిపెట్టొద్దు

జీవో నెంబర్ 58 ద్వారా ఇండ్ల పట్టాలివ్వాలి

- ఉపాధి హామీని పకడ్బందీగా అమలు చేయాలి : బి.వెంకట్



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కరెంటుబిల్లు, ఇంటిపన్నుతో సంబంధం లేకుండా ఇండ్ల ప్లాట్లకు జీవో 58 ద్వారా ఇంటి పట్టాలివ్వాలని తెలంగాణ ప్రభుత్వాన్ని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ డిమాండ్ చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర సమావేశం ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి.నాగయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వెంకట్ మాట్లాడుతూ..రాష్ట్రంలో వందలాది కేంద్రాల్లో వేలాది మంది గుడిసెలు వేసుకుని నివాసం ఉంటున్నారనీ, దరఖాస్తు చేసుకున్నవారందరికీ ఇండ్ల పట్టాలివ్వాలని కోరారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద కేంద్ర ప్రభుత్వం రూ.10 లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలు కలిపి మొత్తంగా ఇంటి నిర్మాణానికి రూ.15 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇంటిజాగాలు, నిర్మాణ వ్యయం ఇచ్చే వరకూ ఉద్యమాలు చేస్తామని నొక్కిచెప్పారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్నదని విమర్శించారు. ఆ చట్టం పటిష్టంగా అమలు చేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా బలమైన ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఉపాధి హామీ చట్టానికి బడ్జెట్‌లో నిధులు పెంచాలనీ, కూలీలకు ఎక్కువ పనిదినాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కూలీలకు బీమా అమలు చేయాలని కోరారు. భూ, ఇండ్లస్థలాలు, కూలి పోరాటాలు ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట్రాములు, ఉపాధ్యక్షులు బి.ప్రసాద్, మహిళా కన్వీనర్ బి.పద్మ పాల్గొన్నారు.

వచ్చే నెలలో అమరవీరుల స్మారక చిహ్నం ప్రారంభం

మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి

నవతెలంగాణబ్యూరో -హైదరాబాద్

వచ్చే నెలలో తెలంగాణ అమరవీరుల స్మారక చిహ్నం సీఎం కేసీఆర్ ప్రారంభిస్తారని రోడ్లు భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి చెప్పారు. శుక్రవారం హుస్సేన్‌సాగర్ ఒడ్డున రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న తెలంగాణ అమరవీరుల స్మారక చిహ్నం నిర్మాణ పనులను మంత్రి పరిశీలించారు. నిర్మాణ ప్రాంగణమంతా కలియ తిరుగుతూ పనులు క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ప్రధాన ద్వారం, ల్యాండ్ స్కేప్ ఏరియా, పార్కింగ్ ఏరియా, తెలంగాణ తల్లి విగ్రహం, ఫౌంటైన్ ఏరియా, గ్రానైట్ ఫ్లోరింగ్, ఫోటో గ్యాలరీ, ఆడియో, విజువల్ రూం, లిఫ్టులు, ఎస్కులేటర్, కన్వెన్షన్ సెంటర్, రెస్టారెంట్, నిరంతరం వెలిగే జ్యోతి ఆకతి ఇలా అన్ని రకాల పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ అమరవీరుల త్యాగాలు ప్రతిబింబించేలా.. హైదరాబాద్ నగరం నడి బొడ్డున, హుస్సేన్ సాగర్ తీరాన ఈ నిర్మాణం చేపట్టారని గుర్తు చేశారు. అరుదైన స్టెయిన్‌స్టీల్‌తో అన్ని రకాల అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో, సకల హంగులతో స్మారకాన్ని నిర్మించామని తెలిపారు. ప్రపంచంలోనే అరుదైన స్టెయిన్ లెస్ స్టీల్‌తో నిర్మించిన అతిపెద్ద కట్టడం ఇదేనన్నారు. ఈ నిర్మాణం పూర్తి అయి అందుబాటులోకి వచ్చిన తర్వాత ప్రపంచమే అబ్బురపడి చూస్తుందని తెలిపారు. స్మారక ప్రాంగణానికి ఎవరు వచ్చినా అమరవీరుల త్యాగాలు గుర్తు చేసుకునే విధంగా ఈ నిర్మాణంలో ఏర్పాట్లు ఉండబోతున్నాయని చెప్పారు. ఇది పూర్తిగా యావత్ తెలంగాణ ప్రజల హృదయాలను హత్తుకునే కట్టడమని ప్రతి ఒక్కరూ మనసుపెట్టి పనిచేయాలని అధికారులను, వర్క్ ఏజెన్సీని కోరారు. ల్యాండ్ స్కేప్ ఏరియాలో పచ్చదనానికి ప్రాముఖ్యతనివ్వాలన్నారు. ఆహ్లాదకరమైన రంగురంగుల పూల మొక్కలు ఏర్పాటు చేయాలని సూచించారు. నిర్మాణ ఫినిషింగ్ పనుల్లో వేగం పెంచాలని ఆదేశించారు. నిర్ణీత గడువులోగా ప్రారంభానికి సిద్ధం చేయాలని ఆదేశించారు. అందుకు తగ్గట్టుగా మ్యాన్ పవర్ పెంచాలని సూచించారు. మంత్రి వెంట ఆర్ అండ్ బి అధికారులు, కేపీసీ నిర్మాణ సంస్థ ప్రతినిధులు,ఆర్కిటెక్ట్, తదితరులు పాల్గొన్నారు.



కోల్‌కతా: జర్మన్ తత్వవేత్త కార్ల్ మార్క్స్ జయంతి వేడుకల సందర్భంగా వామపక్ష పార్టీల నాయకుల నివాళి..

బుద్ధుని జ్ఞాన మార్గం నేటి సమాజానికి అవసరం

- ఆయన సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక
- సూత్రాలు అజరామరం :సీఎం కేసీఆర్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

సమస్త జీవరాసుల పట్ల ప్రేమ, కరుణ, అహింసతో శాంతి, సహనంతో ప్రకతితోమమేకమై జీవించాలనే మహాబోధి గౌతమ బుద్ధుని జ్ఞానమార్గం నేటి సమాజానికి ఎంతో అవసరమని, గౌతముని బోధనలను ఆచరించడం ద్వారా మానవ జీవితానికి పరిపూర్ణత సిద్ధిస్తుందని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు అన్నారు. గౌతమ బుద్ధుని జయంతి, బుద్ధ పూర్ణిమని పురస్కరించుకుని ప్రజలందరికీ సీఎం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బుద్ధుని బోధనలను, కార్యాచరణను సీఎం కేసీఆర్ స్మరించుకున్నారు.2500 ఏండ్ల క్రితమే శాంతియుత సహజీవన సూత్రాలను కార్యాచరణను విశ్వమానవాళికి అందించిన బుద్ధుడు సంచరించిన నేలమీద జీవిస్తుండడం ప్రతి భారతీయుడు గర్వపడాల్సిన విషయమని అన్నారు. వర్ణ, లింగ, జాతి తదితర విచక్షతలకు, ద్వేషాలకు వ్యతిరేకంగా, మహెూన్నతమైన దార్శనికతతో తాత్విక జ్ఞానంతో బుద్ధ భగవానుడు నాడు బోధించి ఆచరించిన సామాజిక, ఆర్థిక, సాంస్కతిక సూత్రాలు అజరామరమైనవని వివరించారు. మానవ సమాజం కొనసాగినన్నాళ్లూ బుద్ధుని బోధనలకు ప్రాసంగికత ఉంటుందని తెలిపారు. అదే సందర్భంలో..తెలంగాణ గడ్డమీద బౌద్ధం పరిఢవిల్లడం మనందరికీ గర్వకారణమని అన్నారు. తెలంగాణ సామాజిక జీవన సంస్కృతిలోని మూలాలు బౌద్ధంలో ఇమిడివున్నాయని చెప్పారు. తెలంగాణలో బౌద్ధం గొప్పగా విస్తరించిందనడానికి, కృష్ణా, గోదావరి పరీవాహక ప్రాంతాల్లో వేలఏండ్ల కింద వెలసిన బౌద్ధారామాలు నేటికీ సజీవ సాక్ష్యాలుగా నిలిచాయని గుర్తుచేశారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని నాగార్జున సాగర్ వద్ద అంతర్జాతీయ ప్రమాణాలతో అభివద్ధి చేసిన 'బుద్ధవనం' నేడు ప్రపంచ పర్యాటకులను ఆకర్షిస్తున్నదని అన్నారు. తెలంగాణ వ్యాప్తంగా వెలసిల్లిన నాటి బౌద్ధా రామాలను పునరుజ్జీవింపచేస్తూ తెలంగాణ కేంద్రంగా బుద్ధుని బోధనలను ప్రపంచానికి అందించాలనే రాష్ట్ర ప్రభుత్వం దఢ సంకల్పంతో అనుసరిస్తున్న కార్యాచరణ కొనసాగుతున్నదని కేసీఆర్ తెలిపారు. సమస్త రంగాల్లో తెలంగాణ ప్రజలు సుఖ సంతోషాలతో జీవించేలా పాలన కొనసాగిస్తున్నామని అన్నారు.

టీయూ వీసీ అక్రమాలపై ఏసీబీ విచారణ

విజిలెన్స్ డైరెక్టర్ జనరల్, నిజామాబాద్ సీపీ కూడా

- ముగ్గురు రిజిస్ట్రార్లపై క్రిమినల్ కేసులు
- కొత్త రిజిస్ట్రార్‌గా యాదగిరి నియామకం
- ఈసీ కీలక తీర్మానాలు
- సమావేశానికి వీసీ రవీందర్ గైర్హాజరు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో తెలంగాణ విశ్వ విద్యాలయం (టీయూ)లో పరిణామాలు రోజుకో మలుపు తిరుగుతున్నాయి. ఒకవైపు వీసీ, ఇంకోవైపు ఈసీ నిర్ణయాలు చర్చనీయాంశంగా మారుతున్నాయి. తాజాగా టీయూ ఉపకులపతి (వీసీ) డి రవీందర్ అవినీతి, అక్రమాలపై ఏసీబీ విచారణ చేపట్టాలని ఆ వర్సిటీ ఎగ్జిక్యూటివ్ కమిటీ (ఈసీ) ప్రకటించింది. శుక్రవారం హైదరాబాద్ ఈసీ సమావేశాన్ని నిర్వహించారు. అందులో ఈసీ చైర్మెన్, కళాశాల విద్యాశాఖ కమిషనర్ నవీన్ మిట్టల్, సభ్యులు ఆర్థిక శాఖ ప్రత్యేక ముఖ్యకార్యదర్శి కె రామకృష్ణారావు, సీనియర్ ప్రొఫెసర్ నసీం, తెలంగాణ యూనివర్సిటీ కాలేజీ ప్రిన్సిపాల్ సిహెచ్ ఆరతి, ఎల్లారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ కె ప్రవీణ్‌కుమార్, తెలంగాణ విశ్వవిద్యాలయం అసోసియేట్ ప్రొఫెసర్ కె రవీందర్‌రెడ్డి, నిజామాబాద్ మహిళా కాలేజీ వి వసుంధరదేవి, రిటైర్డ్ టీచర్ పి గంగాధర్‌గౌడ్, అడ్వకేట్ ఎస్ఎల్ శాస్త్రి, ఎస్-ఎస్ఆర్ విద్యాసంస్థల ప్రతినిధి ఎం మారయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు. టీయూ వీసీ డి రవీందర్, విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ, అడ్వకేట్ ఎం రాజేందర్ గైర్హాజరయ్యారు. అయితే ఈసీ పలు కీలక తీర్మానాలను ఆమోదించింది. తెలంగాణ యూనివర్సిటీ యాక్ట్ 1991, సెక్షన్ 4 ఆఫ్ 18(6) ప్రకారం పది మంది సభ్యులు హాజరైనందున ఈసీలో కోరం ఉందని తెలిపింది. రిజిస్ట్రార్‌ను నియమించే అధికారం ఈసీ ఉందని ప్రకటించింది. ఎం యాదగిరిని కొత్త రిజిస్ట్రార్‌గా మళ్లీ నియమించింది. టీయూ వీసీ రవీందర్ నియమించిన ముగ్గురు రిజిస్ట్రార్లపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని తెలిపింది. నిబంధనల ప్రకారం రిజిస్ట్రార్ కాలపరిమితి ముగిసినపుడు లేదా ఆ పోస్టు ఖాళీగా ఉంటే వీసీకి నియమించే అధికారం ఉందని పేర్కొంది. ఈసీ అనుమతి లేకుండానే కె శివశంకర్, బి విద్యావర్ధిని, ఎల్ నిర్మలాదేవిని వీసీ నియమించారని వివరించింది. వారు విశ్వ విద్యాలయానికి చెందిన నిధులను దుర్వినియోగం చేశారని, అనధికారికంగా చెక్కులిచ్చారని, అక్రమంగా నియామకాలు చేపట్టారని, ఇతర పరిపాలనా పరమైన ఆదేశాలిచ్చారని విమర్శించింది. లంచం తీసుకోవడం, అనధికారికంగా పదోన్నతులు చేపట్టడం, చట్టవిరుద్ధంగా నియామకాలు, వర్సిటీ నిధులను దుర్వినియోగం చేయడం, నిధుల వినియోగానికి సంబంధించి 2022-23, 2023-24 ఆర్థిక సంవత్సరాలకు చెందిన వాటికి ఫైనాన్స్ కమిటీ, ఈసీ అనుమతి లేదని, వాటిపై విజిలెన్స్ డైరెక్టర్ జనరల్, ఏసీబీ డైరెక్టర్ జనరల్‌తోపాటు నిజామాబాద్ పోలీసు కమిషనర్లు విచారణ చేపట్టాలని కోరింది. హైదరాబాద్‌లో ఈనెల 12న ఉదయం 11 గంటలకు తదుపరి ఈసీ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్టు ప్రకటించింది.

రేపే నీట్

- 20.87 లక్షల మంది దరఖాస్తు
- 513 నగరాల్లో పరీక్ష నిర్వహణ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

దేశవ్యాప్తంగా వైద్య కళాశాలల్లో ప్రవేశాల కోసం నిర్వహించే జాతీయ అర్హత ప్రవేశ పరీక్ష (నీట్) యూజీ పరీక్ష ఆదివారం జరగనుంది. దేశవ్యాప్తంగా నీట్‌కు 20,87,449 మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారు. భారత్‌లో 499 నగరాలు, ఇతర దేశాల్లో 14 నగరాలు కలిపి మొత్తం 513 నగరాల్లో ఈ పరీక్షను నిర్వహిస్తారు. ఆదివారం మధ్యాహ్నం రెండు నుంచి సాయంత్రం 5.20 గంటల వరకు జరుగుతుంది. ఈనెల 3 నుంచి దరఖాస్తు చేసిన అభ్యర్థుల అడ్మిట్ కార్డులను డౌన్‌లోడ్ చేసుకుంటున్న విషయం తెలిసిందే. తెలంగాణ నుంచి సుమారు 70 వేల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసినట్టు సమాచారం. రాష్ట్రంలో 24 కేంద్రాల్లో ఈ పరీక్ష జరగనుంది.

విద్యార్థి ప్రాణం తీసిన ఇన్‌స్టాగ్రామ్ రీల్స్

రైల్వే పట్టాలపై ఢీకొన్న రైలు

నవతెలంగాణ-సనత్‌నగర్

ఇన్‌స్టాగ్రామ్‌లో రీల్స్ పిచ్చి ఓ విద్యార్థి ప్రాణం తీసింది. రైల్వే ట్రాక్‌పై రీల్స్ చేస్తుండగా రైలు ఢీకొట్టడంతో మృతిచెందాడు. ఈ విషాద ఘటన హైదరాబాద్ సనత్‌నగర్‌లో శుక్రవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రహ్మత్‌నగర్ శ్రీరామ్ నగర్‌కు చెందిన మదర్సా విద్యార్థి మహమ్మద్ సర్ఫరాజ్(16) ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్టు చేసేందుకు రీల్స్ చేయడానికి ఇద్దరు స్నేహితులతో కలిసి సనత్‌నగర్ రైల్వే ట్రాక్ వద్దకు వెళ్లారు. అక్కడ వారు రీల్స్ చేస్తుండగా వేగంగా వచ్చిన రైలు సర్ఫరాజ్‌ను వెనుక నుంచి ఢీకొట్టింది. దాంతో అతను అక్కడికక్కడే ప్రాణం కోల్పోయాడు. రైలును గమనించి మిగతా ఇద్దరు పక్కకు తప్పుకున్నారు. రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని ఆస్పత్రికి తరలించారు. ఘటనా స్థలం వద్ద దొరికిన ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు.

సవరణ

తేది 05.05.2023 ఈ దిన పత్రికలో ప్రచురించబడిన ఫామ్-బి బహిరంగ ప్రకటనకు సవరణ

పైన తెలిపిన ప్రకటనలో కార్పొరేట్ డెటార్ పేరు మెసర్స్ మేస్త్రియా పెయింట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కి సంబంధించి ప్రకటనలో దిగువ తెలిపిన చెల్లుబాటు గడువు: 06.12.62023 కు బదులుగా **06.12.2023** గా దయచేసి చదువుకోగలరు. సదరు ప్రకటనలో ఏట్టి మార్పు లేదు.

Agro Tech Foods Limited

CIN: L15142TG1986PLC006957
Registered Office : 31, Sarojini Devi Road, Secunderabad - 500 003.
Tel : 91-40-66650240, Fax : 91-40-27800947, Web : www.atfoods.com

డూప్లికేట్ వాటాల సర్టిఫికెట్స్ జారీ

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా కంపెనీచే జారీ చేయబడిన ఈ దిగువ తెల్పిన వాటా సర్టిఫికెట్స్ పోయినవి / కనిపించుట లేదు అని తెలియజేయడమైనది మరియు రిజిస్టర్ హోల్డర్ డూప్లికేట్ వాటాల సర్టిఫికేట్ల జారీ కొరకు కంపెనీకి దరఖాస్తు చేసి యున్నారు.

ఫోలియో నెం.	వాటా సర్టిఫికెట్స్ నెం.లు	గుర్తింపు సంఖ్య	వాటాల సంఖ్య	వాటాల యొక్క రిజిస్టర్ హోల్డర్ పేరు
0029322	68198	8499339 - 8499438	100	వీనా హితేష్ దలాల్
0029322	68199	8499439 - 8499538	100	వీనా హితేష్ దలాల్
0029322	68200	8499539 - 8499638	100	వీనా హితేష్ దలాల్
0029322	68201	8499639 - 8499738	100	వీనా హితేష్ దలాల్
0029322	68202	8499739 - 8499838	100	వీనా హితేష్ దలాల్
0029322	68203	8499839 - 8499938	100	వీనా హితేష్ దలాల్
0029322	68204	8499939 - 8500038	100	వీనా హితేష్ దలాల్
0029322	68205	8500039 - 8500138	100	వీనా హితేష్ దలాల్
0029322	68206	8500139 - 8500188	50	వీనా హితేష్ దలాల్
		మొత్తం	850	

పైన తెల్పిన వాటా సర్టిఫికెట్స్‌తో ఎవరు ఏవిధంగానూ వ్యవహరించరాదు లేదా కొనుగోలు చేయరాదని ప్రజానీకమునకు హెచ్చరించడమైనది. సదరు వాటా సర్టిఫికెట్లకు సంబంధించి ఏ వ్యక్తి (లు) ఏదేని క్లెయిం(లు) కలిగి ఉన్న యెడల ఈ ప్రకటన ప్రచురించిన తేదీ నుండి 7 రోజులు లోపల పైన ఇవ్వబడిన చిరునామా వద్ద తన నమోదిత కార్యాలయం వద్ద కంపెనీతో అటువంటి క్లెయిం (లు)ను సమర్పించవలెను. ఆతరువాత ఎటువంటి క్లెయిం అనుమతించబడదు మరియు డూప్లికేట్ వాటా సర్టిఫికెట్ల జారీ కొరకు కంపెనీ చర్యలు తీసుకొనును.

తేం: 05 మే, 2023

అగ్రోటెక్ ఫుడ్స్ లిమిటెడ్
సం/-
జ్యోతి చావ్లా
కంపెనీ సెక్రటరీ

WANTED LECTURERS

The applications are invited from the eligible candidates for the post of lecturers to teach Degree level for the following subjects

Commerce, Mathematics, Statistics, Computers, English, Telugu, Sanskrit, Clinical Nutrition, Botany, Zoology, Chemistry, Management, Librarian & Physical Director

Candidates desirous can forward their resume to mail abhyasahyd@gmail.com
for enquiries contact: 9703510964, 9100012199, 9154872794

ABHYASA WOMEN'S COLLEGE HAYATH NAGAR

సీఎంను కలవండి

- మేమూ సహకరిస్తాం : సీఎండీ ప్రభాకర్‌రావు సూచన
- సమ్మె నోటీసుపై సీఐటీయూ నాయకులతో చర్చలు
- సమ్మె వాయిదా : టీఎస్‌యూఈఈయూ

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

'ప్రతి డిమాండూ న్యాయమైనదే. వాటిని పరిష్కరించాలంటే ప్రభుత్వ అనుమతి తప్పనిసరి. సీపీఐ(ఎం), సీఐటీయూ తరుపున సీఎంను కలవండి. యాజమాన్యం తరుపునా మేమూ సహకరిస్తాం' అని ట్రాన్స్‌కో, జెన్‌కో సీఎండీ దేవులపల్లి ప్రభాకర్‌రావు సూచించారు. టీఎస్‌యూఈఈయూ(సీఐటీయూ) ఇచ్చిన సమ్మె నోటీసులో ఇచ్చిన డిమాండ్లపై శుక్రవారం ప్రభాకర్‌రావుతో మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జె.వెంకటేష్, టీఎస్‌యూఈఈయూ రాష్ట్ర అధ్యక్షులు కె.ఈశ్వర్‌రావు చర్చించారు. ఆర్టిజన్ కన్వర్షన్, డిపార్ట్‌మెంట్ ఎగ్జిస్టింగ్ రూల్స్‌కు కొంత సమయం ఇచ్చి మళ్ళీ ఒకసారి రండి పరిశీలిస్తామని సీఎండీ తెలిపారు. పీస్ రేటు, 2011జేఎల్ఎం ఎరియర్స్, జేఎల్ఎం ప్రమోషన్ల వంటి అంశాలపై సంబంధిత కంపెనీ యాజమాన్యాన్ని కలవాలని సూచించారు. ప్రస్తుత కీలకమైన పరిస్థితుల్లో రైతులకు, ప్రజలకు ఇబ్బంది కలిగే అవకాశం ఉన్నదని, సమ్మెను విరమించుకోవాలని కోరారు. ఈ విషయాన్ని, కార్మికుల సమస్యలను సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యే విధంగా గట్టి ప్రయత్నం చేస్తామని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి తెలిపారు. రాష్ట్ర స్థాయిలో అన్ని జిల్లాల నాయకుల అభిప్రాయం మేరకు, ప్రస్తుతానికి సమ్మెను వాయిదా వేసుకుని, రాష్ట్ర స్థాయిలో కార్మిక వర్గానికి ధైర్యాన్ని నింపడంతోపాటు ఐక్యంగా ముందుకెళ్లాలని యూనియన్ రాష్ట్ర కమిటీ నిర్ణయించింది. దీంతో ఈనెల 5 నుంచి తలపెట్టిన సమ్మెను ప్రస్తుతానికి వాయిదా వేస్తున్నట్టు ప్రకటించింది. ఈ సందర్భంగా రంగారెడ్డి, వెంకటేష్‌లకు యూనియన్ రాష్ట్ర అధ్యక్షప్రధాన కార్యదర్శులు కె.ఈశ్వర్‌రావు, వి.గోవర్ధన్ ధన్యవాదాలు తెలిపారు.

తగ్గిన మద్యం ధరలు

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

తెలంగాణలో మద్యం ప్రియులకు ఊరట లభించింది. శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా కొన్ని మద్యం ధరలను తగ్గిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. 180 మిల్లీలీటర్ బాటిల్‌పై రూ.10, 375 మిల్లీలీటర్ బాటిల్‌పై రూ. 20, 750 మిల్లీలీటర్‌బాటిల్‌పై రూ.40ను ప్రభుత్వం తగ్గించింది. అయితే బీరు ధరల్లో ఎలాంటి మార్పులు, చేర్పులు చేయలేదు. ఈ తగ్గించిన ధరలు సోమవారం నుంచి కొత్తగా కొనుగోలు చేసిన మద్యం బాటిళ్లపై వర్తిస్తాయని తెలంగాణ బేవరేజస్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మెన్ గజ్జెల నగేష్ వెల్లడించారు.

హైదరాబాద్ రైల్వే స్టేషన్‌లో స్మగ్లింగ్ సిగరెట్లు పట్టివేత

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

పాన్ ఇండియా డ్రైవ్‌లో భాగంగా హైదరాబాద్ రైల్వే స్టేషన్‌లో సుమారు రూ. 67.50 లక్షలు విలువగల స్మగ్లింగ్ సిగరెట్లను రైల్వే పోలీసులు పట్టుకున్నారు. రైలు నంబర్ 12724 తెలంగాణ ఎక్స్‌ప్రెస్‌లో అనుమానాస్పద స్థితిలో గమనించిన పార్శిళ్లను ఆర్‌పీఎఫ్,జీఆర్‌పీ పోలీసు బందాల తనిఖీల్లో బయటపడ్డాయి. అందులో 4,50,000 విదేశీ బ్రాండ్ "పారిస్" సిగరెట్లు ఉన్న కార్టూన్ బాక్స్‌లను గుర్తించారు. ఈ ఘటనకు సంబంధించి తప్పుడు పేరుతో పార్సెల్ చేసిన వ్యక్తిపై ఆర్పీఎఫ్ రైల్వే చట్టం కింద కేసు నమోదు చేసింది. ఈమేరకు శుక్రవారం దక్షిణ మధ్య రైల్వే రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ ఐజీ రాజారాం వెల్లడించారు.

రికార్డు స్థాయిలో విద్యుదీకరణ పూర్తి : దక్షిణ మధ్య రైల్వే వెల్లడి

దక్షిణ మధ్య రైల్వే రికార్డు స్థాయిలో విద్యుదీకరణను పూర్తి చేసింది. 1,017 కి.మీటర్ల పొడవున విద్యుదీకరణ పూర్తికావడంతో రైల్వే శాఖ.. ఈమేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేసింది. ఎలక్ట్రికల్ భద్రతా అంశాలను, విద్యుత్ శక్తిని ఆదా చేసేందుకు విద్యుత్ భద్రత వారోత్సవాలను పాటిస్తున్నది. భద్రతా వారోత్సవాల సందర్భంగా, డివిజనల్ స్థాయి, వివిధ ఇతర విభాగాలలో విద్యుత్ భద్రతపై సెమినార్లు నిర్వహిస్తున్నది.

Canara Bank
A Government of India Undertaking — సిండికేట్ Syndicate

కాచిగూడ బ్రాంచ్ (డిపి-13017) జాన్వవి కాంప్లెక్స్, కుమార్ థియేటర్ ప్రక్కన కాచిగూడ, హైదరాబాద్-500027, తెలంగాణ రాష్ట్రం. Phone: 040-24657260,

బంగారం వేలం అమ్మకపు ప్రకటన

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా దిగువపేర్కొన్న వారు రుణ ఖాతాలలోని బకాయిలను చెల్లించుటలో విఫలం చెందినారు. రిజిస్టర్డు పోస్టు ద్వారా వారికి పంపబడిన నోటీసులు చేరకుండానే బ్యాంకుకు వెనుదిరిగినవి. కావున వారిని బకాయిలు మరియు ఇతర చార్జీలను చెల్లించి మరియు తాకట్టుపెట్టిన సెక్యూరిటీలను విడిపించుకోవాల్సిందిగా కోరుతున్నాం. విఫలం చెందితే బ్యాంకు యొక్క ఆవరణ వద్ద రుణగ్రహీత ఖర్చులతో బహిరంగ వేలంలో బ్యాంకుచే సదరు సెక్యూరిటీలు విక్రయించబడును.

బ్రాంచ్ పేరు: కెనరా బ్యాంక్, కాచిగూడ, జాన్వవి కాంప్లెక్స్, కుమార్ థియేటర్ ప్రక్కన, కాచిగూడ, హైదరాబాద్-500027

రుణం తేది	రుణ నెంబరు	రుణగ్రహీత పేరు & చిరునామా	సంప్రదించు నెం.
29-08-2020	30179510003185	రాపాక రాజేంద్రప్రసాద్, రైల్వే క్వార్టర్ నెం.560 6, ఆఫీసర్స్ కాలనీ, భోయిగూడ, సికింద్రాబాద్-500003.	040-24657260 7816096505

వేలం తేది: 12.05.2023 సమయం: మ.03.00గం.లు

తేది: 05.05.2023, ప్రదేశం: హైదరాబాద్ — అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

RELIANCE Asset Reconstruction

రిలయన్స్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్

11వ అంతస్తు, నార్త్‌సైడ్, ఆర్-టెక్ పార్క్ వెస్టర్న్ ఎక్స్‌ప్రెస్ హైవే, గొరెగావ్ (ఈస్ట్), ముంబయి-400063

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు) రూల్ 8(1) చూడండి)

ఏదైతే, క్రింది సంతకందారు రిలయన్స్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్ దీని సామర్థ్యంలో తేది.31 మార్చ్, 2022 నాటి అగ్రిమెంట్ ఆధారంగా ఆర్‌పిఆర్‌సి 071 యొక్క ట్రస్టీగా వ్యవహరిస్తున్న యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదవగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొంటూ, సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60రోజుల్లోగా నోటీసులో పేర్కొనబడిన మొత్తాలను తిరిగిచెల్లించమని దిగువ పేర్కొన్న రుణగ్రహీత మరియు హామీదారులను కోరుతూ డిమాండ్ నోటీసులు జారీచేసియున్నారు. రుణగ్రహీత మరియు హామీదారులు మొత్తంను తిరిగిచెల్లించుటలో విఫలం చెందియున్నందున, ఇందుమూలంగా రుణగ్రహీత మరియు హామీదారులు & సాధారణ ప్రజలకు ప్రకటనఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు సదరు చట్టంలోని రూల్ 8తో చదవగల సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొంటూ దిగువ వివరించిన ఆస్తిని 03 మే, 2023న స్వాధీనం చేసుకొన్నారు. ప్రధానంగా రుణగ్రహీత మరియు హామీదారులు మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, ఆస్తితో ఏ విధమైన లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్తితో ఏవేని లావాదేవీలు జరుపదలచిన వారు రిలయన్స్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్ వారికి మొత్తాలు మరియు దానిపై వడ్డీని చెల్లించుటకు లోబడి జరుపుకోవచ్చును. సెక్యూర్డ్ అసెట్స్ విమోచనానికి అందుబాటులోఉన్న సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13యొక్క ఉప-సెక్షన్ 8 నియమాల క్రింద రుణగ్రహీతల శ్రద్ధను కోరుతున్నారు.

రుణగ్రహీతలు/ హామీదారులు	తాకట్టుపెట్టిన ఆస్తుల వివరణ	1) స్వాధీనతా తేది 2) డిమాండ్ నోటీసు తేది 3) మొత్తం బకాయిలు రూ.లలో
ఎం చంద్ర శేఖర్ రెడ్డి, 4-1-78 సుల్తాన్ బజార్, నాంపల్లి, హైదరాబాద్-500001; మొలుగు నర్సింహా రెడ్డి, ఫ్లాట్ నెం.405 చైతన్యపురి శతనారాయణ పురం, సరూర్ నగర్, హైదరాబాద్- 500060; మొలుగు ప్రవీణ, 4-1-78, సుల్తాన్ బజార్, నాంపల్లి హైదరాబాద్-500001, బెనాపురం వెంకటరామ్ రెడ్డి ఎడ్యుకేషనల్ సొసైటీ, 4-1-80, స్ట్రీట్ నెం.4, ట్రూప్ బజార్, సుల్తాన్ బజార్, నాంపల్లి, హైదరాబాద్-5000001, ఇంకా ఇక్కడ కూడా: డోర్ నెం.16-14, రామ కాంప్లెక్స్, రామయంపేట్ మెదక్-502101; మదర్ థెరిసా ఎడ్యుకేషనల్ సొసైటీ- ప్లాట్ నెం.11,12,13,14, గౌతంనగర్, పటాన్‌చెరు, మెదక్-502319. రుణ ఖాతా నెం: 244139000001 మంజూరైన రుణ మొత్తం రూ.1,15,63,627/- (రూపాయల ఒకకోటి పదిహేను లక్షల అరవైమూడు వేల ఆరువందల ఇరవైఏడు మాత్రమే)	యెల్‌మ్రపల్లి గ్రామం, నల్లకల్‌పల్లి జిపి, మొయినాబాద్ మండలం రంగారెడ్డి జిల్లా, తెలంగాణ వద్దగల సర్వే నెం.85/ఏ1లోని ఎకె 1-00 గుంటల విస్తీర్ణపు కన్వర్టెడ్ ల్యాండ్ మొత్తం భాగం. సరిహద్దులు: ఉత్తరం: సర్వేనెం.86లోని స్థలం, దక్షిణం: సర్వే నెం.85/ఏ/ఏఏఆర్‌లోని వెండర్ మిగిలిన స్థలం, తూర్పు:సర్వే నెం.84లోని స్థలం, పడమర:రోడ్డు. తాకట్టుదారు పేరు: మథర్ థెరిసా ఎడ్యుకేషనల్ సొసైటీ (రిజిస్టర్డు) ప్రతినిధియైన దీని సెక్రటరీ శ్రీ.ఎం.నర్సింహా రెడ్డి	1.03-05-2023 2.18-01-2022 3) పూర్తిగా చెల్లింపుచేయు నాటికి 18.01.2022 నుండి వర్తించు వడ్డీతో 17.01.2022 నాటికి బకాయిలు మరియు చెల్లించాల్సినవి రూ.1,31,54,194/- (రూపాయలు ఒకకోటి ముప్పైఒక లక్షల యాభైనాలుగు వేల ఒకవంద తొంభై నాలుగు మాత్రమే)

తేది: 05-05-2023
ప్రదేశం : తెలంగాణ
సం/- అధీకృత అధికారి, రిలయన్స్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్

హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

కార్పొరేట్ కార్యాలయం: 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600 015.
బ్రాంచ్ కార్యాలయం: హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, టి19 టవర్స్, 2వ అంతస్తు, కర్బాల మైదాన్ రాణిగంజ్, సికింద్రాబాద్, హైదరాబాద్, తెలంగాణ-500 003.
CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanace.com

అనుబంధం-4-ఎ (రూల్ 8(6)లోని ప్రొవిజో చూడండి) ఇ-వేలంలో పాటు విక్రయానికి సంబంధించి బహిరంగ ప్రకటన (అనుబంధం-4ఎ) (రూల్ 8(6))

హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (హెచ్‌హెచ్‌ఎఫ్) వద్ద తనఖాపెట్టిన స్థిరాస్తి విక్రయం, దీని యొక్క కార్పొరేట్ కార్యాలయం చిరునామా: 167-169, రెండో అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600 015, బ్రాంచ్ కార్యాలయం: హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, టి19 టవర్స్, రెండో అంతస్తు, కర్బాల మైదాన్, రాణిగంజ్, సికింద్రాబాద్, హైదరాబాద్, తెలంగాణ-500003 వారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (ఇప్పటి నుండి దీన్ని "యాక్ట్"గా చదవాలి) కింద హెచ్‌హెచ్‌ఎఫ్ యొక్క అధీకృత అధికారి ("ఎ.ఒ.") దిగువ పేర్కొన్న ఆస్తులను యాక్ట్ యొక్క సెక్షన్ 13(2)ప్రకారం జారీ చేసిన నోటిఫికేషన్‌కు అనుగుణంగా తమ స్వాధీనంలోకి తీసుకున్నారు. దిగువ పేర్కొన్న అకౌంట్స్/ప్రాస్పెక్ట్ నెంబర్ల ప్రకారం అన్ని రకాల హక్కులను కల్పిస్తున్నట్లుగా "ఎక్కడ ఎలా ఉన్నదో అదే విధంగా & ఏదైతే ఉన్నదో అదే" ప్రాతిపదికన బకాయిలను రాబట్టుకునేందుకు వీలుగా విక్రయం నిర్వహించనున్నారు. దిగువ పేర్కొన్న సంతకందారు ద్వారా ఇ-వేలం ద్వారా www.bankeauctionwizard.com ప్లాట్‌ఫామ్ సహకారంతో విక్రయం నిర్వహించబడును.

క్ర సం	రుణగ్రహీత(లు)/ సహ-రుణగ్రహీత(లు)/ హామీదారుడు(లు)	డిమాండ్ నోటీసు తేదీ మరియు మొత్తం	స్థిరాస్తి/ సెక్యూర్డు ఆస్తి యొక్క వివరణ	లాంఛనప్రాయంగా స్వాధీనతా తేది	రిజర్వ్ ధర (రూ.ల్లో)	ఆస్తి యొక్క తనిఖీ తేదీ
1	లోన్ అకౌంట్ నెంబరు AP/HDB/MBNR/A000000006 AND /AP/HDB/LBNG/A000000273 1.మటం సంతోష్‌కుమార్ తండ్రి రమేష్ ఎం 2. మటం మహేశ్వరి భర్త, రమేష్ ఎం, ఇరువురి చిరునామా: ఇ.నెం.11-5-211/1, పాత ప్లాట్ నెం.23, వెంకటేశ్వర కాలనీ, రోడ్ నెం:3, సరూర్‌నగర్, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ. మరియు ఇ.నెం.3-1-6/7, ధర్మపురికాలనీ, లింగోజిగూడ, ఎల్‌బి నగర్, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ-500035.	24-09-2020 మరియు రూ.2633834 బిడ్ పెంపు మొత్తం 10000	కొర్రెముల గ్రామం, ఘట్కేసర్ మండలం, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, తెలంగాణ-501301 వద్దగల (లింక్ పత్రాల: 758/ ప్రకారం) సర్వే నెం.758/ఏ లోని 1192.12చ.గ.లు లేదా 996.66చ.మీ.ల విస్తీర్ణం పూర్తి స్థలానికిగాను 38.12చ.గ.లు లేదా 31.88చ.మీ.ల విస్తీర్ణపు విడదీయలేనిస్థల భాగంతోసహా (ఉమ్మడి ఏరియా & కార్ పార్కింగ్ ఏరియాతోకలిపి) ప్లింత్ ఏరియా యొక్క 880చ.అ.ల విస్తీర్ణపు వైభవ్ అపార్ట్‌మెంట్స్, ఫ్లాట్ నెం.505 మొత్తం మరియు సరిహద్దులు: స్థలానికి సరిహద్దులు: తూర్పు: పి దాస్ స్థలం, పడమర: 30 అ.వెడల్పురోడ్, ఉత్తరం: పి.సుదర్శన్ స్థలం, దక్షిణం: ఖాళీ స్థలం, ఫ్లాట్ నెం.505 సరిహద్దులు: తూర్పు: 7 వెడల్పు కారిడార్, పడమర: ఓపెన్‌టు స్కై, ఉత్తరం: టాటిలెట్, దక్షిణం: లిఫ్ట్ & ఓపెన్ టు స్కై	లాంఛనప్రాయ స్వాధీనతా తేదీ: 20.01.2021 భౌతిక స్వాధీనతా తేదీ: 15.03.2023 28.04.2023 నాటికి బాకీపడిన మొత్తం రూ. 3328485/-	Rs. 2422400 /- ధరావత్తు (ఈఎండి) రూ. 242240/-	20 మే, 2023 గం.11:00 నుంచి గం.14:00 వరకు ఇఎండి చివరి తేదీ 30 మే, 2023 సా.5.00గం.ల వరకు ఇ-వేలం తేదీ/ సమయం: 8 జూన్, 2023 11.00గం.లు- 13.00గంటలు
	విధానం: అన్ని రకాల చెల్లింపులు డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరిట తీసిన చెన్నై వద్ద చెల్లుబాటు అయ్యే విధంగా చెల్లించాలి లేదా ఆర్టీజిఎస్/నెఫ్ట్ ద్వారా దిగువ పేర్కొన్న అకౌంట్‌లో జమ చేయాలి. ఎ) అకౌంట్ పేరు-హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ బి) బ్యాంక్ పేరు: హెచ్‌డిఎఫ్‌సి, సి) ఖాతా నెం.: HHFLTDAPHDBMBNRA006 డి) IFSC Code: -HDFC0004989					
2	లోన్ అకౌంట్ నెంబరు AP/HDB/HYDB/A000000110 1.ఉదయ శ్రీ కల్లేపల్లి భర్త నాగరాజు కల్లేపల్లి 2. నాగరాజు కల్లేపల్లి తండ్రి కె. మూర్తి రాజు, ఇద్దరి చిరునామా: ఇ.నెం.45-267/ఎ, రాజానగర్, మల్కాజిగిరి, సికింద్రాబాద్, హైదరాబాద్, తెలంగాణ-500040 మరియు : బ్లాక్ నెం. 11, టైప్-2బి, రైల్ నిలయం కాలనీ, మల్కాజిగిరి, సికింద్రాబాద్, తెలంగాణ-500 071	05-10-2020 మరియు రూ. 4843226 బిడ్ పెంపు మొత్తం 10000	చందర్‌టవర్, కోహినూర్ వోలాలి, బ్లాక్ నెం.41 క్రింద, జిహెచ్‌ఎంసి మల్కాజిగిరి సర్కిల్, మరియు మండలం, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, తెలంగాణ వద్దగల సర్వే నెం.378లోని 890చ.గ.ల విస్తీర్ణపు నివాసిత ఓపెన్‌ల్యాండ్ (వెస్ట్రన్ పోర్షన్) మొత్తం భాగం మరియు సరిహద్దులు: తూర్పు: 25-0 రోడ్డు, పడమర: ప్రస్తుత గోడతో పొరుగువారి ఫ్లాట్, ఉత్తరం: 14-0 వెడల్పురోడ్, దక్షిణం: 33-0 రోడ్డు. ఫ్లాట్ కొరకు ఆస్తి షెడ్యూలు: చందర్‌టవర్, కోహినూర్ వోలాలి, బ్లాక్ నెం.41 క్రింద, జిహెచ్‌ఎంసి మల్కాజిగిరి సర్కిల్, మరియు మండలం, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, తెలంగాణ వద్దగల సర్వే నెం.378లోని 890చ.గ.లకుగాను 414.50 చ.గ.ల విస్తీర్ణపు విడదీయలేని స్థలభాగంతోసహా పార్కింగ్ స్లాట్‌లోలని సింగిల్ కార్‌పార్కింగ్ స్థలంతోసహా (ఉమ్మడి ఏరియాతోకలిపి) 1021చ.అ.ల నిర్మితమైన ఏరియా మధువ్వీప్ రెసిడెన్సీ గా తెలిసిన అపార్ట్‌మెంట్‌లోని 5వ అంతస్తులోని అసంపూర్తి ఫ్లాట్ నెం.501 మొత్తం మరియు సరిహద్దులు: తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర: కారిడార్, ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: లిఫ్ట్, ఓపెన్ టు స్కై& ఫ్లాట్ నెం.	లాంఛనప్రాయ స్వాధీనతా తేదీ: 17.01.2021 భౌతిక స్వాధీనతా తేదీ: 31.03.2023 28.04.2023 నాటికి బాకీపడిన మొత్తం రూ. 6148889/-	Rs. 3508880/- ధరావత్తు (ఈఎండి) రూ. 350888/-	20 మే, 2023 గం.11:00 నుంచి గం.14:00 వరకు ఇఎండి చివరి తేదీ 30 మే, 2023 సా.5.00గం.ల వరకు ఇ-వేలం తేదీ/ సమయం: 8 జూన్, 2023 11.00గం.లు- 13.00గంటలు
	విధానం: అన్ని రకాల చెల్లింపులు డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరిట తీసిన చెన్నై వద్ద చెల్లుబాటు అయ్యే విధంగా చెల్లించాలి లేదా ఆర్టీజిఎస్/నెఫ్ట్ ద్వారా దిగువ పేర్కొన్న అకౌంట్‌లో జమ చేయాలి. ఎ) అకౌంట్ పేరు-హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ బి) బ్యాంక్ పేరు: హెచ్‌డిఎఫ్‌సి, సి) ఖాతా నెం.: HHFLTDAPHDBHYDBA110 d) IFSC Code: HDFC0004989					

ఆన్‌లైన్ ఇ-వేలం అమ్మకం నియమ నిబంధనలు: 1) ఆస్తి "ఎక్కడ ఎలా ఉన్నది, అక్కడ అలాగే & రికోర్స్ లేకుండా ప్రాతిపదికన" విక్రయించబడును. అటువంటి విక్రయం ఏలాంటి వారెంటీలు మరియు నష్టపరిహారం లేకుండా ఉంటుంది. 2) ఆస్తి/ అసెట్స్ వివరాలు అనగా (ఇ-వేలం అమ్మకం నోటీసులో పేర్కొన్న విస్తీర్ణం & కొలతలు సెక్యూర్డు క్రెడిటార్ వారికి ఉన్నతం సమాచారంమేరకు పేర్కొన్నారు మరియు సెక్యూర్డు క్రెడిటార్ ఏదేని పొరపాటు, మిస్‌స్టేట్‌మెంట్ లేదా ఓమిషన్‌కు బాధ్యులు కాదు. వాస్తవ విస్తీర్ణం & కొలతలు వేరుగా ఉండవచ్చు. 3) సెక్యూర్డు క్రెడిటార్‌చే జారీచేసిన ఇ-వేలం అమ్మకపు ప్రకటన ఆహ్వానిస్తూ సాధారణ ప్రజానీకాన్ని వారి బిడ్లను దాఖలుచేయవచ్చు మరియు సెక్యూర్డు క్రెడిటర్ యొక్క పార్ట్‌పై అందుకు ఏదేని కామిట్‌మెంట్ లేదా ఏదేని ప్రాతినిధ్యం ఉండదు. ఆసక్తిగల బిడ్డరుదారులను కోరడమేమనగా సెక్యూర్డు క్రెడిటార్‌తో టైటిల్ డీడ్ కాపీలను పొందాల్సిందిగా కోరుతున్నాం మరియు బిడ్లను సమర్పించుటకు ముందుగా ఆస్తిని ప్రభావితంచేయు బకాయిలు/ క్లెయింలు మరియు ఆస్తి అసెట్‌ప్రస్తుత షరతులు & వారి స్వంత స్వతంత్ర విచారణలు& ద్యూ డిలిజెన్స్ నిర్వహించుకోవాలి. 4) వెబ్‌సైట్: www.bankeauctionwizard.com ద్వారా "ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ మోడ్" ద్వారా మాత్రమే వేలం/బిడ్డింగ్ నిర్వహించబడును లేదా వేలం ఏర్పాటుచేసిన సర్వీసుప్రొవైడర్ మెసర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, వీరు ఇ-వేలం ప్లాట్‌ఫామ్ ద్వారా వేలం పూర్తి ప్రక్రియకు ఏర్పాటు & సపోర్టిస్తారు. 5) బిడ్డర్లు వారి ఎంపిక ప్రదేశం నుండి బిడ్డింగ్ కొరకు ఇ-వేలంలో పాల్గొనవచ్చు. ఇంటర్నెట్ సదుపాయం బిడ్డరుదారునే ఏర్పాటుచేసుకోవాలి. ఇంటర్నెట్ కనెక్టివిటీ, నెట్‌వర్క్ సమస్యలు, స్వంత సిస్టం క్రాష్, పవర్ ఫెయిల్యూర్‌కు సెక్యూర్డు క్రెడిటర్/ సర్వీసు ప్రొవైడర్ బాధ్యులు కాదు. 6) వివరాలు, సహాయం, విధానం, ఇ-వేలంపై ఆన్‌లైన్ బిడ్డింగ్‌కు నిర్దిష్ట బిడ్డర్లు వీరిని సంప్రదించండి: సర్వీస్ ప్రొవైడర్ మెసర్స్ అంటారిస్ సిస్టమ్స్ లిమిటెడ్, 24, సుదాకాంప్లెక్స్, 3వ స్టేజి, 4వబ్లాక్, బసవేశ్వరనగర్, బెంగళూరు-560079 (సంప్రదించు వ్యక్తి: శ్రీ గుణశీలన్ 9731967722/ 8951944383, ల్యాండ్ నెం.080-40482100, ఇమెయిల్: gunaseelan.m@antaressystems.com/sushmitha.b@antaressystems.com, ఇ-వేలం అమ్మకంలో పాల్గొనుటకు ఆసక్తిగల బిడ్డరుదారులు వారి పేరును www.bankeauctionwizard.com పై ముందుగా రిజిస్టర్ చేసుకోవాలి, యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను పొందాలి. ఆసక్తిగల బిడ్డరుదారులు సర్వీసు ప్రొవైడర్ నుండి పొందిన వెంటనే పాస్‌వర్డును మాత్రము మార్చుకోవాలి. 7) ఇ-వేలంలో పాల్గొనుటకు, ఆసక్తిగల బిడ్డరుదారులు రిజర్వు ధర (పై పేర్కొన్న)లో 10% రీఫండబుల్ ధరావత్తు (ఇఎండి)ను 30 మే, 2023 న లేదా ముందుగా "హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరున డిడి/ ఎన్ఇఎఫ్‌టి/ ఆర్టీజిఎస్ ద్వారా చెల్లించాలి. 8) ఆసక్తిగల బిడ్డరుదారులు ధరావత్తుకు చెల్లించిన డిడితోపాటుగా బిడ్‌ఫారం (ఫార్మాట్ www.bankeauctionwizard.com పై లభించును) అన్ని విధాలాపూర్తి సీల్డు కవరులో అధీకృత అధికారి, హెచ్‌హెచ్‌ఎఫ్ రీజినల్ ఆఫీస్-టి 19 టవర్స్, 2వ అంతస్తు, ఇందిరానగర్, గన్‌వాలా కాంపౌండ్, ఎం.జి.రోడ్, రాణిగంజ్, సికింద్రాబాద్, హైదరాబాద్, తెలంగాణ-500003 వారికి 05 జూన్, 2023న సా.5.00గం.లలోపు సమర్పించాలి. సీల్డు కవరుపై పెద్ద అక్షరాలతో పైపేర్కొన్నట్లుగా ఆస్తి కొరకు రుణ ఖాతా నెం.లో ఇ-వేలం అమ్మకంలో పాల్గొనుటకు బిడ్" అని స్పష్టంగావ్రాసి పంపించాలి. 9) ఇఎండితో బిడ్లను సమర్పించుటకు చివరి తేది ముగిసిన తరువాత, అధీకృత అధికారి అతను స్వీకరించిన బిడ్లను పరిశీలిస్తారు మరియు క్వాలిఫైడ్ బిడ్డర్ల వివరాల నిర్ధారణ (రిజర్వు ధరకు మించిన కోట్‌చేసిన మరియు సెక్యూర్డు క్రెడిటర్‌కు నిర్దిష్ట ఇఎండిని చెల్లించిన వారిని) ఇ-వేలం అమ్మకపు ప్రకటనలో పేర్కొన్న తేది & సమయం వద్ద ఆన్‌లైన్ ఇంటర్-సెబిడ్డింగ్/ వేలం ప్రొసీడింగ్స్‌లోపాల్గొనుటకు మాత్రమే అర్హ బిడ్డరుదారులకు అనుమతి ఉంటుంది. 10) అర్హతగల బిడ్డరుదారుల సమక్షంలో సెంటర్ సె-బిడ్డింగ్‌ను అర్హతగల బిడ్డరుదారులచే అత్యధిక మొత్తం కోట్‌చేసిన నుండి ప్రారంభమగును. ఇంటర్ సె-బిడ్డింగ్ ప్రక్రియ సమయం ఇ-వేలం ముగింపు ప్రతి 10 నిమిషాల చొప్పున అపరిమిత పొడిగింపు ఉంటుంది, చివరి పొడిగింపు నుండి 10 నిమిషాలలోపు బిడ్ వేయబడితే 10 నిమిషాల చొప్పున ఆటోమేటిక్‌గా పొడిగించబడును. 11 ఒక్కసారివేసిన బిడ్ రద్దుకాదు & విత్‌డ్రా కాదు. బిడ్డర్లకు ఇచ్చిన యూజర్ ఐడిల నుండి అన్ని బిడ్లు, అతనిచే మాత్రమేవేసినట్లుగా భావించబడును. 12) ఇ-వేలం ప్రొసీడింగ్స్ ముగిసిన వెంటనే, అత్యధిక బిడ్డరు ఇమెయిల్‌చే అతను కోట్‌చేసిన తుది మొత్తాలను నిర్ధారించబడును రెండింటిని అధీకృత అధికారి, అప్పారావు ప్రీతం కిషోర్ (ఆర్ఎల్ఎం), రీజినల్ ఆఫీస్ నెం.హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, టి19 టవర్స్, 2వ అంతస్తు, కర్బాల మైదాన్, రాణిగంజ్, సికింద్రాబాద్, హైదరాబాద్, తెలంగాణ-500003 మరియు ఇ-వేలం సేల్ ప్రొసీడింగ్స్‌లో విజయవంతమైన బిడ్డరుదారుగా పొందుటకు సర్వీస్ ప్రొవైడర్. 13) విజయవంతమైన బిడ్డరు అతని పేరున ప్రకటించిన వెంటనే బిడ్ మొత్తంలో 25% (ధరావత్తుతోకలిపి) అమ్మకంరోజున డిపాజిట్‌చేయాలి మరియు మిగతా బిడ్ మొత్తంలో 75%ను హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరున డిడి/పే ఆర్డర్/ ఎన్ఇఎఫ్‌టి/ ఆర్టీజిఎస్/చెక్‌చే అమ్మకం తేది నుండి15 రోజుల్లోపు చెల్లించాలి. 14) విజయవంతమైన బిడ్డరు/వేలం కొనుగోలుదారు నిర్దిష్ట సమయంలోపు నిర్దిష్ట మొత్తాలను చెల్లించుటలో విఫలం చెందిన విషయంలోఅమ్మకం రద్దుచేయబడును మరియు ఇప్పటికే చెల్లించిన (ధరావత్తులోకలిపి) జప్తుచేయబడును మరియు ఆస్తి తిరిగి అమ్మకం కొరకు ఉంచబడును. 15) విజయవంతమైన బిడ్డరు అభ్యర్థన మేరకు, మిగతా బిడ్ మొత్తాలను డిపాజిట్ చేయుటకు అధీకృత అధికారి తన విచక్షణమేరకు వ్రాతపూర్వక తదుపరి అనుమతి ఇవ్వవచ్చును. 16) విజయవంతమైన బిడ్డరు టిడిఎస్ (సోర్స్‌ఆఫ్ సేల్ ప్రొసీడ్స్)కు 1% చెల్లించాలి మరియు టిడిఎస్ సర్టిఫికెట్ అధీకృత అధికారికి సమర్పించాలి. అమ్మక ధరలో పూర్తిమొత్తం (టిడిఎస్‌కు 1% డిడక్షన్ తరువాత), అధీకృతఅధికారిచే అనుమతించిన 15 పనిరోజుల్లోపు ధరావత్తు సర్దుబాటుచేస్తారు లేదా అధీకృత అధికారిచే సదరు పొడిగించిన సమయంలోపు చెల్లించాల్సి ఉంటుంది, విఫలం అయితే ధరావత్తు జప్తుచేయబడును. 17) సేల్ సర్టిఫికెట్ జారీకిముందుగా విజయవంతమైన బిడ్డరుచే మున్సిపల్/ పంచాయితీ పన్నులు, విద్యుత్తు బకాయిలు (ఏవేని ఉన్నచో) చెల్లించాల్సి ఉంటుంది. ఆస్తికి సంబంధించిన అన్ని చట్టబద్ధమైన బకాయిలను పరిగణిస్తూ బిడ్లు తీసుకోబడును. 18) పూర్తి అమ్మకపు ధర/ బిడ్ మొత్తం డిపాజిట్‌చేసిన తరువాత విజయవంతమైన బిడ్డరుదారు పేరున సేల్ సర్టిఫికేట్‌ను అధీకృత అధికారి జారీచేస్తారు మరియు అన్ని పన్నులు/ చార్జీల చెల్లింపుకు సంబంధించి అవసరమైన రుజువులను సమర్పించాలి. 19) కన్వెయన్స్‌కు వర్తించు చట్టపరమైన చార్జీలు, స్టాంప్‌డ్యూటీ, రిజిస్ట్రేషన్ చార్జీలు & ఇతర ఇన్సిడెంటల్ చార్జీలు వేలం కొనుగోలుదారు భరించాలి. 20) ఎటువంటి కారణాలను తెలుపకుండానే ఇ-వేలం సేల్ ప్రొసీడింగ్స్ వాయిదావేయు/రద్దుచేయు అధికారం అధీకృత అధికారికి ఉంటుంది. ఒకవేళ ఇ-వేలం సేల్ షెడ్యూలు వాయిదాపడితే అమ్మకం తేది నుండి 30రోజుల ముందుగా తదుపరి తేదిని ప్రకటిస్తారు, అది సర్వీసు ప్రొవైడర్ వెబ్‌సైట్‌పై ఉంచబడును. 21) అధీకృత అధికారి వారిదే తుది నిర్ణయం, దానికి కట్టుబడిఉండాలి & ప్రశ్నించరాదు. 23) బిడ్లను సమర్పించిన అందరు బిడ్డరుదారులు ఇ-వేలం సేల్ యొక్క నియమ నిబంధనలను చదివి అర్థంచేసుకొని ఉన్నట్లుగా భావించబడును అందుకు వారు కట్టుబడిఉండాలి. 24) తదుపరి వివరాలు & విచారణకు సంప్రదించండి: అధీకృత అధికారి, హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, అప్పాల ప్రీతం కిషోర్ (ఆర్ఎల్ఎం) మొబైల్ నెం.9985364749. 24) పై పేర్కొన్నతేది/ప్రదేశంపై వేలం అమ్మకం నిర్వహించుటకు గురించి సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)ను అనుసరించి సదరు రుణ ఖాతా యొక్క రుణగ్రహీత/తాకట్టుదారు/హామీదారులకు 30 (ముప్పై) రోజుల నోటీసుగా ఈ ప్రచురణను భావించాలి.

ప్రత్యేక సూచనలు/ హెచ్చరిక: చివరి నిమిషాల్లో/ సెకండ్లలో వేసిన బిడ్డింగ్ వారి స్వంత ఆసక్తితో బిడ్డరుదారులచే నిరోధించబడినదిగా పరిగణిస్తారు. హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ లేదా సర్వీసు ప్రొవైడర్ వారుకాని సదరు కేసుల్లో బిడ్డరులో భాగంగాపై ఏదేని ల్యాప్స్/ ఫెయిల్యూర్ (ఇంటర్నెట్ ఫెయిల్యూర్, పవర్ ఫెయిల్యూర్)కి బాధ్యత వహించరు. సదరు పరిస్థితులను అధిగమించుటకు అన్ని అవసరమైన ఏర్పాట్లు/ ప్రత్యామ్నాయ ఏర్పాట్లు అనగా బ్యాక్అప్ పవర్ సప్లయ్ మరియు సదరు పరిస్థితులను అధిగమిస్తూ విజయవంతంగా వేలంలో పాల్గొనవచ్చును.

ప్రదేశం: హైదరాబాద్, తేది: 06-05-2023 — సం/- అధీకృత అధికారి, శ్రీ.అప్పాల ప్రీతం కిషోర్ (ఆర్ఎల్ఎం), హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్.

Coromandel — **murugappa**

COROMANDEL INTERNATIONAL LIMITED

Regd. Office: "Coromandel House", 1-2-10, Sardar Patel Road, Secunderabad - 500003 CIN: L24120TG1961PLC000892
E-mail: investorsgrievance@coromandel.murugappa.com web: www.coromandel.biz Tel: 040-66997000 Fax: 040-27844117

ప్రకటన

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా దిగువ వివరించినట్లుగా దిగువ తెలిపిన షేర్‌హోల్డర్లు వారి షేర్ సర్టిఫికేట్లు పోయినట్లుగా రిపోర్టు చేశారు మరియు డూప్లికేట్ షేర్ సర్టిఫికేట్ల జారీ కొరకు దరఖాస్తు చేసుకున్నారు.

క్ర. సం.	ఫోలియో నెం.	షేర్‌హోల్డర్ల పేరు	సర్టిఫికేట్ నెం.లు	వరుస సంఖ్యలు నుండి	వరుస సంఖ్యలు వరకు	వాటాల సంఖ్య
1	CFL124302	విజయ్ ఎస్ జంబా	3144	2732217	2732516	300
2	K 000551	శోభ సుధీర్ కిలాచంద్	8287	4804383	4806782	2400

పై పేర్కొన్న షేర్ సర్టిఫికేట్లతో ఏదేని రూపంలో లావాదేవీలు జరపరాదని లేదా కొనుగోలు చేయరాదని ఇందుమూలంగా ప్రజానీకాన్ని హెచ్చరించడమైనది. సదరు వాటాలపై క్లెయింలను కలిగియున్న ఎవరైనా వ్యక్తి(లు), ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 15 రోజుల్లోపు పై పేర్కొన్న చిరునామా వద్ద కంపెనీకి సదరు క్లెయింలను దాఖలు చేయాలి, విఫలం చెందితే పై పేర్కొన్న సదరు హక్కుదారుల పేరున డూప్లికేట్ షేర్ సర్టిఫికేట్ల జారీకి కంపెనీ ముందుకు సాగుతుంది మరియు క్లెయిం చేయని డివిడెండ్, ఏదైనా ఉంటే, తదుపరి నోటీసు లేకుండా వారికి చెల్లించబడును.

పై సదరు ఈక్విటీ వాటాల కొరకు డూప్లికేట్ షేర్ సర్టిఫికేట్స్ జారీచేయు సమయంలో ఉత్పన్నమయ్యే ఏవేని క్లెయింలు లేదా ఏదైనా నష్టానికి ఎవరికైనాను కంపెనీ బాధ్యత వహించదు.

For Coromandel International Limited
సం/-
రాజేష్ ముఖిజా
సీనియర్ విపి-లీగల్ & కంపెనీ సెక్రటరీ

ప్రదేశం: సికింద్రాబాద్
తేది: మే 05, 2023

sillymonks RIDE ON DIGITAL

Silly Monks Entertainment Limited
CIN: L92120TG2013PLC090132
Regd Office: Survey No. 91, 3rd Floor, Technical Block, SundarayyaVignanaKendram (SVK), Gachibowli, Hyderabad,Telangana, India- 500032 Tele No.: 8008121236, Email: investor@sillymonks.com, www.sillymonks.com

31.03.2023తో ముగిసిన త్రైమాసికం మరియు సంవత్సరానికి ఆడిట్‌చేసిన స్టాండ్‌అలోన్ & కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల సారాంశం (రూ.లక్షల్లో)

	వివరాలు	స్టాండ్‌అలోన్ ముగిసిన త్రైమాసికం 31.03.2023 (Audited)	31.12.2022 (Unaudited)	31.03.2022 (Audited)	ముగిసిన సంవత్సరం 31.03.2023 (Audited)	31.03.2022 (Audited)	కంసోలిడేటెడ్ ముగిసిన సంవత్సరం 31.03.2023 (Audited)	31.03.2022 (Audited)
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	157.25	165.25	385.00	764.67	1451.45	1935.54	2668.44
2	కాలవ్యవధిలో నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంలకు ముందు)	-316.17	-40.37	-32.91	-437.98	-88.45	-552.15	-238.55
3	పన్నుకు ముందు కాలవ్యవధిలో నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/ లేదాఅసాధారణ ఐటంల తరువాత)	-316.17	-40.37	-32.91	-437.98	-88.45	-552.15	-238.55
4	పన్ను తరువాత కాలవ్యవధిలో నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	-263.73	-15.68	-24.73	-344.97	-66.02	-459.14	-216.11
5	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం	-262.22	-15.68	-19.95	-343.46	-61.60	-455.07	-206.69
6	ఈక్విటీ వాటా మూలధనం	1021.13	1021.13	1021.13	1021.13	1021.13	1021.13	1021.13
7	వాటా ఒక్కింటికి రాబడులు (ముఖ విలువ రూ.10/-చొప్పున)							
1.	బేసిక్:	-2.58	-0.15	-0.24	-3.38	-0.65	-4.50	-2.12
2.	డైల్యూటెడ్:	-2.58	-0.15	-0.24	-3.38	-0.65	-4.50	-2.12

గమనికలు :

1) 31 మార్చ్, 2023తో ముగిసిన త్రైమాసికం మరియు సంవత్సరానికి పై పేర్కొన్న ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు సవరించిన సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద నియమాలను అనుసరించి 04 మే, 2023న నిర్వహించిన వారి సంబంధిత సమావేశంలో కంపెనీ యొక్క బోర్డు ఆఫ్ డైరెక్టర్లచే ఆమోదించబడినవి.

2) సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద ఎన్ఎస్ఇతో దాఖలుచేసిన ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మాట్‌కు పై పేర్కొన్నది సారాంశం. ఆర్థిక ఫలితాల యొక్క పూర్తి వివరాలు www.nseindia.com పై మరియు www.sillymonks.com పై అందుబాటులో ఉంటాయి.

M/s. Silly Monks Entertainment Limited
సం/-
బేకంపల్లి సంజయ్ రెడ్డి
మేనేజింగ్ డైరెక్టర్
DIN: 00297272

ప్రదేశం: హైదరాబాద్
తేది: 05-05-2023

బహిరంగ ప్రకటన

(ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీ కోడ్, 2016లోని సెక్షన్ 102 యొక్క ఉప-సెక్షన్ (1)క్రింద)

శ్రీ కట్టికోల శ్రీనివాస రావు యొక్క రుణదాతలు శ్రద్ధ వహించుట కొరకు

సంబంధిత వివరాలు

1	వ్యక్తిగత/ పర్సనల్ గ్యారెంటర్ పేరు	శ్రీ కట్టికోల శ్రీనివాస రావు
2	తండ్రి పేరు	తెలియదు
3	వ్యక్తిగత/ పర్సనల్ గ్యారెంటర్ చిరునామా	ఇ.నెం.6-3-1085/1 & 1089/3, బ్లాక్ 2, ఫ్లాట్ 302, అర్బన్ హైట్స్, రాజ్‌భవన్ రోడ్, సోమాజిగూడ, హైదరాబాద్-500082
4	ఐబిసిలోని సెక్షన్ 95 క్రింద చేసిన ఇన్సాల్వెన్సీ రిజొల్యూషన్ దరఖాస్తు తేది (ఇంటెరిమ్ మోరటోరియం ప్రారంభమయ్యే తేది)	05.12.2022
5	డెటార్‌పై ఇన్సాల్వెన్సీ రిజొల్యూషన్ ప్రారంభించు ఉత్తర్వుల వివరాలు	CP(IB) No. 382/95/HDB/2022 dated 02.05.2023 (కాపీ 05.05.2023 నుండి అందుబాటులో కలదు)
6	రిజొల్యూషన్ ప్రొఫెషనల్‌గా వ్యవహరిస్తున్న ఇన్‌సాల్వెన్సీ ప్రొఫెషనల్ పేరు మరియు రిజిస్ట్రేషన్ నెంబరు	శ్రీ.మురళీ మోహన్ చెవుటూరి
7	బోర్డుతో నమోదుచేసుకొన్నట్లు రిజొల్యూషన్ ప్రొఫెషనల్ వారి చిరునామా మరియు ఇ-మెయిల్	డోర్ నెం.1-2-59719, ఫ్లాట్ నెం.201, డ్రీమ్ హోమ్ నెస్ట్ అపార్ట్‌మెంట్స్, ప్లాట్ నెం.9, బరాఫ్ బాగ్ కాలనీ, లోయర్ ట్యాంక్‌బండ్, హైదరాబాద్, తెలంగాణ.పిన్-500029 E: mohan.chevuturi@gmail.com
8	రిజొల్యూషన్ ప్రొఫెషనల్ వారితో సంప్రదింపుల కొరకు ఉపయోగించవలసిన చిరునామా మరియు ఇ-మెయిల	పై పేర్కొన్నది
9	క్లెయింలు దాఖలు చేయుటకు చివరి తేది	27.05.2023
10	(ఎ) సంబంధిత ఫారాలు ఇక్కడ లభించును (బి) అధీకృత ప్రతినిధుల వివరములు ఇక్కడ లభించును.	ఎ) వెబ్ లింక్: https://www.ibbi.gov.in/home/downloads బి) వర్తించదు

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా **02-05-2023**న **శ్రీ కట్టికోల శ్రీనివాసరావు** యొక్క వ్యక్తిగత ఇన్‌సాల్వెన్సీ రిజొల్యూషన్ ప్రాసెస్ ప్రారంభమైనదిగా నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, హైదరాబాద్ బెంచ్-1 ఆదేశించింది.

శ్రీ కట్టికోల శ్రీనివాస రావు యొక్క క్రెడిటర్లను రుజువులతో వారి క్లెయింలను **27-05-2023**న లేదా ముందుగా ఎంట్రీ నెం.8లో పేర్కొన్న చిరునామాలో రిజొల్యూషన్ ప్రొఫెషనల్‌కు దాఖలుచేయవలెనని తెలియజేయడమైనది. క్రెడిటర్లు రుజువులతోవారి క్లెయింలను నేరుగా, పోస్టుద్వారా లేదా ఎలక్ట్రానిక్ విధానం ద్వారా దాఖలుచేయాలి.

తేది: 06-05-2023
ప్రదేశం: హైదరాబాద్

సం/- మురళీ మోహన్ చెవుటూరి
రిజొల్యూషన్ ప్రొఫెషనల్
IBBI/IPA-003/IP-N00307/2020-21/13464

बैंक ऑफ इंडिया Bank of India BOI

మియాపూర్ బ్రాంచ్, షాప్ నెం.5, 8& 9, గ్రౌండ్ ఫ్లోర్, హిమదుర్గ ప్లాజా, మియాపూర్, హైదరాబాద్-500049.
E-Mail: miyapur.telanagana@bankofindia.co.in

హైపోతికేట్‌చేసిన వాహనం కొరకు అమ్మకపు ప్రకటన

మేము నిర్వహించిన వాహనం యొక్క బహిరంగ వేలం వివరాలు దిగువ విధంగా కలవు:

రుణగ్రహీత పేరు: శ్రీ.రాజేష్ పండా	యజమాని పేరు: శ్రీ.రాజేష్ పండా
పూర్తి బకాయిలు: రూ.5,85,150/- + వడ్డీ మరియు ఇతర చార్జీలు	
మోడల్ & వెహికల్ తయారీ: Mahindra XYLO D4 SUV Silver Diesel	
తయారీ & సంవత్సరం & నెల : మే 2017	Chassis No. MA1YA2JJKH2C36698
Engine No.: JJH4C83165	Registration No.: TS07UF0720
నడిపిన కిలోమీటర్లు: 1,10,977 KM / రిజర్వు ధర: : Rs.1,50,000/-,	ధరావత్తు: Rs.37,500/-
అమ్మకం ప్రదేశం: బ్యాంక్ ఆఫ్ ఇండియా, మియాపూర్ బ్రాంచ్. అమ్మకం విధానం: ఇ-వేలం/ బహిరంగ వేలం ద్వారా	
అమ్మకం తేది: 22.05.2023, అమ్మకం సమయం: ఉ.11 గం. నుండి మ.2.00గం.లు	
తనిఖీచేయు తేది& సమయం: 11.05.2023న మ.3.00గం.లకు	టెండర్ల స్వీకరణకు చివరి తేది: 18.05.2023

వేలం యొక్క నియమ నిబంధనలు: 1) బ్యాంక్ ఆఫ్ ఇండియా, మియాపూర్ బ్రాంచ్ వద్ద తేది.22.05.2023న ఉ.11 గం.ల నుండి మ.2.00గం.ల వరకు క్రింది సంతకందారునిచే అందుబాటులోఉండే/ హాజరవుతున్న బిడ్డరుదారుల సమక్షంలో టెండర్లు తెరువబడును. 2) హైదరాబాద్ వద్ద చెల్లుబడినట్లుగా బ్యాంక్ ఆఫ్ ఇండియా, మియాపూర్ బ్రాంచ్ వారిపేరున ధరావత్తు యొక్క పే ఆర్డర్ లేదా డిమాండ్ డ్రాఫ్ట్‌ను టెండరుతో జత చేయాలి. ధరావత్తుకు ఏలాంటి వడ్డీ ఉండదు. డిడి/పిఓ యొక్క ఫోటోకాపీలు ఆమోదించబడవు. 3) ధరావత్తును కలిగిలేని టెండర్లు తిరస్కరించబడును. 4) అత్యధిక బిడ్డరుదారులకు వాహనం విక్రయించబడును. షీల్డ్ కవర్లలో అన్ని టెండర్లను స్వీకరణపై బహిరంగ వేలం నిర్వహించు అధికారం బ్యాంకుకు ఉంటుంది. 5) సఫలీకృత బిడ్డరుదారు బిడ్ మొత్తంలో 25%ను అతని పేరున మౌళికంగా/వ్రాతపూర్వకంగా తెలియజేసిన టెండరు/బిడ్ అనుమతి తేది నుండి 24 గంటల్లోపు (ధరావత్తుతో కలిపి) జాతీయ బ్యాంకులో నగదు లేదా డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో చెల్లించాలి. సదరు మొత్తాలను చెల్లింపులో విఫలం చెందితే చెల్లించిన ధరావత్తు జప్తుచేయబడును & వాహనం రెండవ అత్యధిక బిడ్డరుకు తిరిగి-వేలం ద్వారా విక్రయించబడును. 6) బిడ్ మొత్తంలో 75% మిగిలిన మొత్తంను బిడ్ అనుమతి తేది నుండి 02 పనిరోజుల్లో చెల్లించుటలో విఫలం చెందితే మరియు దాని డిఫాల్ట్ సందర్భంలో డిపాజిట్‌చేసిన 25% జప్తు చేయబడును మరియు వాహనం రెండవ అత్యధిక ఆఫర్‌చేసిన బిడ్డరుకు తిరిగి-వేలం ద్వారా విక్రయించబడును. 7) కొనుగోలుదారు అతని/ ఆమె పేరున రిజిస్టర్డు అమ్మకపు సర్టిఫికేట్‌ను పొందుటకు రీ-రిజిస్ట్రేషన్ చార్జీలు, పన్నులు భరించాలి. 8) కొనుగోలు ధర చెల్లింపు స్వీకరణ తరువాత మాత్రమే కొనుగోలుచేసిన వాహనం మరియు సంబంధిత రిజిస్ట్రేషన్ పత్రాల భౌతిక స్వాధీనతా కొనుగోలుదారుకు ఇవ్వబడును. 9) తదుపరి వివరాలకు ఆసక్తిగల పార్టీలు క్రింది సంతకందారుని సంప్రదించవచ్చు.

ప్రదేశం: హైదరాబాద్, తేది: 06-05-2023 — సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ ఇండియా

Olectra

OLECTRA GREENTECH LIMITED

(CIN: L34100TG2000PLC035451)-Email ID: Info@olectra.com - www.olectra.com
Registered office: S-22, 3rd Floor, Technocrat Industrial Estate, Balanagar, Hyderabad - 500037, Telangana;Tel:040-46989999

31 మార్చ్, 2023తో ముగిసిన త్రైమాసికం మరియు సంవత్సరానికి ఆర్థిక ఫలితాల సారాంశం (మొత్తాలు భారతీయ రూపాయలు లక్షల్లో)

క్ర. సం.	వివరాలు	స్టాండ్‌అలోన్ ముగిసిన త్రైమాసికం 31.03.2023 (Audited)	31.12.2022 (Un Audited)	31.03.2022 (Audited)	స్టాండ్‌అలోన్ ముగిసిన సంవత్సరం 31.03.2023 (Audited)	31.03.2022 (Audited)	కన్సాలిడేటెడ్ ముగిసిన త్రైమాసికం 31.03.2023 (Audited)	31.12.2022 (Un Audited)	31.03.2022 (Audited)	కన్సాలిడేటెడ్ ముగిసిన సంవత్సరం 31.03.2023 (Audited)	31.03.2022 (Audited)
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	36,840.18	24,863.98	26,809.52	113,440.67	58,543.10	37,591.48	25,642.80	27,129.90	109,076.08	59,325.73
2	కాలవ్యవధిలో నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటెంలకు ముందు)	3,441.89	1,729.87	2,351.63	9,110.99	5,461.36	3,505.74	2,045.99	2,414.65	8,943.29	5,485.27
3	పన్నుకు ముందు కాలవ్యవధిలో నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు అసాధారణ ఐటెంల తరువాత)	3,441.89	1,729.87	2,351.63	9,110.99	5,206.55	3,505.74	2,045.99	2,414.65	8,943.29	5,230.60
4	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/ (నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటెం తరువాత)	2,780.76	1,297.88	1,746.58	7,070.28	3,569.81	2,749.19	1,530.12	1,779.62	6,689.31	3,535.62
5	కాలవ్యవధిలో పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు సమీకృత లాభం/ (నష్టం)(పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	2,788.57	1,297.88	1,855.64	7,085.63	3,678.87	2,757.00	1,530.12	1,888.68	6,704.66	3,644.68
6	ఈక్విటీ వాటా మూలధనం	3,283.23	3,283.23	3,283.23	3,283.23	3,283.23	3,283.23	3,283.23	3,283.23	3,283.23	3,283.23
7	గత సంవత్సరపు ఆడిట్‌చేసిన బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లుగా రిజర్వులు (రివ్యాల్యూయేషన్ రిజర్వులు మినహాయించి)	-	-	-	81,579.45	74,822.15	-	-	-	80,891.58	74,445.10
8	వాటా ఒక్కింటికి రాబడి (రూ.4/- చొప్పున) (కొనసాగుతున్న మరియు నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు)										
	బేసిక్:	3.39	1.58	2.13	8.61	4.35	3.29	1.75	2.17	7.99	4.31
	డైల్యూటెడ్:	3.39	1.58	2.13	8.61	4.35	3.29	1.75	2.17	7.99	4.31

గమనికలు: సెబీ (లిస్టింగ్ అండ్ అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజిలతో దాఖలుచేయబడిన త్రైమాసిక/ వార్షిక ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక ఫార్మాట్ యొక్క సారాంశంపై విధంగా ఉన్నది. త్రైమాసికం/ వార్షిక ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్స్ఛేంజి(ల) వెబ్‌సైట్లు మరియు లిస్టెడ్ ఎంటిటీపై అందుబాటులో ఉంటాయి. (www.olectra.com)

For Olectra Greentech Limited
సం/-
పి.హనుమాన్ ప్రసాద్
కంపెనీ సెక్రటరీ

ప్రదేశం: హైదరాబాద్
తేది: 5 మే, 2023

సంపాదకీయం


ఎ ఫిల్మ్ బై 'సంఘ్‌పరివార్'

ఒక స్క్రీన్‌ప్లే... అనేక టేక్‌లు... వందల సీన్‌లు... కట్ చేస్తే ఎ ఫిల్మ్ బై 'సంఘ్‌పరివార్'... అర్థం కాలేదనకుంటా! అదేనండి 'ది కేరళ స్టోరీ' సినిమా గురించి. చేసే వ్యూహాలు, ఎత్తుగడలు ఫలించనప్పుడు సహనం కోల్పోతారు. భావదాడికి బదులు భౌతికదాడికి దిగుతారు. యుద్ధాలకు కత్తులు నూరుతారు. అల్లర్లు సృష్టిస్తారు. మతం రంగు పులు ముతారు.

హిందూత్వ ఎజెండాతో ముందుకు పోతున్న వీరికి వామపక్ష ప్రభుత్వం నిలబడటం, ఎదగడం, అత్యున్నత స్థాయిలో ప్రజాధారణ పొందడం ఏమాత్రం ఇష్టం లేదు. అందుకే కేరళలో జరగని విషయాలను జరిగినట్టుగా చూపి హిందూ, ముస్లింల మధ్య విభేదాలు సృష్టించి మత విద్వేషాలను రెచ్చగొట్టడానికే 'ది కేరళ స్టోరీ' రూపొందించ బడిందని అర్థమవుతోంది. కానీ ఈ అభూత కల్పనలు సృష్టిస్తే నమ్మేంత అమాయకులు కాదు కేరళ ప్రజలు.

అన్యాయంతో రాజ్యమేలుతారు. ఇప్పుడు దేశంలో జరుగుతున్నదదే. అలాంటి అరాచకమైన ఆర్‌ఎస్‌ఎస్, సంఘ్‌పరివార్ అంతర్గత ఎజెండాయే 'ది కేరళ స్టోరీ'. కేరళ వామపక్ష ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు తీసిన సినిమా ఇది. కానీ ఇంతటి నీచమైన సంస్కృతికి సంఘ్‌పరివార్ ఎందుకు తెరదీసిందనేదే ఇక్కడ అసలైన ప్రశ్న. లేనిది ఉన్నట్టు, ఉన్నది లేనట్టు చేయడంలో ప్రపంచంలోనే దానికంటే సిద్ధహస్తులు ఎవ్వరూ ఉండరు. అందులో వారంతా ఆరి తేరినవారు. ప్రభుత్వాలను పడగొట్టాలన్నా, ప్రజలపై భారాలు వేయాలన్నా, విద్వేషాలు రెచ్చగొట్టాలన్న వెనకనుంచి నడిపించేది ఈ పరివారమే! ఇప్పుడు కేరళలోనూ అటువంటి కుతంత్రాలే జరుగుతున్నాయి. "ది కేరళ స్టోరీ."

అసలు కేరళలో ఏం జరిగింది? ఏ ఆధారంతో సినిమా తీశారు? ఇలా సందేహాలు సహజం. అనుమానాలను నివృత్తి చేసుకోవడం ప్రస్తుత పరిస్థితుల్లో అనివార్యం. రాష్ట్రంలో 32వేల మంది ముస్లిం బాలికలు గల్లంతయినట్టు, వారంతా ఐఎస్‌లో చేరినట్టు ఈ చిత్రంలో చూపారు. కేరళలో ఇస్లామిక్ తీవ్రవాదం పెచ్చరిల్లు తున్నదని, అమ్మాయిలను 'లవ్ జిహాద్' పేరుతో ప్రేమలోకి దింపి తర్వాత మతం మార్చడం నిరాటంకంగా జరుగుతున్నదని, వారిని లవ్‌జిహాద్ ద్వారా ఇస్లాంలోకి మార్చి సిరియాకు తరలించారన్నది ఈ చిత్ర కథాంశం.



పూర్తిగా కట్టుకథలు, అవాస్తవాల ఆధారంగా రూపొందిందీ సినిమా. దీనికి కథ, స్క్రీన్‌ప్లే, డైరెక్షన్ అంతా ఆర్‌ఎస్‌ఎస్ యే అనేది బహిరంగ రహస్యం. అందుకే కేరళ సీఎం పినరయి విజయన్ ఈ చిత్రాన్ని సంఘ్ పరివార్ అబద్ధాల ఫ్యాక్టరీలో తయారైన తప్పుడు ఉత్పత్తిగా అభివర్ణించారు. 'లవ్ జిహాద్' అన్నది కేరళలో గతంలో లేదు. వర్తమానంలో అంతకన్నా కనపడదు. పార్లమెంట్ సాక్షిగా కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిగారే అంగీకరించిన అంశమిది. కేరళపై ఈ ప్రచారాలను సుప్రీంకోర్టు కూడా తోసి పుచ్చింది. ఎందుకంటే ఇదంతా నిరాధారమైన ఇస్లామో ఫొబియో కుట్ర సిద్ధాంతం. మత విభజనే దీని ప్రధాన లక్ష్యం. దానికి ఆజ్యం పోస్తూ లబ్ధి పొందాలని చూస్తున్నది సంఘ్‌పరివార్, ఆర్‌ఎస్‌ఎస్.

కేరళలో ప్రజాపరిపాలన సాగుతున్న విషయం దేశమంతా తెలిసిందే. కేంద్రం సాయం లేకున్నా తుఫాన్‌ల నుంచి రాష్ట్రాన్ని రక్షించుకోవడాన్ని ప్రపంచమంతా చూసింది. ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా అక్కడ బీజేపీ ఆటలు చెల్లుబాటు కావు. దేశంలోనే అత్యధిక అక్షరాస్యత కలిగిన రాష్ట్రం. అందులో లౌకికవాదం, సంక్షేమ రాజ్యంతో ప్రజలకు మేలు చేసే పథకాలు, కార్యక్రమాలు అక్కడి వామపక్ష ప్రభుత్వం చేపడుతోంది. ఈ ప్రజాస్వామిక కూటమిని అస్థిర పరచాలని, మత విద్వేషాలను రెచ్చగొట్టాలని ఆర్‌ఎస్‌ఎస్ ఎప్పటినుంచో యత్నిస్తోంది. అయ్యప్ప ఆలయానికి మహిళల్ని అనుమతించకూడదనే డిమాండ్‌తో చిచ్చు రాజేసింది. దాన్ని సమర్థవంతంగా ఎదుర్కొంది పినరయి సర్కార్. అంతకు ముందు ముఖ్యమంత్రిపై అవినీతి ఆరోపణలు చేస్తే అది ఏమాత్రం నిలబడలేదు. కేరళలో వామపక్ష ప్రభుత్వం ఉన్నంతవరకు వీరు అక్కడ ఆధిపత్యం సాధించే అవకాశం లేదు. అధికారంలోకి వచ్చే పరిస్థితి అంతకన్నా లేదు. ఇక చేసేదేమీ లేక ఇలాంటి వ్యూహాత్మక మార్గాలను అనుసరిస్తున్నారు. కానీ ఇక్కడ దాన్ని నమ్మేవారు లేరు.

ది కేరళ స్టోరీ సినిమాను బీజేపీ మినహా కేరళలోని అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు ఎండగడు తున్నాయి. రాష్ట్రంలో మత విద్వేషాలను రెచ్చగొట్టడానికి ఆర్‌ఎస్‌ఎస్ చేస్తున్న ప్రయత్నంలో భాగంగానే అభివర్ణిస్తు న్నాయి. ఈ సినిమాను బహిష్కరించాలని డిమాండ్ చేస్తున్నాయి. దీనివల్ల కేరళలో మతపరమైన అల్లర్లు చెలరేగే ప్రమాదముందని నిఘా సంస్థలు కూడా హెచ్చరి స్తున్నాయి. కానీ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పట్టనట్టుగానే వ్యవహరిస్తోంది. సినిమా ప్రదర్శన అడ్డుకోవాలని వామపక్ష, ప్రజాతంత్ర శక్తుల కూటమితో పాటు, రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ కూడా పిలుపునివ్వడం ఆహ్వానించదగ్గ పరిణామం. ఈ సినిమా ద్వారా కేరళలోని వామపక్ష ప్రభుత్వాన్ని లక్ష్యంగా పెట్టుకుందని సామాజిక కార్యకర్తలు, లౌకిక ప్రజాస్వామికవాదులు విమర్శిస్తున్నారు.

హిందూత్వ ఎజెండాతో ముందుకు పోతున్న వీరికి వామపక్ష ప్రభుత్వం నిలబడటం, ఎదగడం, అత్యున్నత స్థాయిలో ప్రజాధారణ పొందడం ఏమాత్రం ఇష్టం లేదు. అందుకే కేరళలో జరగని విషయాలను జరిగినట్టుగా చూపి హిందూ, ముస్లింల మధ్య విభేదాలు సృష్టించి మత విద్వేషాలను రెచ్చగొట్టడానికే 'ది కేరళ స్టోరీ' రూపొందించ బడిందని అర్థమవుతోంది. కానీ ఈ అభూత కల్పనలు సృష్టిస్తే నమ్మేంత అమాయకులు కాదు కేరళ ప్రజలు.

ఫ్రెంచ్ కార్మికుల వీరోచిత పోరాటం

మాక్రాన్ సర్కార్‌కు వ్యతిరేకంగా మూడున్నర నెలలుగా ఫ్రెంచ్ కార్మికవర్గం నిరవధిక పోరాటం సాగిస్తోంది. ఇప్పటికి ఓ డజను సార్లు దేశవ్యాప్త ఆందోళనలు జరిగాయి. మేడే రోజు ఉధృతరూపం దాల్చింది. వందల మంది ఉద్యమ కారులను అదుపులోకి తీసుకున్నారు. అయినా ఫ్రెంచ్ కార్మికవర్గం తన ఆందోళనల్ని ఆపడానికి సిద్ధంగా లేదు. పెన్షన్ సంస్కరణలపై ఫ్రాన్స్ అధ్యక్షుడు మాక్రాన్ ఏకపక్షంగా అమలు చేయబూనుకున్న పింఛను సంస్కరణలను 83శాతానికిపైగా ఫ్రెంచి ప్రజలు వ్యతిరేకిస్తున్నారు. నూతన సంస్కరణలు అమలులోకి వస్తే పదవీ విరమణ అనంతరం ఓ కార్మికుడు పూర్తి పెన్షన్ పొందాలంటే 43ఏండ్ల పాటు పనిచేయడంతో బాటు, సదరు యాజమాన్యం నగదు చెల్లింపులు చేయాల్సి ఉంటుంది. 62 ఏండ్లు ఉన్న కార్మికులు మరో రెండేండ్ల పాటు పదవి విరమణ కోసం వేచి చూడాల్సివుంది. అప్రతిష్టాకరమైన ఈ సంస్కరణలను వెనక్కి తీసుకోకుంటే ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని ఉద్యోగ సంఘాలు హెచ్చరించాయి. జనవరి 31న 12లక్షలమంది రోడ్డు మీదకొచ్చి నిరసనల్లో పాల్గొనగా, మాక్రాన్ ప్రభుత్వం నిర్బంధాన్ని ఎంతగా ప్రయోగించినా లెక్కచేయకుండా జనం పెద్దఎత్తున కదులుతున్నారు. దీంతో కొన్ని చోట్ల ప్రదర్శకులకు, పోలీసుల మధ్య హింసాత్మక ఘర్షణలు చెలరేగాయి. పారిస్, ఇతర ప్రధాన నగరాల్లో జరుగుతున్న ఆందోళనలపై ప్రధానంగా అందరూ దృష్టి కేంద్రీకరిస్తున్నా, దేశవ్యాప్తంగా చిన్న పట్టణాలు, నగరాల్లో ప్రజల


పి. సతీష్

పార్లమెంటు సభ్యుల ఓటింగ్‌తో నిమిత్తం లేకుండా పెన్షన్ సంస్కరణలను దూకుడుగా తీసుకు రావడానికి అధ్యక్షుడు మాక్రాన్ తన ప్రత్యేక రాజ్యాంగాధికారాన్ని ఉపయోగించారు. ఫ్రెంచ్ రాజ్యాంగంలో ఉన్న ఆర్టికల్ 49.3ను కార్మికుల పదవీ విరమణ వయస్సును పెంచడానికి, పూర్తి పెన్షన్ కావాలంటే 43ఏండ్ల పాటు కార్మికులు పనిచేయాలని, ప్రభుత్వ రవాణా, ఇంధన కార్మికులు కలిగివున్న కొన్ని ప్రత్యేక పెన్షన్ సదుపాయాలు తొలగించడానికి ప్రయోగించారు. ఈ చర్యపై ఉద్యోగ సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. ఫ్రాన్స్ నేషనల్ అసెంబ్లీలోని ఎగువసభలో పెన్షన్ సంస్కరణల చట్టం ఓటింగ్‌కి పెట్టకుండా బిల్ పాస్ చేయడానికి మాక్రాన్ ప్రభుత్వం ప్రయత్నించిన తరుణంలో హింస ప్రజ్వరిల్లింది!

ప్రాతినిధ్యం కూడా చాలా ఎక్కువగానే ఉంది. లోయిరే రీజియన్‌లోని మోంటార్గిస్‌లో వేలాది మంది మంది ప్రజలు వీధుల్లోకి వచ్చి తమ నిరసన తెలియజేశారు. పారిశుధ్య కార్మికులు కూడా సమ్మెలోకి దిగడంతో పారిస్ వీధుల్లో టన్నుల కొద్దీ చెత్త పేరుకుపోయింది. రైల్వే ట్రాకులన్నీ ఆందోళన జరుపుతున్న కార్మికులతో కిక్కిరిసిపోయాయి. విధులను బహిష్కరించి, వీధుల్లోకి రావాలని కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయి. దేశవ్యాప్తంగా రిఫైనరీలలో సమ్మెలు జరుగుతున్నాయి. పారిస్‌లోని చెత్త కార్మికుల సమ్మెతో 'సిటీ ఆఫ్ లైట్స్' 'చెత్త నగరం'గా మారిపోయింది. రవాణా కార్మికులు, ఉపాధ్యాయులు కూడా సమ్మె చేశారు. ఫ్రాన్స్‌లోని ప్యారిస్‌లో ఫ్రెంచ్ అగ్నిమాపక సిబ్బంది మండుతున్న చెత్త డబ్బాలను ఆర్పివేస్తున్నారు. పలు యూనియన్లు, వామపక్ష సంస్థల ఆధ్వర్యంలో రవాణా, విద్య, ఇంధన రంగాలకు చెందిన కార్మికులు ఫ్రాన్స్‌లోని ప్రధాన నగరాల్లో భారీ ప్రదర్శనలు చేపట్టారు. ఈ బిల్లుని ఉపసంహరిం చాలంటూ లక్షలాది మంది కార్మికులు ఇప్పటికే ఆందోళనలు చేపడున్నారు. మొత్తం జనాభాలో ఐదవ వంతు మంది రోడ్లపైనే ఉన్నారు. తమకు గుర్తున్నంతవరకు ఇవి అతిపెద్ద నిరసన ప్రదర్శనలు అని ఫ్రెంచ్ విశ్లేషకులు చెప్తున్నారు. జూన్ 6న మరోసారి ఫ్రెంచ్ కార్మిక సంఘాలు దేశవ్యాప్త ఆందోళనా దినం (THE DAY OF STRIKES) ప్రకటించాయి. దాదాపు 14 ఏండ్ల తర్వాత (2009 తర్వాత)మే ఒకటి, 2023న ఫ్రాన్స్‌కి చెందిన 8 కార్మిక సంఘాలు ఒక్క తాటి మీదకి వచ్చి నిరసనలలో సమరశీలంగా పాల్గొన్నాయి.

దివాలా కోరు పెన్షన్ సంస్కరణలు!

రెండో ప్రపంచ యుద్ధం తరువాత అనేక దేశాలు కమ్యూనిస్టు ప్రభావంలోకి వెళ్లిపోతాయేమో అని అప్పటి పెట్టుబడిదారీ దేశాలు భయపడిపోయాయి. సోవియట్ యూనియన్ తరహాలో అనేక సంక్షేమ పథకాలను (న్యూ డీల్, మార్షల్ ప్లాన్ పేరుతో) ప్రజలకు అమలు చేశారు. యూరోపియన్ దేశాలు సోషల్ కాంట్రాక్ట్ పేరుతో అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు అమలు చేశాయి. కార్మికులకు కనీస వేతనాలు, నిర్దిష్ట పనిగంటలు అమలు చేయడం, కార్మిక ఉమ్మడి బేరసారాల హక్కును గుర్తించడం, నిరుద్యోగ యువతకు స్టైఫండ్‌లు ఇవ్వడం, కార్మికులకు, ఉద్యోగులకు పింఛన్లు జారీ చేస్తుండటం వంటివి చేశాయి. ఫ్రాన్స్‌లో సోషల్ కాంట్రాక్ట్ కింద ప్రజలందరికీ విద్య, వైద్యంలో చక్కటి ప్రయోజనాలు ఉన్నాయి. కార్మికులందరికీ ప్రభుత్వ పెన్షన్ ఉంది. వారానికి 35గంటల పనిదినం అమలవుతోంది. పెన్షన్ కోసం వారి జీతాలను బట్టి వారు పెన్షన్ ఫండ్‌కు చెల్లించవలసి ఉంటుంది. యూరోపియన్ దేశాలతో పోలిస్తే పదవీ విరమణ పొందిన కార్మికుల్లో తక్కువ పేదరికం ఫ్రెంచ్ పెన్షనర్లలో ఉంది. అమెరికా, బ్రిటన్‌లో లాగా ప్రయివేటు పింఛను పథకాలు ఫ్రాన్స్‌లో ఉండవు. అందుకే పెన్షన్ సంస్కరణలను ఫ్రాన్స్‌లో ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తారు. 1995, 2010లోనూ రిటైర్మెంట్ వయసు పెంపు విషయంలో ప్రజలు తీవ్రంగా ప్రతిఘటించారు.

మాక్రాన్ సర్కార్ అడ్డగోలు వాదనలు

యూరోపియన్ దేశాల్లో పోలిస్తే ఫ్రాన్స్‌లో రిటైర్మెంట్ వయసు తక్కువ. రిటైర్మెంట్ వయసు ఫ్రాన్స్‌లో 62గా ఉంటే, బ్రిటన్‌లో 66, జర్మనీలో 67, స్పెయిన్‌లో 65గా ఉంది. ప్రజల జీవన ప్రమాణాలు పెరగడంతో ఫ్రాన్స్‌లో సగటు ఆయు ప్రమాణం 83గా ఉంది. యూరోపియన్ దేశాల్లో ఇది 80 నుండి 85గా ఉంది. దీంతో అనేక యూరోపియన్ దేశాల్లో రిటైర్మెంట్ వయసు 64 పైబడి ఉంది. మరొక పక్క పెన్షనర్ల సంఖ్య ప్రతీ ఏడాదీ పెరుగుతోంది. 2004లో ఫ్రాన్స్‌లో 40లక్షల పెన్షనర్లు ఉంటే ఇప్పుడు కోటి 17లక్షల మంది పెన్షనర్లు ఉన్నారు. పెన్షన్ ఖర్చు ఫ్రాన్స్ జీడీపీలో 14శాతంగా ఉంది. భవిష్యత్‌లో ఇది మోయలేని భారంగా మారుతుంది. 2000 సంవత్సరంలో సగటున ప్రతి పెన్షనర్‌కి 2.1 ఉద్యోగులు ఉంటే, నేటికి అది 1.7కి పడిపోయింది. ఇప్పటికే ఫ్రాన్స్ దేశ జీడీపీలో జాతీయ అప్పు 113.4శాతం ఉంది. బ్రిటన్‌లో ఇది 100.2శాతం, జర్మనీలో 66.6శాతం, స్పెయిన్‌లో 115.6 శాతం, పోర్చుగల్‌లో 120శాతంగా ఉంది. రష్యా మీద ఆంక్షలు విధించడం వలన ఇంధనం ధరలు పెరిగి అది పరోక్షంగా ద్రవ్యోల్బణానికి దారి తీసిన స్థితిలో ఆర్థిక పరిస్థితిని ఒక దారిలోకి తేవాలంటే ఇలాంటి చర్యలు తప్పదు. ఇప్పటికే అనేక యూరోపియన్ దేశాలు మాంద్యంలో ఉన్న నేపథ్యంలో, ఫ్రాన్స్‌లో పెన్షన్ సంస్కరణలు చేయకపోతే ఆర్థిక పరిస్థితులు దిగజారుతాయని మాక్రాన్ సర్కార్ వాదిస్తోంది.

ఫ్రాన్స్ కార్మిక సంఘాల వాదన

ఫ్రాన్స్ ప్రభుత్వం చెపుతున్న ఆర్థిక సంక్షోభం ఇప్పుడు దేశంలో ఏమాత్రం లేదని, మాక్రాన్ ప్రభుత్వం బుకాయింపులకు దిగుతోందని ఫ్రెంచ్ కార్మిక సంఘాలు వాదిస్తున్నాయి! 62ఏండ్ల నుండి 64ఏండ్లకి రిటైర్‌మెంట్ వయో పరిమితిని పెంచడం వలన వచ్చే రెండేండ్ల వరకు కేవలం జీతాలు ఇస్తే సరిపోతుంది. అందుకే, ఈ ప్రతిపాదన అంటున్నాయి! అయితే రిటైర్‌మెంట్ వయసు పెంచడం ఒకటే కాదు, ఆ ముసుగులో కొత్త కార్మిక చట్టాలని తేవాలని ప్రతిపాదించడం కూడా కార్మికుల ఆందోళనలకు ముఖ్య కారణం. ప్రభుత్వ ప్రతిపాదనల ప్రకారం ఈ సెప్టెంబర్, 2023 నుండి 2030 వరకు ప్రతి సంవత్సరం రిటైర్‌మెంట్ వయస్సు మూడు నెలలు పెరుగుతుంది. అలాగే పూర్తి పెన్షన్ కావాలంటే 43ఏండ్ల పాటు కార్మికులు పనిచేయాలి. శారీరకంగా లేదా మానసికంగా కష్టతరంగా భావించే ఉద్యోగాలలో ఉన్న కొంతమంది కార్మికులు చాలా మంది శ్రామిక జనాభా కంటే ముందుగానే పదవీ విరమణ చేసే హక్కును కలిగి ఉంటారు. కానీ, ఇప్పుడది కష్టం అవుతుంది. ఈ కొత్త



ప్రతిపాదనలు తక్కువ జీతాలు ఆర్జించే కార్మికుల మీదా, మహిళల మీదా తీవ్రంగా పడుతుంది. ఇప్పుడిప్పుడే కొత్తగా ఉద్యోగాల్లో చేరినవారికి ఇది భారంగా మారుతుంది. అందుకే, వారి నుంచి ప్రతిఘటన తీవ్రంగా ఉంది. అధ్యక్షుడు మాక్రాన్ కార్పొరేట్ వ్యాపార వర్గాలకి మేలు చేకూర్చే విధంగా కార్మిక చట్టాలని సవరించాలని చూస్తున్నాడని, ఇప్పటికే కార్పొరేట్ సంస్థల మీద పన్ను తగ్గింపు లాంటి చర్యలు తీసుకున్నాడని కార్మిక సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఇప్పుడు కొత్తచట్టానికి శ్రీకారం చుడితే అది కార్మికులకి అన్యాయం చేసినట్టు అవుతుంది. నిజానికి ఫ్రాన్స్‌లో లాభాలు ఆర్జించలేని కార్పొరేట్ సంస్థలు కానీ వ్యాపార సంస్థలు కానీ లాభాలు లేక మూసివేయాల్సివస్తే కార్మికులకి చెల్లింపులు జరపాల్సి వస్తున్నది, అది రద్దు చేయాలని కార్పొరేట్ వర్గాలు మాక్రాన్ మీద ఒత్తిడి తెస్తున్నాయి కొంత కాలం నుండి ఫ్రాన్స్‌లో కార్పొరేట్, భారీ పరిశ్రమలలో, వ్యాపారాలలో విదేశీ పెట్టుబడులు గణనీయంగా పెరిగాయి. దీనికి కారణం బ్రిటన్ యూరోపియన్ యూనియన్ నుండి వైదొలిగినప్పుడు చాలా దేశాలు బ్రిటన్ నుండి తమ పెట్టుబడులని ఉపసంహరించి ఫ్రాన్స్ దేశంలో పెట్టుబడులు పెట్టాయి. ఏదన్నా సంస్థ కనుక పూర్తిగా మూసివేయాల్సి వస్తే కార్మికులకి ఇచ్చే నష్ట పరిహారం విషయంలో తమకి కొంచెం వెసులుబాటు ఇవ్వాలని కార్పొరేట్, పారిశ్రామిక సంస్థలు కోరుతున్నాయి. కార్పొరేట్‌ల ప్రయోజనం కోసమే మాక్రాన్ ప్రభుత్వం కొత్త పెన్షన్ చట్టాలను తీసుకువస్తోందనే వాదన ఉంది.

ఫ్రాన్స్ అధ్యక్షుని ఏకపక్ష ధోరణి వల్ల ప్రజాకోర్టులోనే ఈ అంశాన్ని తేల్చుకోవాలని కార్మికవర్గం భావిస్తోంది. ఇప్పటికే తన ఏకపక్ష ధోరణులతో మాక్రాన్ ప్రజల విశ్వాసాన్ని కోల్పోయాడు. ఆయన రేటింగ్ 28శాతానికి పడిపోయినట్లు సర్వే సంస్థలు తెలియచేస్తున్నాయి. 2010లో రిటైర్‌మెంట్ వయసును 60 నుండి 62కి పెంచినప్పుడు అప్పటి అధ్యక్షుడు నికోలస్ సర్కోజీ తీవ్ర నిరసనలు ఎదుర్కొని, తదనంతరం తన పదవిని కోల్పోయారు. ఎటువంటి చర్చ లేకుండా, వివాదాస్పదమైన పెన్షన్ సంస్కరణలను అమలు చేయాలని అధ్యక్షుడు మాక్రాన్ చేస్తున్న దుందుడుకు ప్రయత్నాలను ఫ్రెంచ్ ప్రజానీకం నిరసిస్తున్నారు.

దుందుడుకుగా రాజ్యాధికార ప్రయోగం

పార్లమెంటు సభ్యుల ఓటింగ్‌తో నిమిత్తం లేకుండా పెన్షన్ సంస్కరణలను దూకుడుగా తీసుకు రావడానికి అధ్యక్షుడు మాక్రాన్ తన ప్రత్యేక రాజ్యాంగాధికారాన్ని ఉపయోగించారు. ఫ్రెంచ్ రాజ్యాంగంలో ఉన్న ఆర్టికల్ 49.3ను కార్మికుల పదవీ విరమణ వయస్సును పెంచడానికి, పూర్తి పెన్షన్ కావాలంటే 43ఏండ్ల పాటు కార్మికులు పనిచేయాలని, ప్రభుత్వ రవాణా, ఇంధన కార్మికులు కలిగివున్న కొన్ని ప్రత్యేక పెన్షన్ సదుపాయాలు తొలగించడానికి ప్రయోగించారు. ఈ చర్యపై ఉద్యోగ సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. ఫ్రాన్స్ నేషనల్ అసెంబ్లీలోని ఎగువసభలో పెన్షన్ సంస్కరణల చట్టం ఓటింగ్‌కి పెట్టకుండా బిల్ పాస్ చేయడానికి మాక్రాన్ ప్రభుత్వం ప్రయత్నించిన తరుణంలో హింస ప్రజ్వరిల్లింది! ఎటువంటి చట్టం అయినా, ప్రజాస్వామ్యయుతంగా చర్చకు పెట్టి, పాస్ చేయాలి తప్ప ఏకపక్షంగా రుద్దడమేమిటని కార్మికులు, పెన్షనర్లు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే అధ్యక్షుడు మాక్రాన్ మీద రెండు సార్లు అవిశ్వాస తీర్మానాన్ని ప్రతిపాదించారు. అయితే అది వీగిపోయింది. ఫ్రాన్స్ కాంస్టిట్యూషనల్ కౌన్సిల్ పెన్షన్ సంస్కరణలకు దాదాపుగా జై కొట్టడంతో, ఇదే అదనుగా మాక్రాన్ పెన్షన్ సంస్కరణల చట్టాన్ని ఏప్రిల్ 15న ఆమోదించారు. ఫ్రాన్స్ అధ్యక్షుని ఏకపక్ష ధోరణి వల్ల ప్రజాకోర్టులోనే ఈ అంశాన్ని తేల్చుకోవాలని కార్మికవర్గం భావిస్తోంది. ఇప్పటికే తన ఏకపక్ష ధోరణులతో మాక్రాన్ ప్రజల విశ్వాసాన్ని కోల్పోయాడు. ఆయన రేటింగ్ 28శాతానికి పడిపోయినట్లు సర్వే సంస్థలు తెలియచేస్తున్నాయి. 2010లో రిటైర్‌మెంట్ వయసును 60 నుండి 62కి పెంచినప్పుడు అప్పటి అధ్యక్షుడు నికోలస్ సర్కోజీ తీవ్ర నిరసనలు ఎదుర్కొని, తదనంతరం తన పదవిని కోల్పోయారు. ఎటువంటి చర్చ లేకుండా, వివాదాస్పదమైన పెన్షన్ సంస్కరణలను అమలు చేయాలని అధ్యక్షుడు మాక్రాన్ చేస్తున్న దుందుడుకు ప్రయత్నాలను ఫ్రెంచ్ ప్రజానీకం నిరసిస్తున్నారు. ఫ్రాన్స్‌లో జరుగుతున్న ఈ పరిణామాల ప్రభావం అటు యూరోపియన్ దేశాల పైనా, ఇటు ఓపీఎస్(గ్యారంటీ పింఛను పథకం) కావాలని నిరసనలు జరుగుతున్న మన దేశంపైనా పడే అవకాశం ఉంది.



ప్రయివేటీకరణ ప్రజలపై ప్రభావం

కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వరంగ సంస్థలను నిర్వీర్యం చేసి కార్పొరేట్ సంస్థలకు దారులు తెరుస్తోంది. ఆత్మనిర్భర్ భారత్ ద్వారా ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటీకరించడం, కొత్త విధానాలను అనుసరించడం ద్వారా ప్రయివేటీకరణ వైపు వేగంగా అడుగులు వేస్తోంది. కేంద్ర పాలకులు అనుసరిస్తున్న ధోరణి దేశ ప్రజల మీద తీవ్ర ప్రభావం చూపుతుం దనడంలో సందేహం లేదు. రాజకీయాలు, ఆర్థికాంశాలు ఎప్పటికీ విడదీయలేనివి. ఏ దేశమైనా స్వభావం, స్వభావాన్ని నిర్ణయించే బహిర్గతం చేసేది రాజకీయ, ఆర్థిక వ్యవస్థ. మన దేశాన్ని లౌకిక రాజ్యంగా, సంక్షేమ రాజ్యంగా నిర్వచించింది రాజ్యాంగం. ప్రణాళికా సంఘాన్ని మార్చిన తర్వాత ప్రభుత్వ రంగాన్ని విచ్ఛిన్నం చేస్తూ సంక్షేమ రాజ్యాన్ని నిర్వీర్యం చేస్తోంది బీజేపీ ప్రభుత్వం. బ్యాంకుల ప్రయివేటీకరణ ప్రణాళిక అమలు కోసం భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్బీఐ)తో కలిసి పనిచేస్తుందని ఆర్థిక మంత్రి ప్రకటన ప్రభుత్వ రంగ బ్యాంకులను ప్రయివేటు చేతులకు అప్పగించాలనేది స్పష్టంగా అర్థమవుతున్నది. అంటే ఇది దేశాన్ని అసమానత, పేదరికం, సంపద, ఉత్పత్తి సాధనాల కేంద్రీకరణను కొంతమందికి అప్పజెప్పడమే. 2014 నుండి ఆర్థిక వ్యవస్థ బాగా క్షీణించడం, దాని మూలాలు దారుణంగా బలహీనపడటం చూశాం. స్వావలంబన భారతదేశ ఆవిర్భావానికి దోహద పడిన వ్యూహాత్మక, ప్రభుత్వరంగ సంస్థలను నిర్వీర్యం చేయడం తగదనే విషయాన్ని గుర్తుపెట్టుకోవాలి.

ప్రభుత్వ రంగాన్ని ఫణంగా పెట్టి ప్రయివేటు, కార్పొరేట్ రంగాలను బలోపేతం చేసేందుకు ఇటువంటి చర్యలు ప్రజలకు ఎలాంటి ఉపయోగం ఉండవు. ఆర్థిక వ్యవస్థ, సమాజంపై ఈ విధానాల ప్రతికూల పరిణామాలు ఇప్పటికే తీవ్రంగా ఉన్నాయి. రైల్వేలు, బ్యాంకులు, నవరత్న కంపెనీలతో కూడిన ప్రభుత్వ రంగ సంస్థలను ప్రభావితం చేస్తున్న మోడీ పాలన దూకుడు రాజ్యాంగం కల్పించిన సామాజిక, ఆర్థిక న్యాయాన్ని తీవ్రంగా దెబ్బతీస్తున్నది. ఇది మనదేశంలో కులం, మతం, ప్రాంతం లింగం వంటి వాటితో ఇప్పటికే చీలిపోయిన సమాజానికి ఆర్థిక అసమానతలు మరింత జోడించబడుతున్నాయని విశ్లేషకుల అభిప్రాయం. అమెరికాలో 2008 ఆర్థిక సంక్షోభం ఉద్భవించిన సందర్భంలో, ప్రభుత్వ రంగ సంస్థలు, ప్రభుత్వ రంగ బ్యాంకుల పునరుద్దరణ కారణంగా భారతదేశం దానిని తట్టుకోగలదని మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ అన్నారు. మన దేశం ప్రపంచ ఆర్థిక సంక్షోభం నుండి రక్షింపబడటానికి కారణం ప్రభుత్వ రంగ సంస్థలు, బ్యాంకులే అనేది దీన్నిబట్టి స్పష్టం. వీటిని ప్రయివేటీకరించడం ద్వారా, మోడీ పాలన భారతదేశాన్ని, జాతీయ ప్రపంచ పరిమాణాల బహుళ సంక్షోభాలకు మరింత హాని చేస్తుంది. ఇది ఆర్థిక వ్యవస్థ, సమాజం రాజకీ యాల విస్తృత స్థాయిలలో సంక్షోభాలను తీవ్రతరం చేస్తుంది. ప్రపంచ శక్తుల నియంత్రణకు సులభమైన లక్ష్యంగా దోహదపడుతుంది. ఆర్థిక పరపతిని కోల్పోతుంది. విస్తారమైన ప్రజలు మరింత పేదరికం, తీవ్రమైన కష్టనష్టాలను ఎదుర్కోవాల్సి వస్తుంది.

అంతర్జాతీయంగా ప్రసిద్ధి చెందిన ఆర్థికవేత్త జోసెఫ్ స్టిగ్లిట్జ్, భారతదేశంలోని ప్రభుత్వ రంగ బ్యాంకులను నియంత్రించే నియంత్రణ యంత్రాంగాలు కొన్ని అభివృద్ధి చెందిన దేశాలను ముంచెత్తిన అనేక సంక్షోభాల నుండి దేశాన్ని స్వేచ్ఛగా ఉంచడంలో ప్రయోజనకరమైన ప్రభావాలను కలిగి ఉన్నాయని చెప్పారు. మోడీ పాలన ఉద్దేశ పూర్వకంగా ఇటువంటి వివేకవంతమైన పరిశీలనలను విస్మరించి, విధానపరమైన చర్యలతో ముందుకు సాగుతోంది. ఇది భారత ఆర్థిక వ్యవస్థను కుంగదీసి సమాజానికి కీడు చేసే పరిణామాలకు దారితీస్తుంది. ప్రభుత్వ రంగాన్ని బలోపేతం చేయడానికి బదులు, దానిని నిర్వీర్యం చేసే ఘోరమైన తప్పిదానికి మోడీ పాలన పాల్పడుతోంది. గ్రామీణ పట్టణ ప్రాంత శ్రామిక ప్రజలు దీనికి వ్యతిరేకంగా బలమైన ప్రతిఘటనను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉన్నది. ఆర్థిక, సామాజిక న్యాయాన్ని భరోసా ఇచ్చే సంక్షేమ రాష్ట్రంగా కొనసాగడానికి భారత దేశాన్ని రక్షించాలి. రాజ్యాం గాన్ని, దేశాన్ని కాపాడేందుకు సైద్ధాంతిక రాజకీయ నిబద్ధత కలిగిన రాజకీయ పార్టీలు ఏకతాటిపైకి వచ్చి దేశవ్యాప్తంగా ప్రజా ఉద్యమాలను నిర్మించాలి. దేశాన్ని పెట్టుబడిదారుల నుండి కాపాడుకోవాలి. దీనికి స్వచ్ఛంద సంస్థలు సామాజికవేత్తలు, ఆర్థిక రంగ నిపుణులు కూడా ఏకమవ్వాల్సిన అవసరం ఉన్నది.

-డి.రాంచందర్‌రావు, 9849592958

పౌర స్వేచ్ఛపై ఫాసిస్టు పడగ

మనిషికి స్వేచ్ఛ ముఖ్యమా? ప్రాణం ముఖ్యమా?

స్వేచ్ఛలేకుండా మనిషికి ప్రాణమున్నా ఆ జీవితం ఎంత నరకప్రాయమో అది అనుభవించే వారికి మాత్రమే అర్థమవుతుంది.

నిజం చెప్పాలంటే పుట్టిన ప్రతి మనిషికి ఈ పుడమిపై జీవించేందుకు అపరిమితమైన స్వేచ్ఛ లభించాలి. కానీ కొందరికి అది లభించదు. నిర్బంధంలో ఉన్నవారికి మాత్రమే స్వేచ్ఛ విలువ తెలుస్తుంది. స్వేచ్ఛ కోసం నేను నా ప్రాణత్యాగానికైనా వెనుకాడను అంటాడు పాపిలాన్.


కె. శాంతారావు
9959745723

చేయని నేరానికి ఎన్నో ఏండ్లుగా పాపిలాన్ జైల్లో మగ్గుతాడు. అపరాధిగా ఒంటరి ఖైదు జీవితాన్ని అనుభవిస్తాడు. యవ్వనం అంతా కరిగిపోతుంది. అయినా ఎన్నోసార్లు నిర్బంధాన్ని తప్పించుకుని స్వేచ్ఛావాయువులు పీల్చాలని తపిస్తాడు. కటిక చీకటి గది నుండి ప్రతిపక్షణం ఓ చిన్న వెలుగు కిరణం చూడాలని ఆశపడతాడు. పారిపోయిన ప్రతిసారీ మరల మరల పోలీసు అధికారుల చేజిక్కి తిరిగి కారాగారానికే చేరుతాడు.

మనిషిని మనిషిగా బతకనీయని వ్యవస్థ లేదా ప్రభుత్వం ఏదైనాగాని అది నాగరికమైనది కాదని నిర్ద్వందంగా ప్రకటిస్తాడు. (పాపిలాన్ ఫ్రెంచి భాషలో స్వీయచరిత్ర ఆధారంగా హెనీ చరియర్ రాసిన నవల. ప్రపంచ ప్రఖ్యాతి పొందింది. సినిమాగా కూడా వచ్చింది.)

రాజ్యము - నేరము చెట్టపట్టాల్ వేసుకుని తిరిగేవేళ ప్రజాస్వామ్య పక్షి రెక్కలు తెగి గిలగిలా కొట్టుకుంటుంది. పౌర హక్కులు గల్లంతు అవుతాయి. సత్యం, స్వేచ్ఛ, శాంతి సమాధులవుతాయి. ఇది చారిత్రక అనుభవం.

ప్రస్తుతం మనం ఇలాంటి ఫాసిస్టు దశకు చేరుకున్నామనేది పలువురి రాజకీయ పరిశీలకుల అభిప్రాయం. మంత్రులు, శాసనకర్తల్లో అత్యధికభాగం నేర ప్రపంచంలో ఉంటూ నేరస్తులుగా కేసులు నమోదైన విషయం తెలిసిందే.

2002 గుజరాత్ నరమేధంలో ఇప్పటి ప్రధాని అప్పటి ముఖ్యమంత్రి అయిన నరేంద్రమోడీని బిబిసి డాక్యుమెంటరీ చిత్రం ఇటీవల మరల ముద్దాయిగా బోనులో నిలబెట్టడం జగద్విదితం.

బిల్కిస్ బానో వంటి బాధితులు, తీస్తా తల్వాద్ వంటి పాత్రికేయులు, సంజయ్ భట్ వంటి అధికారులు సత్యం కోసం జీవితాలను, ప్రాణాలను ఫణంగా పెట్టి పోరాడుతున్నారు. మరో పక్క కరడుగట్టిన నేరస్థులు, హంతకులు రాజ్యం అండతో బోర విరుచుని యధేచ్ఛగా తిరుగుతున్నారు. రైతాంగ ఉద్యమంలో రైతులను వాహనాలతో తొక్కించి ప్రాణాలు తీసిన తీరు లఖింపూర్ ఘటన యావత్ జాతినే నివ్వెరపరచింది. ఏండ్లు గడుస్తున్నా గౌరీలంకేష్ హంతకులు ఎవరైందీ బయటపడదు. ఇదంతా నాణానికి ఒకవైపే. మరోవైపు...

నేరం జరిగినా, జరగకపోయినా, నేరం జరగవచ్చుననే ఉద్దేశ్యంతో ముందుగానే ఆ వ్యక్తిని నిర్బంధంలోకి తీసుకునే పి.డి. చట్టం (ప్రివెంటివ్ డిటెన్షన్ యాక్ట్) విచ్చలవిడిగా అమలవుతున్నది. రాజద్రోహం చట్టం మాదిరి ఇది కూడా బ్రిటిష్ వలస పాలనలో నుండే పుట్టుకువచ్చింది. ఫాసిస్టు ప్రమాదం పడగ విప్పినప్పుడల్లా ఇలాంటి చట్టాలు పౌరుల స్వేచ్ఛ హక్కులను కబళిస్తూ ఉంటాయి. పౌరులందరూ వాక్ సభా స్వాతంత్ర్యాలు, అభిప్రాయ వ్యక్తీకరణ స్వేచ్ఛ, యూనియన్‌లు, సంఘాలు పెట్టుకునే స్వేచ్ఛ, దేశంలో ఎవరైనా ఎక్కడైనా స్థిరనివాసం ఏర్పరుచుకునే స్వేచ్ఛ కలిగి ఉండటం ఓ ప్రాథమిక హక్కుగా మన భారత రాజ్యాంగం పూచీపడుతున్నది.

ఒక నాగరిక ప్రపంచ దేశంలో నేరస్థులను చట్టబద్ధంగా మాత్రమే శిక్షించాలి. హద్దుల్లేని నిరంకుశాధికారాన్ని ఛలాయించడానికి పాలకులు సిద్ధమైనప్పుడు పౌరస్వేచ్ఛకు దిక్కేది?



అలాంటప్పుడు పి.డి.చట్టం ఫాసిస్టు పాలకులకు అద్భుత వరంగా పరిణమిస్తుంది.

దాదాపు 200ఏండ్ల క్రితం బ్రిటిష్ దొరలు, తమపై ధిక్కారం చూపే ప్రజలను లొంగదీసుకోవాలనే తలంపుతో ఈ దుష్ట చట్టానికి తెరలు తీశారు. ఆ తర్వాత 1930ల్లో దీనిని బ్రిటిష్ సామ్రాజ్యవాద ప్రభుత్వం మద్రాసు, బొంబాయి ప్రెసిడెన్సియాలకు ఓ చట్టబద్ధ పాలనా చర్యగా విస్తరించింది.

స్వాతంత్ర్యోద్యమంలో పెల్లుబికిన భారతీయుల స్వేచ్ఛా స్వాంత్ర్య కాంక్షను ఈ చట్టం ఇనుప బూట్ల క్రింద నలిపేందుకు సిద్ధమైంది. మరి అలాంటి నల్లచట్టాలు (రాజద్రోహం, పి.డి. చట్టం మొదలైనవి) స్వతంత్ర భారతావనిలో కొనసాగించవలసిన అవసరం ఏముంది? అనే ప్రశ్న ఇప్పటికీ సర్వత్రా వెల్లడవుతున్నది.

ప్రజాస్వామ్యయుతంగా శాంతి భద్రతలను నెలకొల్పాలంటే ఇలాంటి చట్టాలు తప్పవు అని 1950లోనే అప్పటి హోంమంత్రి వల్లభాయ్ పటేల్ ఉద్ఘాటించారు. ఇలాంటి కరకు చట్టాలు ద్వారానే అనేక రైతాంగ ఉద్యమాలను, కార్మిక-ప్రజా ఉద్యమాలను కర్కశంగా అణచివేసిన విషయం తెలిసిందే. భూమి కోసం, భుక్తికోసం, పీడిత ప్రజల విముక్తి కోసం సాగిన సాయుధ తెలంగాణా రైతాంగ పోరాటమే ఇందుకు అతిపెద్ద నిదర్శనం.

మరిప్పుడు నల్లధనం విచ్చలవిడిగా పోగేసుకుంటూ, డ్రగ్స్, అక్రమరవాణా మాఫియా, అత్యాచారం, హత్యల నేరాలతో సమాంతర చీకటి రాజ్యాలను ఏర్పరుచు కుంటున్న గ్యాంగ్‌స్టర్స్ జోలికి మాత్రం ఈ చట్టాలు పోవు. నిరుపయోగంగా, నిస్సారంగా, చేష్టలుడిగి నిర్జీవంగా వ్రేలాడుతుంటాయి. ఇంకా చెప్పాలంటే సలాం కొడుతుంటాయి. అదే సందర్భంలో ప్రజా ఉద్యమ నేతలను, అమాయకపు ప్రజలను నిర్బంధించి బలి తీసుకోవడంలో ముందుంటాయి.

పైకి ఎన్ని మాటలైనా తియ్యంగా పలుకవచ్చు. రాజ్యాంగం అన్నా, పౌరహక్కులన్నా గౌరవం లేనివారే ఇలాంటి దుర్మార్గానికి వడిగడతారు. రాజ్యాంగ బద్ధంగా పనిచేయడానికి ముందుకు రారు. అప్పుడే ఫాసిస్టు ప్రమాదం పడగవిప్పి బుసకొడు తుంది.

స్వతంత్ర భారతదేశంలో తొలుత ఈ పి.డి.చట్టం అమలులోకి వచ్చినప్పుడు, అంటే 1950లో ఈ చట్టం క్రింద నిర్బంధించినవారు పదకొండువేల మంది. 2017 వచ్చేసరికి ఆ సంఖ్య 67వేల మందికి చేరింది. 2019లో అది ఒకలక్షా ఆరువేల మందికి ఎగబ్రాకింది. ఇప్పుడు లక్షా పదివేలకు దాటింది.

ఈ పి.డి.చట్టం రాష్ట్ర ప్రభుత్వాల చేతుల్లో రకరకాలుగా రూపాంతరం చెందుతూ అమలవుతూ వస్తున్నది. రాష్ట్ర, జిల్లాస్థాయి అధికార్లు ముందస్తు నిర్బంధ ఆదేశాలను జారీచేయవచ్చు. కనుకనే పాలకులు తమకు ఇష్టమొచ్చిన రీతిలో వీటిని అమలు పరుస్తున్నారు. ఈ పి.డి.చట్టాలకు సంబంధించిన సంపూర్ణ వివరాలు తమవద్ద లేవనే విషయాన్ని ఇటీవల కేంద్రం లోక్‌సభలో వెల్లడించింది.

ఏ చట్టం కింద ఎంతమంది అరెస్టు అయ్యారని కేంద్రం పార్లమెంటుకు చెప్పకపోవడం దేనికి నిదర్శనం? అంటే నిరపరాధులు ఏండ్ల తరబడి జైళ్ళలో మగ్గడం ఏ ప్రజాస్వామ్యానికి సంకేతం?

చిత్రహింసలు పెట్టడం, తప్పుడు సాక్ష్యాలను సృష్టించడానికే పోలీసు వ్యవస్థను దిగజార్చడం మరోదారుణం. దర్యాప్తులు సక్రమంగా చేయక, ఎఫ్ఐఆర్‌లు సరైన పద్ధతుల్లో దాఖలు చేయకుండా ఉండే సందర్భాలు అనేకం. అలాంటప్పుడు ఈ పి.డి.యాక్టులు పాలకులకు వరం. నిరపరాధులకు నరకం.

కనుకనే నిరంకుశ పాలకులు ఇలాంటి చట్టాలను తమకు అనుకూలంగా సృష్టించుకుని తమకు తాముగానే వాటిని ఎర్రతివాచీలుగా పరుచుకుంటారని పౌరహక్కుల ఉద్యమం విమర్శిస్తుంది. ఎర్రతివాచీ అంటే స్వేచ్ఛను హరించే రక్తపాలనగా కవులు వర్ణించడంలో తప్పేముంది?

చేసేది తప్పా ఒప్పా అనేది అర్థం చేసుకోలేని పరిస్థితుల్లో సమాజం ఉంది. చివరకు కుటుంబ సభ్యులు కూడా ఎవరిని ఎలా సమర్థించాలో తెలుసుకోలేక పోతున్నారు. ఏదైనా సంఘటన జరిగినప్పుడు ఎవరి కోణం వారికి ఉంటుంది. మనం ఎవరి కోణం నుండి చూస్తే వారిదే సరైనదిగా అనిపిస్తుంది. కానీ ఎవరైనా ఏదైనా చెప్పినపుడు ఆలోచించకుండా ఓ నిర్ణయానికి రాకూడదు. ప్రశాంతంగా ఆలోచించాలి. ఎలాంటి పరిస్థితులు వారితో అలా చేయించాయో తెలుసుకుంటే అసలు సమస్యలే ఉండవు. దానికి ఉదాహరణే ఈ వారం ఐద్వా అదాలత్...

ఐద్వా అదాలత్
సెల్: 9490098024

ఏది తప్పు ఏది ఒప్పు



"భర్త చనిపోయి నెల కూడా కాలేదు అప్పుడే బయటకు వెళ్ళిపోతుంది. వాడి కోసమే వెళుతుంది" అంటూ అందరూ సూటి పోటి మాటలు అనేవారు.

లక్ష్మి తల్లిదండ్రులకు పూల దుకాణం ఉంది. ప్రతి ఆదివారం మార్కెట్లో చేపలు అమ్ముతారు. చిన్న కుటుంబం చింతలేని కుటుంబం. తల్లిదండ్రులకు లక్ష్మి ఒక్కతే కూతురు. తాను ఏది కోరుకుంటే అది క్షణాల్లో వచ్చేస్తుంది. ఆమెకు ఆరుగురు మేనత్తలు. వారి పిల్లల్లో ముగ్గురు అబ్బాయిలు లక్ష్మికన్నా పెద్దవాళ్ళు. అందరూ లక్ష్మిని తమ ఇంటి కోడలిగా చేసుకోవాలి అనుకునేవారు. ఇంతలో వాళ్ళ రెండో అత్తయ్య కొడుకు వేరే అమ్మాయితో ప్రేమలో పడ్డాడు. ఆ విషయం ఇంట్లో వాళ్ళకు తెలిసింది. ఆ అబ్బాయిని బలవంతంగా వాళ్ళ మేనమామ ఇంటికి తీసుకొచ్చారు.

అక్కచెల్లెళ్ళు అందరూ వచ్చేసరికి లక్ష్మి వాళ్ళ ఇంట్లో ఎవరూ లేరు. ఆ రోజు ఆదివారం కావడంతో అందరూ మార్కెట్లో చేపలు అమ్మడానికి వెళ్ళారు. మధ్యాహ్నానికి ఇంటికి వచ్చారు. అప్పటి వరకు వాళ్ళు అక్కడే ఉన్నారు. అందరినీ ఒకే సారి చూసిన లక్ష్మి తండ్రి ఆశ్చర్యంతో "ఏమిటి అందరూ కలిసి ఒకేసారి ఇలా వచ్చారు" అడిగాడు. చెల్లి చెప్పిన విషయం విని ఏం చేయాలో అర్థం కాలేదు. ఆలోచిస్తున్న అన్నతో 'నీ కూతురు లక్ష్మిని నేను ఇప్పుడే నా ఇంటి కోడలిగా చేసుకుంటాను. లేకపోతే వాడు వేరే అమ్మాయిని పెండ్లి చేసుకుంటాడు. ఆ పెండ్లి నాకు ఇష్టం లేదు' అన్నది. ఎలాగైనా సరే పెండ్లి ఈ రోజు జరిగిపోవల్సిందే అని పట్టు పట్టింది. ఈ విషయం లక్ష్మికి, వాళ్ళ అమ్మకు ఎలా చెప్పాలో తెలియడం లేదు అతనికి. అయినా ఎలాగో అలా ధైర్యం చేసి భార్యకి చెప్పాడు. ఆమె ఒప్పుకోలేదు.

"ఇంత సడన్‌గా పెండ్లి అంటే ఎలా. తీరా పెండ్లి చేసిన తర్వాత కూడా ఆ అబ్బాయి తను ప్రేమించిన అమ్మాయితో వెళ్ళిపోతే నా కూతురు జీవితం నాశనం అవుతుంది. వాళ్ళ అబ్బాయి కోసం నేను నా కూతురు జీవితాన్ని నాశనం చేయలేను" అంది. అయినా అందరూ కలిసి ఒప్పించారు. అప్పుడు లక్ష్మికి 16 ఏండ్లు. కనీసం ఆమె ఇష్టం గురించి కూడా అడగలేదు. ఆ రోజు పెండ్లి జరగకపోతే రాజేష్ వేరే అమ్మాయిని చేసుకుంటాడు అనేది తప్ప మరో ఆలోచనా ఎవరికీ లేదు. ఇవేవీ ఆలోచించకుండా మొత్తానికి ఆరోజు లక్ష్మికీ, రాజేష్‌కి పెండ్లి చేసేశారు. కొన్ని రోజులకి రాజేష్ ప్రేమించిన అమ్మాయిని మర్చిపోయి లక్ష్మితో సంతోషంగా ఉన్నాడు. ఇద్దరు పిల్లలు పుట్టారు.

ఇద్దరూ పిల్లలు పుట్టిన తర్వాత రాజేష్ మరో అమ్మాయిని పేమించాడు. ఇది తెలిసి లక్ష్మి బాధ పడి "పెండ్లి తర్వాత అన్ని మరిచిపోయి నాతో మాత్రమే ఉంటావు అనుకుంటే ఇప్పుడు ఇంకో అమ్మాయితో ఇలా చేస్తున్నావు" అని పెద్ద మనుషుల్లో పంచాయితీ పెట్టింది. "ఇక నుండి అలా చేయను, నిన్ను బాగా చూసుకుంటాను" అని అందరి ముందు లక్ష్మికి మాట ఇచ్చాడు. సరే అని ఒప్పుకుంది. అయితే రాజేష్‌కి చిన్నప్పటి నుండి చిన్న గుండె సమస్య ఉండేది. మొదట్లో అది ఎవరూ పెద్దగా పట్టించుకోలేదు. పెండ్లి తర్వాత ఆ సమయ్య మరింత పెరిగింది. దాంతో కొడుకు గురించి లక్ష్మికి చెప్పుకొని ఏడ్చేది. లక్ష్మి కూడా "పెండ్లి చేసుకున్న తర్వాత తప్పదు కదా, నేను కాకపోతే నా భర్తను ఎవరు చూసుకుంటారు" అని ఆస్పత్రికి తీసుకుపోయేది.

"నీకు గుండె సమస్య ఉంది కాబట్టి క్రమం తప్పకుండా మందులు వాడాలి. అలాగే మద్యం జోలికి అసలు వెళ్ళకూడదు" అని చెప్పాడు డాక్టర్లు. రాజేష్ మద్యం తీసుకోవడం మాత్రం మానలేదు. రోజూ కొద్దిగైనా తీసుకునేవాడు. ఇంతలో మూడోసారి వాళ్ళకు పాప పుట్టింది. దాంతో లక్ష్మి ఇంట్లోనే ఉండేది. రాజేష్ ఆటో నడిపించేవాడు. వచ్చే ఆదాయం సరిపోక ఆర్థిక సమస్యలు ఎక్కువయ్యాయి. పాప కొద్దిగా పెరిగిన తర్వాత లక్ష్మి కూడా ఏదో ఒక పని చేసుకోవాలి అనుకుంది. కొన్ని రోజులు ఇంటికి దగ్గర్లోనే చేసింది. అక్కడ జీతం సరిపోక వేరే చోట ఉద్యోగం చూసుకుంది. అప్పటికీ వీళ్ళకు పెండ్లయి 18 ఏండ్లు. పిల్లలు ఎదిగారు. రాజేష్‌కు కూడా 40 ఏండ్లు దాటాయి. మద్యం అలవాటు ఎక్కువయింది. ఆటోకి వెళ్ళడం తగ్గించాడు. సమయానికి మందులు వేసుకోడు. ఆరోగ్యం బాగా క్షీణించింది. మద్యం మానేసి సమయానికి మందులు వేసుకోమని ఎంత చెప్పినా వినడు. వాళ్ళ అమ్మతో కుటుంబ సభ్యులతో గొడవ పడేవాడు. అందరితో ఇలాగే ఉండడంతో అతనితో మాట్లాడడే మానేశారు. పిల్లలు స్కూల్‌కి వెళ్ళేవారు. లక్ష్మి ఉద్యోగానికి వెళ్ళేది. రాజేష్ ఆటో నడపాలన్నా ఆరోగ్యం సహకరించేది కాదు. అయినా ఓపిక చేసుకుని వెళ్ళేవాడు. వచ్చిన డబ్బులతో తాగేవాడు.

ఇలాంటి సమయంలోనే వాళ్ళ ఆఫీసులో ఒక అబ్బాయితో లక్ష్మికి స్నేహం కుదిరింది. అతనితో తన సమస్యలన్నీ చెప్పుకునేది. అతను లక్ష్మి కంటే పదేండ్లు చిన్నవాడు. అతనితో మాట్లాడుతుంటే ఆమెకు చాలా సంతోషంగా ఉండేది. ఇక నా జీవితం వృధా ఎవరి కోసం బతకాలి అనుకుంటున్న సమయంలో రాజుతో పరిచయం ఆమెకు కాస్త ఊరటనిచ్చింది. అయితే అది కేవలం స్నేహం మాత్రమే. రాజు ఇంటికి కూడా వచ్చేవాడు. రాజేష్‌తో, వాళ్ళ పిల్లలతో అందరితో మంచిగా ఉండేవాడు. పిల్లలకు చదువులో ఏదైనా డౌట్స్ వస్తే చెప్పేవాడు. ఎప్పుడైనా ఆలస్యం అయితే లక్ష్మిని ఇంటి దగ్గర దింపేవాడు. రాజేష్ కూడా ఎప్పుడూ వాళ్ళను అనుమానించలేదు. కానీ చుట్టు పక్కల వాళ్ళు, అత్తయ్య, ఆడపడుచులు "నీకు వాడితో ఏదో సంబంధం ఉంది. కాబట్టి వాడు ఇంటి వరకు వస్తున్నాడు" అని గొడవ చేసేవారు.

> తాత్కాలిక ఆనందం కోసం రాజుతో మాట్లాడుతుంటే అందరూ నిన్ను అపార్థం చేసుకుంటారు. నీ వాళ్ళందరికీ దూరం అవుతావు. సమాజమే కాదు కుటుంబం, తర్వాత కాలంలో నీ పిల్లలు కూడా అపార్థం చేసుకుంటారు. ఏది తప్పు, ఏది ఒప్పు అనేది మనమే ఆలోచించుకోవాలి.

కానీ రాజేష్ మాత్రం "ఇవేవీ నువ్వు పట్టించుకోకు. అమ్మ ఎప్పుడూ అలాగే అంటుంది" అని లక్ష్మికే సపోర్ట్ చేసేవాడు. దాంతో తల్లి, చెల్లి అతనితో మాట్లాడడం మానేశారు. రాజేష్ ఆటోకి వెళ్ళడం పూర్తిగా మానేశాడు. ఇంట్లోనే ఒంటరిగా ఉండేవాడు. ఇది అతన్ని మానసికంగా కుంగదీసింది. దాంతో అతని ఆరోగ్యం పూర్తిగా క్షీణించి ఆస్పత్రిలో చేర్పించారు. కన్న కొడుకు ఆస్పత్రిలో చికిత్స తీసుకుంటున్నా తల్లిదండ్రులు కానీ, చెల్లి కానీ రాలేదు. రాకేష్ పరిస్థితి మరింత విషమించింది. ఇంకా రెండు మూడు రోజుల కంటే ఎక్కువ బతకడని డాక్టర్లు చెప్పారు. దాంతో వాళ్ళ అమ్మ ఆస్పత్రికి వచ్చింది. రాజేష్ ఆస్పత్రిలో ఉన్నప్పుడు కూడా రాజు ఎంతో సహాయం చేశాడు. చివరకు రాజేష్ చనిపోయాడు.

లక్ష్మి ఉద్యోగానికి సెలవు పెట్టింది. కానీ ఆఫీసులో వాళ్ళు వెంటనే రాకపోతే ఉద్యోగంలో నుండి తీసేస్తామన్నారు. దాంతో తప్పని సరి పరిస్థితుల్లో రాజేష్ చనిపోయిన 20 రోజులకే ఉద్యోగంలో చేరింది. "భర్త చనిపోయి నెల కూడా కాలేదు అప్పుడే బయటకు వెళ్ళిపోతుంది. వాడి కోసమే వెళుతుంది" అంటూ అందరూ సూటి పోటి మాటలు అనేవారు. ఆ సాకుతో ఇంట్లో లక్ష్మికి రావల్సిన వాటా కూడా ఇవ్వలేదు. అంతేకాదు పిల్లలను తీసుకుని ఇంట్లో నుండి వెళ్ళిపొమ్మనారు. తనకు ఏం చేయాలో తోచక చివరకు తెలిసిన వారి సహాయంతో ఐద్వా లీగల్‌సెల్‌కు వచ్చింది.

తన పరిస్థితి మొత్తం విన్న సభ్యులు లక్ష్మి అత్త వాళ్ళను పిలిచి మాట్లాడారు. "కొడుకు చనిపోతే కోడలిని, పిల్లలను ఇంట్లో నుండి వెళ్ళిపో అంటే ఎలా వెళుతుంది. ఎందుకు వెళ్ళాలి. ఆమెకు ఇంట్లో వాటా ఇవ్వాల్సిందే" అన్నారు. "పని చేసే చోట ఎవరితోనో సంబంధం పెట్టుకుంది. దానికి వాటా ఎందుకు ఇవ్వాలి" అన్నారు. "మీరు ఇలా వినకపోతే విషయం పోలీసుల వరకు వెళ తుంది. తర్వాత కోర్టు చుట్టూ తిరగలేక మీరు అల్లాడాలి" అన్నారు లీగల్‌సెల్ సభ్యులు.

"తన కంటే పదేండ్ల చిన్న అబ్బాయితో మాట్లాడుతుంటే మీరు అనుమానిస్తున్నారు. అసలు మీ కోడలి వయసు చిన్నదే కాబట్టి మంచి అబ్బాయిని చూసి మీరే ఆమెకు పెండ్లి చేయండి, అప్పుడు ఎలాంటి సమస్య ఉండదు. ఆమె మీకు కోడలు మాత్రమే కాదు, మేన కోడలు కూడా. ఆమె మంచి చెడ్డలు అన్నీ చూసుకోవల్సింది మీరే. చిన్న పిల్లగా ఉన్నప్పుడే బలవంతంగా పెండ్లి చేసుకున్నారు. ఇప్పుడు ఇలా అంటే ఎలా" అంటూ చివరకు గట్టిగా మాట్లాడి సభ్యులు ఆమెకు వాటా ఇవ్వడానికి ఒప్పించారు.

లక్ష్మితో మాట్లాడితే "రాజేష్ చనిపోయిన తర్వాత ఒంటరి దాన్ని అయ్యాను. రాజుతో మాట్లాడితే నా మనసుకు కొద్దిగా ప్రశాంతంగా ఉంటుంది. అందుకే రాజుకు ఫోన్ చేసి మాట్లాడుతుంటారు. అంతకు మించి మా మధ్య ఏమీ లేదు. ఇప్పటి వరకు బయటి ప్రపంచం గురించి నాకు పెద్దగా తెలియదు. ఇప్పుడిప్పుడే జీవితం అంటే ఏమిటో అర్థమవుతుంది" అంది.

ఆమె పరిస్థితిని అర్థం చేసుకున్న లీగల్‌సెల్ సభ్యులు "నీకు వయసు కూడా ఎక్కువేం లేదు. నీకు నచ్చిన వారు, అర్థం చేసుకునే వాళ్లను చూసి పెండ్లి చేసుకో. అప్పుడే నీకు నీ పిల్లలకు మంచి భవిష్యత్తు ఉంటుంది. అలా కాకుండా తాత్కాలిక ఆనందం కోసం రాజుతో మాట్లాడుతుంటే అందరూ నిన్ను అపార్థం చేసుకుంటారు. నీ వాళ్ళందరికీ దూరం అవుతావు. సమాజమే కాదు కుటుంబం, తర్వాత కాలంలో నీ పిల్లలు కూడా అపార్థం చేసుకుంటారు. ఏది తప్పు, ఏది ఒప్పు అనేది మనమే ఆలోచించుకోవాలి. బాగా ఆలోచించి మంచి నిర్ణయం తీసుకో. నీకు మేము ఎప్పుడూ అండగా ఉంటాము" అని చెప్పి లక్ష్మిని పంపించారు.

- వరలక్ష్మి, 9948794051

ఇల్లు పీకి పందిరేస్తున్నారా..?

వేసవి సెలవులు కావడంతో పిల్లలు తమ అల్లరితో ఇల్లు పీకి పందిరేస్తుంటారు. అయితే వారి ఆగడాలను అరికట్టే మార్గాలు చాలానే ఉన్నాయి. మీకు నచ్చేలా, సిసింద్రీలు మెచ్చేలా ఇలాంటివి ఎంచుకోండి...



- మీ చిన్నారి చదివిన లేదా విన్న కథను మళ్లీ అందంగా చెప్పమనండి. ఆసక్తి కలిగించేలా మాట్లాడటం అలవాటవుతుంది.
- ఒక చిన్న కథ చదివి, దానికి ఎలాంటి బొమ్మ బాగుంటుందో చేతనైనట్లు వేయమనండి.
- సంక్షిప్తంగా మీ కుటుంబ చరిత్ర రాయమనండి. అవసరమైన వివరాలను తాతమ్మ, నాన్నమ్మ, పెదనాన్న, మావయ్య, పెద్దమ్మ పిన్ని. ఇలా అందరితో మాట్లాడి తనే సేకరించాలి.
- మెదడుకు పదునుపెట్టే ప్రశ్నలు అడగండి. చక్కటి జవాబులు చెబితే కానుకలు ఇవ్వండి. పత్రికల్లో పజిల్స్ నింపమనండి. దేశ పటాలు లాంటివి విడగొట్టి క్రమ పద్ధతిలో కలిపే ఇమేజ్-మేక్ పజిల్‌ని వేగంగా పేర్చేలా పోటీ పెట్టండి. దేశాల రాజధానులు, కరెన్సీలు లాంటివి నేర్చుకున్నాక పొరుగింటి పిల్లలందరినీ కూర్చోబెట్టి పోటీ పెట్టండి. ఇలాంటివన్నీ అల్లరి చేష్టల్ని తగ్గించడమే కాదు, మెదడు చురుగ్గా ఉండేలా చేస్తాయి.
- వాళ్ల ఆసక్తులు, అభిరుచులకు తగిన పుస్తకాలు కొనివ్వండి. అందులో పరిజ్ఞానం పెంచుకునేలా ప్రోత్సహించండి. పాఠాలు చదువుతున్నట్లు విసుగు అనిపించకుండా మీరు జోక్యం చేసుకుంటూ వాటికి సంబంధించిన ఆసక్తికరమైన సంగతులు చెబుతుండండి.
- టీవీ చూడటం, మొబైల్‌తో కాలక్షేపం, కంప్యూటర్ గేమ్స్ కాకుండా కోకో, కబడ్డీ, క్యారమ్స్, చదరంగం లాంటి ఆరోగ్యకరమైన ఆటలు ఆడేలా ప్రోత్సహించండి.

అధిగమించడం ఎలా..?



అకస్మాత్తుగా బరువు పెరగటం, తగ్గటం, నెలసరి సమస్యలు, థైరాయిడ్, అలసట వంటి శారీరక మార్పులకు హార్మోన్ల అసమతుల్యత కారణం కావొచ్చు. దీన్నెలా అధిగమించాలంటే...

- యుక్త వయసులో మొటిమలు, నెలసరిలో ఎక్కువ రక్తస్రావానికి ఈ హార్మోన్ల అసమతుల్యతే కారణం. ఈ వయసులో జంక్‌ఫుడ్‌కు దూరంగా ఉంటూ బరువును అదుపులో ఉంచుకుంటే ఇలాంటి సమస్యలు దరిచేరవు.
- గర్భం దాల్చినప్పుడు హార్మోన్లు హెచ్చుతగ్గులకు గురవుతాయి. బిడ్డ ఎదుగుదలకు ప్రొటీన్లు, క్యాల్షియం ఎక్కువగా అవసరం అవుతాయి. పోషకాహారం తీసుకోవటంతో పాటు క్రమం తప్పక వ్యాయామం చేస్తే హార్మోన్ల అసమతుల్యతను అదుపులో ఉంచొచ్చు.
- రోజువారీ ఆహారంలో చక్కెరను తగ్గించి మంచి కొలెస్ట్రాల్ స్థాయులను పెంచుకోవాలి. ఒమేగా 3ఫ్యాటీ యాసిడ్లు ఉండే చేపలు, మాంసం, గుడ్లు, డ్రైఫ్రూట్స్, పాలకూర, మొలకలు వంటివి తీసుకోవాలి.
- రోజుకు 7, 8 గంటలు గాఢ నిద్రపోవాలి. అప్పుడే హార్మోన్ల పనితీరు మెరుగ్గా ఉంటుంది

విద్యార్థుల బతుకులు ఆగం..!

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్



రాష్ట్రంలో ప్రయివేటు విశ్వవిద్యాలయాల యాజమాన్యాలు విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం నుంచి అనుమతి రాకుండానే 2022-23 విద్యాసంవత్సరంలో అడ్మిషన్లు చేపట్టాయి. శ్రీనిధి, గురునానక్ ప్రయివేటు విశ్వవిద్యాలయాలు నిబంధనలకు యథేచ్ఛగా తిలోదకాలిచ్చాయి. ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయి. అనుమతి వచ్చిందంటూ అబద్ధపు ప్రచారాలు చేసి విద్యార్థులకు ప్రవేశాలు కల్పించి వారి నుంచి రూ.లక్షల్లో ఫీజులు వసూలు చేశాయి. తరగతులు కూడా జరిగాయి. కానీ వారికి ఇంత వరకు పరీక్షలను నిర్వహించలేదు. అయితే గతనెల 24న ప్రయివేటు విశ్వవిద్యాలయాల బిల్లును గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ తిరిగి రాష్ట్ర ప్రభుత్వానికి పంపించారు. దీంతో విద్యార్థుల బతుకులు రోడ్డున పడ్డాయి. ప్రస్తుత విద్యాసంవత్సరం వారు నష్టపోవాల్సి వస్తున్నది. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర మానసిక ఆందోళనలో ఉన్నారు. ఇదేంటని యాజమాన్యాలను ప్రశ్నిస్తే విద్యార్థులకు సెలవులు ఇచ్చినట్టు తెలిసింది.

డబ్బు, కాలం వృధా...

రాష్ట్రంలో 2021-22 విద్యాసంవత్సరంలో మహీంద్రా, మల్లారెడ్డి, వాక్సన్, అనురాగ్, ఎస్ఆర్ విద్యాసంస్థలు ప్రయివేటు విశ్వవిద్యాలయాలను నెలకొల్పాయి. వాటిలో ప్రవేశాలు రెండు విద్యాసంవత్సరాలుగా జరుగుతున్నాయి. 2022, సెప్టెంబర్ 13న రాష్ట్రంలో మరో ఐదు ప్రయివేటు విశ్వవిద్యాలయాలను నెలకొల్పుతూ ప్రవేశపెట్టిన బిల్లుకు అసెంబ్లీ ఆమోదం తెలిపింది. అందులో శ్రీనిధి విశ్వవిద్యాలయం (ఘట్‌కేసర్), గురునానక్ విశ్వవిద్యాలయం (ఇబ్రహీంపట్నం), నిక్‌మర్ కన్‌స్ట్రక్షన్ విశ్వవిద్యాలయం (శామీర్‌పేట), ఎంఎన్ఆర్ విశ్వవిద్యాలయం (సంగారెడ్డి), కావేరి విశ్వవిద్యాలయం (గౌరారం) ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఈ బిల్లును గవర్నర్ ఆమోదం కోసం పంపించింది. కానీ ఆమె ఆమోదించలేదు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టును ఆశ్రయించింది.

గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉన్న బిల్లులపై వెంటనే నిర్ణయం తీసుకోవాలంటూ న్యాయస్థానం ఆదేశించింది. దీంతో ప్రయివేటు విశ్వవిద్యాలయాల బిల్లును గతనెల 24వ తేదీన గవర్నర్ తిరిగి రాష్ట్ర ప్రభుత్వానికి పంపించారు. ఎలాగైనా అనుమతి వస్తుందని భావించి శ్రీనిధి, గురునానక్ విశ్వవిద్యాలయాలు ప్రస్తుత విద్యాసంవత్సరంలో అడ్మిషన్లు చేపట్టాయి. వేలాది మంది విద్యార్థులు వివిధ కోర్సుల్లో ప్రవేశం పొందారు. తీరా అనుమతి రాకపోవడంతో వారి భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది. లక్షల రూపాయల డబ్బు, ఏడాది కాలం వృధా అయ్యింది.ఇది నయవంచన అంటూ విద్యార్థులు విమర్శిస్తున్నారు. యాజమాన్యాలను నిలదీశారు. అనుమతి రాకపోవడంతో యాజమాన్యాలు విద్యార్థులకు సెలవులు ప్రకటించినట్టు తెలిస్తోంది. గవర్నర్ ఆ బిల్లును తిరిగి పంపించడంతో ఇప్పుడీ యాజమాన్యాలు కేంద్రంలోని బీజేపీ పెద్దల ద్వారా ఒత్తిడి తెస్తున్నట్టు సమాచారం. త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వం వివరణలతో కూడిన ఆ బిల్లును గవర్నర్ కార్యాలయానికి పంపిస్తుందనీ, ఆ తర్వాత గవర్నర్ ఆమోదిస్తుందని విశ్వసనీయవర్గాల సమాచారం.

చలనం లేని విద్యాశాఖ

శ్రీనిధి, గురునానక్ విశ్వవిద్యాలయాలు ప్రవేశాలు చేపట్టినట్టు తెలిసినా ఉన్నత విద్యాశాఖ కనీస చర్యలకు పూనుకోవడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.విద్యార్థుల బతుకులు ఆగం అవుతున్నా చలనం లేకుండా వ్యవహరిస్తున్నదంటూ విద్యార్థి సంఘాలు ఆరోపిస్తున్నాయి.

ఇంకోవైపు తనిఖీల వరకే తమకు భాగస్వామ్యం ఉందంటూ ఉన్నత విద్యామండలి అధికారులు చెప్త న్నారు.ప్రయివేటు విశ్వవిద్యాలయాల పర్యవేక్షణ బాధ్యత పూర్తిగా ఉన్నత విద్యాశా ఖ పరిధిలో ఉంటుందని అంటున్నారు. విద్యార్థులు రోడ్డున పడుతున్నా స్పందించకపోవడం పట్ల విద్యాశాఖ తీరుపై విమర్శలొస్తున్నాయి. అనుమతి రాకున్నా అడ్మిషన్లు చేపట్టిన శ్రీనిధి, గురునానక్ విశ్వవిద్యాలయాలపై చర్యలు తీసుకుని విద్యార్థులకు న్యాయం చేయాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

మతం పేరిట విషం

నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్

దేశంలో మతం పేరిట పంచాయితీలు పెట్టి పిల్లల మనసుల్లో విషం నింపుతూ బీజేపీ చిల్లర రాజకీయాలు చేస్తున్నదని ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లో రూ.కోటితో నిర్మించిన ఇండోర్ స్టేడియం, రూ.2.25 కోట్లతో ప్రభుత్వ డిగ్రీ కళాశాల నూతన భవనం, రూ.కోటితో నిర్మించిన ఎస్టీ బాలికల హాస్టల్, రూ.16.46 కోట్లతో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు, రూ.రెండుకోట్లతో నిర్మించిన ఉపాధ్యాయ శిక్షణా భవనం, రూ.10 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన బస్తీ దవాఖాన, రూ.1.20కోట్లతో నిర్మించిన మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్, రూ.3.50 కోట్లతో ఎల్లమ్మ చెరువు సుందరీకరణ పనులకు మంత్రి కేటీఆర్, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్, ఎమ్మెల్సీ రమణ, ఎమ్మెల్యే సతీష్ కుమార్‌తో కలిసి శుక్రవారం శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం హుస్నాబాద్ ఆర్టీసీ డిపో గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాద సభలో మంత్రి మాట్లాడారు.

విదేశాల నుంచి నల్లధనం తీసుకొచ్చి రూ.15 లక్షల చొప్పున ఒక్కొక్కరి జన్‌ధన్ ఖాతాల్లో వేస్తామని గొప్పలు చెప్పిన ప్రధాని మోడీ.. ఇప్పుడు తెల్ల మొఖం వేశారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రధాని మన్మోహన్ సింగ్ సిలిండర్ ధర రూ.400లకు పెంచితే 400 సార్లు తిట్టిన మోడీ.. ఇప్పుడు రూ.1200 గ్యాస్ ధర ఉంటే 1200 సార్లు మనం తిట్టాలన్నారు.

ప్రధాని మోడీతో బాగుపడ్డది ప్రపంచంలో రెండో కుబేరుడైన అదానీనేనని అన్నారు. యువతకు ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న బీజేపీ.. నేడు పకోడీలు వేసుకోవాలని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. మత విద్వేషాలు రెచ్చగొడుతున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, ఎంపీ బండి సంజయ్‌కి తగిన శాస్తి చేయాలన్నారు. బండి సంజయ్.. ఈ నాలుగేండ్లలో ఎంపీ నిధుల నుంచి ఒక్క పైసా హుస్నాబాద్‌కు తేలేదని ఆరోపించారు. తవ్వాల్సింది మసీదులు కాదని, కాళేశ్వరం ప్రాజెక్టు కాలువలు, డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లకు పునాదులు, అభివృద్ధి పనులకు పునాదులు అని తెలిపారు. హుస్నాబాద్ ఒకప్పుడు దుర్భిక్ష ప్రాంతమని, మిర్రలుబారిన.. నెత్తురుబారిన నేలలు.. గౌరవెల్లి కల్పవల్లి ప్రాజెక్టుతో శాశ్వత కరువు పోయిందన్నారు. నాలుగేండ్లలో కాళేశ్వరం, కొండపోచమ్మ మల్లన్న సాగర్, రంగనాయక సాగర్, మిడ్ మానేర్, రాజరాజేశ్వర స్వామి సాగర్, తోటపల్లి, గౌరవెల్లి ప్రాజెక్టులను పూర్తి చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. గోదావరి జలాలతో తెలంగాణ రైతుల కాళ్ల కడిగిన నాయకుడు సీఎం కేసీఆర్ అన్నారు. 2014కు ముందు కాంగ్రెస్ హయాంలో 9 గంటల కరెంటులో 6 గంటలు ఉండకపోయేదన్నారు. కాంగ్రెస్ హయాంలో కరెంటు ఉంటే వార్త అని బీఆర్ఎస్ ప్రభుత్వంలో కరెంటు పోతే వార్త అవుతుందని అన్నారు. 75 ఏండ్లలో ఏ ప్రభుత్వాలు చేయని అభివృద్ధిని ఎనిమిదేండ్లలో సీఎం కేసీఆర్ చేసి చూపించారన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధి పనుల కోసం రూ.25 కోట్లు మంజూరు చేస్తున్నామని ప్రకటించారు. నియోజకవర్గంలో లక్ష ఎకరాలకు సాగునీరు అందించిన ఎమ్మెల్యే సతీష్ కుమార్‌ను లక్ష ఓట్ల మెజార్టీతో మళ్లీ గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పాతూరి సుధాకర్ రెడ్డి, నారదాసు లక్ష్మణరావు, జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ రాజారెడ్డి, మున్సిపల్ చైర్మెన్ ఆకుల రజిత వెంకన్న, కర్ర శ్రీహరి, ఎంపీపీలు లకావత్ మానస, బాలోతు లక్ష్మీ బిల్లు నాయక్, జెడ్పీటీసీ భూక్య మంగ, మార్కెట్ చైర్మెన్ ఎడబోయిన రజనీ తిరుపతిరెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

రియల్ కేరళ స్టోరీ పేరుతో డీవైఎఫ్ఐ యూట్యూబ్ ఛానెల్

న్యూఢిల్లీ : కేరళపై సంఘ్ పరివార్ విద్వేషపూరిత దాడికి కౌంటర్‌గా డీవైఎఫ్ఐ సోషల్ మీడియా ప్రచారాన్ని ప్రారంభించింది. 'రియల్ కేరళ స్టోరీ (నిజమైన కేరళ కథ)' పేరుతో యూట్యూబ్ ఛానెల్‌ను డీవైఎఫ్ఐ ప్రారంభించింది. తమకు రాష్ట్రానికి సంబంధించిన వాస్తవ కథనాలను ఎవరైనా పంపవచ్చని ప్రజలను కోరింది. కేరళకు వ్యతిరేకంగా సంఘ్ పరివార్ దాడిని తిప్పికొట్టేందుకు, వాస్తవాన్ని ప్రపంచానికి చాటిచెప్పేందుకు తాము పెద్ద ఎత్తున సోషల్ మీడియా ప్రచారాన్ని ప్రారంభించనున్నామని డీవైఎఫ్ఐ ఆ రాష్ట్ర అధ్యక్షులు వికె సనోజ్ తెలిపారు. 'రాష్ట్రంలోని వాస్తవ కథనాలను ప్రజలెవరైనా మాకు పంపవచ్చు. ఈ వీడియోలను తనిఖీ చేసి వాటిని మేం అప్‌లోడ్ చేస్తాం. ఈ వీడియోలు ఇతర సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లకు కూడా అప్‌లోడ్ అవుతాయి' అని సనోజ్ చెప్పారు.డీవైఎఫ్ఐ అఖిల భారత అధ్యక్షుడు, రాజ్యసభ ఎంపీ ఎఎ రహీమ్ మాట్లాడుతూ 'లవ్ జిహాద్, నార్కోటిక్స్ జిహాద్ ప్రచారాల నుండి వారు ఇలాంటి విద్వేష ప్రచారాలకు ఆర్ఎస్ఎస్ పాల్పడుతున్నది. కేరళ ప్రతిష్టను దిగజార్చడానికి వారు సోషల్ మీడియా ద్వారా అనేక తప్పుడు ప్రచారాలను చేస్తున్నారు" అని విమర్శించారు.

'మత సామరస్యం నుంచి పర్యాటక ప్రాంతాల వరకు, విద్య, పేదలకు ఇండ్లు అందించే లైఫ్ మిషన్ వంటి సామాజిక సంక్షేమ పథకాల వరకు ఏవైనా అంశాలు కేరళ అభివృద్ధిని ప్రతిబింబించే వాస్తవ వీడియో ఉండాలి. మేము ప్రజలకు వాట్సాప్ నంబర్‌ను షేర్ చేస్తాం. వారు వీడియోలను ఆ నంబరుకు పంపవచ్చు" అన్నారు.

పంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయండి

(మొదటిపేజీ తరువాయి)

సమస్యలను చాలా కాలంగా పరిష్కరించకుండా ప్రభుత్వం జాప్యం చేస్తున్నదని తెలిపారు. కొత్త గ్రామపంచాయతీ చట్టం వచ్చాక ప్రస్తుత జనాభా ప్రాతిపదికన కాకుండా 2011 జనాభా లెక్కల ప్రకారం 500 మందికి ఒక కార్మికుడిని నియమించి నెలకు ఒక్కొక్కరికి రూ.8,500లు మాత్రమే వేతనం చెల్లిస్తున్నారని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో గ్రామ అవసరాల కోసం మరికొంత మంది కార్మికులను పంచాయతీ పాలకవర్గం నియమించుకున్నప్పటికీ వారందరికీ పైన పేర్కొన్న వేతనాలివ్వడంలేదని ఆందోళన వ్యక్తం చేశారు. జనాభా ప్రాతిపదికన నిర్ణయించిన వేతనాలనే అందరూ పంచుకుంటున్నారని తెలిపారు. దీంతో ఒక్కో కార్మికుడికి రూ.3,500ల నుంచి రూ.4,500ల వరకు మాత్రమే వస్తున్నాయని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 51 జీవోను తెచ్చి వివిధ కేటగిరీలను రద్దుచేసి మల్టీపర్పస్ పనివిధానాన్ని తీసుకొచ్చి కార్మికులకు పనిభారం పెంచిందని వివరించారు. ఏ పనైనా చేయాలంటూ బలవంతంగా కార్మికులను వేధింపులకు గురిచేస్తూ పనిలో నుంచి తొలగిస్తున్నారని తెలిపారు. కారోబార్లతో పారిశుద్ధ్యం, వీధి దీపాల నిర్వహణ, ట్రాక్టర్ డ్రైవర్లు, చివరికి ప్రజాప్రతినిధుల ఇండ్లలో వ్యక్తిగత పనులను కూడా చేయిస్తున్నారని పేర్కొన్నారు. నైపుణ్యం లేని పనులు చేయించడంతో ప్రమాదాలకు గురై చనిపోయిన కుటుంబాలను ఆదుకోవడం లేదని విమర్శించారు.

సమస్యలను పరిష్కరించి, సిబ్బందిని ఆదుకోవాలి

గ్రామ పంచాయతీ సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి వారిని ఆదుకోవాలని తమ్మినేని డిమాండ్ చేశారు. వారిలో అర్హులను పర్మినెంట్ చేసి, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. పీఆర్సీ నిర్ణయం ప్రకారం రూ.19 వేల వేతనం చెల్లించాలని తెలిపారు. ఆలోపు జీవోనెంబర్ 60 ప్రకారం పారిశుద్ధ్య సిబ్బందికి రూ.15,600లు, కారోబార్, బిల్ కలెక్టర్లకు, ఇతర స్కిల్డ్ సిబ్బందికి రూ.19,500లు, కంప్యూటర్ ఆపరేటర్లు, ఇతర టెక్నికల్ సిబ్బందికి రూ..22,700లు వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. 2011 జనాభా ప్రాతిపదికన కాకుండా ప్రస్తుతం అవసరాలకనుగుణంగా కార్మికులను తీసుకోవాలని పేర్కొన్నారు. బకాయి వేతనాలను చెల్లించాలని తెలిపారు. ఆదాయమున్న మేజర్ పంచాయతీల్లో వేతనాల పెంపునకు అనుమతినివ్వాలని సూచించారు. మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దుచేసి వివిధ కేటగిరీలను యధావిధిగా కొనసాగించాలని పేర్కొన్నారు. కారోబార్, బిల్ కలెక్టర్లకు స్పెషల్ స్టేటస్ కల్పించాలని కోరారు. అర్హతకల్గిన వారందరినీ పంచాయతీ కార్యదర్శులుగా తీసుకోవాలని తెలిపారు. రూ.రెండు లక్షలున్న ఇన్సూరెన్స్‌ను రూ.ఐదు లక్షలకు పెంచాలని సూచించారు. పీఎఫ్, ఈఎస్ఐతోపాటు, ప్రమాదాల్లో మరణించిన సిబ్బంది కుటుంబానికి రూ.10 లక్షల నష్టపరిహారం, అంత్యక్రియలకు రూ.30 వేల ఆర్థిక సహాయం అందించాలని తెలిపారు. సిబ్బందికి ఏడాదికి ఒకసారి బట్టలు, ఇతర సౌకర్యాలందివ్వాలని పేర్కొన్నారు. ప్రజాప్రతినిధుల విపరీత జోక్యాన్ని అరికట్టాలని కోరారు. ఈ సమస్యలను పరిష్కరించటానికి సానుకూలంగా స్పందించాలని మంత్రి ఎర్రబెల్లిని తమ్మినేని కోరారు.

వీధి బాలలను తరలించండి

(మొదటిపేజీ తరువాయి)

లేఖలో పేర్కొన్నారు. 2017లో మంత్రిత్వ శాఖతో కమిషన్ సంతకం చేసిన ఐదేండ్ల కంట్రీ ప్రోగ్రామ్ యాక్షన్ ప్లాన్ (సీపీఏపీ)ని కూడా పునరుద్ధరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

ఇది దేశాన్ని సందర్శించనున్న జీ20 ప్రతినిధుల నుంచి భారతదేశ బాలల వాస్తవ పరిస్థితిని దాచడానికి జరుగుతున్న ప్రయత్నమని సామాజిక కార్యకర్త నిర్మల్ గోరానా పేర్కొన్నారు. వీధి బాలల సమస్యపై ప్రభుత్వ ప్రతిస్పందన ఎప్పుడూ ఆశించినంత లేదని, తగినంత పునరావాస యంత్రాంగమూ లేదని తెలిపారు. ఆలిండియా పేరెంట్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్, ఢిల్లీ యూనివర్సిటీ కోర్టు సభ్యుడు అశోక్ అగర్వాల్ మాట్లాడుతూ బలహీనమైన పిల్లలను జాగ్రత్తగా చూసుకోవడానికి పాఠశాలలు ఉత్తమమైన ప్రదేశమని అన్నారు. అయితే ప్రభుత్వ నిధులతో నడిచే పాఠశాలలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందన్నారు. 2011 జనాభా గణన ప్రకారం దేశంలో 4.13 లక్షల మంది యాచకులు, బడుగులు ఉన్నారు. అందులో 61,311 మంది 19 ఏండ్లలోపు పిల్లలు. ఉత్తరప్రదేశ్‌లో 14,599 మంది బాల యాచకులు, వదిలివేయబడిన వారు ఉండగా, తరువాత స్థానంలో రాజస్థాన్ (8,976), బీహార్ (4,485), పశ్చిమ బెంగాల్ (4,323) ఉన్నాయి.

దయచేసి మాకు మద్దతివ్వండి

- రానున్న రెండు రోజుల్లో జంతర్ మంతర్‌కు రైతులు, ఖాప్ పంచాయతీలు
- కొనసాగుతున్న రెజ్లర్ల ఆందోళన

న్యూఢిల్లీ : లైంగిక వేధింపులకు పాల్పడిన డబ్ల్యూఎఫ్ఐ చీఫ్, బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌ను అరెస్టు చేయాలని రెజ్లర్లు చేస్తున్న ఆందోళన నేటికీ (శనివారం) రెండు వారాలు కావస్తుంది. న్యాయం కోసం రోడ్డెక్కిన రెజ్లర్లు శుక్రవారం కూడా తమ ఆందోళనను కొనసాగించారు. గత 13 రోజులుగా జరుగుతున్న ఈ ఆందోళన రోజు రోజుకు ఉద్యమంగా మారుతున్నది. రెజ్లర్లకు పౌర సమాజం మద్దతు పెరగడంతో ఉద్యమంలోకి అన్ని వర్గాలు చేరుతున్నాయి. హర్యానా, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల నుంచి ఖాప్ పంచాయతీలు నుంచి వందలాది మంది రేపు (ఆదివారం) జంతర్ మంతర్‌కు చేరుకుంటారు. ఈ మేరకు ఖాప్ పంచాయతీలు నిర్ణయం తీసుకున్నాయి. అలాగే పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్ నుంచి మహిళా రైతులు ఢిల్లీకి చేరుకుని మూడు రోజుల పాటు రెజ్లర్లకు మద్దతుగా ఆందోళనలో పాల్గొననున్నారు.ఢిల్లీకి సమీప రాష్ట్రాల నుంచి విద్యార్థులు, మహిళలు, రైతులు, యువత జంతర్ మంతర్‌కు చేరుకుంటున్నారు. హర్యానా, ఉత్తరప్రదేశ్, పంజాబ్ నుంచి వచ్చిన అనేక రైతు సంఘాలు "జై కిసాన్ జై జవాన్, కిసాన్ ఏక్తా జిందాబాద్" అని నినాదాలు చేశాయి. మల్లయోధులకు న్యాయం జరిగే వరకు ఆందోళన ప్రాంగణాన్ని విడిచిపెట్టబోమని ప్రతిజ్ఞ చేశారు. శుక్రవారం రెజ్లర్లకు హర్యానా కాంగ్రెస్ నేత కుమారి సెల్జా, ఢిల్లీ పీసీసీ అధ్యక్షుడు అనిల్ చౌదరి, ఐద్వా నేతలు జగ్మతి సంఘ్వాన్, ఎస్.పుణ్యవతి, ఆశా శర్మ, ఎస్ఎఫ్ఐడబ్ల్యు నేత అనీరాజా, ఏఐటీయూసీ నేత అమర్‌జీత్ కౌర్, రైతు నేతలు మద్దతు తెలిపారు. రెజ్లర్లకు హర్యానాలోని ప్రతిపక్ష పార్టీలు, ఖాప్ పంచాయితీల మద్దతు లభించడంతో అధికార బీజేపీ, జేజేపీ ప్రభుత్వంపై ఒత్తిడి పెరుగుతోంది. రెజ్లర్లకు హర్యానా ముఖ్యమంత్రి, బిజెపి నేత మనోహర్ లాల్ ఖట్టర్ మద్దతు ఇవ్వాలని డిమాండ్లు వెల్లువెత్తున్నాయి.

న్యాయం జరగకపోతే పతకాలు తిరిగి ఇస్తా : మహావీర్ ఫోగట్

డబ్ల్యూఎఫ్ఐ చీఫ్ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌ను అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ, న్యాయం జరగకపోతే తన పతకాలను తిరిగి ఇచ్చేస్తానని ద్రోణాచార్య అవార్డు గ్రహీత, కోచ్ మహావీర్ సింగ్ ఫోగట్ ప్రకటించారు. మూడేండ్ల క్రితం ఆయన బీజేపీలో చేరటం గమనార్హం.

దేశ ప్రజలకు బజరంగ్ పునియా భావోద్వేగ పిలుపు

ఆందోళనలో తమ మద్దతు కోరుతూ స్టార్ ఇండియన్ రెజ్లర్ బజరంగ్ పునియా శుక్రవారం దేశ ప్రజలకు భావోద్వేగ పిలుపునిచ్చారు. తోటి రెజ్లర్లు సాక్షి మాలిక్, వినేష్ ఫోగట్‌లతో కలిసి 'మేం మన దేశం గర్వపడేలా పోరాడాం. ఈ రోజు మేం మీ ఛాంపియన్ల భద్రత, గౌరవం కోసం పోరాడుతున్నాం. దయచేసి మాకు మద్దతు ఇవ్వండి' అన్నారు.

'తెలంగాణ భరోస సభను విజయవంతం చేయాలి'

నవతెలంగాణ – హయత్ నగర్

ఈ నెల 7న నిర్వహించే తెలంగాణ భరోసా సభను విజయవంతం చేయాలని తెలంగాణ ఉద్యమకారుడు, బీఎస్పీ నాయకుడు జెనిగె విష్ణువర్ధన్ కోరారు. ఈ మేరకు హయత్‌నగర్ డివిజన్‌లో శుక్రవారం వాల్‌పోస్టర్‌ను ఆయన విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో కాటపాక శివకుమార్, కాటపాక ప్రవీణ్ కుమార్, గుడేటి లింగస్వామి, బోడ నరసింహ, జెనిగె శంకరయ్య, దుబాక నవీన్, గంగసీ కుమార్, గుడేటి సుగుణమ్మ, జెనిగె శ్రేయవర్ధిని, నల్ల మధు, బీఎస్పీ నాయకులు పాల్గొన్నారు.



ఈ నెల 8న యువ సంఘర్షణ సభ

నవ తెలంగాణ – ఎల్బీనగర్

సరూర్ నగర్ స్టేడియంలో ఈ నెల 8న జరిగే యువ సంఘర్షణ సభ లో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేస్తున్నట్లు ఏఐసీసీ ఇంచార్జి మానిక్ రావు ఠాక్రె, టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డిలు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం సభ ఏర్పాట్లను ఏఐసీసీ ఇంచార్జి, సెక్రటరీ మాణిక్రావు ఠాగూర్, ఏఐసీసీ సెక్రటరీ రోహిత్ చౌదరి, శివసేన రెడ్డి, సునీత రావు వేములవాడ వేమ్ నరేందర్ రెడ్డి, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నాయకులు డీసీసీ అధ్యక్షులు చల్ల నర్సింహారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మల్రెడ్డి రంగా రెడ్డి, దేప భాస్కర్ రెడ్డి, జక్కిడి ప్రభాకర రెడ్డి పరిశీలించారు. అనంతరం యువ సంఘర్షణ సభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. రేవంత్ రెడ్డి మాట్లాడుతూ హైదరాబాదు యూత్ డిక్లరేషన్ పేరుమీద యువ సంఘర్షణ సభను సరూర్ నగర్ స్టేడియంలో నిర్వహించనున్నట్లు తెలిపారు.



మే డే స్ఫూర్తితో కార్మికులు ఉద్యమించాలి

కేవీపీఎస్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ప్రకాష్ కారత్



నవతెలంగాణ – మీర్‌పేట్

మే డే స్ఫూర్తితో కార్మికులు ఉద్యమించాలని కేవీపీఎస్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి మస్కు ప్రకాష్ కారత్ పిలుపునిచ్చారు. మే డే వారోత్సవాల సందర్భంగా శుక్రవారం మీర్‌పేట్ చౌరస్తాలో కార్మికులకు ఆటల పోటీలు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా సీఐటీయూ రంగారెడ్డి జిల్లా నాయకుడు ఎం.సత్యనారాయణతో కలిసి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రకష్ మాట్లాడుతూ కార్మికుల రక్తం మడుగులో నుంచి పుట్టినదే ఎర్రజెండా అని అన్నారు. ఆ ఎర్ర జెండానే కార్మికులకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బాలాపూర్ మండల సీఐటీయూ కన్వీనర్ పెంటయ్య, దాసరి బాబు, మున్సిపల్ కార్మికులు యాదగిరి చారి, యాదగిరి, ఏ.పెంటయ్య కార్మికులు పాల్గొన్నారు.

సరూర్‌నగర్‌లో ఘనంగా మేడే వారోత్సవాలు

నవతెలంగాణ – ఎల్బీనగర్

సరూర్‌నగర్ సర్కిల్ లేబర్ అడ్డా వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో మేడే వారోత్సవాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా సర్కిల్ డీసీ కష్ణయ్య, రంగారెడ్డి జిల్లా సీఐటీయూ ప్రధాన కార్యదర్శి ఎం.చంద్రమోహన్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా చంద్రమోహన్ మాట్లాడుతూ మే డే 137వ వారోత్సవాల సందర్భంగా వారం రోజులు పాటు కార్మికులు వారి పిల్లల తోటి ఆట, పాటలతో మే డేను పండగలాగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం 29 చట్టాలను నాలుగు చట్టాలుగా కుదించి కార్మికుల నడ్డి విరిచే ప్రయత్నం చేస్తోందన్నారు. దీనిని వ్యతిరేకిస్తూ కార్మికులు మే డేను వారం రోజుల పాటు పండుగలా జరుపుకుంటున్నారని తెలిపారు. శనివారం సాయంత్రం 4గంటలకు మేడే వారోత్సవాల ముగింపు సభ ఉంటుందని, పెద్ద ఎత్తున కార్మికులు హాజరై జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సరూర్‌నగర్ సర్కిల్ సీఐటీయూ కన్వీనర్ మల్లె పాక వీరయ్య, సర్కిల్ సీపీఎం పార్టీ కార్యదర్శి సిహెచ్ వెంకన్న, కార్యవర్గ సభ్యులు జి.మనోహర్, కట్ట శ్రీనివాస్, ఎం.గోపి నాయక్, కడారి రాములు, సంధ్య, యశోద, సిహెచ్ నవీన్, పి.వెంకటేష్, బి.నరసింహ, పి.శ్రీనివాస్, అబ్బయ్య, వెంకటయ్య, బి.సైదులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



'పార్కుల సుందరీకరణకు చర్యలు తీసుకోవాలి'



నవతెలంగాణ – ఉప్పల్

చిల్కానగర్ డివిజన్‌లోని అన్ని పార్కులను సుందరీకరించేందుకు చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ సూచించారు. జీహెచ్ఎంసీ కార్యాలయంలో శుక్రవారం ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్ ఈఈ నాగేందర్, ఆర్టికల్చర్ డిపార్ట్‌మెంట్ మేనేజర్ మేధాతో కార్పొరేటర్ డివిజన్లలోని పలు పార్కుల సుందరీకరణ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్కులలో మౌలిక సదుపాయాలపై రెండు డిపార్ట్‌మెంట్లు సమన్వయంతో పని చేయాలని సూచించారు. బ్యాంక్ కాలనీ, బాలాజీ ఎంక్లేవ్‌లోని పార్కుల నేమ్ బోర్డ్ ఎత్తు పెంచాలన్నారు. నార్త్ కళ్యాణ్‌పురి పార్కులో వాకింగ్ ట్రాక్, పిల్లలకు క్రీడా సామాగ్రి, ప్రహరీగోడపై ఫెన్సింగ్(ట్రెంచ్), ఓపెన్ జిములు, సిమెంటు కుర్చీలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈ రాజ్ కుమార్, టెక్నికల్ అసిస్టెంట్ సుష్మ, నర్సింగ్ రావు, బీఆర్ఎస్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణపై స్పష్టత ఇవ్వాలి

మహాజన సోషలిస్టు పార్టీ ఎల్బీనగర్ ఇన్‌చార్జి బత్తిని సుధాకర్

నవతెలంగాణ –హయత్ నగర్

ఎస్సీ వర్గీకరణపై బీఎస్పీ అధినేత మాయావతి స్పష్టత ఇవ్వాలని మహాజన సోషలిస్టు పార్టీ ఎల్బీనగర్ ఇన్‌చార్జి బత్తిని సుధాకర్ డిమాండ్ చేశారు. ఎల్బీనగర్ అంబేద్కర్ విగ్రహం వద్ద మహాజన సోషలిస్ట్ పార్టీ నాయకులు శుక్రవారం సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 7న హైదరాబాద్ పర్యటనకు విచ్చేస్తున్న మాయావతి..29 ఏండ్లుగా ఎస్సీ వర్గీకరణ కోసం మందకష్ణ మాదిగ నాయకత్వంలో పోరాటం చేస్తున్న విషయాన్ని ఇప్పటికైనా గుర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహాజన సోషలిస్ట్ పార్టీ నాయకులు రాజు, శేఖర్, బుజ్జన్న, ప్రమోద్, ప్రకాష్, మౌలాలి తదితరులు పాల్గొన్నారు.



7న అంబేద్కర్ విగ్రహావిష్కరణ



నవతెలంగాణ – ఘట్కేసర్

ఈ నెల 7న గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ కార్యాలయం ఎదురుగా అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర మాల మహానాడు ఉపాధ్యక్షుడు చిప్పల నర్సింగ్ రావ్ తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం విగ్రహ ఆవిష్కరణ ఆహ్వాన పత్రికను విడుదల చేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ గడ్డం మహేష్, ఉపాధ్యక్షులు పడిగం ఆంజనేయులు, ఘట్కేసర్ మండల అధ్యక్షులు గనుమాల మల్లేష్, ఘట్కేసర్ మండల కార్యదర్శి గుమ్మడి మురళీ మోహన్, గుమ్మడి శ్రీనివాస్, గుమ్మడి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

పత్రికా విలేకరులకు సన్మానం

నవతెలంగాణ – వనస్థలిపురం

వైదేహినగర్ నార్త్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు పోగుల రాంబాబు, అసోసియేషన్ సభ్యులు ప్రపంచ పత్రికా దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం పత్రికా విలేకరులను ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమం వైదేహినగర్ నార్త్ కాలనీ రోడ్ నెంబరు 1లో త్వరలో చిల్డ్రన్ పార్కుగా అభివద్ధి చెందబోయే ప్రదేశంలో జరిగింది. ఈ సందర్భంగా రోడ్ నెంబరు 1 పార్కులో టెండర్ ప్రక్రియలో ఉన్న బోర్ వెల్ ను కాంట్రాక్టర్ కు కేటాయించినట్లు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి , బీఎస్ రెడ్డి డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు కటిక రెడ్డి అరవింద్ రెడ్డికి అసోసియేషన్ కాలనీ వాసుల తరపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు రాజేందర్ రెడ్డి, వేణు గోపాల్, నాగరాజ్, కష్ణ, శ్రీనివాస్, కోటేశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.



వికలాంగులకు బస్ పాసుల పంపిణీ



నవ తెలంగాణ-అబ్దుల్లాపూర్ మెట్

మజీద్ పూర్ గ్రామానికి చెందిన 40 మంది వికలాంగులకు సర్పంచ్ పోచంపల్లి సుధాకర్ రెడ్డి శుక్రవారం బస్ పాసులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులకు చేయూతగా బస్ పాసులు ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ హైదరాబాద్ డిపో–2 అధికారులు అంజయ్య, శివరాజు, వికలాంగులు రమేష్, యాదగిరిచారి, బాలశెట్టి తదితరులు పాల్గొన్నారు.

'సబితా ఇంద్రారెడ్డితోనే అభివృద్ధి సాధ్యం'



నవ తెలంగాణ – చైతన్యపురి

మహేశ్వరం నియోజకవర్గ అభివృద్ధి మంత్రి సబితా ఇంద్రారెడ్డితోనే సాధ్యమని బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద శర్మ అన్నారు. మంత్రి జన్మదినం సందర్భంగా క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా ఆమెను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్కేపురం డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్, న్యాలకొండ శ్రీనివాస్ రెడ్డి, మారోజు రామాచారి, సాజిద్, గొడుగు శ్రీనివాస్, కంచర్ల శేఖర్, పెంబర్తి శ్రీనివాస్, రమేష్ కురుమ, మురిశెట్టి శ్రీనివాస్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.



చైతన్యపురి :

తెలంగాణ విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి జన్మదినం సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపిన మహేశ్వరం నియోజకవర్గ బీఆర్ఎస్ సీనియర్ మైనార్టీ ఉద్యమ నాయకుడు మహమ్మద్ సలీమ్.



బోడుప్పల్ :

తెలంగాణ విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డికి శుక్రవారం తన క్యాంప్ కార్యాలయంలో బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి, మేడ్చల్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షుడు దర్గా దయాకర్‌రెడ్డిలు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

చైతన్యపురి :

రంగారెడ్డి జిల్లా మాదిగ యూత్ జేఏసీ అధ్యక్షుడు నక్క శరత్ కుమార్ ఆధ్వర్యంలో విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి, ఫొటో ఫ్రేమ్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ



బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి అరవింద శర్మ, ఆర్కేపురం డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్, నేలకొండ శ్రీనివాస్ రెడ్డి, కంచర్ల శేఖర్, తదితరులు ఉన్నారు.

చైతన్యపురి :

విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి జన్మదినం సందర్భంగా ఆర్కే పురం డివిజన్



బీఆర్ఎస్ ఉపాధ్యక్షుడు మహమ్మద్ జాహిద్ మంత్రిని మర్యాద పూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్ గౌడ్, జగన్, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

మీర్‌పేట్ :

తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి జన్మదినం సందర్భంగా నవ తెలంగాణ ప్రచురించిన నవ తెలంగాణ ప్రత్యేక ఎడిషన్‌ను శుక్రవారం మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆవిష్కరించారు. అనంతరం మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ప్రధాన కార్యదర్శి జేటావత్ శ్రీనివాస్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ దిండు భూపేష్ గౌడ్ ఆధ్వర్యంలో మాతదేవోభవ అనాథాశ్రమంలో అన్నదానం, పండ్లు



అందజేశారు. మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ సబితా ఇంద్రారెడ్డి తీగల విక్రమ్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్లు, కో అప్షన్ సభ్యులు పలు సేవా కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.



మీర్‌పేట్ :

మంత్రి సబితా ఇంద్రారెడ్డి జన్మదిన వేడుకల్లో భాగంగా నవ తెలంగాణ ప్రచురించిన నవ తెలంగాణ ప్రత్యేక సంచికను శుక్రవారం మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, కార్పొరేటర్లు ఏనుగుల అనిల్ కుమార్ యాదవ్, ఉయ్యాల నవీన్ గౌడ్, కో ఆప్షన్ సభ్యులు పల్లె జంగయ్య గౌడ్, నాయకులు సిద్దాల అంజయ్య, దాసరి సుదర్శన్, యాదగిరి తదితరులు చదివారు.



మీర్‌పేట్ :

మంత్రి సబితా ఇంద్రారెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు.



మీర్‌పేట్ :

మంత్రి సబితా ఇంద్రారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ వంతంగి మాధవి వెంకటేశ్వర్లు.



మంత్రి సబితా ఇంద్రారెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జేటావత్ శ్రీనివాస్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ దిండు భూపేష్ గౌడ్, కార్పొరేటర్ వేముల నర్సింహా తదితరులు.



మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్ల ఆధ్వర్యంలో శుక్రవారం రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఇబ్రహీం శేఖర్, కార్పొరేటర్లు పెద్దబావి శోభ ఆనంద్ రెడ్డి, సూర్లగంటి అర్జున్, పెద్దబావి



శ్రీనివాస్ రెడ్డి, బీమిడి స్వప్న జంగారెడ్డి, సంరెడ్డి స్వప్న వెంకట్ రెడ్డి, బోయపల్లి దీపిక శేఖర్ రెడ్డి, యాతం పవన్ కుమార్ యాదవ్, లీక్కి మమత కష్టారెడ్డి ముత్యాల లలిత కష్ణ, ఏనుగు రాంరెడ్డి, శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్లాట్ కబ్జాకు యత్నం

ఎన్ఆర్ఐ కుటుంబ సభ్యుల ఆరోపణ

నవతెలంగాణ-పోచారం



తన సొంత ప్లాట్‌ను కబ్జా చేసేందుకు వి.జంగారెడ్డి, భగవాన్ రెడ్డి అనే వ్యక్తులు కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఈ సంజీవరావు అనే ఎన్ఆర్ఐ కుటుంబసభ్యులు ఆరోపిం చారు. శుక్రవారం నారపల్లిలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో సంజీవరావు కుటుంబసభ్యులు మాట్లాడుతూ 30 ఏండ్ల కిందట ఘట్‌కేసర్ మండలం కొర్రముల విలేజీ భరత్‌నగర్ కాలనీ సర్వేనంబర్ 795/1ఏ లో 11,575 చదరపు గజాల్లో లేవుట్ చేశారని తెలిపారు. సంజీవరావు అత్తగారు గిఫ్ట్ కింద ప్లాట్ నెంబర్ 8,14 సుమారు 500 గజాలు కొనిచ్చారని చెప్పారు. ప్రస్తుతం కరెంట్ బిల్లు, ఎల్ఆర్ఎస్ కూడ కట్టామన్నారు. ఇన్ని రుజులు ఉన్నా రెవెన్యూ ఆఫీసర్లకు తమ ప్లాట్ కబ్జా చేస్తున్నారని తెలిపినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని వారు ఆరోపించారు. ఇప్పటికైనా కబ్జాకోరుల నుంచి తమ ప్లాట్‌ను కాపాడాలని, మంత్రి మల్లారెడ్డి జోక్యం చేసుకుని తమకు న్యాయంచేయాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు శ్రీనివాస్ పాల్గొన్నారు.



అనుమానాస్పద స్థితిలో
అదృశ్యమైన బాలుడి మృతదేహం లభ్యం

నవతెలంగాణ – ఘట్కేసర్

అనుమానాస్పద స్థితిలో అదృశ్యమైన బాలుడి మృతదేహం శుక్రవారం లభ్యమైంది. ఈ ఘటన ఘట్కేసర్ పోలీసుస్టేషన్ పరిధి కొండాపూర్ లో చోటుచేసుకుంది. సీఐ అశోక్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... ఘట్కేసర్ మున్సిపాలిటీ, కొండాపూర్‌కు చెందిన పల్లపు లక్ష్మి తన ఆడపడుచు వరలక్ష్మి తన కుమారుడు పల్లపు సంతోష్(12)లతో కలిసి ఈ నెల 3న దుస్తులు ఉతకడానికి మంగలోనికుంటకు వెళ్ళారు. తల్లి దుస్తులు ఉతికే పనిలో నిమగ్నమై ఉండగా.. సంతోష్ అదశ్యమైన విషయం తెలిసిందే. సంతోష్ ప్రమాదవశాత్తు చెరువులో పడి ఉంటాడని భావించిన తల్లి లక్ష్మి బంధువులకు, పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పోలీసులు మూడురోజుల పాటు రాచకొండ విపత్తు నిర్వాహణ బందం, గజ ఈతగాళ్ళతో చెరువులో గాలింపు చర్యలు చేపట్టినా ఫలితం లేకుండా పోయింది. కాగా మూడో రోజు శుక్రవారం ఉదయం చెరువు సమీపంలో ఉన్న వాసవీ వెంచర్ మ్యాన్ హోల్ లో బాలుడి శవం ఆచూకీ లభ్యమైంది. పోలీసులు మ్యాన్ హోల్ లోఉన్న బాలుడి శవాన్ని వెలికితీశారు. పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. తర్వాత మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ అశోక్ రెడ్డి తెలిపారు.

మత విద్వేషాలతో ప్రజల మధ్యన చిచ్చుపెడుతున్న బీజేపీ

మాజీ ఎమ్మెల్యే కొండిగారి రాములు

నవతెలంగాణ-తుర్కయాంజల్

బీజేపీ ప్రభుత్వం మత విద్వేషాలతో ప్రజల మధ్యన చిచ్చు పెడుతుందని మాజీ ఎమ్మెల్యే కొండిగారి రాములు ఆరోపించారు. ఇంటింటికీ సీపీఐ కార్యక్రంలో భాగంగా శుక్రవారం భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) మున్సిపాలిటీ సమితి ఆధ్వర్యంలో చేపట్టిన బీజేపీ కో హటావ్ దేశ్ కో బచావ్ పోరు బాట పాదయాత్రను తుర్కయంజాల్ చౌరస్తాలో పార్టీ సీనియర్ నాయకులు, ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే కొండిగారి రాములు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ఓరుగంటి యాదయ్య నాయకత్వం వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రధాని మోడీ విధానాల వల్ల దేశ ప్రజల తీవ్రమైన సమస్యలను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రభుత్వ పాలనలో కార్పొరేటర్ల జోక్యం పెరిగిందని అన్నారు. ఈ యాత్రలో ఏ. కాటం రాజు సుందరమ్మ, విజయ, అనురాధ, సమ్రెడ్డి శేఖర్ రెడ్డి, చిట్టి, భాస్కర్, శ్రీకాంత్, డి.యాదయ్య, శ్రీనివస్, పార్టీ సీనియర్ నాయకులు అలిముద్దీన్, ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి పూల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా బుద్ధుడి జయంతి వేడుకలు

నవతెలంగాణ – వనస్థలిపురం

బుద్ధుడి 2567 జయంతి వేడుకలను శుక్రవారం వనస్థలిపురం డివిజన్ పరిధిలోని చింతలగుంటలోని వాసవి శ్రీనిలయం గ్రిడేట్ కమ్యూనిటీలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కమ్యూనిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రపంచానికే బుద్ధుడు విశ్వ గురువని, ఆయన మార్గాన్ని అనుసరిస్తూ తమ జీవితాల్ని సరిదిద్దుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గొర్రెపాటి నరసింహ ప్రసాద్, శంకర్, అక్బర్ షేక్, సంజీవ రావు, ఎల్లయ్య, విజయ్ కుమార్, నాగళ్ళ శ్రీనివాస రావు, అచ్యుత రామ్, అలివేలు మంగ పాల్గొన్నారు.

ఘనంగా ఉప్పల శ్రీనివాస్ గుప్త జన్మదిన వేడుకలు





నవతెలంగాణ –నాగోల్

రాష్ట్ర పర్యాటక అభివద్ధి సంస్థ మాజీ చైర్మన్, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ జాతీయ కార్యదర్శి, ఉప్పల్ ఫౌండేషన్ చైర్మన్ ఉప్పల శ్రీనివాసగుప్త జన్మదిన వేడుకలను శుక్రవారం బీఆర్ఎస్ కార్యకర్తలు, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ నాయకులు, ఉప్పల్ ఫౌండేషన్ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 51 మంది బ్రాహ్మణులకు, పూజారులకు నిత్యావసర సరుకులతో పాటు, ఆర్థిక సాయాన్ని శ్రీనివాసు గుప్త అందించారు. అనంతరం పేద మహిళలు, జీహెచ్ఎంసీ కార్మికులకు సుమారు 500 మందికి చీరలు పంపిణీ చేశారు. ఇంకా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. పదిమంది పేదింటి ఆడబిడ్డల వివాహాలకు మంగళసూత్రం, మెట్టెలు, చీర, గాజులను అందజేశారు. అంతకుముందు గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో భాగంగా ఫంక్షన్ ఆవరణలో 51వ జన్మదినం సందర్భంగా శ్రీనివాస గుప్తా 51 మొక్కలు నాటారు.

చైతన్యపురి :

టూరిజం అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త జన్మదిన వేడుకలను శుక్రవారం రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ సీనియర్ మైనార్టీ నాయకులు, హరీష్ రావు సేవాసమితి అధ్యక్షుడు ఎస్కే మహమ్మద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గుప్తని కలిసి, శాలువా కప్పి, నోటు పుస్తకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సోమేశ్వర రావు, ఇస్మాయిల్, ఎండీ రఫీ బాబా, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



ఎంప్లాయిస్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-కాప్రా



చర్లపల్లి పారిశ్రామిక ప్రాంతంలోని శివప్ర క్రేన్ , ఆశిష్ క్రేన్ ఎంప్లాయిస్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం శుక్రవారం జరిగింది ఈ సమావేశంలో కార్మికులందరూ అనేక అంశాల పైన చర్చించారు. కంపెనీ స్థితిగతులు, కార్మికుల స్థితిగతులు, మారుతున్న కార్మిక చట్టాలు ఇలా అనేక అంశాలపైన మాట్లాడారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. యూనియన్ అడ్వైజర్‌గా జె. రాఘవరావు, గౌరవాధ్యక్షులుగా జె. చంద్రశేఖర్, యూనియన్ ప్రెసిడెంట్‌గా జి. శ్రీనివాసులు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బీవీ. సత్యనారాయణ అదేవిధంగా శివప్రక్రేన్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శిగా ఎస్కే రసూల్, ఆసీస్ క్రేన్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శిగా పి. శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్మికుల హక్కుల కోసం ,మంచి వేతన ఒప్పందాలు చేసేదానికి కార్మికుల సమస్యలు పరిష్కరించడానికి వారికి ఎల్లవేళలా తోడు ఉంటామని నూతన అధ్యక్షులు జి శ్రీనివాసులు తెలియజేశారు.

బెంగళూరులో పత్తికుమార్ ప్రచారం

నవతెలంగాణ-కాప్రా



కర్ణాటక శాసనసభ ఎన్నికల్లో భాగంగా సీవీ రామన్ నగర్ బెంగళూరు నియోజకవర్గానికి పత్తి కుమార్‌కు అబ్జర్వర్‌గా బాధ్యతలు ఇచ్చినందున కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆనంద్ కుమార్‌తో కలిసి ఆయన ప్రచారం చేశారు. ఈ సందర్భంగా పత్తి కుమార్ మాట్లాడుతూ ప్రజల నుంచి పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీకి మద్దతు లభిస్తుంది అన్నారు కర్ణాటక రాష్ట్రంలో డీకే శివకుమార్ నేతత్వంలో కాంగ్రెస్ భారీ మెజారిటీతో గెలిచి ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్
- కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



నవతెలంగాణ-బేగంపేట్

అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభివద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. శుక్రవారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని తన నివాసం వద్ద 90 మంది లబ్దిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ పథకం కింద ఒక లక్ష 116 రూపాయలు చొప్పున మంజూరైన ఆర్థిక సహాయం చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద, మధ్య తరగతి కుటుంబాలు ఆడబిడ్డ పెండ్లికి పడే ఇబ్బందులను దష్టిలో ఉంచుకొని ఈ పథకాన్ని తీసుకొచ్చామని తెలిపారు. అలాగే వద్దులు, వితంతువులకు, వికలాంగులకు ఆసరా పెన్షన్ కింద నెలనెలా ఆర్థిక సహాయం అందిస్తూ వారి ఆత్మగౌరవాన్ని ప్రభుత్వం మరింత పెంచిందని చెప్పారు. ప్రభుత్వ ఆస్పత్రులను కోట్లాది రూపాయల వ్యయంతో అభివృద్ధి చేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు, వైద్య పరీక్షలు, మందులు ఉచితంగా అందిస్తున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్‌లు కొలన్ లక్ష్మి బాల్ రెడ్డి, మహేశ్వరి, మాజీ కార్పొరేటర్‌లు నామన శేషకుమారి, అత్తిలి అరుణ గౌడ్, తహసీల్దార్ విష్ణు సాగర్ తదితరులు ఉన్నారు.

ఘనంగా కారల్ మార్క్స్ 205వ జయంతి

నవతెలంగాణ-కాప్రా



సీపీఐ(ఎం) మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈసీఐఎల్ కమలానగర్ లోని జిల్లా ఆఫీసు నందు కారల్ మార్క్స్ 205వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కమ్యూనిస్టు ప్రణాళిక ప్రస్తుత పరిస్థితులపై సదస్సును నిర్వహించారు. జిల్లా కమిటీ సభ్యుడు పి వెంకట్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సీనియర్ పార్టీ నాయకులు శ్రీమన్నారాయణ కమ్యూనిస్టు ప్రణాళిక గురించి, దానిలోని ముఖ్యమైన అంశాల గురించి హాజరైన సభ్యులకు రాతపూర్వకంగా తెచ్చిన రిపోర్టును చదివి వినిపించారు. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోమటి రవి, పీఎస్ఎన్ మూర్తి, జీ యాదగిరిరావులు మాట్లాడుతూ మార్క్సిజం అజయమైనదని ప్రపంచం నేడు ప్రస్తుత ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కోవడానికి మార్క్సిజాన్ని అధ్యయనం చేస్తుందని అనేక దేశాల్లో యువత మార్క్స్ రాసిన కమ్యూనిస్టు ప్రణాళికను అధ్యయనం చేస్తున్నదని అన్నారు. మార్క్సిజం ఒక వర్గ దోపిడీనే కాకుండా మొత్తం ప్రపంచాన్ని ఆచరణాత్మకమైన మార్పు తీసుకురావడానికి దోపిడీ లేని సమాజాన్ని ఎలా నిర్మించుకోవచ్చు తెలియజేశారన్నారు,. దాన్ని అనుసరించి రష్యాలో లెనిన్ సోషలిస్టు వ్యవస్థను ఏర్పాటు చేసి విప్లవాన్ని జయప్రదం చేయగలిగాడని ఆ తరువాత అనేక దేశాల్లో విప్లవం జయప్రదం అయింది అన్నారు మనదేశంలో మార్క్సిజాన్ని అన్వయించి విప్లవాన్ని సాధించేందుకు సీపీఐ(ఎం) కషి చేస్తున్నదని తెలిపారు. నేడు కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరికి వ్యతిరేకంగా ప్రజలందరినీ కూడగట్టి పోరాడాల్సిన అవసరం ఉన్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో జి శ్రీనివాసులు, ఎం శ్రీనివాసరావు, సోమయాచారి, ఆర్ఎస్ఆర్ ప్రసాద్, సీసీ రాజు తదితరులు పాల్గొన్నారు

గొప్ప ఆలోచనాపరుడు కారల్ మార్క్స్

- సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బోస్



నవతెలంగాణ-కాప్రా

ప్రపంచ జనావళి దోపిడీ నుంచి విముక్తి పొందడానికి కావలసిన సిద్ధాంతాన్ని అందించిన గొప్ప ఆలోచనాపరుడు కార్ల్ మార్క్స్ అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.ఎస్ బోస్ అన్నారు. కార్ల్ మార్క్స్ 205వ జయంతిని పురస్కరించుకుని ఈసీఐఎల్‌లోని నీలం రాజశేఖర్ రెడ్డి భవన్ లో సీపీఐ కాప్రా సమితి ఆధ్వర్యంలో మార్క్స్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మార్క్సిజం లెనిజం వర్ధిల్లాలి అని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బోస్ మాట్లాడుతూ మార్క్స్ జర్మన్ శాస్త్రవేత్త, తత్త్వవేత్త, ఆర్థికవేత్త, సామాజికవేత్త, పాత్రికేయుడు, సోషలిస్టు విప్లవకారుడన్నారు. 1848 నాటి కరపత్రమైన కమ్యూనిస్ట్ మేనిఫెస్టో సుప్రసిద్ధమైనదని ఉద్ఘాటించారు. తదుపరి కాలపు మేధో, ఆర్థిక, రాజకీయ చరిత్రను మార్క్స్ రచనలు ఎంతో ప్రభావితం చేసాయన్నారు. కమ్యూనిస్టు పార్టీ ప్రణాళిక రచనలో మార్క్స్ చారిత్రక భౌతిక వాద దక్కోణంలో చరిత్రను వివరిస్తూ సమాజపు చరిత్రంతా పీడిత వర్గాల అంటే పాలక, పాలిత వర్గాల మధ్యన జరిగిన సంఘర్షణల చరిత్రే అని వ్యాఖ్యానించాడన్నారు.. ఈ గ్రంథలోనే పెట్టుబడిదారులు శ్రామిక వర్గం సష్టించే అదనపు విలువను దోపిడీ చేసే విధానాన్ని సిద్ధాంతీకరించాడని తెలిపారు. ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం. నర్సింహా మాట్లాడుతూ మార్క్స్ రచనల ప్రభావం కార్మికోద్యమంతో పాటు ఆయన విధానాలు, సిద్ధాంతాలు, మార్క్సిజం లేక శాస్త్రీయ సామ్యవాదంగా పేరు గాంచాయన్నారు. కార్ల్ మార్క్స్ చేసిన పెట్టుబడిదారీ ఆర్థిక విశ్లేషణ మరియు చారిత్రక భౌతికవాద సిద్ధాంతాలు, వర్గ పోరాటం, అదనపు విలువ, కార్మిక వర్గ నియంతత్వం మొదలైన సూత్రీకరణలన్నీ కూడా ఆధునిక సామ్యవాద సిద్ధంతానికి పునాదిగా నిలిచాయన్నారు. మార్క్స్ సిద్ధాంతాలన్నీ ఆయన మరణానంతరం అనేక మంది సోషలిస్టులచే పరిశీలించబడ్డాయని వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి జీ. దామోదర్ రెడ్డి,సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్. శంకర్ రావు, ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ధర్మేంద్ర, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు సత్య ప్రసాద్, సీపీఐ నేతలు నర్సింహా, బాబు రావు, ఏఐటీయూసీ కాప్రా మండల కార్యదర్శి మిరియాల సాయిలు పాల్గొన్నారు.

ముగిసిన జన విజ్ఞాన వేదిక వేసవి శిక్షణ శిబిరం



నవతెలంగాణ-కాప్రా

జనవిజ్ఞాన వేదిక కాప్రా, కీసర, మల్కాజిగిరి మండల కమిటీల ఆధ్వర్యంలో స్థానిక ఆక్స్‌ఫర్డ్ మోడల్ హై స్కూల్ శ్రీకష్ణ నగర్ కాలనీలో వేసవి శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహభరితంగా పాల్గొన్నారని జన విజ్ఞాన వేదిక కాప్రా, మల్కాజిగిరి మండల ప్రధాన కార్యదర్శులు సిహెచ్ ప్రభాకర్, శివ ప్రసాద్ తెలిపారు.

ఈ సమ్మర్ క్యాంప్ ముగింపు కార్యక్రమం శుక్రవారం జరిగింది. ముఖ్యఅతిథులుగా జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు పిట్టల నాగరాజు, ఆక్స్‌ఫర్డ్ మోడల్ స్కూల్ కరస్పాండెంట్ రేణుక, కనకరాజు గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జనవిజ్ఞాన వేదిక మేడ్చల్ అధ్యక్షులు పిట్టల నాగరాజు మాట్లాడుతూ ఈ సమ్మర్ క్యాంపులను జిల్లావ్యాప్తంగా నిర్వహిస్తున్నామని, నిర్వహిస్తున్న మండల కమిటీలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సమ్మర్ క్యాంపులు ప్రతీ విద్యార్థి విషయాన్ని ప్రశ్నించడం, స్వతగా చేయడం ద్వారానే నేర్చుకునే విషయాలను నేర్పుతోందని, సనాతనంగా వస్తున్న అనేక మూఢనమ్మకాలను విడాల్సిన అవసరం ఉందని, ప్రతి ఒక్కరూ శాస్త్ర దక్పథం అలవాటు చేసుకోవాలని తద్వారానే విద్యార్థులు యువత భారతదేశ భావి పౌరులుగా దేశ నిర్మాతలుగా ఎదుగుతారని వారన్నారు. ఈ సమ్మర్ క్యాంపునకు ఆర్థిక సహాయంతో పాటు నిర్వహణకు తోడ్పాటునందించిన ఆక్స్‌ఫర్డ్ మోడల్ హైస్కూల్ యాజమాన్యానికి వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం కరస్పాండెంట్ రేణుక , బీఆర్.ఎస్ నాయకులు కనకరాజు గౌడ్ ఈ సమ్మర్ క్యాంపునకు వచ్చిన విద్యార్థిని విద్యార్థులకు సర్టిఫికెట్లను, పుస్తకాలను అందించారు. ఈ వేసవి శిక్షణ శిబిరంలో జన విజ్ఞాన వేదిక కాప్రా మండల ఉపాధ్యక్షులు జెన్నీ శివ శంకర్ రెడ్డి, సీనియర్ నాయకులు సోమయాచారి , బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకులు బండి నర్సింగ్ రావు, రామకష్ణ, వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

సమస్యల శాశ్వత పరిష్కారానికి చర్యలు

- కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్



నవతెలంగాణ -నేరేడ్ మెట్

డ్రయినేజీ సమస్యలు శాశ్వత పరిష్కారానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని 133 మచ్చ బొల్లారం డివిజన్ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ అన్నారు. శుక్రవారం ఆయన డివిజన్ పరిధిలోని సత్యం ఎన్‌క్లేవ్ ఎన్ఆర్ సంజీవ్ రెడ్డి గార్డెన్ మెయిన్ రోడ్డు వద్ద రూ. 13 లక్షల వ్యయంతో 250 మీటర్ల పొడవు చేపట్టనున్న యూజీడీ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ మచ్చ బొల్లా రం డివిజన్ సమగ్రాభివద్ధికి కషి చేస్తున్నట్లు చెప్పారు. ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు సహకారంతో డివిజన్ ను అన్ని విధాలుగా అభివద్ధి చేసి ,ఆదర్శవంతంగా నిలుపుతానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వాటర్ బోర్డు మేనేజర్ సుజయ్, బీఆర్ఎస్ నాయకులు సురేందర్ రెడ్డి, శ్రీశైలం, శ్రవణ్ కుమార్, శోభన్, కష్ణ, వెంకటేష్, ఆనంద్, వెంకట్ గౌడ్, సతీష్, దేవేందర్, ఆనంద్, ఆర్‌డబ్ల్యూఏలు విజయ్ కష్ణ, మురళీ, మల్లేష్, మురళీ, ఈశ్వర్ రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, నర్సింగరావు, విజయారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'బుద్ధుని జ్ఞాన మార్గం.. సమాజానికి స్ఫూర్తిదాయకం'



- కమిటీ అధ్యక్షుడు మండల సురేందర్

నవతెలంగాణ-జవహర్‌నగర్

బుద్ధుని జ్ఞానమార్గం సమాజానికి ఎంతో స్ఫూర్తిదాయకమని,మనిషికి నిజమైన ఆనందం లభించేది అతడి ఆలోచనలేనని మహనీయుల ఉత్సవ కమిటీ అధ్యక్షుడు మండల సురేందర్ అన్నారు. శుక్రవారం గౌతమ బుద్ధుని జయంతిని పురస్కరించుకొని మహనీయుల ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కార్పొరేషన్‌లోని అంబేద్కర్‌నగర్ నలందా బౌద్ధ విహార్‌లో బుద్ధుని విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల సురేందర్ మాట్లాడుతూ బుద్ధుని ఆలోచన విధానంలో ప్రజలందరూ పయనించాలని, ద్వేషాన్ని దూరం చేయడంలో ప్రేమ తప్ప మరొకటి లేదని అన్నారు. శాంతియుత వాతావరణంలో ఏదైనా సాధించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహనీయుల కమిటీ సభ్యులు పరుశురాం, వెంకటేశ్,పద్మరావు, రాహుల్కథం, తదితరులు పాల్గొన్నారు.

పేదలకు కంటి వెలుగులు నింపుతున్న మధురా చారిటబుల్ ట్రస్ట్

నవతెలంగాణ-నాచారం



పేదలకు కంటి ఆపరేషన్‌లు చేపట్టి వెలుగులను ప్రసాదిస్తున్న మధురా చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ చైర్మెన్, కాంగ్రెస్ ఉప్పల్ నాయకుడు రాగిడి లక్ష్మారెడ్డి. శుక్రవారం నాచారం డివిజన్ పరిధిలోని బాబా నగర్ సెయింట్ ఎంజిల్స్ హై స్కూల్ వద్ద మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా కంటి పరీక్షలు నిర్వహించి 110 మందికి కంటి ఆపరేషన్లు చేయించి అద్దాలను పంపిణీ చేసినట్టు వారు పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ.. సామాజిక సేవా కార్యక్రమాలను మధురాచారి ట్రబుల్ ట్రస్ట్ విస్తతంగా చేపట్టి ఉప్పల్ నియోజకవర్గంలోని పేదలకు బాసటగా నిలుస్తుందని అన్నారు. ఎందరో అభాగ్యులకు చూపును అందిస్తూ వారి జీవితాల్లో వెలుగులు నింపేందుకు ట్రస్ట్ ఎప్పుడూ ముందుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ నాయకులు పసియుద్దీన్, నాయకులు భద్రయ్య, సంతోష్ చందు యాదవ్, మల్లేష్ యాదవ్, మున్ని బేగం, లీలావతి, భారతమ్మ, సుజాత నాయక్, లక్ష్మి ప్రభాకర్, గ్యార కిరణ్, రాకేష్, సాయి రెడ్డి, రఘు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

కారల్ మార్క్స్‌కు నివాళ్లు

నవతెలంగాణ-నేరేడ్ మెట్



మార్క్సిస్టు మహోపాధ్యాయుడు కారల్ మార్క్స్ 205వ జయంతిని శుక్రవారం నేరేడ్‌మెట్ డివిజన్ పరిధిలోని ఆర్కేపురం, అంతయ్య కాలనీలలో ఎస్ఎఫ్ఐ నాయకురాలు సోమనపల్లి హారిక, సీపీఐ(ఎం) మల్కాజిగిరి మండల కమిటీ నాయకులు బంగారు నర్సింగరావుతో కలిసి కారల్ మార్క్స్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడు తూ... ప్రపంచ వ్యాప్తంగా వర్గ పోరాటాలే సమాజ మార్పునకు నాంది పలుకుతాయన్నారు. సమాజ పరిణామ క్రమాన్ని శాస్త్రీయంగా విశ్లేషించి ,నిర్దిష్ట పరిస్థితులకు అనుగుణంగా నిర్దిష్టమైన కార్యచరణ రూపొందించడమే మార్క్సిజం అన్నారు. డివైఎఫ్ఐ యువజన నాయకులు ఎస్.నవీన్, కట్టప్ప, సీపీఐ(ఎం) నాయకులు టి.నర్సమ్మ, ఎస్. నాగమణి, స్వప్న, విజయ, గండమ్మ , లత , సరోజ, నిరోష, మంజుల , రమణమ్మ , బుజ్జమ్మ , యాదమ్మ పాల్గొన్నారు.

పట్టపగలు వీధి దీపాల వెలుగు

నవతెలంగాణ-నాచారం



నాచారం డివిజన్ పరిధిలోని న్యూ రాఘవేంద్ర నగర్‌లో పట్టపగలే వీధి దీపాలు వెలుగుతున్నాయి. 'రెప్పపాటు కరెంటు పోదంటే ఇదేనేమో..? వీధి దీపాలు వేయడం తప్ప ఆర్పేయడం ఉండదు' అంటూ స్థానిక ప్రజలు ఎద్దేవా చేస్తున్నారు. విద్యుత్ అధికారుల పర్యవేక్షణ లోపం.. సిబ్బంది నిర్లక్ష్యం నిండు చంద్రుడు పట్టపగలు కనిపిస్తున్నట్టుగా వీధి దీపాలు వెలుగులు దర్శనమిస్తున్నాయని స్థానికులు విమర్శిస్తున్నారు. ఎల్ఈడి కదా..! ఎంత కాల్చుకున్నా ఏమైతది అన్నట్టుగా వదిలేస్తున్నారేమో.. 24 గంటలు వీధి దీపాలు వెలుగుతూనే ఉంటాయి. పగలు వీధి దీపాలు బంద్ చెయ్యమని ఫిర్యాదు చేసిన కన్నెత్తి చూసే నాథుడు లేడని పలువురు ఆరోపిస్తున్నారు. పగలు రాత్రి అనే తేడా లేకుండా వీధి దీపాలు వెలుగులు పంచుతూ విద్యుత్ బిల్లులు మోతలు మోగిస్తున్నా జీహెచ్ఎంసీ విద్యుత్ శాఖ అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. వీధి లైట్లు రాత్రి వేసి పగలు బంద్ చేయాలన్న సోయి విద్యుత్ సిబ్బందికి లేకపోవడంతో వీధి దీపాల వెలుగులతో విద్యుత్ బిల్లు ఇబ్బడి ముబ్బడిగా వస్తోందని తెలుస్తోంది. ప్రజాధనం విచ్చలవిడిగా విద్యుత్ రూపంలో కాల్చివేస్తున్నా పర్యవేక్షించవలసిన అధికారులు పత్తాకు లేరని.. సిబ్బంది నిర్లక్ష్యం, అధికారుల అలసత్వం ప్రజలపై కరెంటు భారం పడుతుందని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పట్టపగలు వెలుగుతున్న వీధి దీపాల నిర్వహణ పై దష్టి పెట్టి విద్యుత్ వధా కాకుండా చర్యలు తీసుకోవాలని న్యూ రాఘవేంద్ర నగర్ వాసులు అందరు కోరుతున్నారు

మౌలిక సదుపాయాల కల్పనలో ప్రభుత్వం విఫలం



- నందికంటి శ్రీధర్

నవతెలంగాణ- నేరేడ్ మెట్

మల్కాజిగిరి నియోజకవర్గంలో ప్రజలకు అవసరమైన కనీస సదుపాయాలు కల్పనలో బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి వ్యవహరిస్తోందని కాంగ్రెస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు నందికంటి శ్రీధర్ అన్నారు. హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా శుక్రవారం వినాయకనగర్ డివిజన్ పరిధిలోని శ్రీ సాయి నగర్, గోకుల్ నగర్ లో ఆయన విస్తతంగా పర్యటించి కరపత్రాలను పంపిణీ చేశారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపిస్తే చేయబోతున్న పనులు, సంక్షేమ కార్యక్రమాలు ఆయన ప్రజలకు తెలియజేశారు. కలుషిత మంచినీరు, దోమలు, రోడ్ల సమస్యలతో పాటు, డ్రయినేజీ రోడ్డుపై పొంగుతున్నా పట్టించుకునే వారు లేరని సమస్యలు పరిష్కరించాలని స్థానికులు ఆయనను కోరారు. ఏనాడూ అధికారులు, పాలకులు తమ బస్తీకి వచ్చి తమ సమస్యలు అడగలేదని, తాము ఫిర్యాదు చేసినా ఫలితం లేదని స్థానిక ప్రజలు శ్రీధర్ కు తమ గోడు చెప్పుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు స్పందించి కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని లేని పక్షంలో ప్రజలతో కలిసి ధర్నాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వినాయకనగర్ డివిజన్ అధ్యక్షులు సంతోష్ ముదిరాజ్ మీడియా కన్వీనర్ గుత్తి రామచందర్ ఎంఆర్ శ్రీనివాస్ యాదవ్, చాకో, యు.సాయికుమార్, దుర్గా సాయి, నరసింహ గౌడ్, గిరి యాదవ్, సురేందర్ రెడ్డి, బాల కష్ణ, పిడుగు వెంకటేష్, మోమిన్ భాష, ఆశ, సాయి రాం, హనుమంతు యాదగిరి, కీర్తి గణేష్, సుబ్బా రెడ్డి, ఓజాల్ తదితరులు పాల్గొన్నారు.

'ఉద్యమ నాయకుడు రవి సేవలు చిరస్మరణీయం'

నవతెలంగాణ-జవహర్‌నగర్



ప్రజా ఉద్యమ నాయకుడు మేడ రవి సేవలు చిరస్మరణీయమని, ఆయన లేనిలోటు తీర్చలేనిదని మేడ జోత్స్న అన్నారు. శుక్రవారం జవహర్ నగర్ లోని దళిత సంక్షేమ భవన్‌లో పీవోడబ్ల్యూ నాయకురాలు పుణ్యవతి ఆధ్వర్యంలో కామ్రేడ్ కారల్ మర్క్స్ జయంతిని పురస్కరించుకొని డాక్టర్ మేడ రవి యాదిలో 137వ మేడే సభ నిర్వహించారు. ముఖ్య అతిథిగా మేడ రవి సతీమణి జోత్స్న హాజరై అంతర్జాతీయ విప్లవ కార్మిక వర్గానికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ దేశంలో మతోన్మాద శక్తులు ప్రజల మధ్య విద్వేషాలు సష్టిస్తున్నారని, కార్పొరేటీకరణ, కాషాయికరణ మునుపెన్నడులేనంత స్పష్టంగా కనిపిస్తున్నదని అన్నారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో బాబు జగ్జీవన్ రాం, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఇఫుజాతీయ కార్యదర్శి షేక్షావలీ, మీరా, సదానందం, సావిత్రిబాయి, యాకస్వామి, పూర్ణచంద్రావు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

'ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ పోరాటాలు చేయాలి'

- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్.బాల మల్లేష్

నవతెలంగాణ- నేరేడ్‌మెట్



ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై ప్రజా పోరాటాలు మరింత ఉధృతం చేయాలనీ సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్. బాలమల్లేష్ పిలుపు నిచ్చారు. శుక్రవారం "దేశ్ కో బచావ్ మోడీ హటావ్" కార్యక్రమంలో భాగంగా లోతుకుంట చౌరస్తా నుండి వెంకటాపురం, జానకి నగర్,ఆల్వాల్, ఓల్డ్ ఆల్వాల్, మచ్చబొల్లారం లో ఇంటింటికి సీపీఐ పాదయాత్ర కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. లోతుకుంట చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి పాదయాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా బాలమల్లేష్ ప్రసంగిస్తూ... మోడీ హయాంలో దేశంలో నిత్యావసర ధరలు విపరీతంగా పెరిగిపోయాయని తెలిపారు. దేశంలో మతోన్మాదం, మనువాదంను పెంచి పోసిస్తూ, ప్రజల మధ్య విభజన తీసుకువచ్చి మరోసారి అధికారంలోకి రావాలని బీజేపీ కుట్రలు పన్నుతుందని ఆరోపించారు. దేశంలో వ్యవసాయరంగం సంక్షోభంలో కూరుకుపోయి అన్నదాతల జీవితాలను నాశనం చేశారని వాపోయారు. అలాగే రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన వాగ్దానాలను అమలు పర్చడం లో ఘోరంగా విఫలమైందని విమర్శించారు, తెలంగాణ కొంగు బంగారమైన సింగరేణి బొగ్గు బావులను ప్రయివేటికరణ చేయడం అప్రజాస్వామికమన్నారు. సీపీఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి డిజి. సాయిలు గౌడ్ ప్రసంగిస్తూ... దేశంలోని బీజేపీ, బీఆర్ఎస్ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించి ప్రజా ఉద్యమాలను నిర్మించాలని పిలుపునిచ్చారు. తెలంగాణాలో పేదలకు ఇండ్ల స్థలాలు, డబుల్ బెడ్ రూమ్స్ ఇవ్వాలని ఆయన ప్రభుత్వా న్ని డిమాండ్ చేశారు. ఈ సభలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రొయ్యల కష్ణమూర్తి, జె.లక్ష్మి ఆల్వాల్ పట్టణ సీపీఐ కార్యదర్శి కె. సహదేవ్, సహాయ కార్యదర్శి సల్మాన్ బేగ్, మల్కాజిగిరి పట్టణ సీపీఐ కార్యదర్శి టి. యాదయ్య గౌడ్, మహిళా సమాఖ్య నాయకురాలు ప్రమీల, మహాలక్ష్మి, వి.స్వరూప, రాధిక, లక్ష్మి, సీపీఐ నాయకులు డి. రాజు,సూరంపల్లి సాయి బాబు, రవి నాయక్, ఇమ్రాన్, ఎండీ. కరీం, బి.సుశీల, కె.లక్ష్మి, రేష్మ బేగం, ఎం.లలిత, రేణుక, నాగేష్, ప్రభాకర్, స్వామి, జి.రాములు, లింగం, జె.రాములు, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ల ధ్వంసం

- రాగి కాయిల్స్, వైర్ అపహరించి విక్రయాలు..
- అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్



నవతెలంగాణ-సిటీబ్యూరో

ట్రాన్స్‌ఫార్మర్ల నుంచి రాగితీగను దొంగిలించే అంతర్రాష్ట్ర దొంగల ముఠాను రాచకొండ క్రైమ్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ ముఠా ఏకంగా రాచకొండ, సైబరాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, సిద్దిపేట జిల్లాలోని 306 ట్రాన్స్‌ఫార్మర్లను ధ్వంసం చేసి అందులో నుంచి రాగి వైర్‌ను తొలగించి విక్రయిస్తున్నారు. నిందితుల నుంచి 60కిలోల రాగి కాయిల్స్, వైర్, రూ. లక్ష నగదు, కారు, బైక్‌ను స్వాధీనం చేసుకున్నారు. శుక్రవారం పహాడీషరీఫ్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాచకొండ పోలీస్ కమిషనర్ డీఎస్ చౌహాన్ వివరాలను వెల్లడించారు. ఒడిస్సాకు చెందిన సహదేవ్ హజిరా, ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన అభిమన్యు రాజ్భర్, నందులాల్ రాజ్భర్, రాహుల్ రాజ్భర్, రాంచందర్ ఒక ముఠాగా ఏర్పడ్డారు. రాజేంద్రనగర్ ప్రాంతంలో నివాసముంటూ చెడు అలవాట్లకు బానిసలై దొంగతనాలు చేసేందుకు నిర్ణయించుకున్నారు. ఇందులో భాగంగా ట్రాన్స్‌ఫార్మర్లలోని రాగి కాయిల్స్, వైర్ అపహరించి విక్రయించాలని నిర్ణయించారు. ఒకటి రెండు దొంగతనాలు చేయగానే, పల్సర్ బైక్, కార్‌ను కొనుగోలు చేశారు. ముందుగా పల్సర్‌పై తిరుగుతూ రెక్కీ నిర్వహిస్తారు. రాత్రి వేళల్లో విద్యుత్ సరఫరాను నిలిపివేసి ట్రాన్స్‌ఫార్మర్లను ధ్వంసం చేసి అందులోని కాయిల్స్, రాగి తీగలను ఇతర పరికరాలను ఎత్తుకెళ్లారు. ఇదే తరహాలో దాదాపు 175 ప్రాంతాల్లో ట్రాన్స్‌ఫార్మర్లను ధ్వంసం చేసి రాగి కాయిల్స్, వైర్లను ఎత్తుకెళ్లారు. ఒక్కో ట్రాన్స్‌ఫార్మర్ నుంచి తీసిన వాటిని రూ. 50 వేల నుంచి రూ. లక్షా వరకు కుర్వ చిన్న నర్సింహులు, ఉత్తల్ మహేశ్, మైలార్‌దేవ్‌పల్లికి చెందిన తులుగు రమణారెడ్డి, రంజాని యజ్ఞశీలకు విక్రయిస్తున్నారు. పరారీలో ఉన్న వారి కోసం గాలిస్తున్నామని సీపీ తెలిపారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై సమీక్ష

నవతెలంగాణ-శామీర్‌పేట



వ్యవసాయదారుల సేవా సహకార సంఘం కార్యాలయంలో సొసైటీ చైర్మెన్ డాక్టర్ మధుకర్‌రెడ్డి శుక్రవారం యాసంగి వరిధాన్యం కొనుగోలుపై సంబంధిత అధికారులు, సెంటర్ ఇన్‌చార్జిలతో సమీక్షా సమావేశం నిర్వహిం చారు. శామీర్‌పేట, అలియబాద్, కేశవరం, లక్ష్మాపూర్, ఉద్దేమర్రి సెంటర్ ఇన్‌చార్జిలకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. రెండు మండలాల వ్యవసాయ అధికారులు సీహెచ్ రమేష్ ,ఏఈఓ జ్యోతి, సీఈవో నర్సింహులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఎస్సీ సెల్ అధ్యక్షులుగా జి.యాదగిరి

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్



గోషామహల్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఇన్‌చార్జి నందకిషోర్ వ్యాస్ గోషామహల్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా జి.యాదగిరి నియమిస్తూ నియామక పత్రం అందజేశారు. ఈ బాధ్యతలను అప్పగించినందుకు నందకిషోర్ వ్యాస్‌కు ధన్యవాదాలు తెలిపారు. తన నియామకానికి సహకరించిన పార్టీ సీనియర్ నాయకులకు యాదగిరి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాలు అనిత, తదితరులు పాల్గొన్నారు.

వైద్యశాఖలోని ఉద్యోగుల క్రమబద్ధీకరణ పట్ల హర్షం

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్



ఏండ్లుగా ఎదురు చూస్తున్న వైద్య ఆరోగ్యశాఖలో పని చేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపే జీవో నెంబర్ 38 ద్వారా సీఎం కేసీఆర్ క్రమబద్ధీకరించడం పట్ల తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు రాబర్ట్ బ్రూస్ హర్షం వ్యక్తం చేశారు. ఏండ్లుగా వైద్య శాఖలో కాంట్రాక్ట్ ఉద్యోగులుగా విధులు నిర్వహిస్తున్న వారిని రాష్ట్ర ప్రభుత్వం రెగ్యులర్ చేసి ఆర్డర్స్ ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్‌కు వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు, డైరెక్టర్ ఆఫ్ హెల్త్ డాక్టర్ శ్రీనివాసరావు, డీడీ సోమశేఖర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ వి.శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

బల్దియాలో టాంపరింగ్ డ్రామా..!

- ఒరిజినల్ ఫైల్ మాయం..!
- విజిలెన్స్ విచారణకు అడ్డంకులు
- తనకు అనుకూలంగా రిపోర్టు తయారు
- కమిషనర్ మెతక వైఖరి..!
- ఏసీ, జేసీ ఇష్టారాజ్యం
- విజిలెన్స్‌విచారణ జరగాల్సిందే : యూనియన్‌లు



నవతెలంగాణ-సిటీబ్యూరో

జీహెచ్‌ఎంసీలో కలకలం రేపిన మెమో టాంపరింగ్ కేసు విచారణ డ్రామా తరహాలో సాగుతున్నది. 'టాంపరింగ్ కేసును విజిలెన్స్ విభాగం విచారించాలా? పరిపాలనా విభాగమే అంతర్గతంగా విచారించాలా' అనే విషయం చర్చనీయాంశమైంది. పైగా దీనిపై రిపోర్టు తయారు చేసి కమిషనర్‌కు అందచేసినట్టు తెలిసింది. ఇంత పెద్ద కేసును విజిలెన్స్ విచారణకు ఆదేశించాల్సిన కమిషనర్ అంతర్గ విచారణకు మొగ్గు చూపినట్టు విశ్వసనీయ వర్గాల సమాచారం. అయితే విజిలెన్స్ విచారణ జరిగితే అసలు పాత్రదారులు, సూత్రదారులెవరో బయటికొస్తారనే కమిషనర్‌ను తప్పుదోవ పట్టించి అంతర్గత విచారణ చేసే విధంగా ఒప్పించారని బల్దియాలో జోరుగా ప్రచారం జరుగుతున్నది. దీంతో పాటు టాంపరింగ్‌కు పాల్పడిన అధికారులపై కమిషనర్ చర్యలు తీసుకోవడం లేదనీ, వాళ్లను ఎందుకు వెనకేసుకొస్తున్నారోనని యూనియన్ నేతలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

ఒరిజినల్ ఫైల్ ఏమైంది..?

మెమో టాంపరింగ్ కేసుకు సంబంధించిన ఒరిజినల్ ఫైల్‌ను ఈవీడీఎం అధికారులకు ఇవ్వకుండా దాచి పెట్టారనే ప్రచారం జరుగుతున్నది. అందుకు విజిలెన్స్ అధికారులకు జిరాక్స్ ఫైల్ అందజేయడం నిదర్శనం. ఇప్పటి వరకు మూడు సార్లు విజిలెన్స్ అధికారులు అడిగినా సరైన సమాధానం చెప్పకుండా పరిపాలనా విభాగం అధికారులు దాట వేస్తున్నారని సమాచారం. ఒరిజినల్ ఫైల్ దొరికితే మెమోను ఎవరు మార్చారనే విషయం బయటికొచ్చే అవకాశముందని గమనించిన సదరు అధికారులు జాగ్రత్త పడుతున్నట్టు విజిలెన్స్ అధికారులు చర్చించుకుంటున్నారు.

కమిషనర్ మెతక వైఖరి..!

మెమో టాంపరింగ్ కేసులో కమిషనర్ మెతక వైఖరి ప్రదర్శిస్తున్నారని పలువురు యూనియన్ నేతలు, ఉద్యోగ సంఘాల నేతలు అభిప్రాయపడుతున్నారు. ఏ చిన్న తప్పు జరిగినా సంబంధిత అధికారులను సస్పెండ్ చేస్తున్న కమిషనర్ మెమోనే మార్చి ఉద్యోగం ఇచ్చిన అధికారులపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై యూనియన్ సభ్యులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా సంబంధిత క్లర్క్‌పై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతోపాటు బదిలీ కూడా చేయలేదని పలువురు ఉద్యోగులు ప్రశ్నిస్తున్నారు. దీంతోపాటు విజిలెన్స్ విచారణకు పరిపాలనా విభాగం అధికారులు సహకరించడంలేదనే విమర్శలూ లేకపోలేదు. పైగా విచారణ సమయంలో ఏసీ సెలవు పెట్టడంపై విమర్శలొస్తున్నాయి. ఇదిలా ఉండగా ప్రస్తుతం ఏసీ ఆ రిపోర్టుపై తాను సంతకం చేయబోనని తేల్చి చెప్పినట్టు తెలిసింది. ఈ తరుణంలో విజిలెన్స్ విచారణ ఆగిపోయింది. మెమో టాంపరింగ్ కేసు విషయంలో పరిపాలనా విభాగం ఏసీ, జేసీ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారనీ, అందుకు కమిషనర్ పట్టించుకోకపోవడమే కారణమని ఉద్యోగులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా కమిషనర్ చొరవ తీసుకుని టాంపరింగ్ కేసుపై విజిలెన్స్ విచారణ జరిగేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలి

- తెలంగాణ రాష్ట్ర యూనివర్సిటీస్ టీచర్స్ అసోసియేషన్
- ప్రిన్సిపాల్ ఆఫీస్ నుంచి నిజాం కళాశాల గేట్ వరకు ర్యాలీ



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

రాష్ట్రంలోని ఉస్మానియా విశ్వ విద్యాలయం, తెలంగాణ మహిళా విశ్వ విద్యాలయలతో సహా 12 విశ్వ విద్యాలయాల్లో పని చేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకుల (అసిస్టెంట్ ప్రొఫెసర్లు)ను వెంటనే రెగ్యులరైజ్ చేయాలని తెలంగాణ రాష్ట్ర యూనివర్సిటీస్ టీచర్స్ అసోసియేషన్ (యూటిఏసిటిఎస్) రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం కాంట్రాక్ట్ అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ అధ్యాపకులు నిజాం కళాశాల ప్రిన్సిపాల్ ఆఫీస్ నుంచి కళాశాల గేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎ.పరుశురామ్ (ఓయూ), కార్యనిర్వాహక అధ్యక్షులు డాక్టర్ ధర్మతేజ మాట్లాడుతూ నిజాం కళాశాలలో పని చేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులు జీవో ఎంఎస్ నెం.16, తేదీ: 26/02/2016 ప్రకారం సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు 12 విశ్వ విద్యాలయాల్లో పని చేస్తున్న అధ్యాపకుల సేవలను క్రమబద్ధీకరించాలని కోరారు. కాంట్రాక్ట్ డిగ్రీ, పాలిటెక్నిక్, జూనియర్ కళాశాల లెక్చరర్ల సర్వీసులను ప్రభుత్వం క్రమబద్ధీకరించిందనీ, డిగ్రీ, పాలిటెక్నిక్ లెక్చరర్లకు యూనివర్సిటీ టీచర్ల మాదిరిగానే యూజీసీ, ఏఐసీటిఈ నిబంధనల ప్రకారం అర్హత ఉండాలన్నారు. నాటి జీవో ఎంఎస్ నెం.16 కిందకు తాము వచ్చామనీ, యూజీసీ, ఏఐసీటిఈ నిబంధనల ప్రకారం అన్ని అర్హతలు గల ఖాళీ పోస్టులను బడ్జెట్‌లో మంజూరు చేసిన పోస్టుల క్రమబద్ధీకరణను పరిగణలోకి తీసుకోవాలనీ, తెలంగాణలోని 12 విశ్వ విద్యాలయాల కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. దేశంలోని వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు ఆయా రాష్ట్రాల అసెంబ్లీలో ప్రత్యేక చట్టాల ద్వారా అసిస్టెంట్ ప్రొఫెసర్లు, పార్ట్ టైం లెక్చరర్లు కాంట్రాక్ట్ సర్వీసులను క్రమబద్ధీకరించాయని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు డాక్టర్ సీహెచ్.రాకేష్ కుమార్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ బి.నిరంజన్, ఉపాధ్యక్షులు డాక్టర్ భూమయ్య, టి.ప్రేమయ్య, సురేష్ కుమార్, కార్యనిర్వాహక అధ్యక్షులు డాక్టర్ కరుణాకర్ రావు, కార్యదర్శి ఎస్.శివారెడ్డి, మహిళా ఉపాధ్యక్షురాలు డాక్టర్ ఎం.నీరజారావు పాల్గొన్నారు.

ఉస్మాన్ గంజ్ ట్రాన్స్ పోర్ట్‌లో ఎక్సైజ్ పోలీసుల తనిఖీలు



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

ఇతర రాష్ట్రాల నుంచి నగరంలోకి గుర్తింపు లేని మద్యం ప్రవేశించింది అన్న సమాచారం మేరకు ఉస్మాన్ గంజ్ ప్రాంతంలోని ట్రాన్స్ పోర్ట్ ఆఫీసులో నారాయణ గూడ ఎక్సైజ్ పోలీసులు తనిఖీలు చేపట్టారు. శుక్రవారం ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ గీత మాట్లాడుతూ నాన్ డ్యూటీ ఫైడ్ మద్యం (ఎన్ డి పి ఎల్) ఇతర ప్రాంతాల నుంచి రావడం వల్ల ప్రభుత్వానికి ఎలాంటి ఆదాయం రాదన్నారు. తమకు ట్రాన్స్ పోర్ట్ కార్యాలయాల్లో ఇలాంటి మద్యం ఉన్నట్టు విశ్వసనీయ సమాచారం మేరకు వీఆర్‌ఎల్ఆర్. ఎస్ ఆర్ ఎంటి, ఒకోరా, స్టార్ జ్యోతి, బాలాజీ, ఎస్ ఆర్ ఎల్, నిర్మల్, హెచ్‌ఎంటి ట్రాన్స్ పోర్ట్ ఆఫీసులో తనిఖీలు చేశమన్నారు. అక్రమంగా రవాణా చేస్తే కఠినంగా చర్యలు ఉంటాయని ట్రాన్స్‌పోర్ట్ నిర్వాహకులకు హెచ్చరికలు జారీ చేశారు. ఎవరైనా అక్రమ మద్యం రవాణాకు పాల్పడితే సమాచారం అందించాలని ట్రాన్స్‌పోర్ట్ నిర్వాహకులను కోరారు. ఈ తనిఖీ ఈ తనిఖీల్లో అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్, ఎక్సైజ్ ఎస్ఐ ఖాజాముద్దీన్, డిస్ట్రిక్ట్ ట్రాన్స్‌పోర్ట్ ఎస్సై నరేష్, ఎక్సైజ్ పోలీసులు, తదితరులు పాల్గొన్నారు.



ప్రజా ఏక్తా పార్టీ కో-ఆర్డినేటర్‌గా రూపేష్ యాదవ్

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

ప్రజా ఏక్తా పార్టీ గోషామహల్ నియోజకవర్గం కో-ఆర్డినేటర్‌గా రూపేష్ యాదవ్ నియమితుల య్యారు. శుక్రవారం గౌలిగూడలో ని పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ జాతీయ అధ్యక్షులు బోనాల శ్రీనివాస్ రూపేష్ యాదవ్‌కు నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రూపేష్ యాదవ్ మాట్లాడుతూ పార్టీని గోషామహల్ నియోజకవర్గంలో బలోపేతం చేసేందుకు కృషి చేస్తానన్నారు. నియోజకవర్గంలో ఆరు డివిజన్‌ల ప్రజల వద్దకు పార్టీని తీసుకెళ్తానన్నారు. ఓటర్లు, వ్యాపారులు అన్ని వర్గాల ప్రజలకు పార్టీ అండగా ఉంటుందన్నారు. తనకు అవకాశం కల్పించిన బోనాల శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నరేష్ దుప్పాల, రాజు పాల్గొన్నారు.

ముషీరాబాద్ అభివృద్ధికి అత్యధిక నిధులు కేటాయిస్తాం

- ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్

నవతెలంగాణ-అడిక్‌మెట్



ముషీరాబాద్ నియోజకవర్గం అభివృద్ధికి అత్యధిక నిధులు కేటాయిస్తామని ఎమ్మెల్యే ముఠా గోపాల్ తెలిపారు. శుక్రవారం ముషీరాబాద్ నియోజకవర్గంలోని కవాడిగూడ డివిజన్ దోమలగూడ వినాయక్ నగర్‌లో రూ.20 లక్షల వ్యయంతో శ్మశాన వాటిక ప్రహరీ గోడ, కవాడిగూడ మసీదు ఎదురుగా కుమ్మరి బస్తీలో రూ.30 లక్షల వ్యయంతో ఇంటర్ లాక్ టైల్స్ పనులను స్థానిక కార్పొరేటర్ రచన శ్రీ తో కలిసి ఎమ్మెల్యే ముఠా గోపాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ముషీరాబాద్ నియోజకవర్గం అభివద్ధి పథంలో దూసుకుపోతుందన్నారు. అత్యధిక నిధులు కేటాయిస్తూ ప్రజలకు అన్ని వసతులు కల్పిస్తున్నామని తెలిపారు. ప్రతి బస్తీలో మంచినీటి సౌకర్యం అత్యాధునిక వీడిసిసి రోడ్డు నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. ప్రజలకు ఏమైనా సమస్యలు ఉన్న వెంటనే పరిష్కరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు ముఠా జై సింహా, స్థానిక డివిజన్ ప్రెసిడెంట్ వల్లాల శ్యామ్ యాదవ్, కార్యదర్శి సాయికృష్ణ, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రామచందర్, వల్లాల శ్రీనివాస్ యాదవ్, హనుమాన్ టెంపుల్ చైర్మన్ రాజశేఖర్ గౌడ్, తడకల శేఖర్, శ్రీకాంత్, కారిక కిరణ్ , గణపతి దేవస్థానం చైర్మన్ ముచ్చకుర్తి ప్రభాకర్, విక్కీ, రూప, శ్రీధర్ రెడ్డి, క్రాంతి రెడ్డి, మంజు, మధు, జిహెచ్ఎంసి డీఈ సన్నీ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం రూ.26 ఇవ్వాలి

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్



మేడే వారోత్సవాల సందర్భంగా గోషామహల్ జోన్ సీఐటీయూ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీఐటీయూ గోషామహల్ జోన్ కన్వినర్ కె.జంగయ్య హాజరై ఆటల పోటీలు ప్రారంభించి సీఐటీయూ జెండా ఎగరేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 8 గంటల పని విధానం అమలు కోసం పెద్ద పోరాటం చేసిన రోజు ఈ మేడే అనీ, మేడే స్ఫూర్తితో కార్మికుల హక్కుల కోసం పోరాడాలని కార్మికులకు పిలుపు నిచ్చారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటాలు నిర్వహించాలని ఆయన కార్మికులను కోరారు. మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ గోషామహల్ జోన్ కో-కన్వీనర్ నెమ్మది కిరణ్, సీఐటీయూ నాయకులు షకిల్ మైహ్మద్, మున్సిపల్ కార్మికులు శాంతమ్మ లక్ష్మీ, బుజ్జి, లలిత, సుకన్య, ఉల్యమ్మ, సైదమ్మ, అమృత, మంజు, దోలి, ఈశ్వరమ్మ యాదమ్మ, జంగమ్మ, సుశీల, తదితరులు పాల్గొన్నారు.



ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి

- రాచకొండ సీపీ డీఎస్ చౌహాన్

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని రాచకొండ కమిషనర్ డీఎస్ చౌహాన్ తెలిపారు. శుక్రవారం పహడిషరీఫ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదులు ఇవ్వటానికి వచ్చిన వారితో సీపీ నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అక్కడ పోలీస్ స్టేషన్‌లో పని చేస్తున్న సిబ్బంది పని తీరును పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. సివిల్ వివాదాల్లో పోలీసులు పాల్గొనకూడదనీ, సివిల్ వివాదాల కేసులను కోర్టులో చూసుకోవాలని సూచించాలన్నారు. పోలీస్‌స్టేషన్లకు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడాలని ఆదేశించారు. మహిళలు, వృద్ధుల సమస్యలను త్వరగా పరిష్కరించాలన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి వలస వచ్చి స్థానిక శివారు ప్రాంతాల్లో నివాసాలుంటూ అక్రమాలకు పాల్పడే వారిపై ప్రత్యేక నిఘా వేయాలన్నారు. నెలకోసారి పహడిషరీఫ్ పోలీస్ స్టేషన్, నేరేడ్‌మెట్ పోలీస్ స్టేషన్, భువనగిరి స్టేషన్ తదితర ప్రాంతాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటానని సీపీ అన్నారు. ప్రజల సమస్యలు చెప్పుకోవడానికి తన దగ్గరకు రావటానికి దూరం అవుతున్నందు వల్ల తానే స్వయంగా వచ్చి ప్రజలతో మాట్లాడి సమస్యలు తెలుసుకుంటానని తెలిపారు. నిరంతరం నిఘా పెంచటం వల్ల చైన్ స్నాచింగ్‌లు తగ్గాయన్నారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. అనంతరం మహేశ్వరం జోన్ అధికారులతో క్రైమ్ రివ్యూ మీటింగ్ నిర్వహించారు.

'టీఎస్‌పీఎస్సీ'పై గవర్నర్, సీఎం మౌనం వీడాలి



నవతెలంగాణ-ఓయూ

టీఎస్‌పీఎస్సీ వ్యవహారంపై గవర్నర్, సీఎం మౌనం వీడాలనీ, నిరుద్యోగులకు న్యాయం చేయాలని గవర్నర్‌కు వినతిపత్రం అందజేయడానికి వెళ్తున్న బహుజన్ స్టూడెంట్ జాక్ ఓయూ జాక్ విద్యార్థి సంఘాల నాయకుల్ని ఓయూలో అరెస్ట్ చేశారు. రాష్ట్రంలోని 30 లక్షల నిరుద్యోగులకు గుండెకాయ అయిన టీఎస్పీఎస్సీలోని ఉద్యోగులు, బోర్డు సభ్యుల బంధువులు పేపర్ల లీకేజీకి పాల్పడి నిరుద్యోగుల జీవితాలతో ఆడుతున్నారన్నారు. ఈ పేపర్ల లేకేజీకి బాధ్యత వహించి చైర్మన్, బోర్డు సభ్యులు ఇప్పటికీ రాజీనామా చేయకుండా మీనావేషాలు లెక్కిస్తున్నారన్నారు. పరీక్షలను సరిగా నిర్వహించడం చేతగాని ఈ చైర్మన్, సభ్యులకు ప్రభుత్వం ఇంకా వంతపాడటం విడ్డూరంగా ఉందన్నారు. 30 లక్షల నిరుద్యోగుల జీవితాలతో ఆటలాడిన పేపర్ల లీకేజీకి బాధ్యయులైన చైర్మన్, సభ్యులను బర్తరఫ్ చేయకకుండా మళ్లీ వారి ఆధ్వర్యంలోనే తిరిగి పరీక్షలు నిర్వహించడం అంటే నిరుద్యోగులను మోసం చేయడమే అవుతుందన్నారు. ఈ విషయంపై ముఖ్యమంత్రి కేసీఆర్, గవర్నర్ వెంటనే జోక్యం చేసుకుని టీఎస్పీఎస్సీ చైర్మన్, బోర్డు మెంబర్లను వెంటనే తొలగించాలనీ, లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా టీఎస్పీఎస్సీ నిర్వహించే పరీక్షలను అడ్డుకుంటామని ఓయూ జేఏసీ, బహుజన విద్యార్థి సంఘాలుగా హెచ్చరించారు. ఈ విషయం పై గవర్నర్ వెంటనే జోక్యం చేసుకుని నిరుద్యోగులకు న్యాయం చేయాలని కోరారు. టీఎస్పీఎస్సీని ప్రక్షాళన చేసేవరకు ఈ నెల 8వ తేదీ నుంచి రీ షెడ్యూల్ ప్రకటించిన ఎగ్జామ్స్ అన్నింటినీ అడ్డుకుంటామని బహుజన్ స్టూడెంట్ జాక్ చైర్మన్, బీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వేల్పుల సంజయ్, పులిగంటి వేణుగోపాల్ అంబేద్కర్, నవీన్, అంజి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు తగరపు ప్రవీణ్ చంద్రశేఖర్, రాకేష్, ఆనంద్, సత్యం, వినోద్, అన్సర్, హర్షద్, తదితరులు పాల్గొన్నారు.

'దాస్ క్యాపిటల్' నేటికీ భవిష్యత్ తరాలకు మార్గదర్శి



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

ప్రముఖ మార్క్సిస్టు మేధావి, తత్వవేత్త సిద్ధాంతకర్త కారల్ మార్క్స్ రాసిన దాస్ క్యాపిటల్ నేటికీ భవిష్యత్ తరాలకు మార్గదర్శి అవుతుందని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాల్ రాజ్ గుర్తు చేశారు. కారల్ మార్క్స్ 205వ జయంతి సందర్భంగా శుక్రవారం హిమాయత్‌నగర్‌లోని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యాలయంలో కారల్ మార్క్స్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కారల్ మార్క్స్ 1813లో జన్మించి 1883లో చనిపోయిన నాటికి రాత్రి, పగలు తేడా లేకుండా ప్రపంచంలో పెట్టుబడిదారి విధానం అంతం చేసి కార్మిక వర్గం న్యాయకత్వంలో సోషలిజం స్థాపనకు ఆయన రాసిన దాస్ క్యాపిటల్ నేటికి భవిష్యత్తు తరాలకు మార్గదర్శి అవుతుందని గుర్తు చేశారు. కారల్ మార్క్స్ జీవితాంతం కడు దరిద్ర్యాన్ని, ఆకలిని అనుభవిస్తూనే భవిష్యత్తులో ఆకలి, దరిద్రం, పేదరికం లేని వ్యవస్థను తీసుకొచ్చేందుకు అహర్నిషలు కృషి చేస్తున్న సందర్భంలో తన ముగ్గురు పిల్లలకు కనీస వైద్యం అందించలేకపోవటంతో చనిపోయినా కారల్ మార్క్స్ కుంగిపోలేదని ఆయన తెలిపారు. తాను ఉంటున్న అద్దె ఇంటికి అద్దెను చెల్లించలేక తరుచుగా ఇండ్లను మారుస్తూ అనేక అవస్థలకు గురైన ఆయన ఆశయం, ఉద్దేశం కొనసాగించేందుకు ఎంతో కృషి చేశారని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నర్సింహ్మ, కార్యదర్శి బి.వెంకటేశం, సీపీఐ నగర కార్యదర్శి ఎస్.ఛాయాదేవి, నాయకులు బొడ్డుపల్లి కిషన్, నెర్లకంటి శ్రీకాంత్, కృష్ణ పాల్గొన్నారు.

రాష్ట్ర అవతరణ తర్వాత పెరిగిన విద్యుత్ ఉత్పత్తి

నవతెలంగాణ-ఓయూ



రాష్ట్ర ఆవిర్భావం తర్వాత సీఎం కేసీఆర్ సహకారంతో గణనీయంగా విద్యుత్ ఉత్పత్తి పెరిగిందనీ, రాష్ట్ర ప్రభుత్వం సోలార్ పాలసీని ప్రతిష్టాత్మకంగా తీసుకుందని డైరెక్టర్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ టీఎస్ ట్రాన్స్ కో జె.సూర్య ప్రకాష్ అన్నారు. శుక్రవారం ఓయూ ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో టెక్నో నెన్స్ 2023 కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. 2030 వరకు 100శాతం ఎలక్ట్రిక్ వాహనాలు ఉపయోగించటానికి ప్రత్యేక లక్ష్యంతో ముందుకు పోతున్నట్టు చెప్పారు. విభాగం విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా వివిధ కళాశాలల ఇంజినీరింగ్ విద్యార్థులు సింపొజియంలో పాల్గొని పలు నమూనాలు ప్రదర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు సౌర విద్యుత్ సహాయంతో ఎలా పని చేస్తుందో వివరించారు. వివిధ మోడల్స్ విద్యుత్ వాహనాలు ప్రదర్శన చేశారు. టెక్నీకల్ అండ్ నాన్ టెక్నీకల్ ఈవెంట్స్ నిర్వహించారు. బాసర ఐఐఐటీ డైరెక్టర్ ప్రొ.పి.సతీష్ కుమార్, యూజీసీ డీన్ ప్రొ.జి.మల్లేశం, ప్రిన్సిపాల్ ప్రొ.శ్రీరాం వెంకటేష్, హెడ్ ప్రొ.విద్యా సాగర్, ఫ్యాకల్టీ కో-ఆర్డినేటర్ ప్రొ. మంగు, ప్రొ.లోకెందర్‌రెడ్డి, స్టూడెంట్ కో-ఆర్డినేటర్ ఎం.వివేక్, అక్షయ, కులసం, నరేష్, సంజయ్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

'మనం సైతం కాదాంబరి ఫౌండేషన్' చేయూత

నవతెలంగాణ-జూబ్లీహిల్స్



సినిమా ఆర్టిస్టులకు ఎప్పుడు, ఎలాంటి అవసరమైనా, ఆపదలో ఉన్న వారికి వెంటనే ఆర్థిక సహాయం అందిస్తున్న" మనం సైతం కాదాంబరి ఫౌండేషన్" అందులో భాగంగా డబ్బింగ్ ఆర్టిస్ట్ కల్వకుంట్ల సంధ్యారాణికి (యూనియన్ కార్డు నెంబర్ 296) తన ఫౌండేషన్ ద్వారా నిధులు సేకరించి రూ.25 వేల చెక్కును ఆమె తోటి డబ్బింగ్ ఆర్టిస్ట్ ఇందిరా ఫణి ద్వారా సంధ్యారాణికి పంపించారు. ఈ సందర్భంగా మనం సైతం ఫౌండేషన్ నిర్వాహకులు కాదాంబరి కిరణ్ మాట్లాడుతూ సినిమా ఆర్టిస్టులు ఎవరైనా ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నా ప్రమాదాల్లో గాయపడినా వెంటనే కాదాంబరి ఫౌండేషన్ సభ్యులకు విషయం తెలియపరచి, వారికి కావాల్సిన ఆర్థిక సహాయం సమకూర్చి అందిస్తున్నామని చెప్పారు. కాదాంబరి ఫౌండేషన్ ముఖ్య సభ్యులు పి.సత్యనారాయణ, ఎం. విజయభాస్కర్‌రెడ్డి ఆపదలో ఉన్న వారికి సాయం చేయటంలో ఎల్లప్పుడూ తనకు తోడుగా ఉంటున్నారని కిరణ్ అన్నారు.



చేతి శుభ్రతను పాటించాలి

నవతెలంగాణ-బంజారాహిల్స్

ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్ వారు ప్రపంచ చేతి పరిశుభ్రత దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రత్యేక అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం హాస్పిటల్ ఆవరణలో చేతి పరిశుభ్రతా దినోత్సవాన్ని ప్రధానంగా "అందరూ కలసి ఆరోగ్య సేవలు అందించే సంస్థలలో కలసికట్టుగా పని చేసి అంటువ్యాధులు, యాంటీ మైక్రోబయల్ నిరోధకలను నివారించే ప్రక్రియను వేగవంతం చేయడమే కాకుండా చేతి పరిశుభ్రత ఉద్యమాన్ని ప్రాధాన్యత క్రమంలో చేపట్టడమనే" నినాదంతో నిర్వహించారు. కన్సల్టెంట్ మైక్రోబయాలజిస్టు డా.సఫా అహమ్మద్‌తో పాటు చీఫ్ ఇన్ఫెక్షన్ కంట్రోలింగ్ నర్సింగ్ ఆఫీసర్ సోనియా, నర్సింగ్ విభాగాధిపతి బి.రేవతి పాల్గొని సిబ్బందికి పలు అంటువ్యాధులు, దానివల్ల కలిగే నష్టాలు, శుభ్రపరచుకుంటే కలిగే లాభాల గురించి వారికి అవగాహన కల్పించారు.

ఓయూలో ఘనంగా ఎర్రోళ్ల శ్రీనివాస్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-ఓయూ

తెలంగాణ రాష్ట్ర మెడికల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ ఎర్రోళ్ళ శ్రీనివాస్ జన్మదిన వేడుకలు శుక్రవారం ఆర్ట్స్ కళాశాల వద్ద బీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శులు బొల్లు నాగరాజు యాదవ్, శివ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాగరాజు యాదవ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గదరాజు చందు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు పెద్దమ రమేష్, కొనపాల్ శశిపాల్, దశరద్, జంగయ్య రాజేష్ నాయక్, నాగరం ప్రశాంత్, బీఆర్ఎస్వీ ఓయూ నాగేందర్ రావు, ఆజాద్ చంద్రశేఖర్, ప్రవీణ్, రాజు, రమేష్, హరీష్, తదితరులు పాల్గొన్నారు.

రేపు పార్సిగుట్టలో షటిల్ టోర్నమెంట్-2 పోటీలు

నవతెలంగాణ-ముషీరాబాద్

రాష్ట్ర తొలి హోంశాఖ మంత్రి నాయిని నర్సింహారెడ్డి జయంతి వేడుకల్లో భాగంగా నాయిని నర్సింహారెడ్డి మెమోరియల్ ట్రస్ ఆధ్వర్యంలో ఈ నెల 7వ తేదీన పార్సిగుట్ట సమీపంలోని అడిక్మెట్ జీహెచ్ఎంసీ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లోని ఇండోర్ స్టేడియంలో షటిల్ టోర్నమెంట్-2 పోటీలు నిర్వహించనున్నట్టు ట్రస్ట్ అధ్యక్ష, కార్యదర్శులు వి.సమతారెడ్డి, వి.శ్రీనివాస్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ నాయిని దేవేందర్ రెడ్డి వెల్లడించారు. గురువారం ఇండోర్ స్టేడియంలో ఏర్పాట్లను ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి, మాజీ కార్పొరేటర్ వి.శ్రీనివాసరెడ్డి పరిశీలించారు. ఈ షటిల్ పోటీల్లో విజేతల్లో మొదటి బహుమతి రూ.10 వేలు, ద్వితీయ బహుమతి రూ.5 వేలు, మహిళా జట్లకు కూడా బహుమతులు అందజేయనున్నట్టు ఆయన తెలిపారు. కార్యక్రమ బహుమతి ప్రదానోత్సవానికి నేషనల్ హుడబ్బాల్ అంబాసిడర్, మిస్ ఏషియా రక్మి రాకూర్, బి గ్సస్ ఫేం సన్ని, నేషనల్ వాలీబాల్ ప్లేయర్ శ్రీలత, ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, కార్పొరేటర్ ప్రియానవీన్ గౌడ్, టీఆర్ఎస్ గ్రేటర్ సీనియర్ నాయకుడు, ఎమ్మెన్ శ్రీనివాస్ రావు తదితరులు హాజరవుతున్నట్టు ఆయన పేర్కొన్నారు. ఈ పోటీల్లో ఆసక్తి గల షటిల్ క్రీకారులు తమ పేరు నమోదు కోసం 9705347212 ఫోన్ నెంబర్లను సంప్రదించాలనీ, ప్రవేశం ఉచితం అని వివరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయక రాజులు బిజ్జి వెంకటేశ్వరరావు, పున్నం ప్రవీణ్, కార్తీక్ యాదవ్, సిద్ధిఖీ, నాయిని పృథ్వీరెడ్డి, పాండు, అంజి. సాయి తదితరులు పాల్గొన్నారు.



అమెజాన్ ఫ్రెష్ సూపర్ వాల్యూ డేస్ తో భారీగా పొదుపు స్కోరు చేసుకోండి

నవతెలంగాణ-హైదరాబాద్

అభిమానులకు క్రికెట్ సీజన్ ఎప్పుడూ ఉత్కంఠ భరితంగానే ఉంటుంది. మీకు నచ్చిన స్నాక్ లతో పాటు దానిని ఆనందించటానికి మించిన మంచిమార్గం మరేముంటుంది? మే 1 నుండి 7వ తేదీ వరకు అమెజాన్ ఫ్రెష్ సూపర్ వాల్యూ డేస్లో మీరు మెచ్చిన ట్రీట్లను అన్నింటినీ స్టాక్ చేసుకోవటం ఎంతో సులభం.

మీ జట్టు స్కోర్ చూస్తూనే, చిప్స్, పాప్కార్న్ వంటి మీకు నచ్చిన చిరుతిండ్లు, లేదా చాక్లెట్లు, కుకీస్ వంటి స్వీట్ ట్రీట్స్ ఆస్వాదించండి, తాజా రసాలు, ఐస్ క్రీములు, యోగట్ వంటి ఇతరముల విస్తృత శ్రేణితో నవోత్తేజంతో ఉండండి. సూపర్ వాల్యూ డేస్ సందర్భంగా సూపర్ సేవర్ ఆఫర్లతో గృహావసర ఉత్పత్తులను, సీజన్లో వచ్చే తాజా పండ్లు, కూరగాయలు, నోరూరించే పుచ్చకా యలు, రసాలూరే మామిడిపండ్లను స్టాక్-అప్ చేసుకోండి.

బి నేచురల్, క్వాలిటీ వాల్స్, ఫార్చ్యూన్, దావత్ వంటి ఇతర ప్రజాదరణ పొందిన బ్రాండ్ల పై 45 శాతం వరకు తగ్గింపును ఇంటివద్దనే సౌకర్యవం తంగా పొందండి. ఐసీఐసీఐ బ్యాంక్ క్రెడిట్ అండ్ డెబిట్ కార్డులపై 1వ-4వ మే 2023 మధ్య, రూ.2,500ల కనీస లావాదేవీ జరిపి,10శాతం తక్షణ తగ్గింపును కస్టమర్లు పొందవచ్చు. రూ.300 వరకు తగ్గింపులను కూడా పొందవచ్చుని, ప్రత్యేకంగా రూపొందించిన అమెజాన్ సమ్మర్ స్టోర్, క్రికెట్ మేనియా స్టోరు నుండి మీకు కావలసిన గ్రోసరీ సామాగ్రుల కోసం బ్రౌజ్ చేయవచ్చు, తీసుకోవచ్చుని ఆ సంస్థ పేర్కొంది.

ప్రియాంక గాంధీ బహిరంగ సభను జయప్రదం చేయండి

● కాంగ్రెస్ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంగల్ రావు



నవతెలంగాణ-కూకట్‌పల్లి

నిరుద్యోగులకు అండగా నిరుద్యోగ నిరసన కార్యక్రమంలో భాగంగా ఈ నెల 8న హైదరాబాద్‌లోని సరూర్‌నగర్‌లో ప్రియాంక గాంధీ హాజరయ్యే బహిరంగసభను జయప్రదం చేయాలని కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంగల్ రావు ఒక ప్రకటనలో కోరారు. కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలోని యువకులు, కాంగ్రెస్స్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు , ఐఎన్‌టీయూసీ నాయకులు, అభిమానులు యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్‌యూఐ నాయకులు, మహిళా నాయకురాళ్లు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

ఆలయంలో ధ్వజస్తంభం ప్రతిష్ట



నవతెలంగాణ-దుండిగల్

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 12వ డివిజన్ ఇందిరమ్మ కాలనీ ఫేస్2 లో గల శ్రీశ్రీ పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మెన్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి దంపతుల ఆధ్వర్యంలో ఆలయ కమిటీ సభ్యులతో కలిసి ఎంతో వైభవంగా పలు కార్యక్రమాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్న సంతర్పణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ , ఇన్‌చార్జ్ కమిషనర్ రామకృష్ణారావు, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, బీఆర్ఎస్ అధ్యక్షులు అనుబంధ కమిటీ సభ్యులు, నాయకులు ఆలయ కమిటీ సభ్యులు ,కాలనీ వాసులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వాహనదారుల ఆగడాలకు 'రోప్'తో చెక్

● ట్రాఫిక్ నిబంధనలపై వీడని నిర్లక్ష్యం
● సిగ్నల్ జంపింగ్‌లు, ఫ్రీలెఫ్ట్‌ల ఆక్రమణలు, మద్యం సేవించి వాహనాలు నడపడం...
● గత నాలుగు నెలల కాలంలో వేలాది కేసులు



నవతెలంగాణ-సిటీబ్యూరో

నగరంలో ప్రతీరోజు 80 లక్షలకుపైగా వాహనాలు రోడ్లపైకి వస్తున్నాయి. కార్లు, ద్విచక్రవాహనాలు, ఆటోలు, బస్సులు, వ్యాన్లు ఇలా పలురకాల వాహనాలు రోడ్లపై సంచరిస్తుంటాయి. వీటికి తోడు ఇతర జిల్లాల నుంచి మరికొన్ని వాహనాలు నగరంలోకి రావడం, షోరూంల నుంచి నూతనంగా రోడ్లపైకి వస్తున్న వాహనాలతో నగరంలో ట్రాఫిక్ ఇబ్బందులు తప్పడం లేదు. ఇదిలావుంటే వాహనాదారుల్లో ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారే అధిక సంఖ్యలో ఉన్నారు. ముఖ్యంగా యువకులు ట్రాఫిక్ నిబంధలను తమకు వర్తించవనే తీరులో రోడ్లపై వాహనాలను అడ్డదిడ్డంగా నడిపించడం, ట్రాఫిక్ సిగ్నల్స్‌ను సైతం పట్టించుకోకపోవడం, రాంగ్ రూట్లో దూసుకెళ్తుండడంతో మరిన్ని సమస్యలు తలెత్తుతున్నాయి. మరికొందరు పీకలదాకా మద్యం సేవించి వాహనాలతో రోడ్లపైకి వస్తున్నారు. ఇంకొందరు ఫ్రీలెఫ్ట్‌లను, ఫుట్‌పాత్‌లను ఆక్రమించడం, రోడ్లపైనే పార్క్‌చేస్తున్నారు. మరికొందరు అనవసంగా హార్న్ కొడుతూ ఇతరులకు ఇబ్బంది కల్గిస్తున్నారు. ఇలాంటి వారిమూలంగా నగరంలో రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. కొన్ని సందర్భాలల్లో అమాయకులు భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తోంది. ట్రాఫిక్ సమస్యలకు చెక్ పెట్టడంతోపాటు, రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు నగర ట్రాఫిక్ బాస్, అదనపు సీపీ జీ.సుధీర్‌బాబు ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగా 'రోప్" రిమూవల్ ఆఫ్ అబ్స్ట్రక్టివ్ పార్కింగ్ అండ్ ఎన్‌క్రోచ్‌మెంట్స్‌ను పక్కాగా అమలు చేస్తున్నారు. ట్రాఫిక్ ఉల్లంఘనలపై గత నాలుగు నెలలకాలంలో వేలాది కేసులను నమోదు చేశారు.

నాలుగు నెలల్లో వేలాది కేసులు

మద్యం సేవించి వాహనాలను నడిపించిన వారిపై 2023లో గత నాలుగు నెలల కాలంలో వేలాది కేసులు నమోదయ్యాయి. మద్యం సేవించి వాహనాలను నడిపిన వారిపై గత నెల 2687 కేసులు నమోదు చేసిన పోలీసులు 1717 ఛార్జ్‌షీట్లు వేశారు. ఇక నాలుగు నెలల కాలంలో 13429 కేసులు నమోదు చేసిన పోలీసులు 12877 ఛార్జ్‌షీట్ వేశారు. వారిలో 1317 జైలుశిక్షలు పడగా 243 మంది లైసెన్స్‌లు రద్దయ్యాయి. స్టాప్‌లైన్ దాటిన వారిపై ఈ ఏడాది 189214 కేసులు నమోదు కాగా, ఫ్రీ లెఫ్ట్‌లను ఆక్రమించిన వాహనదారులపై 37093 కేసులు నమోదు చేశారు. 21228 మంది ఆక్రమణ పార్కింగ్ చేసినవారికి చాలన్లు వేయగా 332 మంది వాహనాలను తొలగించారు.

నిబంధనలు పాటించడం అందరి బాధ్యత



వాహనదారులు తప్పని సరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం అందరి బాధ్యత, ప్రతీ ఒక్కరిలో ట్రాఫిక్ అవేర్‌నెస్ తీసుకొచ్చేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నాము. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడంతోనే నగరంలో ట్రాఫిక్ ఇబ్బందులతోపాటు రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. సంబంధిత శాఖల అధికా రులతో సమావేశాలు ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు వారిని అప్రమ త్తం చేస్తున్నాం. రోప్ కార్యక్రమాన్ని మరింత పక్కాగా అమలు చేస్తాం. నిబంధనలు పాటించని వారిపై కేసులు నమోదు చేస్తాం.

- అదనపు సీపీ, ట్రాఫిక్ బాస్ జీ. సుధీర్‌బాబు

యువత కొత్త ఆలోచనలతో రాణించాలి

● మంత్రి చామకూర మల్లారెడ్డి



నవతెలంగాణ-దుండిగల్

సాంకేతిక రంగంలో నూతన ఒరవడితో అనేక మార్పులు వస్తున్నాయని నేటి యువత అందుకు ధీటుగా కొత్త ఆవిష్కరణలు చేస్తూ ముందుకు రాణించాలని మంత్రి మల్లారెడ్డి తెలిపారు. కొంపల్లి మున్సిపాల్టీ పరిధిలోని మినర్వా గ్రాండ్‌లో శుక్రవారం బీస్ సాఫ్ట్ వేర్ సొల్యూషన్ ప్రయివేటు లిమిటెడ్ ఆధ్వర్యంలో ఫ్యూర్ సొల్యూషన్ ఉన్నత విద్యాసంస్థల్లో మెరుగైన భద్రత ఆధునిక ఫీచర్ల ఆటోమైజేషన్‌తో తీసుకొచ్చిన కౌడీల్య ఈఆర్పి సాఫ్ట్ వేర్ ను ప్రారంభించారు. ముఖ్య అతిథులుగా మంత్రి మల్లారెడ్డి ఆ సంస్థ అధినేత బీనా, డైరెక్టర్ మిధున్ రాజు, బీఆర్ఎస్ మల్కాజిగిరి పార్లమెంట్ నియో జవర్గ ఇన్‌చార్జీ మర్రి రాజశేఖర్ రెడ్డి లతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి నూతన సాఫ్ట్ వేర్ ను ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా మంత్రి మాట్లాడుతూ యువత కొత్త ఆవిష్కరణలు చేయడం అభినందనీయమన్నారు. ముఖ్యంగా యువత సాంకేతిక రంగంలో సరికొత్త ఆలోచనలతో రాణించి సమాజంలో ఆదర్శంగా నిలవాలని, ఈ నూతన సాఫ్ట్ వేర్ ద్వారా విద్యా సంస్థలో ఖచ్చితమైన సమాచారం అందించేందుకు, పరీక్షల నిర్వహణ, రోజు వారి విద్యార్థుల పాఠ్యాంశాలు, ఇతర సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. లాభాపేక్షతో కాకుండా సామాజిక బాధ్యతతో ప్రతీ సాఫ్ట్ వేర్ ను అందుబాటులో తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ కళాశాలల చైర్మెన్‌లు, ప్రిన్సిపాల్స్, సంస్థ ప్రతినిధులు విద్యార్థులు పాల్గొన్నారు.

మార్క్స్ ఆశయాలకు అనుగుణంగా శ్రామిక రాజ్యం స్థాపిద్దాం

● ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు యూసుఫ్



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

మార్క్స్ ఆశయాల అనుగుణంగా శ్రమికరాజ్యం స్థాపిద్దాం అనిఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు యూసుఫ్ అన్నారు. కార్ల్ మార్క్స్ 205వ జయంతి సందర్భంగా శనివా రం షాపూర్‌నగర్ ఏఐటీయూసీ కార్యాలయంలో వారి చిత్ర పటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్క్స్‌కు పూర్వం తత్వ వేత్తలు ప్రపంచం ఎలా ఉందో చెప్పారు కానీ మార్పులు ఎలా జరిగాయి , వాటికి శాస్త్రీయ బద్ధంగా వివరిస్తూ భవిష్యత్తు ప్రమాణాలను శాస్త్రీయంగా వివరించిన మహానుభావుడు మార్క్స్ అని అన్నారు. రాజులు, బానిసలు, యజమానులు, పరిశ్రమాలు శ్రమ సంపద, ఉత్పత్తి విలువ లాంటి ఎన్నో పదాలకు అర్థం చెప్పి ప్రపంచ గమనాన్ని వివరించి సకలజనులు అనుభవిస్తున్న సమస్యకు కారణం పెట్టుబడిదారీ వ్యవస్థ అని దానికి విరుగుడు సోషలిజం, కమ్యూనిజం అని చెప్పారని అన్నారు. పెట్టుబడిదారీ వ్యవస్థలో అన్ని ప్రయివేటు పరం అయ్యి చివరికి మొత్తం ప్రపంచం ఒక కుగ్రామంగా మారి అన్ని దేశాల మధ్య వస్తు ఉత్పత్తి సంబంధాలు వ్యాపారం జరుపుతూ మొత్తం సంపద కొద్దిమంది చేతిలో పోగుపడి ప్రజల శ్రమ దోపిడీ జరుగుతుందని 150 సంవత్సరాల క్రితమే తమ పుస్తకంలో చెప్పారని నేడు అది మన కండ్ల ముందట కనిపిస్తుందన్నారు. కేవలం వ్యవస్థ ఎలా ఉంటుందో చెప్పడమే కాకుండా ఆ వ్యవస్థను ఎలా మార్చాలో కూడా చెప్పి రష్యాలో లెనిన్ నాయకత్వంలో ఏర్పడిన సోషల్ లిస్ట్ వ్యవస్థలో ప్రజలకు లాభాల ఫలితాలు ప్రజలకు ఎలా దక్కాయో చూపించడం జరిగిందన్నారు. పెట్టుబడిదారీ వ్యవస్థకు ప్రత్యామ్నయం కేవలం శ్రమిక రాజ్యం తోటే సాధ్యమని అలాంటి రాజ్యం కోసం కమ్యూనిస్టులు పోరాడాలని కోరారు. సహజ వనరులు అన్ని ప్రభుత్వం చేతిలో ప్రజల కనీస అవసరాలైన విద్య , వైద్యం, ఉపాధి , నివాసం లాంటివి కమ్యూనిస్టు రాజంతోనే సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్ , ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు స్వామి, డిప్యూటీ కార్యదర్శి శ్రీనివాస్, స్థానిక సీపీఐ నాయకులు రామకష్ణ, పవన్, శేఖర్, నరసింహ మహిళా నాయకురాలు సత్య , రాము, సతీష్ , కిషోర్ లు పాల్గొన్నారు.

కూకట్‌పల్లిలో త్వరలో విద్యా, వైద్య, ఆరోగ్య కేంద్రాలు

● ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



నవతెలంగాణ - కూకట్‌పల్లి

రాబోయే రోజుల్లో కూకట్‌పల్లిలో ఉదాసీన్ మఠం వారి ఆధ్వర్యంలో ,విద్యా, వైద్య, ఆరోగ్య ,యోగా లాంటి కేంద్రాలు ఏర్పాటు అవుతాయని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తెలిపారు. ఉదాసీన్ మఠం సేవలకు బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని సహాయ సహకారాలను అందిస్తామన్నారు. కూకట్‌పల్లిలో అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించనున్న ఉదాసీన్ మఠానికి శుక్రవారం మహంత్ రఘు మునిజీ, రామ కృష్ణ దంపతులు, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు దంపతులు. శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ ఆధ్యాత్మిక గురువు చిన్నజీయర్ స్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉదాసీన్ మఠం ఎంతో గొప్ప సేవ చేస్తున్నదని, హైదరాబాద్‌లో వేద పాఠశాల, గోశాల, ఆస్పత్రి, అనాథాశ్రమం వంటి ఇతర సౌకర్యాలతో సహా అనేక ప్రజా ప్రయోజన సౌకర్యాలను ఏర్పాటు చేస్తుందన్నారు. నూతనంగా అభివృద్ధి చేస్తున్న ఈ కేంద్రంలో శాంతి నివాస్, వేద పాఠశాల, యాగశాల, గోశాలతో సహా అనేక ప్రజలకు ఎంతో ఉపయోగపడే కేంద్రాలు ఏర్పాటవుతాయన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలు కలిగిన విద్యా సంస్థ, ఆస్పత్రి, వృత్తి విద్యా కోర్సుల కేంద్రాలు కూడా ఇక్కడ ఏర్పాటు కానున్నాయన్నారు. మహంత్ రఘు ముని మాట్లాడుతూ ప్రపంచంలో శాంతి , సామరస్యాలు వెల్లివిరియాలన్నారు. యువతకు ఆధునిక విద్యతో పాటు మన పవిత్ర గ్రంథాలపై అవగాహన కల్పించేందుకు వేద విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. గోవుల సంరక్షణ కోసం ఇక్కడ ఒక గోశాలను ఏర్పాటు చేయనున్నామన్నారు. హైదరాబాద్‌ను సందర్శించే సాధువులు , సత్పురుషుల కోసం సంత్ నివాస్ నిర్మించబడుతుందన్నారు. అన్నదాన సేవతో పాటు ఇక్కడ అనాథలకు ఆశ్రయం కూడా ఏర్పాటు చేస్తారన్నారు. హిందూ మతం, తత్వ శాస్త్రాలు , హిందూ దేవాలయ నిర్మాణాల అధ్యయనంపై ఈ నూతన కేంద్రం దృష్టి సారిస్తుందన్నారు. కార్యక్రమంలో ఉదాసీన్ మఠ్, ఉపాధ్యక్షులు, మహంత్ అరుణ్ దాస్,స్థానిక నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

స్నేహితుడిపై బండరాయితో దాడి

నవతెలంగాణ - కుత్బుల్లాపూర్



స్నేహితుడిపై బండరాయితో ఓ వ్యక్తి దాడి చేసిన ఘటన జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని వెంకటరామిరెడ్డి నగర్‌లో శుక్రవారం చోటుచేసుకుంది. దాంతో అతనిపరిస్థితి విషమంగా ఉంది. స్థానికంగా నివాసం ఉండే విజయ్ జులాయిగా తిరుగుతూ స్థానికంగా అందరి వద్ద డబ్బులు వసూలు చేస్తుండేవాడు. ఇతనిపై జీడిమెట్ల పోలీస్ స్టేషన్‌లో పలు కేసులు ఉన్నాయి. ఇదిలా ఉండగా అతనికి అతని స్నేహితుడు లిల్లీకి కొన్ని రోజుల నుండి ఆధిపత్య పోరు నడుస్తున్నది శుక్రవారం హెచ్ఎంటీ అడవి ప్రాంతంలో డబ్బుల విషయంలో వీరిద్దరి మధ్య గొడవ జరిగింది. మాట మాట పెరిగి లిల్లీ బండరాయితో విజయ్ తలపై మోదడంతో అతని తలకు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రున్ని చికిత్స నిమిత్తం స్థానికులు చింతల్‌లోని ఒక హాస్పటల్‌కు తరలించారు. పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

పేద జంటలకు మూడుముళ్ల బంధం వేస్తున్న టీం8 సోషల్ ట్రస్టు



నవతెలంగాణ - బాలానగర్

మూసాపేట సర్కిల్ పరిధిలోని టీం 8 సోషల్ ట్రస్ట్ ఫతేనగర్ ఆధ్వర్యంలో నిరుపేదలైన జంటకు వివాహం జరిపించారు. ఎవరూలేని, స్తోమత లేని పేదవాళ్ల వివాహం కోసం టీం 8 వారిని ఆశ్రయిస్తే మొత్తం పెండ్లికి అయ్యే ఖర్చులు మొత్తం భరించి వివాహం చేస్తున్నారు. అదే విధంగా శుక్రవారం తేజస్విని, కార్తీక్ ల వివాహాన్ని శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం నందు జరిపిం చారు. ఈ వివాహానికి ఎమ్మెల్యే మాధవరం కష్ణారావు, ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ తదితరులు నాగేశ్వరరావు, కాశీనాథ్, వాసు, సుబ్బయ్య , పుల్లయ్య, సంతోష్ సత్యం, నాగరాజు హాజరై అభినందించారు. నిరుపేద జంటలకు టీం8 సభ్యుల బృందం ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలని కోరారు.

వావిలాలలో బీరప్ప స్వామి కళ్యాణ మహోత్సవం



నవతెలంగాణ-దుండిగల్

పటాన్‌చెరు నియోజకవర్గం జిన్నారం మండలంలోని వావిలాల గ్రామంలో బీరప్ప స్వామి కళ్యాణ మహోత్సవం ఘనంగా జరిగింది. జాతర కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎంపీపీ రవీందర్ గౌడ్, వార్డ్ మెంబర్ సాయి, పాక్స్ డైరెక్టర్ అర్కల జీతయ్య, నాయకులు గాలి అనిల్, వెంకటేష్, మల్లేష్, బల్‌రాజ్, భాస్కర్ యాదవ్, శ్రీనివాస్, కుమార్, స్థానికులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

'పబ్లిక్ కాంటాక్ట్'ను సద్వినియోగం చేసుకోండి

● కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్



నవతెలంగాణ-కూకట్ పల్లి

అల్విన్ కాలనీ డివిజన్ శంశిగుడా పరిధిలోని ఆశాన గర్‌లో తెలంగాణ ప్రభుత్వం పబ్లిక్ కాంటాక్ట్ పేరుతో, అన్ని శాఖల అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ హాజరై మాట్లాడారు. ఆశా నగర్, ఛత్రపతి శివాజీ నగర్, మహంకాళి నగర్, శంశిగుడా, అనసూయమ్మ మహంకాళి నగర్ కాలనీలలోని సమస్యలను తెలుసుకోవడానికి ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దాదాపు 15 డిపార్మెంట్ అధికారులు ఒకే వేదికను పంచుకోవడం జరుగుతుంది కాబట్టి కాలనీ సమస్యలను నేరుగా చెప్పుకోవడానికి ఇది ఒక చక్కటి కార్యక్రమం అన్నారు. ప్రతీ కాలనీ వారు సద్వినియోగం చేసుకొని సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు. అలాగే సంబంధిత అధికారులందరూ ప్రత్యేక శ్రద్ధ తీసుకుని పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు జలమండలి మేనేజర్ ఝాన్సీ, ఎంటమాలజీ ఏఈ ఉషారాణి, ఎంటమొలజీ సూపర్వైజర్ డి.నరసింహులు, స్ట్రీట్ లైట్స్ సూపర్వైజర్ నరేష్, వర్క్ ఇన్స్పెక్టర్స్ రవి కుమార్, రవీందర్ రెడ్డి, ఎలక్ట్రికల్ లైన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, జల మండలి సూపర్వైజర్ శివ, ఎస్ఎఫ్ఏ మల్లేష్, రాంకీ సుధాకర్ రెడ్డి, పోలీస్ శాఖ జి.రాజు తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

● కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

ప్రతి కాలనీ, బస్తీలలో పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని హైదర్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు అన్నారు. డివిజన్ పరిధిలోని సమతనగర్‌లో మంజీర పైప్ లైన్ లీకేజీ పనులను, కాలనీలో నెలకొన్న మంచి నీటి సమస్యను వాటర్ బోర్డు అధికారులతో కలసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బంది కలగకుండా త్వరితగతిన మరమత్తు పనులు పూర్తి చేసి నీటి సరఫరాకు ఎటువంటి అంతరాయం లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. వేసవి కాలాన్ని దష్టిలో ఉంచుకొని ఎక్కడైనా లీకేజ్ అయ్యే పరిస్థితి ఉన్న పైప్ లైన్ లను గుర్తించి అది మళ్ళీ సంభవించకుండా సరిచేయాలని సూచించారు. డివిజన్. కార్యక్రమంలో అధికారులు ఏఈ ప్రశాంతి, వర్క్ ఇన్‌స్పెక్టర్ మహాదేవ్, లైన్‌మెన్ సునీల్ , కాలనీ వాసులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ నూతన కమిటీ నియామకం

నవతెలంగాణ - బాలానగర్

కూకట్‌పల్లి నియోజకవర్గం ఓల్డ్ బోయిన్ పల్లిలో కాంగ్రెస్ 119 డివిజన్ ప్రెసిడెంట్ కావేటి మల్లికార్జున్ యాదవ్ ఆధ్వర్యంలో పార్టీ డివిజన్ నూతన కమిటీని ప్రకటించారు. ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టీపీసీసీ మాజీ కార్యదర్శి యాదగిరి, మాజీ డివిజన్ అధ్యక్షుడు నల్లోల రాజేందర్ పాల్గొనగా వారి చేతుల మీదుగా కమిటీ సభ్యులకు నియామక పత్రాలను అందజేశారు. బోయిన్ పల్లి డివిజన్ వైస్ ప్రెసిడెంట్‌లుగా తోకల వెంకటేష్, ఇ. శ్రీనివాస్, మహమ్మద్ అంజాద్ అలీ, మహమ్మద్ నసీర్ షరీఫ్, రాజు ముదిరాజ్, సురేష్, జనరల్ సెక్రటరీలుగా శ్రీరాములు, డి కుమార స్వామి, వర్కింగ్ ప్రెసిడెంట్స్ గా ఉదయ్, ఎండి. అఖీల్ అహ్మద్, జాయింట్ సెక్రటరీలుగా వి. మహేష్, శేఖర్ లకు నియామక పత్రాలు అందజేశారు.

కలిసి కట్టుగా పనిచేసి కాంగ్రెస్ జెండా ఎగురవేద్దాం

● రాజు ముదిరాజ్



నవతెలంగాణ - బాలానగర్

కూకట్ పల్లి నియోజకవర్గ సీనియర్ నాయకుడు, ఫతేనగర్ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ కుక్కల రాజు ముదిరాజ్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలో కొత్తగా నియమితులైన డివిజన్ అధ్యక్షులు, వర్కింగ్ ప్రెసిడెంట్ లను శుక్రవారం ఆయన పార్టీ కార్యాలయంలో సన్మానిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉందని, నూతనంగా ఎన్నికైన డివిజన్ అధ్యక్షులు డివిజన్ స్థాయిలో మిగిలిన నియామకాలు త్వరగా నియమించి పార్టీ కార్యక్రమాలకు సిద్ధంగా ఉండాలని కోరారు. నియోజకవర్గంలో అన్ని వర్గాల వారిని కలుపుకొని పార్టీని కలిసి కట్టుగా పనిచేసి రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి, ఎస్సీ విభాగం మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షుడు మధు మోహన్, జిల్లా కన్వీనర్ ముకేందర్, ఏ బ్లాక్ ఎస్సీ విభాగం చైర్మన్ బందీగా బాలనర్సింహ, కేపీహెచ్ బీ డివిజన్ అధ్యక్షుడు తమ్మినేని ప్రవీణ్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ అరవింద్ రెడ్డి, బాలానగర్ డివిజన్ అధ్యక్షులు మధుగౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రసన్నకుమార్, ఫతేనగర్ డివిజన్ అధ్యక్షులు రమేష్ ముదిరాజ్, కూకట్ పల్లి డివిజన్ అధ్యక్షులు మేకల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నల్లపోచమ్మ విగ్రహ పున: ప్రతిష్ట మహోత్సవం



నవతెలంగాణ-దుండిగల్

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో 11వ డివిజన్‌లో కెనరా బ్యాంకు ఎదురుగా ఉన్న శ్రీ శ్రీ నల్లపోచమ్మ తల్లి దేవాలయ పునర్నిర్మాణం అమ్మ వారి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర సీనియర్ నాయకులు కొలను శ్రీనివాస్ రెడ్డి, కొలను నరసింహారెడ్డి లు హాజరై ప్రత్యేక పూజలతో నల్లపోచమ్మ ఆలయ పునర్నిర్మాణం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అన్నసంతర్పణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు ముఖ్య పాత్ర వహించిన కోలన్ శ్రీనివాస్ రెడ్డిని ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించి గజ మాల వేసి ధన్యవాదాలు తెలిపారు. ఆలయ కమిటీ సభ్యులు చారి,ఎల్లయ్య,మహేందర్ రెడ్డి, మహేందర్, రమేష్,మహేష్ పాల్గొన్నారు

ఘనంగా 'క్రిస్టియన్ క్రికెట్ ఛాంపియన్‌షిప్' పోటీలు ప్రారంభం

● సత్తాచాటిన జాన్లీ టీమ్



నవతెలంగాణ-సిటీబ్యూరో

నగరంలో సీఎస్ఐ ఆధ్వర్యంలో 'క్రిస్టియన్ క్రికెట్ ఛాంపియన్‌షిప్' పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. శుక్రవారం వనస్థలిపురంలోని ఛత్రపతి శివాజీ స్టేడియంలో ప్రారంభమైన క్రికెట్ పోటీల్లో హైదరాబాద్‌లోని పలు జట్లతోపాటు మెదక్ డయాసిస్ పరిధిలోని సిద్దిపేట, మంద మర్రి వివిధ జిల్లాల నుంచి దాదాపు 30 టీమ్‌లు పాల్గొ న్నాయి. మొదటి రోజు బోయిన్‌పల్లి, సిద్దిపేట జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో సిద్దిపేట్ జట్టు సత్తా చాటింది. నిర్ణీత 6 ఓవర్లలో బోయిన్‌పల్లి జట్టు రెండు వికెట్లు కోల్పోయి 45పరుగులు చేసింది. అనంతరం జాన్లీ సారథ్యంలో బ్యాటింగ్‌కు దిగిన సిద్దిపేట జట్టు రెండు వికెట్లు కోల్పోయి 4.4 ఓవర్లనే విజయం సాధించింది. మల్లేష్, గుణా, విజయ్, జాన్సన్‌లు అద్భుతంగా రాణించి మరో 8 బంతులుండగానే జట్టుకు విజయం అందించారు. సిద్దిపేట జట్టుకు జాన్లీ క్యాప్టెన్‌గా, అనిల్ వైస్ క్యాప్టెన్‌గా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆనంద్, శ్రావణ్, సంజయ్, శ్రీకాంత్, జాన్, జాన్సన్, విక్కీ, అనూష్, కెన్నీ సన్నీ, స్వప్నిల్ కర్నాకర్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

అన్నమయ్య కీర్తనలు తెలుగు భాషా సంపద



నవతెలంగాణ-కల్చరల్

తెలుగు జాతీయాలు అచ్చ తెలుగు మాండలీకాలతో కూడిన అన్నమయ్య కీర్తనలు తెలుగు భాషా సంపద అని ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కే.వీ రమణ అన్నారు. అట్టి అన్నమయ్య కీర్తనలు గాన గోష్ఠిలోనే కాక నృత్య ప్రక్రియలలోనూ ప్రజలకు కళాకారులు చేరువ చేస్తున్నారని ఆయన అభినందించారు. శ్రీ త్యాగరాయ గాన సభ ప్రధాన వేదిక పై షష్ఠి పూర్తి చేసుకొన్న నవ్య నాటక సమితి , అన్నమాచార్య మిషన్ సంయుక్తంగా తాళ్ళపాక అన్నమాచార్య 615 వ జయంతి మహోత్సవం నిర్వహించారు. తొమ్మిది మంది నాట్య గురువులు ఇందిరాహేమ, శ్రీలత, చంద్రశేఖర్, పెరిణి కుమార్,రేణుక ప్రభాకర్, స్నేహ,మధవీమాల,వాణీ రమణ, శృతి కిరణ్ శిష్య బృందం 94 మంది కూచిపూడి, ఆంధ్ర నాట్యం భరత నాట్య రీతులలో అన్నమయ్య కీర్తనలు కనుల పండువుగా శ్రవణ పేయంగా నర్తించారు. అనంతరం జరిగిన సభా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డాక్టర్ రమణ పాల్గొని అన్నమయ్య జన్మ దినాన ఆయనకు నృత్య నీరాజనం సమర్పించి వందల సంవత్సరాలు గడిచినా ఆ కీర్తనలు నిత్యా నూతనమని నిరూపిం చారని పేర్కొన్నారు. నాట్య గురువు వనజ ఉదయ్, కవి ఆచార్య ఫణీంద్ర, పే అండ్ అకౌంట్స్ అధికా రిణి జీ వసుంధర తదితరులు పాల్గొన్న సభకు ఎన్.ఎన్.ఎస్ అధ్యక్షుడు వేమరాజు విజయకుమార్ స్వాగతం పలికారు. సుధా మాల, గోదా లక్ష్మీ నిర్వహణలో నాట్య గురువులను అతిథులు సత్కరించారు

నవతెలంగాణ

నవచిత్రం

యాక్షన్ ప్యాక్డ్ కథతో కస్టడీ



నాగచైతన్య, కృతిశెట్టి

అక్కినేని నాగ చైతన్య, వెంకట్ ప్రభు కాంబినేషన్‌లో రూపొందుతున్న తెలుగు-తమిళ ద్విభాషా చిత్రం 'కస్టడీ'. ఈనెల 12న ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమా గ్రాండ్ రిలీజ్‌కు సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో ఈ చిత్ర ప్రచార కార్యక్రమాలు జోరుగా సాగుతున్నాయి. టీజర్, పాటలు ప్రోమోలు మంచి అంచనాలను నెలకొల్పాయి. శుక్రవారం ఈ చిత్ర థియేట్రికల్ ట్రైలర్‌ను మేకర్స్ లాంచ్ చేశారు.

ట్రైలర్ సినిమా కథాంశంపై క్యురియాసిటీని పెంచుతోంది. హీరో, విలన్‌ని రక్షించడం, అతనిని చనిపోనివ్వకుండా చేయడం కథాంశం యూనిక్‌గా, ఉత్కంఠభరితంగా ఉంది. నాగ చైతన్య చట్టానికి కట్టుబడి ఉండే కానిస్టేబుల్‌గా కనిపించారు. అతని ప్రేమ సమస్యలో ఉంది. ప్రేమించిన అమ్మాయి మరొక వ్యక్తితో బలవంతంగా పెళ్లి చేయిస్తున్నారు. ఒక నేరస్థుడిని కోర్టు ముందు హాజరుపరిచే వరకు తన ప్రత్యర్థుల నుండి కాపాడవలసిన బాధ్యత హీరోపై ఉంది. సమాజంలో శక్తివంతమైన వ్యక్తులపై పోరాడే అండర్ డాగ్ పాత్రలో నాగ చైతన్య నటించారు. ఇది ఆయనకు టైలర్ మేడ్ క్యారెక్టర్. కృతి శెట్టి కథానాయికగా నటిస్తుండగా, అరవింద్ స్వామి, శరత్ కుమార్, ప్రియమణి ముఖ్య పాత్రల్లో కనిపించారు.

థ్రిల్లర్స్ విషయంలో వెంకట్ ప్రభు మాస్టర్. కస్టడీ ట్రైలర్ ఆకట్టుకునేలా ఉంది. శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్ బ్యానర్‌పై భారీ ఎత్తున నిర్మాణ విలువలు, సాంకేతిక ప్రమాణాలతో ఈ సినిమా తెరకెక్కుతోంది. ప్రొడక్షన్ డిజైన్ అత్యున్నతంగా ఉంది. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌ని పవన్‌కుమార్ సమర్పిస్తున్నారు.

ఎస్ఆర్ కతీర్ కెమెరా పనితనం బ్రిలియంట్‌గా వుంది. ఇళయరాజా, ఆయన కుమారుడు యువన్ శంకర్ రాజా అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ బిగ్గెస్ట్ ఎస్సెట్. వెంకట్ రాజన్ ఎడిటింగ్ ప్రత్యేకంగా చెప్పుకోవాలి అని చిత్ర బృందం తెలిపింది. ఈనెల 12న విడుదల కానున్న ఈ చిత్రానికి రాజీవ్ ప్రొడక్షన్ డిజైనర్, డివై సత్యనారాయణ ఆర్ట్ డైరెక్టర్. అరవింద్ స్వామి, ప్రియమణి, శరత్ కుమార్, సంపత్ రాజ్, ప్రేమి అమరేన్, వెన్నెల కిషోర్, ప్రేమి విశ్వనాథ్ తదితరులు నటించిన ఈ చిత్రానికి సినిమాటోగ్రాఫర్: ఎస్ఆర్ కతీర్, ఎడిటర్: వెంకట్ రాజన్, డైలాగ్స్: అబ్బూరి రవి, ప్రొడక్షన్ డిజైనర్: రాజీవ్, యాక్షన్: స్టన్ శివ, మహేష్ మాథ్యూ, ఆర్ట్ డైరెక్టర్: డివై సత్యనారాయణ.

జెర్సీని మించి..



నాగవంశీ, విజయ్ దేవరకొండ, శ్రీలీల, గౌతమ్ తిన్ననూరి

విజయ్ దేవరకొండ కథానాయకుడిగా గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్‌తో కలిసి ఓ చిత్రాన్ని రూపొందించనున్న సంగతి తెలిసిందే. విజయ్ దేవరకొండ కెరీర్‌లో 12వ సినిమాగా తెరకెక్కనున్న ఈ చిత్రాన్ని శ్రీకర స్టూడియోస్ సమర్పణలో ఎస్. నాగ వంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు. సినిమా ప్రారంభం రోజునే జనవరిలో ఈ సినిమాని అధికారికంగా ప్రకటిస్తూ విడుదల చేసిన పోస్టర్ అందరి దృష్టిని ఆకర్షించింది. కేవలం ప్రకటన పోస్టర్‌తోనే అంచనాలు ఏర్పడేలా చేసిన ఈ చిత్రం తాజాగా పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభమైంది.

పలువురు ప్రముఖుల సమక్షంలో హైదరాబాద్‌లోని రామానాయుడు స్టూడియోస్‌లో ఈ చిత్ర ప్రారంభోత్సవం జరిగింది. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ అధినేత ఎస్.రాధాకృష్ణ(చినబాబు) తన చేతుల మీదుగా స్క్రిప్ట్‌ని చిత్ర బృందానికి అందజేశారు. ముహూర్తపు షాట్‌కి ప్రగతి ప్రింటర్స్ ఎండీ పరుచూరి మహేంద్ర కెమెరా స్విచాన్ చేయగా, హానరరీ కౌన్సిల్ జనరల్ ఆఫ్ సౌత్ కొరియా శ్రీ చుక్కపల్లి సురేష్ క్లాప్ కొట్టారు.

గతంలో గౌతమ్ తిన్ననూరి, సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ 'జెర్సీ' చిత్రం కోసం జతకట్టారు. ఈ సినిమా విమర్శకుల ప్రశంసలతో పాటు బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్ళు రాబట్టి ఘన విజయం సాధించింది. 'జెర్సీ' సినిమా ఉత్తమ తెలుగు చిత్రంగా జాతీయ అవార్డు కూడా గెలుచుకుంది. అభిమానుల, ప్రేక్షకుల అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా అద్భుతమైన చిత్రాన్ని అందిస్తామని చిత్ర బృందం నమ్మకంగా చెబుతోంది.

ఈ చిత్రంలో విజయ్ సరసన నాయికగా శ్రీలీల నటిస్తున్నారు. ఇక 'జెర్సీ'లో తన సంగీతంతో కట్టిపడేసిన అనిరుధ్ రవిచందర్ ఈ సినిమాకి సంగీతం అందిస్తున్నారు. 'జెర్సీ'తో జాతీయ అవార్డును అందుకున్న నవీన్ నూలి ఎడిటర్‌గా పని చేయనున్న ఈ చిత్రానికి సినిమాటోగ్రాఫర్‌గా గిరీష్ గంగాధరన్, ఆర్ట్ డైరెక్టర్‌గా అవినాష్ కొల్లా వ్యవహరిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ జూన్ నుండి ప్రారంభం కానుంది.

విజయ దేవరకొండ, శ్రీలీల జంటగా నటిస్తున్న ఈ చిత్రానికి రచన, దర్శకత్వం: గౌతమ్ తిన్ననూరి, నిర్మాతలు: ఎస్. నాగ వంశీ, సాయి సౌజన్య.

దేశం గర్వించే వీరుల కథ..



శివ కార్తికేయన్, కమల్‌హాసన్

కమల్ హాసన్, సోనీ పిక్చర్స్ ఇంటర్నేషనల్ ప్రొడక్షన్స్ సమర్పణలో శివకార్తికేయన్, సాయి పల్లవి జంటగా రూపొందనున్న సినిమా కాశ్మీర్‌లో గ్రాండ్‌గా ప్రారంభమైంది. దీనికి రాజ్‌కుమార్ పెరియసామి దర్శకత్వం వహిస్తున్నారు. ఆర్. మహేంద్రన్ నిర్మిస్తున్నారు. కమల్ హాసన్ రాజ్ కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్, సోనీ పిక్చర్స్ ఇంటర్నేషనల్ ప్రొడక్షన్స్ కలయికలో ఈ చిత్ర అనౌన్స్‌మెంట్ నుండి సందడి నెలకొంది. 'మేజర్' లాంటి విజయవంతమైన చిత్రంతో తెలుగులోకి అడుగుపెట్టిన సోనీ పిక్చర్స్ ఇంటర్నేషనల్ ప్రొడక్షన్స్ మరోసారి దేశం గర్వించే వీరుల కథతో పంచవ్యాప్తంగా ప్రేక్షకులను అలరిస్తుందని భరోసా ఇస్తోంది. 'గట్స్ అండ్ గోర్' దేశభక్తి కథాంశంతో రూపొందనున్న చిత్రమిది. ఈ సినిమా షూటింగ్ శుక్రవారం నుంచి కాశ్మీర్‌లోని అద్భుతమైన లొకేషన్లలో రెండు నెలల షెడ్యూల్ జరుగనుంది.

సమ్మర్ స్పెషల్‌గా అన్నపూర్ణ ఫొటో స్టూడియో

ఆసక్తికరమైన కథతో రూపొందిన చిత్రం 'అన్నపూర్ణ ఫోటో స్టూడియో'. ఇచ్చట అందమైన ఫోటోలు తీయబడును అనేది ఉపశీర్షిక. పెళ్లి చూపులు, డియర్ కామ్రేడ్, దొరసాని వంటి వైవిధ్యమైన సినిమాలతో అభిరుచిని చాటుకున్న బిగ్ బెన్ సినిమాస్ బ్యానర్‌లో వస్తోన్న 6వ చిత్రమిది.

'30 వెడ్స్ 21' ఫేమ్ చైతన్య రావు హీరోగా, లావణ్య హీరోయిన్‌గా నటిస్తోన్న సినిమా ఇది. గతంలో విడుదలైన మోషన్ పోస్టర్‌తో పాటు ఫస్ట్ లిరికల్ సాంగ్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది. తాజాగా ఈ చిత్రం నుంచి సెకండ్ లిరికల్ సాంగ్‌ను డైరెక్టర్ తరుణ్ భాస్కర్ చేతుల మీదుగా విడుదల చేశారు..

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 'ఈ ఆల్బమ్‌లోని సెకండ్ సాంగ్‌ను నేను విడుదల చేశాను. ఫార్మల్‌గా బావుందని చెబుతారు. కానీ ఈ పాట నిజంగా చాలా బావుంది. మళ్లీ మళ్లీ వినాలని ఉంది. సినిమాకు మంచి వైబ్ ఉంది. మ్యూజిక్ డైరెక్టర్ ప్రిన్స్ హెన్రీ అద్భుతమైన సౌండింగ్ చేశారు. పాటలో మంచి క్వాలిటీ కనిపిస్తోంది. నేను కొన్ని విజువల్స్ చూశాను. యాక్టింగ్ పరంగా చైతన్య లావణ్య ఇరగదీశారు' అని చెప్పారు. హీరో చైతన్య రావు మాట్లాడుతూ, 'ఈ సినిమాలోని రెండవ పాట 'వెన్నెల్లో ఆడపిల్ల..' నాకు చాలా చాలా ఇష్టమైన పాట. ఫస్ట్ సాంగ్ 'రంగమ్మ..' చాలా వైరల్ అయింది. ఈ సెకండ్ సాంగ్ అంతకంటే ఎక్కువ వైరల్ కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. నాకు ఇంత మంచి అవకాశం ఇచ్చిన దర్శకుడు చెందుముద్దు గారికి ధన్యవాదాలు. బిగ్ బెన్ బ్యానర్ ద్వారా ఈ మూవీని ప్రొడ్యూస్ చేసి కొత్త టాలెంట్‌కు ఇంత మంచి అవకాశం ఇచ్చిన యశ్ రంగినేనికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు. త్వరలోనే ఈ మూవీ రిలీజ్ డేట్ అనౌన్స్ చేస్తాం' అని తెలిపారు.

'మొదట వచ్చిన రంగమ్మ సాంగ్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది. అందరూ ఆ పాటకు చాలా సపోర్ట్ చేశారు. ఇప్పుడు రెండో పాటగా వెన్నెల్లో ఆడపిల్ల వస్తోంది. మొదటి పాట రంగమ్మ ఎంత నచ్చిందో.. ఈ వెన్నెల్లో ఆడపిల్ల సాంగ్ కూడా మీకు అంతే నచ్చుతుంది. ఈ పాట ఇంత బాగా రావడానికి కారణం మ్యూజిక్ డైరెక్టర్ ప్రిన్స్ హెన్రీ. అలాగే శ్రీనివాస్ రంగమ్మ సాంగ్ లాగానే




లావణ్య, తరుణ్ భాస్కర్, చైతన్యరావు

అద్భుతమైన లిరిక్స్ ఇచ్చారు. సినిమా చాలా బాగా వచ్చింది. ఈ విజువల్స్ మీకు బాగా నచ్చుతాయి' అని హీరోయిన్ లావణ్య అన్నారు.

ఈ వేసవిలోనే విడుదలకు సిద్ధమవుతోన్న ఈ చిత్రంలో చైతన్య రావ్, లావణ్య మిహిరా, ఉత్తర, వైవా రాఘవ, లలిత్ ఆదిత్య తదితరులు నటిస్తున్నారు.దీనికి సంగీతం - ప్రిన్స్ హెన్రీ, సినిమాటోగ్రఫీ - పంకజ్ తొట్టాడ, ఎడిటర్ - డి వెంకట్ ప్రభు, బ్యానర్ -బిగ్ బెన్ సినిమాస్, నిర్మాత - యష్ రంగినేని, రచన దర్శకత్వం - చెందు ముద్దు.

భారతీయన్స్ టీజర్ అదుర్స్
- సురేష్‌బాబు

నీరోజ్ పుచ్చా, సోనమ్ టెండప్, సుభా రంజన్, హీరోలుగా, సమైరా సందు, రాజేశ్వరి చక్రవర్తి, పెడెన్ నాంగ్యాల్ హీరోయిన్లుగా నటించిన బహు భాషా చిత్రం 'భారతీయన్స్'. భారత్ అమెరికన్ క్రియేషన్స్ పతాకంపై ప్రవాస భారతీయుడు డాక్టర్ శంకర్ నాయుడు అడుసుమిల్లి భారీ బడ్జెట్‌తో, అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించారు. ప్రముఖ రచయిత దీన్ రాజ్ ఈ దేశభక్తి చిత్రంతో దర్శకుడిగా పరిచయమవుతున్నారు. ఈ చిత్ర టీజర్‌ను నిర్మాత డి.సురేష్‌బాబు రిలీజ్ చేసి, చిత్ర యూనిట్‌కు ఆల్ ది బెస్ట్ చెప్పారు. తమ సంస్థకు 'ప్రేమించుకుందాం రా, కలిసుందాం రా' వంటి బ్లాక్ బస్టర్స్ ఇచ్చిన దీన్‌రాజ్ దర్శకుడిగా పరిచయమవుతున్న ఈ సినిమా బిగ్గెస్ట్ బ్లస్టర్ కావాలని ఆకాంక్షించారు. దర్శకుడు దీనరాజ్ మాట్లాడుతూ, 'దేశభక్తి సినిమాతో దర్శకుడిగా పరిచయం కావాలని ఈ కథ రాశా. మా నిర్మాతకు కూడా దేశభక్తి ఎక్కువ. ప్రతి ఒక్కరిలో దేశభక్తిని పెంపొందించే చిత్రమిది. భారత మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు ప్రశంసలు అందుకున్న మా చిత్రం టీజర్‌ను డి.సురేష్ బాబు రిలీజ్ చేయడం చాలా సంతోషంగా ఉంది' అని చెప్పారు. హీరోలలో ఒకరైన నీరోజ్ మాట్లాడుతూ,' "హీరోగా నాకు ఫస్ట్ సినిమా ఇది. అవకాశం ఇచ్చిన నిర్మాత శంకర్, దర్శకులు దీన్ రాజ్‌కి థ్యాంక్స్" అని అన్నారు. త్వరలో విడుదలకు సిద్ధమవుతున్న ఈ సినిమాకు ఫైట్స్: జూడో రాము, ఎడిటర్: శివ సర్వాణి, సినిమాటోగ్రఫీ: జయపాల్ రెడ్డి నిమ్మల, మ్యూజిక్ : సత్య కశ్యప్, కపిల్ కుమార్. దర్శకుడు : దీన్‌రాజ్.



నీరోజ్, సురేష్‌బాబు, దీన్‌రాజ్

గర్జించిన గుజరాత్

రాజస్థాన్‌పై తొమ్మిది వికెట్ల తేడాతో గెలుపు



జైపూర్: ఇండియన్ ప్రీమియర్ లీగ్(ఐపిఎల్)లో డిఫెండింగ్ ఛాంపియన్ గుజరాత్ టైటాన్స్ హవా కొనసాగుతోంది. రాజస్థాన్ రాయల్స్‌తో శుక్రవారం జరిగిన మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ జట్టు 9 వికెట్ల తేడాతో గెలిచి పాయింట్ల పట్టికలో మళ్లీ అగ్రస్థానానికి ఎగబాకింది. టాస్ గెలిచి తొలిగా బ్యాటింగ్‌కు దిగిన రాజస్తాన్ జట్టు 17.5ఓవర్లలో కేవలం 118పరుగులకే ఆలౌట్ కాగా.. ఛేదనలో గుజరాత్ జట్టు 13.5ఓవర్లలో వికెట్ కోల్పోయి 119పరుగులు చేసి ఘన విజయం సాధించింది. తొలుత రాజస్తాన్ కెప్టెన్ సంజు శాంసన్(30), బౌల్ట్(15), జైస్వాల్(14) మాత్రమే బ్యాటింగ్‌లో రాణించగా.. జోస్ బట్లర్(8) మరోసారి నిరాశపరిచాడు. హెట్‌మైర్(7), రియాన్ పరాగ్(4), ధ్రువ్ జోరెల్(9), అశ్విన్(2) పేలవంగా ఆడారు. ఆఖర్లో ట్రెంట్ బౌల్ట్(15) ఓ సిక్స్, ఓ ఫోర్ బాదడంతో రాజస్థాన్‌కు ఆ మాత్రం స్కోరైనా వచ్చింది. యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్ 14, దేవదత్ పడిక్కల్ 12 పరుగులు చేశారు. గుజరాత్ టైటాన్స్ స్పిన్ ద్వయం రషీద్ ఖాన్, నూర్ అహ్మద్ కీలకపాత్ర పోషించారు. రషీద్ ఖాన్ కేవలం 14 పరుగులిచ్చి 3 వికెట్లు తీయగా, నూర్ అహ్మద్ 25పరుగులిచ్చి 2 వికెట్లు పడగొట్టాడు. మరోవైపు మహ్మద్ షమీ, కెప్టెన్ హార్దిక్ పాండ్యా 1, జాషువా లిటిల్ 1 వికెట్ తీసి రాజస్థాన్ ను కుప్పకూల్చడంలో తమ వంతు సహకారం అందించారు. ఛేదనలో గుజరాత్ ఓపెనర్లు సాహా(41నాటౌట్), శుభ్‌మన్ గిల్(36) తొలి వికెట్‌కు 71పరుగులు జతచేశారు. ఆ తర్వాత కెప్టెన్ హార్దిక్ పాండ్యా(39నాటౌట్) మరో వికెట్ పడకుండా మ్యాచ్‌ను ముగించారు. ఈ గెలుపుతో గుజరాత్ జట్టు పాయింట్ల పట్టికలో మళ్లీ అగ్రస్థానానికి ఎగబాకింది. చాహల్‌కు ఒక వికెట్ లభించింది.

స్కోర్‌బోర్డు..

రాజస్తాన్ రాయల్స్ ఇన్నింగ్స్: జైస్వాల్ (రనౌట్) మోహిత్/రషీద్ ఖాన్ 14, బట్లర్ (సి)మోహిత్ శర్మ (బి)హార్దిక్ పాండ్యా 8, సంజు (సి)హార్దిక్ (బి)జోషూ లిట్టిల్ 30, పడిక్కల్ (బి)నూర్ అహ్మద్ 12, అశ్విన్ (బి)రషీద్ ఖాన్ 2, రియాన్ పరాగ్ (ఎల్‌బి)రషీద్ ఖాన్ 4, హెట్‌మైర్ (ఎల్‌బి)రషీద్ ఖాన్ 7, ధృవ్ జోరెల్ (ఎల్‌బి)నూర్ అహ్మద్ 9, బౌల్ట్ (బి)షమీ 15, జంపా (రనౌట్) మనోహర్ 7, సందీప్ శర్మ (నాటౌట్) 2, అదనం 8. (17.5ఓవర్లలో ఆలౌట్) 118పరుగులు.

వికెట్ల పతనం: 1/11, 2/47, 3/60, 4/63, 5/59, 6/77, 7/87, 8/96, 9/112, 10/118

బౌలింగ్: షమీ 4-9-27-1, హార్దిక్ పాండ్యా 2-0-22-1, రషీద్ ఖాన్ 4-0-14-3, జోష్ లిట్టిల్ 4-0-24-1, నూర్ అహ్మద్ 3-0-25-2, మోహిత్ శర్మ 0.5-0-5-0

గుజరాత్ టైటాన్స్ ఇన్నింగ్స్: సాహా (నాటౌట్) 41, శుభ్‌మన్ గిల్ (స్టంప్) సంజు (బి)చాహల్ 36, హార్దిక్ పాండ్యా (39నాటౌట్), అదనం 3. (13.5ఓవర్లలో వికెట్ నష్టానికి) 119పరుగులు.

వికెట్ల పతనం: 1/71 **బౌలింగ్:** బౌల్ట్ 3-0-28-0, సందీప్ శర్మ 3-0-19-0, ఆడం జంపా 3-0-40-0, చాహల్ 3.5-0-22-1, అశ్విన్ 1-0-8-0.



బాలోత్సవం సృజనాత్మక వేదిక

చిన్నారులకు దారిచూపే మరోప్రపంచం

- చదువేకాదు... ఆటపాటలూ ముఖ్యమే: బాలోత్సవం సమ్మర్ క్యాంపు ప్రారంభంలో సినీగేయ రచయిత సుద్దాల అశోక్‌తేజ
- ఆకట్టుకున్న చొక్కాపు వెంకటరమణ మ్యాజిక్ షో

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

చిన్నారుల్లో దాగి ఉన్న సృజనాత్మక శక్తులను వెలికితీసే గొప్ప వేదిక బాలోత్సవం అని సినీగేయ రచయిత సుద్దాల అశోక్‌తేజ కొనియాడారు. బడే కాదు మరోప్రపంచం ఒకటి ఉందని చిన్నారులకు తెలియజెప్పే చోటని ప్రశంసించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ బాలోత్సవం సమ్మర్ క్యాంపును ఆయన ప్రారంభించారు. పిల్లల మధ్య తన పుట్టిన రోజు వేడుకలను జరుపుకుని తానూ వారిలో ఒకరైపోయారు. పిల్లల ప్రపంచంలో మైమరిచిపోయారు. అంతకుముందు ప్రముఖ మెజీషియన్ చొక్కాపు వెంకటరమణ మ్యాజిక్ షో ప్రదర్శించారు. మాయల్లేవు..మర్మాల్లేవు..మ్యాజిక్ కూడా ఒక కళే అని చాటిచెప్పారు. ఆయన ప్రదర్శనను పిల్లలు ఆసక్తిగా తిలకించారు. కేరింతలు కొడుతూ ఇదే ఇదే మేం కోరుకునే ప్రపంచం అంటూ సంతోషం వ్యక్తంచేశారు. చిన్నారులూ తమ ఆటపాటల ద్వారా అలరించారు. అంతకుముందు ప్రారంభోత్సవం సందర్భంగా సుద్దాల అశోక్‌తేజ మాట్లాడుతూ..పిల్లలకు బడి, చదువే ప్రపంచం కాదనీ, సమాజం గురించి కూడా తెలుసుకోవాలని సూచించారు.

పిల్లల్లో కొత్త ఆలోచనలకు పురుడుపోసుకునేందుకు, సృజనాత్మక శక్తులను వెలికితీసేందుకు వేసవి సెలవులు దోహదపడాలని ఆకాంక్షించారు. ఆకలితో ఉన్న పిల్లలకు చేపలు ఇవ్వడం కాదు..చేపలు పట్టడం నేర్పాల్సిన అవసరం పెద్దలపై ఉందని నొక్కిచెప్పారు. ఎండాకాలం సెలవుల్లో ఆటలు, డ్యాన్స్, డ్రాయింగ్, పాటలు పాడటం వంటివి నేర్చుకోవాలన్నారు. పాఠశాలకు భిన్నంగా బాలోత్సవ్ వేదిక ఉంటుందనీ, పిల్లలు తమ అభిరుచులను, భావాలను స్వేచ్ఛగా వ్యక్తపర్చాలని సూచించారు. ఇక్కడ బట్టీ విధానం అసలే ఉండదన్నారు. కొత్త స్నేహితులను దొరకబుచ్చుకోవాలన్నారు. తెలుగు, ఇంగ్లీషు భాషల్లో పట్టుసాధించాలన్నారు. స్కిల్స్‌ను మెరుగుపర్చుకోవాలన్నారు. బాలోత్సవంలో పాఠశాల వాతావరణానికి భిన్నమైన ప్రపంచాన్ని పిల్లలకు నిర్వాహకులు చూపెడతారని ఆశాభావం వ్యక్తం చేశారు. భావిభారత పౌరులను తీర్చిదిద్దడంలో బాలోత్సవం లాంటి వేదికలు మరింత కృషి చేయాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. నేటి సమాజంలో కొందరికి చదువు చెప్పటం ఆర్థిక వనరుగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు.

చదువు అమ్మడం సరిగాదనీ, ఒకరు మరొకరికి పంచాల్సినదని తన అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. తెలంగాణ బాలోత్సవం అధ్యక్ష, కార్యదర్శులు భూపతి వెంకటేశ్వర్లు, ఎన్.సోమయ్య మాట్లాడుతూ..సమ్మర్ క్యాంపు 20వ తేదీ వరకు ఎస్‌వీకేలోనే కొనసాగుతుందనీ, 21న ముగింపు కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ప్రస్తుతం ఈ క్యాంపులో 150 మంది పిల్లలు చేరారన్నారు. ప్రతి రోజూ ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు క్లాసులు ఉంటాయని చెప్పారు.

ఇలాంటి అవకాశాలు చాలా అరుదుగా వస్తాయనీ, ఈ విషయంలో పిల్లలకు తల్లిదండ్రులు సహకరించాలని కోరారు. పిల్లల్లో సృజనాత్మక శక్తులను వెలికితీసే క్లాసులు, గణితంలో మెళకువలతో పాటు పిల్లలకు డ్యాన్స్, పాటలు పాడటం, డ్రాయింగ్ వంటివి నేర్పిస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త కె.శాంతారావు, ఎస్వీకే బాధ్యులు బుచ్చిరెడ్డి, బాలోత్సవం నిర్వాహకులు, టీచర్లు అనుముల ప్రభాకరాచారి, సుజావతి, రూపారుక్మిణి, మమత, సరస్వతి, నవీన్, పద్మావతి, సుశీల, దయానందచారి, రాజు, తదితరులు పాల్గొన్నారు.

ప్రి క్వార్టర్స్‌కు హుసాముద్దీన్

ప్రపంచ బాక్సింగ్, ఛాంపియన్‌షిప్



తస్కెంట్(ఉజ్బెకిస్తాన్): ప్రపంచ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్ ప్రి క్వార్టర్ ఫైనల్లోకి హైదరాబాద్‌కు చెందిన మహ్మద్ హుసాముద్దీన్ ప్రవేశించాడు. శుక్రవారం జరిగిన 57కిలోల విభాగం రౌండ్-32లో హుసాముద్దీన్ 5-0 పాయింట్ల తేడాతో చైనాకు చెందిన లూ-పింగ్ విజయం సాధించాడు. తొలి రౌండ్ నుంచి హుసాముద్దీన్ బలమైన పంచ్ లతో ప్రత్యర్థికి గుక్క తిప్పుకోకుండా చేశాడు. ఆదివారం జరిగే ప్రి క్వార్టర్ ఫైనల్లో హుసా ముద్దీన్ రష్యాకు చెందిన సవ్విన్ ఎడ్వర్డ్‌తో తలపడనున్నాడు. కామన్వెల్త్ గేమ్స్‌లో కాంస్య పతకం సాధించిన హుసాముద్దీన్ ఈ టోర్నమెంట్‌లో అప్రతిహత విజయాలతో దూసుకెళ్తున్నాడు. ఇక నవీన్ (92కిలోలు), ఆకాశ్ సింగ్ (67కిలోలు),నిషాంత్‌దేవ్(71 కిలోలు) రౌండ్-32కు చేరుకున్న సంగతి తెలిసిందే. ఈ టోర్నమెంట్‌లో పాల్గొనేందుకు 107 దేశాలనుంచి 538బాక్సర్లు విచ్చేయగా.. ఇందులో ఒలింపిక్ పతక విజేతలు కూడా బరిలోకి ఉన్నారు.

ఐపిఎల్, డబ్ల్యుటిసి ఫైనల్‌కు
కెఎల్ రాహుల్ దూరం

లక్నో: గాయపడ్డ కేఎల్ రాహుల్ ఈ సీజన్ ఐపిఎల్ మిగతా మ్యాచ్‌లనుంచి, వచ్చే నెలలో జరిగే ప్రపంచ టెస్ట్ ఛాంపియన్ షిప్ (డబ్ల్యుటిసి) ఫైనల్‌కూ దూరమయ్యాడు. ఈమేరకు లక్నో సూపర్ జెయింట్స్ శుక్రవారం ఇన్‌స్టాగ్రామ్ లో ఈ విషయాన్ని వెల్లడించింది. 'బిసిసిఐ వైద్యబృందం నిశితంగా పరిశీలించిన అనంతరం కేఎల్ రాహుల్ తొడకు శస్త్రచికిత్స అర్గో అవసరమైన డాక్టర్లు తెలుపగా.. కేఎల్ రాహుల్ అందుకు అంగీకరించడంతో అతనికి కనీసం రెండు నెలలు విశ్రాంతి కావల్సి ఉంటుం దని వైద్యులు తెలిపారు. దీంతో లక్నో సూపర్ జెయింట్ ఫ్రాంచైజీకి గట్టి ఎదురుదెబ్బ తగిలినట్లైంది.

సోమవారం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో మ్యాచ్ సందర్భంగా బౌండరీ లైన్‌కు వెళ్లే బంతిని ఆపే క్రమంలో కేఎల్ రాహుల్ కుడికాలు తొడ కండరాలు పట్టేయడంతో మైదానంలోనే కుప్పకూలిన సంగతి తెలిసిందే.



జేఈఈ అడ్వాన్స్‌డ్ రిజిస్ట్రేషన్‌కు రేపే ఆఖరు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

దేశంలోనే ప్రతిష్టాత్మకమైన ఐఐటీల్లో 2023-24 విద్యాసంవత్సరంలో ప్రవేశాలకు నిర్వహించే జేఈఈ అడ్వాన్స్‌డ్‌కు ఎంపికైన అభ్యర్థులు రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు ఆదివారం వరకే గడువున్నది. ఈ ఏడాది ఈ పరీక్షను ఐఐటీ గువాహటి నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. జేఈఈ మెయిన్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 2.50 లక్షల మంది విద్యార్థులను అడ్వాన్స్‌డ్‌కు అర్హత సాధించారు. వారిలో ఈ ఏడాది జనరల్‌లో 98,612 మంది, వికలాంగులు 2,685 మంది, ఈడబ్ల్యూఎస్‌లో 25,057 మంది, ఓబీసీల్లో 67,613 మంది, ఎస్సీల్లో 37,536 మంది, ఎస్టీల్లో 18,752 మంది కలిపి మొత్తం 2,50,255 మంది అభ్యర్థులున్నారు. జేఈఈ అడ్వాన్స్‌డ్ రిజిస్ట్రేషన్ల ప్రక్రియ ఆన్‌లైన్‌లో గతనెల 30వ తేదీ నుంచి ప్రారంభమైన విషయం తెలిసిందే. రిజిస్ట్రేషన్లకు తుది గడువు ఆదివారం వరకు ఉన్నది. ఈనెల ఎనిమిదో తేదీ వరకు ఫీజు చెల్లింపునకు అవకాశమున్నది. జేఈఈ అడ్వాన్స్‌డ్ రాతపరీక్ష జూన్ నాలుగో తేదీన ఐఐటీ గువాహటి నిర్వహించనుంది. ఉదయం తొమ్మిది నుంచి మధ్యాహ్నం 12 వరకు పేపర్-1, మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పేపర్-2 పరీక్షలను నిర్వహిస్తారు. ప్రాథమిక సమాధానాల కీని వచ్చేనెల 11న, ఫలితాలను అదేనెల 18న విడుదల చేస్తారు. తెలంగాణలో ఆదిలాబాద్, హైదరాబాద్, కరీంనగర్, ఖమ్మం, కోదాడ, కొత్తగూడెం, మహబూబ్‌నగర్, నల్లగొండ, నిజామాబాద్, సత్తుపల్లి, సిద్ధిపేట, సూర్యాపేట, వరంగల్‌తో మొత్తం 13 ప్రాంతాల్లో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఏపీలో 22 ప్రాంతాల్లో పరీక్షా కేంద్రాలు న్నాయి. ఇతర వివరాలకు www.jeeadv.ac.in వెబ్‌సైట్‌ను చూడాలి.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

డిజిటల్‌తో డిలీట్

ధరణితో సర్కారు భూములు మాయం

- అసైన్డ్, సిలింగ్, వక్ఫ్‌భూములు పట్టాలుగా మార్పు
- రెవెన్యూ అధికారులు కనుసన్నల్లో రియల్ వ్యాపారుల దందా
- వందల ఎకరాల సర్కారు భూములు రియల్ వ్యాపారుల చేతుల్లోకి..
- నిర్లక్ష్య ధోరణిలో రెవెన్యూ అధికారులు



నవతెలంగాణ- రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

ల్యాండ్ రికార్డ్స్ డిజిటలైజేషన్‌తో రెవెన్యూ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. ధరణి పోర్టల్‌తో రెవెన్యూ సమస్యలు పరిష్కారం అవుతాయని అనుకుంటే రెట్టింపు స్థాయిలో పెరిగాయి. సామాన్య రైతులు తమ భూములు కాపాడుకోవడానికి నానా అవస్థలు పడాల్సి వస్తోంది. ధరణి పోర్టల్‌లో ఉన్న సాంకేతిక పరిజ్ఞానంతో రెవెన్యూ అధికారులు రికార్డులను పూర్తిగా మార్చేస్తున్నారు. అసైన్డ్, సిలింగ్, వక్ఫ్ భూములు, ప్రభుత్వ భూదాన్ భూములను పట్టాలుగా మార్చుతున్నారు. ఇదే అదనుగా ఈ భూములపై కన్నేసిన రియల్టర్లు అధికారులతో కుమ్మక్కై భూములను సొంతం చేసుకుంటున్నారు. దాంతో పేదలకు దక్కాల్సిన ప్రభుత్వ భూములు బడాబాబుల చేతుల్లోకి వెళ్తున్నాయి. రంగారెడ్డి జిల్లాలో మాయమవుతున్న సర్కార్ భూములపై కథనం.

రంగారెడ్డి జిల్లాలోని మహేశ్వరం మండలం కొంగరకుర్దు-ఏలో సుమారు 500 ఎకరాల వక్ఫ్‌భూమి ఉంది. 1954 నుంచి ఇప్పటి వరకు పట్టా కాలమ్‌లో సయ్యద్ షారాజ్ ఖత్తార్ హుస్సేన్‌సాబ్ దర్గా పేరుతో ఉంది. సర్వే నంబర్ 85, 86, 88, 89లోని 58 ఎకరాల భూమి వక్ఫ్‌భూమిగా పేర్కొంటూ 2008లో అప్పటి ప్రభుత్వం గెజిట్ కూడా జారీ చేసింది. నిన్న, మొన్నటి వరకు నిషేధిత జాబితాలో ఉన్న ఈ భూములు ప్రస్తుతం పట్టా భూములుగా మారాయి. దీనిపై స్థానిక రెవెన్యూ అధికారులను వివరణ కోరగా.. నెలలు గడిచినా సమాధానం ఇవ్వని పరిస్థితి నెలకొంది. తలకొండపల్లి మండలం ఖానాపూర్ సర్వే నంబర్ 16,18,20లో 24 ఎకరాలు, సర్వే నంబర్ 145లో 10.24 ఎకరాల పోరంబోకు భూములను భూ స్వాములు కబ్జా చేశారు. పట్టా భూముల పక్కనే ఈ భూములు ఉండటం వారికి కలిసి వచ్చింది. వీటికి హద్దులు నిర్ణయించి, భూములను కాపాడటంలో రెవెన్యూ అధికారులు పూర్తిగా విఫలమయ్యారు.

శేరిలింగంపల్లి మండలం రాయదుర్గం ప్రశాంతి హిల్స్ సర్వే నంబర్ 65లో 29 గుంటల ప్రభుత్వ భూమి అన్యాక్రాంతమవుతుంది. ఖాజాగూడ సర్వే నంబర్ 27లో రూ.80 కోట్ల విలువ చేసే 27.18 ఎకరాల ప్రభుత్వ భూమితో పాటు రాయదుర్గంలో సర్వే నంబర్ 46లోని 84.30 ఎకరాలు ప్రభుత్వ భూములపై రియల్టర్ల కన్ను పడింది. మియాపూర్ సర్వే నంబర్ 100, 101 లో 445 ఎకరాలకుపైగా ప్రభుత్వ భూములు ఉండగా, వీటిలో మెజార్టీ భూములు పట్టా భూములుగా మారి రియల్టర్ల చేతుల్లోకి వెళ్లాయి.

హెచ్‌ఎండీఏ భూమి ప్రయివేటు రియల్టర్ చేతిలోకి..

శంషాబాద్ సర్వే నంబర్లు 720 నుంచి 730 వరకు 50 ఎకరాల హెచ్‌ఎండీఏ భూములు ఉండగా స్థానిక నేతలు దీనిలో కొంత భూమిని కబ్జా చేసి వెంచర్ వేశారు. ఒకే ఇంటి నంబర్‌తో ఐదు ప్లాట్లు విక్రయించారు. నిజానికి అక్కడ ఎలాంటి నిర్మాణాలు లేకున్నా వాటిలో ఇండ్లు ఉన్నట్లు నిర్ధారించి ఒకే పీటీఐఎన్ నంబర్‌తో ఇతరులకు రిజిస్ట్రేషన్లు చేయడం గమనార్హం. ఇవే విషయాలపై జిల్లా రెవెన్యూ అధికారులను వివరణ కోరగా సరైన వివరణ ఇవ్వకుండా దాటవేస్తున్నారు.

పార్కు భూములు మాయం

రాజేంద్రనగర్‌లో హెచ్‌ఎండీఏ 1988లో శాస్త్రీపురం సొసైటీ పేరుతో లే అవుట్ వెలసింది. 13 పార్కులను జీహెచ్‌ఎంసీకి రాసి ఇచ్చింది. దీనిలో రూ.30 కోట్ల విలువైన 1.30 ఎకరాల పార్కు స్థలంపై కబ్జాదారుల కన్ను పడింది. బుద్వేల్, మైలార్‌దేవులపల్లిలోని జన చైతన్య హౌసింగ్ సొసైటీ వెంచర్‌లో 50 పార్కులు ఉండగా వీటిలో ఇప్పటికే 20 పార్కులు అన్యాక్రాంతమయ్యాయి. రాజేంద్ర నగర్ ఎర్రబోడ సర్వే నంబర్ 7లో రెండు ఎకరాల శ్మశాన వాటిక ఉంది. దీనిలో ఇప్పటికే ఎకరం కబ్జాదారుల చేతుల్లోకి వెళ్లింది.



ఏడేండ్ల చిన్నారికి.. కోఠి ఈఎన్‌టీలో అరుదైన ఆపరేషన్

నవతెలంగాణ- సుల్తాన్ బజార్

ఏడేండ్ల చిన్నారికి కోఠి ఈఎన్‌టీ ప్రభుత్వ ఆస్పత్రిలో శుక్రవారం అరుదైన ఆపరేషన్ చేశారు. ఈ సందర్భంగా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శంకర్, డాక్టర్ సంపత్ కుమార్ సింగ్‌లు శుక్రవారం వివరాలను వెల్లడించారు. హైదరాబాద్ జిల్లా తిలక్‌నగర్‌కు చెందిన ఏడేండ్ల లహరి ప్రియకు పుట్టుక నుంచే స్వరపేటిక ప్రవేశ భాగంలో పొరలు అడ్డుగా ఉన్నాయి. దాంతో చిన్నారికి శ్వాస తీసుకోవడానికి ఇబ్బందిగా ఉండేది. ఈ మేరకు వైద్యులు ట్రేకియాస్టమీ చేసి అనంతరం ఆత్యాధునిక ప్రక్రియ కాంబినేషన్ సర్జరీ ద్వారా ల్యారింజియల్ వెబ్‌ను తొలగించారు. ట్రేకియాస్టమీ ద్వారా పాపకు మూసివేసి ముక్కు ద్వారానే శ్వాస తీసుకునేలా చేశారు. దాంతో చిన్నారి మామూలుగా మాట్లాడేలా చేశారు. ఈ సందర్భంగా చిన్నారికి మెడికల్ కిట్‌ను అందించినట్టు ఆస్పత్రి సూపరింటెండెంట్ తెలిపారు. సమావేశంలో డాక్టర్ సంపత్ కుమార్ సింగ్, అసిస్టెంట్ డాక్టర్ ఉమా, డాక్టర్ హమీద్, డాక్టర్ ప్రదీప్, డాక్టర్ మహేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. వైద్య బృందాన్ని సూపరింటెండెంట్ డాక్టర్ శంకర్ అభినందించారు.

ఏఎన్‌ఎంలందరిని రెగ్యులరైజ్ చేయాలి

- మే 8న కలెక్టరేట్ల ముందు "ధర్నాలు" జయప్రదం చేయండి : టీయుఎంహెచ్ఇయూ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వైద్యారోగ్యశాఖలో విధులు నిర్వహిస్తున్న ఏఎన్‌ఎంలందరిని రెగ్యులరైజ్ చేయాలని తెలంగాణ యునైటెడ్ మెడికల్, హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ (టీయుఎంహెచ్ఇయూ) డిమాండ్ చేసింది. ఇదే డిమాండ్‌తో సోమవారం అన్ని జిల్లాల కలెక్టరేట్ల ముందు నిర్వహించే ధర్నాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చింది. ఈ మేరకు యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎండీ ఫసియొద్దీన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.యాదా నాయక్ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రెండో ఏఎన్‌ఎంలు, ఈసీ ఏఎన్‌ఎంలు, అర్బన్ హెల్త్ సెంటర్ల ఏఎన్‌ఎంలు, వైద్య విధాన పరిషత్ ఏఎన్‌ఎంలు, హెచ్‌ఆర్ ఏఎన్‌ఎంలతో పాటు అన్ని రకాల ఏఎన్‌ఎంలను యథావిధిగా రెగ్యులర్ చేసేంతవరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. కొంత మందిని రెగ్యులర్ చేయడం కోసం నోటిఫికేషన్ ఇవ్వడం తప్ప, మిగిలిన వారి గురించి పట్టించుకోకపోవడం అన్యాయమన్నారు... వైద్యారోగ్య రంగానికి బలమైన ఆయువు పట్టుగా ఉండి క్షేత్రస్థాయిలో పని చేస్తున్న ఏఎన్‌ఎంలు రెండు దశాబ్దాలుగా కాంట్రాక్ట్ పద్ధతిలో పని చేస్తూ ఇప్పటికీ రెగ్యులర్ కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వారు ఏకకాలంలో 36 రకాల రికార్డులు ఆన్‌లైన్‌లో, ఆఫ్‌లైన్‌లో నమోదు చేస్తున్నారని,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైద్య ఆరోగ్య పథకాలను సమర్ధవంతంగా ప్రజల్లోకి తీసుకెళ్తున్నారని తెలిపారు. గత 23 సంవత్సరాలుగా పనిచేస్తున్న ఏఎన్‌ఎంలకు 8,9,10 పీఆర్సీల ప్రకారం బేసిక్ పే ఇచ్చినప్పటికీ తెలంగాణలో తొలి పీఆర్సీ బేసిక్ పే ఇవ్వకుండా 30 శాతం వేతనాలు మాత్రమే పెంచడం వలన ఏఎన్‌ఎంలు ప్రతినెల రూ.వది వేలు నష్టపోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే బేసిక్ పే ప్రకారం వేతనాలు పెంచి ఇవ్వాలని, పెండింగ్‌లో ఉన్న పీఆర్సీ ఏరియర్స్ వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. 23 ఏండ్ల నుంచి రెగ్యులర్ చేయకపోవడం మోసం చేయడమేనని విమర్శించారు. మే 8న ప్రభుత్వ స్పందనను బట్టి మన భవిష్యత్ కార్యాచరణను ప్రకటిస్తామని తెలిపారు.

పలువురు మంత్రులను కలిసిన పల్లె రవి



నవతెలంగాణ - హైదరాబాద్

రాష్ట్ర గీత కార్మిక సహకార ఆర్థిక కార్పొరేషన్ చైర్మెన్‌గా నియమితులైన సీనియర్ జర్నలిస్టు పల్లె రవికుమార్ గౌడ్ శుక్రవారం పలువురు మంత్రులను కలిశారు. మంత్రులు వి.శ్రీనివాస్‌గౌడ్, మహమూద్ అలీ కొప్పుల ఈశ్వర్, తలసాని శ్రీనివాసయాదవ్, వేముల ప్రశాంత్‌రెడ్డి, మాజీ స్పీకర్ మధుసూదనాచారిని కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఆయన రెండు, మూడు రోజుల్లో బాధ్యతలు స్వీకరించే అవకాశం ఉంది. శనివారం తేదీ ఖరారు కానుందని సమాచారం. హైదరాబాద్‌లోని మాసాబ్‌ట్యాంక్‌లో ఉన్న సంక్షేమభవన్‌లోని గీత కార్మిక సహకార ఆర్థిక కార్పొరేషన్ కార్యాలయం నుంచి పల్లె రవికుమార్ పనిచేస్తారు. ఈ మేరకు సంబంధిత శాఖ సన్నాహాలు చేస్తున్నది.

జర్నలిస్టులకు ఇండ్లు మంజూరు చేయాలి

- మంత్రి తలసానికి హెచ్‌యూజే బృందం విజ్ఞప్తి



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

అర్హత కలిగిన జర్నలిస్టులందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని హైదరాబాద్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (హెచ్‌యూజే-టీడబ్ల్యూజేఎఫ్) బృందం మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను విజ్ఞప్తి చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో జర్నలిస్టులకు ప్రభుత్వం స్థానికంగా ఇండ్ల స్థలాలు మంజూరు చేస్తున్నది, హైదరాబాద్ జిల్లాలోని జర్నలిస్టులకు కూడా ఇండ్ల స్థలాలు, ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. జర్నలిస్టులకుకూడా ఇండ్ల స్థలాలు ఇస్తామని గతంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీ అమలుకు ప్రతిపాదించిన విషయాన్ని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. ఈ సందర్భంగా మంత్రి సానుకూలంగా స్పందిస్తూ అన్ని వర్గాల ప్రజలను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటున్నదని అన్నారు. జర్నలిస్టులకు ఇండ్ల కేటాయింపు అంశం తమ దృష్టిలో ఉన్నదని తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో హెచ్‌యూజే కార్యదర్శి జగదీశ్, కోశాధికారి రాజశేఖర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ నాగవాణి, టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శులు ఇ.చంద్రశేఖర్, నిరంజన్‌కొప్పు, హెచ్‌యూజే నాయకులు అచ్చిన ప్రశాంత్, రేణయ్య, పలువురు సీనియర్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

ఆర్మీ జవాన్ మృతి పట్ల మంత్రి కేటీఆర్ సంతాపం

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

జమ్ముకాశ్మీర్‌లో జరిగిన ఆర్మీ హెలికాప్టర్ ప్రమాదంలో రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం మల్లాపూర్ గ్రామానికి చెందిన అనిల్ అనే జవాన్ మృతి చెందడం పట్ల మంత్రి కేటీఆర్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంలో యువ జవాన్‌ని కోల్పోవడం బాధాకరమన్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనిల్ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని కేటీఆర్ భరోసా ఇచ్చారు. అనిల్ భౌతికకాయానికి బీఆర్‌ఎస్ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ సైతం సంతాపం ప్రకటించారు.

టీయూ ప్రతిష్టను దెబ్బతీస్తుండ్రు

- నవీన్ మిట్టల్ రూ.20 కోట్ల రూసా నిధులు నిలిపేశారు : విద్యాశాఖ కమిషనర్‌పై టీయూ వీసీ తీవ్ర ఆరోపణలు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ప్రొఫెసర్ యాదగిరిని టీయూ రిజిస్ట్రార్‌గా ఎలాగైనా నియమించాలనే తపనతో రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ నవీన్ మిట్టల్.. తనపై లేనిపోని అవినీతి ఆరోపణలు చేస్తూ వ్యక్తిగతంగా తనపై దుష్ప్రచారం చేస్తున్నారని, అంతేకాకుండా.. రూసా నుంచి మంజూరైన రూ.20 కోట్ల నిధులను నవీన్ మిట్టల్ నిలిపేశారని తెలంగాణ యూనివర్సిటీ (టీయూ) వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్, డాక్టర్ రవీందర్ ఆరోపించారు. కాగా, యూనివర్సిటీలోని సమస్యలపై శుక్రవారం విలేకరులకు రెండు పేజీల లేఖను వీసీ విడుదల చేశారు. లేఖలో తెలిపిన వివరాల ప్రకారం.. యూనివర్సిటీపై కమిషనర్ నవీన్ మిట్టల్ చేస్తున్న వివాదాలు.. క్యాంపస్‌లో శాంతి భద్రతలు సాధారణ వాతావరణానికి భంగం కలిగించేలా ఉన్నాయని ఆరోపించారు. ఏప్రిల్ 19, 2023న హైదరాబాద్‌లోని రూసా కార్యాలయంలో జరిగిన ఈసీ సమావేశాన్ని వ్యతిరేకించినప్పటికీ, నవీన్ మిట్టల్‌తో ఇతర ఈసీ సభ్యులను యూనివర్సిటీ రిజిస్ట్రార్‌గా నియమించాలనే తీర్మానాన్ని ఆమోదించారన్నారు.

ఈసీ సమావేశాన్ని బహిష్కరించానని తనపై అభ్యంతరకరమైన ఆరోపణలు చేస్తూ చేసిన ఆరోపణలను తిప్పికొట్టారు. ఆరోపణలను తెచ్చుకున్నారని తెలిపారు. నవీన్ మిట్టల్ ఇప్పుడు బ్యూరో పత్రికల ద్వారా తన పరువు తీయాలని, అస్థిరపరచాలని చూస్తున్నారని తెలిపారు. యూనివర్సిటీలోని అన్ని స్థాయిల వారితో టచ్‌లో ఉంటూ తనపై వారిని రెచ్చగొడుతున్నారన్నారు. రోజువారీ పరిపాలనా విషయాల్లో జోక్యం చేసుకుంటూ, పూర్తిగా విషయాలను తన నియంత్రణలో ఉంచుకుంటున్నారని, యూనివర్సిటీకి విడుదల చేయాల్సిన రూసా మంజూరు చేసిన రూ.20 కోట్ల నిధులను మిట్టల్ నిలిపివేశారని తెలిపారు.

ఇప్పటికైనా యూనివర్సిటీలో కార్యకలాపాలు యథావిధిగా శాంతియుతంగా జరగాలంటే.. నవీన్‌మిట్టల్‌పై చర్యలు తీసుకోవాలని సీఎం కేసీఆర్, విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డితో పాటు విద్యాశాఖలోని ఇతర ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు. తెలంగాణ యూనివర్సిటీలో ఎలాంటి అక్రమాలు లేవని మరోసారి స్పష్టం చేశారు. ఏ ఏజెన్సీ ద్వారానైనా న్యాయమైన విచారణకు తాను సిద్ధంగా ఉన్నానని పేర్కొన్నారు.

టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా మరో ఇద్దరు

నవతెలంగాణ-హైదరాబాద్

తెలుగుదేశం తెలంగాణ శాఖ రాష్ట్ర నూతన కార్యవర్గంలో మరో ఇద్దరికి చోటు దక్కింది. ఉపాధ్యక్షులుగా సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలోని సనత్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన కాట్రగడ్డ ప్రసూన, చేవెళ్ల పార్లమెంట్ పరిధిలోని రాజేంద్రనగర్ అసెంబ్లీ నియోజకవర్గం నేత సామ భూపాల్ రెడ్డిని అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ నియమించారు. ఈ మేరకు శుక్రవారం ఆదేశాలిచ్చారు. పాత రాష్ట్ర కమిటీలోనూ వీరిద్దరు ఉపాధ్యక్షులుగా పనిచేశారు. కాగా, పార్టీ రాష్ట్ర నూతన కార్యవర్గంలో మిగతా పదవులను సైతం త్వరలో భర్తీ చేసేందుకు సామాజిక, ప్రాంత, పనితీరు, తదితర సమీకరణాలను బట్టి తుది కసరత్తు చేస్తున్నట్టు కాసాని జ్ఞానేశ్వర్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

వర్గీకరణపై బీఎస్‌పీ వైఖరి ప్రకటించాలి : ఎంఆర్‌పీఎస్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మాదిగ, ఉపకులాల చిరకాల ఆకాంక్ష వర్గీకరణ పట్ల బీఎస్‌పీ వైఖరి ప్రకటించాలని మాదిగ విద్యార్థి ఫెడరేషన్(ఎంఎస్‌ఎఫ్) జాతీయ అధ్యక్షులు చిప్పలపల్లి సోమశేఖర్ మాదిగ డిమాండ్ చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని ఎంఆర్‌పీఎస్ జాతీయ కార్యాలయంలో విలేకర్ల సమావేశాన్ని నిర్వహించారు. ఏడో తారీఖున హైదరాబాద్‌లో జరుగనున్న తెలంగాణ భరోసా సభకు మాయావతి వస్తున్నందున ఆ సభలోనే బీఎస్‌పీ వైఖరి ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఎస్సీ ఉమ్మడి రిజర్వేషన్ విధానంతో ఎస్సీలలోని మెజార్టీ జనాభా కలిగినటువంటి కులాలకు అన్యాయం జరుగుతున్నదని తెలిపారు. సామాజిక న్యాయం జరగాలంటే ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ జరగాలన్నారు. ఎస్సీల, బహుజనుల పార్టీ అని చెప్పుకునే బీఎస్‌పీ వర్గీకరణకు తమ సంపూర్ణ మద్దతు ప్రకటించాలని, వర్గీకరణపై తమ వైఖరిని చెప్పకపోతే విద్యార్థులు మాదిగ ఉపకులాల విద్యార్థులు సిద్ధంగా ఉన్నట్టు తెలిపారు. ఎంఎస్‌ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి కొమ్ము శేఖర్ మాదిగ, ఎంఆర్‌పీఎస్ హైదరాబాద్ జిల్లా కన్వీనర్ భూపాక గణేష్ మాదిగ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

7న తెలంగాణ భరోసా సభ : బీఎస్‌పీ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో 7న హైదరాబాద్‌లోని సరూర్ నగర్ స్టేడియంలో తెలంగాణ భరోసా సభ నిర్వహించనున్నట్టు ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సభకు ముఖ్య అతిథిగా బీఎస్‌పీ జాతీయ అధ్యక్షులు బెహన్జీ కుమారి మాయావతి ఈ సభలో రాజ్యసభ సభ్యులు రాంజీ గౌతమ్ పాల్గొంటారని పేర్కొన్నారు.

కేజీబీవీల్లో డైట్ చార్జీలు పెంపు

ఉత్తర్వులు విడుదల

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో నడుస్తున్న కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయాల (కేజీబీవీ)ల్లో డైట్ చార్జీలను ప్రభుత్వం పెంచింది. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ సంచాలకులు శ్రీదేవసేన శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. కేజీబీవీల్లో చదువుతున్న విద్యార్థుల్లో ఒక్కొక్కరికి నెలకు డైట్ చార్జీలను గతంలో రూ.1,049.546 పైసలు చెల్లించే వాళ్లమని తెలిపారు. దాన్ని రూ.1,225కు పెంచామని పేర్కొన్నారు. వచ్చే విద్యాసంవత్సరం నుంచి కేజీబీవీల్లో కామన్ మెనూ అమలు చేస్తామని వివరించారు.

జూలై 3 నుంచి అంబేద్కర్ వర్సిటీ పీజీ పరీక్షలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం (బీఆర్ఏఓయూ) పోస్ట్ గ్రాడ్యుయేట్ (పీజీ) పరీక్షలు జూలై మూడో తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు వర్సిటీ పరీక్షల నియంత్రణ అధికారి పి వెంకటరమణ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. పీజీ ఎంఏ, ఎంకాం, ఎంఎస్సీ, ఎంబీఏ, ఎంఎల్ఐఎస్సీ, బీఎల్ఐఎస్సీ, అన్ని డిప్లొమాలు, సర్టిఫికెట్ కోర్సుల పరీక్షలను నిర్వహిస్తామని తెలిపారు. మొదటి సంవత్సరం పరీక్షలు జూలై 10 నుంచి ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఎ.ఎ.ఎ.ఈకుశుశుఠీఅ-శ్రీఅఐ.ఱఅ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలని కోరారు. పరీక్ష ఫీజును టీఎస్/ఏపీ ఆన్‌లైన్ కేంద్రాల ద్వారా డెబిట్/క్రెడిట్ కార్డుతో మాత్రమే చెల్లించాలని సూచించారు. ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్‌కు చివరి తేదీ వచ్చేనెల రెండో తేదీ వరకు ఉందని తెలిపారు.

డే కేర్ సెంటర్ల నిర్వాహణపై దృష్టి పెట్టాలి : మంత్రి కొప్పుల

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

డే కేర్ సెంటర్ల నిర్వహణ పై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి కొప్పుల ఈశ్వర్ సూచించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో వికలాంగుల, సీనియర్ సిటిజన్స్ శాఖపై మంత్రి కొప్పుల ఈశ్వర్ అధికారులతో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. బడ్జెట్‌లో కేటాయించిన నిధులు వికలాంగుల సంక్షేమ పథకాలకు పూర్తి స్థాయి లో ఖర్చు చేస్తున్నట్టు అధికారులు మంత్రికి వివరించారు. జిల్లాల వారీగా కలెక్టర్ల ఆధ్వర్యంలో సమీక్షా సమావేశాలు నిర్వహించాలని ఆదేశించారు. అర్హులు అయిన వికలాంగులకు విల్ చైర్లు పంపిణీ చేయటంతో పాటు.. అర్హత కలిగిన వారికి ల్యాప్ టాప్‌లు పంపిణీ చేయాలని సూచించారు. జిల్లాల వారీగా సదరం క్యాంపులు నిర్వహించాలని తెలిపారు.. ప్రాధాన్యత ప్రకారం బ్యాటరీ వీల్ చైర్లు అందచేయాలని.. కొత్త మోడల్ వాహనాలు కొనుగోలుకు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. ఈ సమావేశంలో మహిళాభివృద్ధి శిశు సంక్షేమశాఖ కార్యదర్శి భారతి హోలికేరి వికలాంగుల సంక్షేమ శాఖా ఎండి శైలజ తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి కాంట్రాక్టు కార్మికుల వేతనాల పెంపు హామీని నెరవేర్చాలి

మంత్రి కేటీఆర్‌కు ఎస్‌సీకేఎస్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి బి.మధు లేఖ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు పెంచుతామని 2018 ఎన్నికల సందర్భంగా రామగుండంలో మంత్రి కేటీఆర్ ఇచ్చిన హామీని నెరవేర్చాలని సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం (సీఐటీయూ అనుబంధం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.మధు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం మంత్రి కేటీఆర్‌కు ఆయన లేఖ రాశారు. బీజేపీ విధానాలకు వ్యతిరేకంగా సింగరేణి రక్షణ కోసం టీఆర్ఎస్ చేస్తున్న పోరాటాలను స్వాగతిస్తున్నామని తెలిపారు. సింగరేణి ఎన్నికల సందర్భంగా కొత్తగూడెంలో ఎమ్మెల్సీ కవిత ఇచ్చిన హామీలను అమలు చేయాలని భారత్ బీఆర్ఎస్ ప్రభుత్వంపై ఉందని గుర్తుచేశారు. సింగరేణి యాజమాన్యం జీవో 22 అమలు అనుమతి కోసం రాష్ట్ర ప్రభుత్వానికి రాసిన లేఖపై స్పందించకపోవడం దారుణమని పేర్కొన్నారు. సింగరేణిలో సుమారు 25 వేల మంది కాంట్రాక్టు కార్మికులు పనిచేస్తున్నారని, బొగ్గు ఉత్పత్తిలో, సింగరేణి సాధిస్తున్న లాభాలలో, సంస్థ అభివృద్ధిలో కాంట్రాక్ట్ కార్మికుల శ్రమ దాగి ఉందని గుర్తుచేశారు.

కాంట్రాక్టు కార్మికులు లేకుండా సింగరేణి ఒక్కరోజు కూడా నడవదని తెలిపారు. సింగరేణి మిషన్లలో కీలకపాత్ర పోషిస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు పెంచడంలో, కోలిండియా ఒప్పందాలను అమలు చేయడంలో, కార్మిక చట్టాలు, చట్టబద్ధ సౌకర్యాలు అమలు చేయడంలో సింగరేణి యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని విమర్శించారు. ప్రమాదంలో మరణించిన కాంట్రాక్ట్ కార్మికులకు కోల్ ఇండియాలో రూ.15 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లిస్తుంటే సింగరేణిలో ఒక్క రూపాయి కూడా చెల్లించకపోవడం దారుణమని పేర్కొన్నారు. సింగరేణిలోనూ దాన్ని వర్తింపజేయాలని విన్నవించారు. అన్ని విభాగాల కాంట్రాక్టు కార్మికులకు హైపవర్ కమిటీ వేతనాలు చెల్లిస్తున్న విధంగా వేతనాలివ్వాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ జీఓ నెం.60 లేదా జీఓ నెం.22 ప్రకారం వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.

సింగరేణిలో లాభాల వాటా లేదా చట్ట ప్రకారం 20 శాతం బోనస్ చెల్లించాలని కోరారు. సింగరేణి యాజమాన్యం చేసిన ఒప్పందంలోని అన్ని అంశాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. సింగరేణి ఆస్పత్రుల్లో వారి కుటుంబ సభ్యులకు వైద్య సదుపాయం కల్పించడంతో పాటు ఈఎస్ఐ సౌకర్యం వర్తింపజేయాలని కోరారు. ఖాళీ క్వార్టర్స్‌ను కాంట్రాక్ట్ కార్మికులకు కేటాయించాలని విన్నవించారు.

ఘనంగా మంగపేట లక్ష్మీనృసింహస్వామి కల్యాణం

- పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే పొదెం వీరయ్య
- రాష్ట్ర ప్రభుత్వం నుంచి ముత్యాల తలంబ్రాలు, పట్టు వస్త్రాలు

నవతెలంగాణ- మంగపేట

ములుగు జిల్లా మంగపేటలో శ్రీలక్ష్మీ నృసింహస్వామి, ఆదిలక్ష్మి చెంచులక్ష్మి అమ్మవార్ల కల్యాణం శుక్రవారం మధ్యాహ్నం 12 గంటలకు అంగరంగ వైభవంగా జరిగింది. భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయం నుంచి వచ్చిన ఆగమశాస్త్ర పండితులు, యాజ్ఞికులు ఉమరవాది మురళీ కృష్ణమాచార్యుల బృందం ఆధ్వర్యంలో కల్యాణం జరిపించారు. స్వామి వారి కల్యాణానికి భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య- పద్మ దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఆలయ పునరుద్ధరణ కమిటీ చైర్మెన్ నూతులకంటి ముకుందం-సంధ్య దంపతులు, దేవాదాయ ధర్మాదాయశాఖ కార్యనిర్వహణాధికారి శ్యామల సత్యనారాయణ-హైమావతి దంపతులు ముత్యాల తలంబ్రాలు, పట్టు వస్త్రాలు అందజేశారు. కల్యాణాన్ని తిలకించేందుకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర నుంచి జనం పెద్దఎత్తున తరలివచ్చారు.



కల్యాణానికి వచ్చిన జనం చింతామణి సెలయేరు నీటిని తీసుకెళ్తారు. గర్భాలయంలో స్వామివారి పాదాల చెంత నుంచి చింతామణి సెలయేటి నీరు ప్రవహిస్తుంది. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఏటూరునాగారం సీఐ మండల రాజు, ములుగు సీసీఎస్ నుంచి మరో సీఐ, మంగపేట ఎస్ఐ తాహెర్ బాబాల ఆధ్వర్యంలో భారీ భద్రత ఏర్పాటు చేశారు.

బదిలీలు, పదోన్నతులు చేపట్టాలి : మంత్రి సబితకు జాక్టో వినతి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని ఉపాధ్యాయులకు బదిలీలు, పదోన్నతులు వెంటనే చేపట్టాలని ఉపాధ్యాయ సంఘాల సంయుక్త కార్యాచరణ సమితి (జాక్టో) ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు విద్యాశాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డిని శుక్రవారం హైదరాబాద్‌లో జాక్టో చైర్మెన్ జి సదానందంగౌడ్, సెక్రెటరీ జనరల్ ఎం రాధాకృష్ణ, నాయకులు గుండం మోహన్‌రెడ్డి, చైతన్యకుమార్, రాములు, పి చంద్రశేఖర్, ఎం చంద్రశేఖర్, పర్వత్‌రెడ్డి, నరేశ్ తదితరులు కలిసి వినతిపత్రం సమర్పించారు. ఉపాధ్యాయుల బదిలీలపై హైకోర్టులో కేసు విచారణ ఉన్నందున తాత్కాలిక పద్ధతిలో పదోన్నతులు కల్పించాలని కోరారు. రాబోయే విద్యా సంవత్సరంలో విద్యార్థులందరికీ పాఠ్యపుస్తకాలతో పాటు నోట్ బుక్స్‌ను కూడా ఉచితంగా అందించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం అభినందనీయమని మంత్రికి ధన్యవాదాలు తెలిపారు.

జీవోనెంబర్ 317 ఉపాధ్యాయుల కేటాయింపులో జరిగిన పొరపాట్లు ఉపాధ్యాయుల అభ్యంతరాలు న్యాయబద్ధమైన వేటిని వెంటనే పరిష్కరించాలని కోరారు. అన్ని పాఠశాలల్లో సర్వీస్ పర్సన్లు, నైట్ వాచ్‌మెన్‌ను నియమించాలని సూచించారు. అన్ని పాఠశాలలకూ డిజిటల్ బోధనకనుగుణంగా ఇంటర్నెట్ సౌకర్యం కల్పించాలని కోరారు.

కేజీబీవీ ఉపాధ్యాయులకు బదిలీల విషయమై జీవో విడుదల చేయాలని, ప్రభుత్వ పరిగణనలోకి తీసుకోవాలని పేర్కొన్నారు. మోడల్ స్కూలు, అన్ని రకాల గురుకుల పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలల ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులకు వేసవి సెలవుల్లోనే పూర్తి చేయటానికి షెడ్యూల్‌ను ప్రకటించాలని కోరారు.

బిజినెస్

హైదరాబాద్‌లో తగ్గిన నివాస అమ్మకాలు



- ఏప్రిల్‌లో 18 శాతం పతనం
- నైట్ ఫ్రాంక్ ఇండియా వెల్లడి

హైదరాబాద్ : హైదరాబాద్ రియల్ ఎస్టేట్ ప్రగతి కుంటు పడింది. ప్రస్తుత ఏడాది ఏప్రిల్ లో ఇక్కడ నివాస గృహాల రిజిస్ట్రే షన్లు 18 శాతం పతనమై 4,398 యూనిట్లకు పరిమితమ య్యాయి. విలువ పరంగా 20 శాతం కోల్పోయి రూ.2,230 కోట్లుగా నమోదయ్యిందని నైట్ ఫ్రాంక్ ఇండియా ఓ రిపోర్ట్‌లో వెల్లడిం చింది. హైదరాబాద్, మెడ్చల్- మల్కాజిగిరి, రంగారెడ్డి, సంగారెడ్డి జిల్లా ల్లోని అమ్మకాలను పరిగణనలోకి తీసుకుని ఈ రిపోర్ట్‌ను రూపొందించింది. 2022 ఇదే ఏప్రిల్‌లో రూ.2,784 కోట్ల విలువ చేసే 5,366 యూనిట్ల రిజిస్ట్రేషన్లు జరిగాయి. వీటితో పోల్చితే గడిచిన నెలలో అమ్మకాలు తగ్గాయి. మొత్తం విక్రయాల్లో రూ.25-50 లక్షల విలువ చేసే నివాసాల వాటా 54 శాతంగా ఉంది. రూ.25 లక్షల దిగువన కలిగిన ఆస్తుల వాటా 18 శాతంగా నమోదయ్యింది. రూ.1 కోటి పైన విలువ చేసే గృహాల వాటా 13 శాతంగా ఉంది. కాగా.. అధిక ధర కలిగిన ఈ విభాగం విక్రయాల్లో మాత్రం 11 శాతం పెరుగుదల చోటు చేసుకోవడం విశేషం. "ఏప్రిల్ 2023లో హైదరాబాద్ మార్కెట్ రిజిస్ట్రేషన్లలో తగ్గుదల నమోదు చేసినప్పటికీ.. ఇది గత సంవత్సరం ఇదే నెలలో కనిపించిన నమూనాకు అనుగుణంగా ఉంది. 1000-2000 చదరపు అడుగుల గృహాలకు డిమాండ్ పెరిగింది. ఇది మరింత స్థలం, సౌకర్యాలతో అప్‌గ్రేడ్ చేసిన గహాల కోరికను ప్రతిబింబిస్తుంది." అని నైట్ ఫ్రాంక్ ఇండియా సీనియర్ బ్రాంచ్ డైరెక్టర్ శాంసన్ ఆర్థర్ పేర్కొన్నారు.

మీషోలో మరో 251 మందిపై వేటు



న్యూఢిల్లీ : ఈ-కామర్స్ వేదిక మీషో మరోసారి ఉద్యోగుల తొలగింపునకు పాల్పడింది. సాఫ్ట్‌బ్యాంక్ మద్దతు కలిగిన ఈ సంస్థ రెండో దఫాలో 251 మంది సిబ్బందికి ఉద్వాసనకు పలికింది. ఈ సంఖ్య కంపెనీ మొత్తం సిబ్బందిలో 15 శాతానికి సమానం. తొలగింపు విషయమై శుక్రవారం ఉద్యోగులకు ఇ-మెయిల్ ద్వారా సమాచారం ఇచ్చింది. గతేడాది చివరలో 150 మంది ఉద్యోగులకు ఉద్వాసన పలికింది. తాజాగా తొలగింపునకు గురైన సిబ్బందికి ఒకేసారి 2.5 నుంచి 9 నెలల వేతనాన్ని పరిహారంగా అందజేస్తామని ఆ కంపెనీ తెలిపింది. ఉద్యోగుల పదవి, పని చేసిన కాలం, వేతనం ఆధారంగా పరిహార ప్యాకేజీ ఉంటుందని మీషో సిఇఒ విదిత్ ఆత్రే తెలిపారు. బీమా ప్రయోజనాలను కూడా కొనసాగిస్తామన్నారు. కొత్త ఉద్యోగాన్ని వెతుక్కోవడంలోనూ సహకరిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

ఫైబ్‌తో కేర్ హాస్పిటల్స్ భాగస్వామ్యం

హైదరాబాద్ : కన్స్యూమర్ లెండింగ్ వేదిక ఫైబ్‌తో భాగస్వామ్యం కుదుర్చుకున్నట్లు ప్రముఖ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ నెట్‌వర్క్‌ల్లో ఒక్కటైన కేర్ హాస్పిటల్స్ ప్రకటించింది. దీని ద్వారా రోగులు రూ.10 లక్షల వరకు జీరో కాస్ట్ ఈఎంఐ రుణాలను పొందవచ్చని తెలిపింది. అన్ని రకాల చికిత్సలకు ఫైబ్ రుణ మద్దతును అందించనుందని పేర్కొంది. తొలుత ఈ సేవలు హైదరాబాద్, భువనేశ్వర్‌లోని కేర్ హాస్పిటల్స్‌లో లభ్యమవుతాయని వెల్లడించింది. ఫైబ్‌తో తమ భాగస్వామ్యం రోగులు, వారి కుటుంబాలు వైద్య ఖర్చుల వల్ల ఎదురయ్యే ఆర్థిక భారం నుంచి బయటపడేందుకు సహాయపడనుందని కేర్ హాస్పిటల్స్ గ్రూప్ సీఎఫ్ఓ వికాస్ రస్తోగి తెలిపారు.

గ్రామీణ ప్రాంతాలపై హెచ్‌డీఎఫ్‌సీ దృష్టి

ముంబయి : ప్రయివేటు రంగంలోని హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ గ్రామీణ ప్రాంతాల్లో విస్తరణపై ప్రధాన దృష్టి సారించినట్లు తెలిపింది. దేశంలోని చిన్న పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల్లో తన ఉనికిని విస్తరించేందుకు ప్రణాళికలు రూపొందించినట్లు పేర్కొంది. ఈ నేపథ్యంలోనే ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఆ ప్రాంతాల్లో 675 పైగా శాఖలను తెరువడం ద్వారా 5000కు చేర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించింది. 2023 మార్చి 31 నాటికి తనకున్న 7821 శాఖల్లో 52 శాతం సెమీ అర్బన్, గ్రామీణ ప్రాంతాల్లోనే ఉన్నాయని పేర్కొంది.

పసిడికి అధిక ధరల దెబ్బ

- డిమాండ్‌లో 17 శాతం పతనం


న్యూఢిల్లీ : అధిక ధరల దెబ్బకు బంగారం అమ్మకాలు భారీగా పడిపోయాయి. ప్రస్తుత ఏడాది జనవరి నుంచి మార్చి కాలంలో భారత్‌లో పసిడి డిమాండ్ 17 శాతం పతనమై 112.5 టన్నులకు పరిమితమయ్యిందని వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ (డబ్ల్యూజీసీ) వెల్లడించింది. అధిక ధరలు డిమాండ్‌లో అస్థిరతను పెంచాయని తెలిపింది. గతేడాది ఇదే త్రైమాసికంలో 135.5 టన్నుల డిమాండ్ చోటు చేసుకుంది. దీంతో పోల్చితే దాదాపు 17 టన్నుల అమ్మకాలు పడిపోయాయి. 2010 నుంచి కరోనా సంక్షోభం ముందు వరకు దేశంలో నాలుగు సార్లు 100 టన్నుల దిగువన బంగారానికి డిమాండ్ చోటు చేసుకుందనిడబ్ల్యూజీసీ రీజినల్ సీఈఓ ఇండియా సోమసుందరం పేర్కొన్నారు. గత కొన్ని నెలలుగా దేశంలో 10 గ్రాముల బంగారం ధర రూ.60వేల ఎగువన నమోదవుతోంది. దీంతో వినియోగదారులు కొనుగోళ్లు చేయలేకపోతున్నారు.

టాటా ప్లే బింజ్‌లోకి వ్రాట్

న్యూఢిల్లీ : టాటా ప్లే బింజ్‌లో కొత్తగా వ్రాట్ యాప్ చేరడం ద్వారా 26 ఓటీటీలకు చేరువయినట్టు ఆ సంస్థ తెలిపింది. యాక్షన్, క్రైమ్, థ్రిల్లర్, హార్రర్, డ్రామా తదితర విస్తృత శ్రేణిలో సినిమాలు, సిరీస్‌లు వ్రాట్‌లో అందుబాటులో ఉన్నట్లు పేర్కొంది. 2వేల గంటల పైగా గ్లోబల్ కంటెంట్‌ను అందిస్తుందని తెలిపింది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఉన్నతమైన యాక్షన్ షోల విస్తృతమైన రిపోజిటరీని తమ వీక్షకులకు అందించడానికి వ్రాట్‌తో భాగస్వామ్యం సంతోషంగా ఉందని టాటా ప్లే చీఫ్ కమర్షియల్ అండ్ కంటెంట్ ఆఫీసర్ పల్లవి పురి పేర్కొన్నారు.

ఓలెక్ట్రా గ్రీన్‌టెక్‌కు రూ.66 కోట్ల లాభాలు

- బలమైన ఆర్డర్ బుక్ మద్దతు



హైదరాబాద్ : విద్యుత్ బస్సుల తయారీ సంస్థ ఓలెక్ట్రా గ్రీన్‌టెక్ ఆకర్షణీయ ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. గడిచిన ఆర్థిక సంవత్సరం 2022-23లో 84 శాతం వృద్ధితో రూ.1,090 కోట్ల రెవెన్యూ ఆర్జించి.. నికర లాభాల్లో 86 శాతం పెరుగుదలతో రూ.65.59 కోట్లను సాధించింది. ఇంతక్రితం ఏడాది రూ.35.35 కోట్ల లాభాలు నమోదు చేసింది. గడిచిన ఆర్థిక సంవత్సరంలో 563 విద్యుత్ బస్సులను డెలివరీ చేసింది. ఇంతక్రితం 2021-22లో 259 ఇ- బస్సులను అందించింది. ప్రస్తుతం 3,394 యూనిట్ల ఆర్డర్ బుక్‌ను కలిగి ఉన్నట్లు ఆ కంపెనీ తెలిపింది. 2022-23 మార్చితో ముగిసిన త్రైమాసి కంలో ఓలెక్ట్రా రెవెన్యూ 39 శాతం పెరిగి రూ.375 కోట్లకు చేరడంతో రూ.27.81 కోట్ల నికర లాభాలు సాధించినట్లు పేర్కొంది. "2023 మార్చితో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో రెవెన్యూ, నికర లాభాల పరంగా మెరుగైన వృద్ధిని కనబర్చినందుకు సంతోషంగా ఉంది. మా తయారీ సామర్థ్యాన్ని సాంకేతిక సామర్థ్యాలను పెంపొందించడంపై మా దృష్టి కొనసాగుతుంది. దేశ క్లీన్ మొబిలిటీ ఎజెండాకు మా వంతు సహకారం అందించడమే లక్ష్యం." అని ఓలెక్ట్రా గ్రీన్ టెక్ సిఇఒ కెవి ప్రదీప్ తెలిపారు.

ఇంగ్లండ్ స్థానిక ఎన్నికల్లో పేలవమైన పనితీరును కనబరిచిన టోరీలు

ముందంజలో లేబర్ పార్టీ, లిబరల్ డెమోక్రాట్లు

లండన్ : ఇంగ్లండ్ వ్యాప్తంగా జరిగిన స్థానిక ఎన్నికల్లో పాలక కన్జర్వేటివ్ పార్టీ పేలవమైన పనితీరును కనబరుస్తుండగా, మరోపక్క ప్రతిపక్ష లేబర్ పార్టీ, లిబరల్ డెమోక్రాట్లు ముందుకు దూసుకెళుతున్నారు. మొత్తంగా 230 స్థానిక మండళ్ళకు ఎన్నికలు జరగగా వాటిల్లో తొలిగా 61 మండళ్ల ఫలితాలు వెలువడ్డాయి.

ఉపాధి హామీలో తగ్గిన కుటుంబాల సంఖ్య

ఏడాదిలో 1.6 కోట్ల కుటుంబాలు తగ్గుముఖం

- అంతకు ముందు ఏడాది 30 లక్షల కుటుంబాలు ఉపాధికి దూరం
- తగ్గుతున్న సగటు ఉపాధి రోజులు
- ఒక్కో కుటుంబానికి 47.84 రోజుల మాత్రమే పని
- కోవిడ్ ముందు కంటే ఇప్పుడే తక్కువ
- వంద రోజుల ఉపాధి పొందిన కుటుంబాల సంఖ్య ఐదేళ్లలో కనిష్టం
- ఎన్ఎంఎంఎస్, ఏబీఎస్‌పై కేంద్రం చర్చలు
- రిలయన్స్, స్వదేశ్ ఫౌండేషన్లు వంటి వాటికి ఆహ్వానం



నవతెలంగాణ -న్యూఢిల్లీ బ్యూరో

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (ఎంజీఎన్ఆర్ఈజీఎస్)లో పని కోరుకునే కుటుంబాల సంఖ్య క్రమంగా తగ్గుతూ వస్తుంది. ఒక్కో కుటుంబానికి అందించే సగటు ఉపాధి రోజులు కూడా తగ్గుతున్నాయి. ఈ మేరకు కేంద్రగ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ అధికారిక గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. 2020-21లో 7.55 కోట్ల కుటుంబాలు ఉపాధి పొందగా, 2021-22లో 7.25 కోట్ల కుటుంబాలు ఉపాధి పొందాయి. 2022-23లో 6.19 కోట్ల కుటుంబాలు ఉపాధి పొందాయి. అంటే 2020-21తో పోలిస్తే, 2021-22లో 30 లక్షల కుటుంబాలు ఉపాధికి దూరం అయ్యాయి. 2021-22తో పోలిస్తే, 2022-23లో 1.6 కోట్ల కుటుంబాలకు ఉపాధికి దూరం అయ్యాయి.

కోవిడ్ ముందు కంటే ఇప్పుడే తక్కువ

ఎన్ఆర్ఈజీఎస్ ప్రతి గ్రామీణ కుటుంబానికి ఏడాదికి 100 రోజుల వేతన ఉపాధి హామీ ఇస్తుంది. కాని ఏడాదికి ఒక్కో కుటుంబానికి అందించిన సగటు ఉపాధి రోజులు 2020-21లో 51.52 రోజులు కాగా, 2021-22లో 50.07 రోజులకు తగ్గాయి. 2022-23లో అదికాస్తా 47.84 రోజులకు తగ్గాయని డేటా వెల్లడిస్తోంది. 2022-23లో ప్రతి కుటుంబానికి అందించిన ఉపాధి సగటు రోజులు కోవిడ్‌కు ముందు సమయంలో 2019-20లో నమోదైన 48.4 రోజుల సంఖ్య కంటే తక్కువగా ఉంది.

వంద రోజుల ఉపాధి పొందిన కుటుంబాల సంఖ్య ఐదేండ్లలో కనిష్టానికి...

ఎన్ఆర్ఈజీఎస్ కింద 100 రోజుల వేతనంతో ఉపాధిని పొందిన కుటుంబాలు సంఖ్య 2022-23లో కేవలం 36.01 లక్షలు మాత్రమే. ఇది గత ఐదేళ్లలో కనిష్ఠంగా ఉంది. 2021-22లో 59.14 లక్షలు, 2020-21లో 71.97 లక్షలు, 2019-20లో 40.60 లక్షలు, 2018-19లో 52.59 లక్షల కుటుంబాలు మాత్రమే వంద రోజుల వేతనంతో ఉపాధిని పొందారు.

నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టమ్ (ఎన్ఎంఎంఎస్) యాప్, ఆధార్ ఆధారిత చెల్లింపు వ్యవస్థ (ఎబిపిఎస్)తో తప్పనిసరి హాజరును ప్రవేశపెట్టడం, బడ్జెట్‌లో ఉపాధి హామీకి నిధులు కోత విధించడం వల్ల ఉపాధి పొందుతున్న కుటుంబాల సంఖ్య తగ్గడానికి కారణమని సామాజిక కార్యకర్తలు పేర్కొన్నారు. 2023-24 బడ్జెట్‌లో గ్రామీణ ఉపాధి పథకానికి రూ. 29,400 కోట్ల తగ్గింపుపై పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ కూడా ఆందోళన వ్యక్తం చేసింది. "ఈ పథకం గ్రామీణ ప్రజలలో పని చేయడానికి ఇష్టపడే అణగారిన వర్గాలకు 'పని చేసే హక్కు'ని అందిస్తుంది. ఆయా కుటుంబ సభ్యులకు ఆహారం ఇవ్వడానికి ఇతర మార్గాలు లేని నిరుద్యోగ వర్గానికి ఇది చివరి అస్త్రమని కమిటీ సమర్పించిన నివేదికలో పేర్కొంది. ఉపాధి హామీ పథకం 2006-07లో దేశంలో అత్యంత వెనుక బడిన 200 గ్రామీణ జిల్లాల్లో ప్రారంభించారు. 2007-08లో అదనంగా మరో 130 జిల్లాలకు విస్తరించారు. 2008-09లో దేశం మొత్తం అమలు చేశారు.

ఎన్ఎంఎంఎస్, ఏబీపీఎస్‌పై కేంద్రం చర్చలు

ఉపాధి హామీలో ఇటీవలి ప్రవేశపెట్టిన నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టమ్ (ఎన్ఎంఎంఎస్) యాప్, ఆధార్ ఆధారిత చెల్లింపు వ్యవస్థ (ఎబిపిఎస్)పై తీవ్ర విమర్శలు ఎదుర్కొంటున్న కేంద్ర ప్రభుత్వం, ఆ రెండు అంశాలపై చర్చలను ప్రారం భించింది. జనవరి 1 నుంచి హాజరు కోసం ఎన్ఎం ఎంఎస్ యాప్‌ను తప్పనిసరి చేయడం, జనవరి 30 నుంచి వేతనాల కోసం ఎబిపిఎస్ను అమలు చేయడం వంటి రెండు ఉత్తర్వులను కేంద్ర ప్రభుత్వం విడుదల చేసింది. వీటిపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తున్న నేపథ్యంలో కేంద్రగ్రామీణాభివృద్ధి కార్యదర్శి శైలేష్ కుమార్ సింగ్ అధ్యక్షతన ఈ చర్చలు జరిగాయి. చర్చలకు రిలయన్స్ ఫౌండేషన్, స్వదేశ్ ఫౌండేషన్, ధన్ ఫౌండేషన్, స్వయం శిక్షన్ ప్రయోగ్, ట్రాన్స్‌ఫార్మింగ్ రూరల్ ఇండియా ఫౌండేషన్, మజ్దూర్ కిసాన్ శక్తి సంఘటన్ (ఎంకెఎస్ఎస్) సంస్థలను ఆహ్వానించారు. ఈ సమావేశంలో ఉపాధి హామీ సంయుక్త కార్యదర్శి అమిత్ కటారియా, నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, యుఐడిఎఐ, ఎన్ఐసి, బ్యాంకుల ప్రతినిధులు పాల్గొన్నారు. బీహార్, గుజరాత్, హర్యానా, తమిళనాడు కమిషనర్లు కూడా హాజరయ్యారు. ఎంకెఎస్ఎస్ వ్యవస్థాపక సభ్యుడు నిఖిల్ డే, లిబ్‌టెక్ సహ వ్యవస్థాపకుడు రాజేంద్రన్ నారాయణన్, సోషల్ అకౌంటబిలిటీ ఫోరమ్ ఫర్ యాక్షన్ అండ్ రీసెర్చ్ (సఫర్)కి చెందిన రక్షిత స్వామి సమావేశానికి హాజరైన తమ అభిప్రాయాలు చెప్పారు. ఈ సమావేశానికి ప్రముఖ ఆర్థికవేత్త జీన్ డ్రెజ్ లిఖితపూర్వక సమర్పణను పంపినట్లు తెలిసింది. గ్రామీణ ఉపాధి హామీ పథకంపై కేంద్రం "త్రిశూల్" దాడికి పాల్పడిందని డ్రేజ్ ఆరోపించారు.

ఏడాది	కుటుంబాలు (కోట్లలో)	100 రోజుల వేతనంతో ఉపాధి పొందిన కుటుంబాలు (లక్షల్లో)	ఒక్కో కుటుబానికి సగటు పని దినాలు
2020-21	7.55	71.97	51.52
2021-22	7.25	59.14	50.07
2022-23	6.19	36.01	47.84

ఉపాధి హామీని నిర్వీర్యం చేసేందుకు కేంద్రం కుట్ర :బి.వెంకట్



ఉపాధి హామీని నిర్వీర్యం చేసేందుకు కేంద్రం కుట్ర పన్నుతోందని వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి. వెంకట్ విమర్శించారు. వలసను తగ్గించడం, వ్యవసాయంలో తగ్గిన ఉపాధిని పూడ్చడమే ఉపాధి హామీ లక్ష్యం. బడ్జెట్ కోతలు, కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన విధానాల వల్లే ఉపాధి హామీలో పని దినాలు, పని చేసే కుటుంబాల సంఖ్య తగ్గుతుంది. గత యుపిఎ ప్రభుత్వం కేంద్ర బడ్జెట్‌లో 4 శాతం నిధులు కేటాయిస్తే, ప్రస్తుత మోడీ సర్కార్ కేవలం 1.37 శాతానికి తగ్గించింది. అలాగే ఆధార్ ఆధారిత చెల్లింపులు, ఆన్‌లైన్ హాజరు వంటివి విధానాలను ప్రభుత్వం తీసుకొచ్చింది. ఉపాధి హామీని నిర్వీర్యం చేయడంలో భాగమే ఈ చర్యలను తీసుకొచ్చింది. రెండు పూట హాజరు రద్దు చేయాలి. వంద రోజుల పని కల్పించాలి. రోజుకు వేతనం రూ.600 ఇవ్వాలి" అని అన్నారు.

మణిపూర్ హింసలో 31మంది మృతి

స్థానిక వార్తా సంస్థల వెల్లడి

- అధికార ప్రకటన చేయని రాష్ట్ర ప్రభుత్వం
- ప్రస్తుతం పరిస్థితి అదుపులో వుందన్న అధికారులు



న్యూఢిల్లీ : గత రెండు రోజులుగా మణిపూర్‌లో చెలరేగుతున్న అల్లర్లు, హింసాత్మక ఘర్షణల కారణంగా 31మంది చనిపోయారని ఆస్పత్రి రికార్డులను ఉటంకిస్తూ ఉక్రుల్ టైమ్స్ పేర్కొంది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో చోటు చేసుకున్న అశాంతి, ఘర్షణల వల్ల మరణించిన వారి సంఖ్యపై రాష్ట్ర ప్రభుత్వం ఇంతవరకు ఎలాంటి అధికార ప్రకటన చేయలేదు. అయితే స్థానిక వార్తా సంస్థలు మాత్రం ప్రత్యక్ష సాక్షుల కథనాలు, బాధిత కుటుంబాలు పేర్కొన్న వివరాలు, ఆస్పత్రి రికార్డుల ఆధారంగా మృతుల సంఖ్యను పేర్కొంటున్నాయి. గురువారం నాటికి ఇంఫాల్‌లోని రిమ్స్ శవాగారానికి వచ్చిన మృతుల సంఖ్య 18గా వుండగా, జవహర్‌లాల్ నెహ్రూ మెడికల్ సైన్స్‌స్‌కు వచ్చిన మృతదేహాల సంఖ్య 13గా వుందని ఉర్ఖుల్ టైమ్స్ తన నివేదికలో పేర్కొంది. అయితే మృతులను గుర్తించారా లేదా అన్న వివరం తెలియరాలేదు. కుకి గిరిజనులు, మీటి కమ్యూనిటీ మధ్య తలెత్తిన జాతుల హింస, ఘర్షణల కారణంగా మరణించిన వారి సంఖ్య ఇంకా ఎక్కువే వుండవచ్చని ఆ కథనం పేర్కొంది.

అంతకుముందు ప్రత్యక్ష సాక్షులు, బాధిత కుటుంబం చెప్పిన వివరాలను బట్టి మృతుల సంఖ్య 13గా ది వైర్ తన కథనంలో పేర్కొంది. కాగా, ఇంఫాల్‌కి చెందిన సాంగై ఎక్స్‌ప్రెస్ మరో 11మంది చనిపోయారని తెలిపింది. 4వ తేది ఉదయం నుండి కొంత ప్రశాంతంగా వుందని పలువురు తెలిపారు. చురాచంద్‌పూర్‌కి చెందిన ఢిల్లీలో చదువుకుంటున్న విద్యార్థి తన్నా వాల్టె మాట్లాడుతూ పట్టణ ప్రాంతంలో, జిల్లాలో కొన్ని చోట్ల పోలీసులు కవాతు చేశారని, కానీ 3గంటల ప్రాంతంలో ఒక్కసారిగా సమీప గ్రామంలో రెండు కమ్యూనిటీల మధ్య కాల్పులు జరిగిన శబ్దం వినిపించిందని తన కుటుంబం తెలిపినట్లు చెప్పారు. అదే పట్టణానికి చెందిన మునాలిన్ టాన్సింగ్ మాట్లాడుతూ, అనేకమంది గిరిజనులు లోయలో చిక్కుకుపోయారని, రోడ్డు మార్గంలో కొండ ప్రాంతానికి వెళ్ళేందుకు వారు భయపడుతున్నారని, అల్లరి మూకలు తమని చుట్టుముడతాయని వారు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. 4వ తేది మధ్యాహ్నం కూడా తాను తుపాకీ కాల్పులు విన్నట్లు సైకుల్ పట్టణ వాసి తెలిపారు.

మణిపూర్‌లో మెజారిటీ కమ్యూనిటీ అయిన మీటెలకు ఎస్‌టి హోదా ఇవ్వాలన్న డిమాండ్‌కు గిరిజన కమ్యూనిటీలు తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే 3వ తేదీన హింస చెలరేగింది. రాష్ట్రంలో ఐదు రోజుల పాటు ఇంటర్‌నెట్ సేవలు నిలిపివేశారని, గిరిజనేతరులు ఎక్కువగా వుండే ఇంఫాల్ వెస్ట్‌తో సహా 8జిల్లాల్లో కర్ఫ్యూ విధించారని ది వైర్ పేర్కొంది. కాల్పులతో చెలరేగుతున్న మంటలు, తుపాకీ కాల్పులు, రాళ్ళు విసురుకున్న దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

అసాధారణ ప్రశాంతత

మణిపూర్‌లో శుక్రవారం అసాధారణ రీతిలో ప్రశాంతత నెలకొంది. కాగా భారీ బందోబస్తు నేపథ్యంలో రెండు కమ్యూనిటీల మధ్య గత రాత్రి నుండి ఎలాంటి హింస చెలరేగినట్లు వార్తలందలేదు. అయితే వివిధ ప్రాంతాల్లో భద్రతా బలగాలు, కొండ ప్రాంతాల్లోని తీవ్రవాదుల మధ్య కాల్పులు జరిగినట్లు పోలీసులు తెలిపారు. అన్ని పక్షాల వారూ సమన్వయంతో తీసుకున్న చర్యల ఫలితంగా ప్రస్తుతం పరిస్థితి అదుపులోనే వుందని రక్షణ శాఖ పిఆర్‌ఓ ఒక ప్రకటనలో పేర్కొంది.

అస్సాంలోని రెండు విమానాశ్రయాల నుండి ఐఎఎఫ్ విమానాలు రెండు చక్కర్లు కొడుతునే వున్నాయి. ఆర్మీ, అస్సాం రైఫిల్స్‌కి చెందిన 55 కాలమ్స్ బలగాలను మోహరించారు. నాగాలాండ్ నుండి మరింతమంది రప్పిస్తున్నారు. ఇంఫాల్ నగరంలో రెండు షాపింగ్ మాల్స్‌ను ధ్వంసం చేసి, తగలబెట్టారు. గురువారం అల్లరి మూక జరిపిన దాడిలో గిరిజన ఎంఎల్‌ఎ తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

రాజౌరిలో మరో ఉగ్రదాడి

- ఐదుగురు సైనికులు మృతి
- మరొకరికి తీవ్రగాయాలు

జమ్ము: జమ్ముకాశ్మీర్‌లోని రాజౌరిలో ఉగ్రవాదులు మరోసారి రెచ్చిపోయారు. రాజౌరి సెక్టార్ కండి ఫారెస్ట్‌లో పీర్ పంజల్ వాలీలో శుక్రవారం ఉదయం తనిఖీలు జరుపుతున్న సైనిక బృందం లక్ష్యంగా ఉగ్రవాదులు పేలుళ్లు జరిపారు. ఒక గుహలో దాక్కొని ఉన్న ఉగ్రవాదులను సైనిక బృందం గుర్తించినప్పుడు వారు ఈ దాడి చేశారు. ఉదయం 7:30 గంటలకు జరిగిన ఘటనలో అక్కడికక్కడే ఇద్దరు సైనికులు మరణించారు. మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారి వెంటనే ఉధంపూర్‌లో ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ వీరిలో ముగ్గురు మరణించారు. మరొకరి పరిస్థితి విషమంగా ఉంది. ఉగ్రవాదుల్లోనూ కొంతమంది మరణించారని సైనిక అధికారులు చెబుతున్నారు. అయితే ఇప్పటి వరకూ ఎ ఒక్క ఉగ్రవాదుల మృతదేహాలను స్వాధీనం చేసుకోలేదు. కండి ఫారెస్ట్‌లో ఉగ్రవాదులు ఉన్నారనే స్పష్టమైన సమాచారంతోనే సైన్యం ఈ గాలింపు చర్యలు ప్రారంభించింది.

దాడి చేసిన ఉగ్రవాదుల గురించి గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని, ఈ ప్రాంతం అంతా రాళ్లు, కొండలు, వృక్ష సంపద ఎక్కువగా ఉండటంతో గాలింపు చర్యలు కష్టంగా ఉన్నాయని సైనిక అధికారులు చెబుతున్నారు. ఈ దాడి ఘటనతో రాజౌరిలో ఇంటర్నెట్ సేవలను నిలిపివేశారు.

రాజౌరీ జిల్లాలోనే సుమారు రెండు వారాల క్రితం జరిగిన ఉగ్రదాడిలో ఐదుగురు సైనికులు మృతి చెందిన విషయం తెలిసిందే. ఏప్రిల్ 20న సైనిక వాహనంపై ఉగ్రవాదులు ఆకస్మిక దాడి చేయడంతో ఐదుగురు సైనికులు సజీవ దహనమైన ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది.

అంతకు ముందు జనవరి 1, రాజౌరీలోని ధంగీ ప్రాంతంలోని ఒక గ్రామంపై ఉగ్రవాదులు దాడి చేయడంతో ఏడుగురు పౌరులు మరణించారు. జి20 సమావేశాల్లో భాగంగా ఈ నెల 22న శ్రీనగర్‌లో టూరిజంపై వర్కింగ్ గ్రూప్ సమావేశం జరగనుంది. ఈ నేపథ్యంలోనే ఉగ్రవాదులు దాడులు జరుగుతున్నాయని సైనిక అధికారులు భావిస్తున్నారు.

ఎన్సీపీ చీఫ్ యూటర్న్

- రాజీనామా నిర్ణయాన్ని వెనక్కి తీసుకున్న శరద్ పవార్

ముంబయి : నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ (ఎన్‌సిపి) జాతీయ అధ్యక్షులుగా రాజీనామా చేస్తూ తీసుకున్న నిర్ణయాన్ని శరద్ పవార్ శుక్రవారం వెనక్కి తీసుకున్నారు. పార్టీ కార్యకర్తల నుంచి వచ్చిన తీవ్రమైన స్పందన కారణంగానే రాజీనామా నిర్ణయాన్ని ఉపసంహరించుకుంటున్నట్లు శరద్ పవార్ తెలిపారు. 'నా నిర్ణయాన్ని పునరాలోచించుకోవాలని పార్టీ సభ్యులతో సహా కార్యకర్తలు, శ్రేయోభిలాషులు కోరారు. మీ మనోభావాలను నేను అగౌరవ పర్చలేను. నాపై మీరు చూపిన ఆప్యాయత, విశ్వాసం నన్ను ముంచెత్తింది. కమిటీ నిర్ణయాన్ని గౌరవిస్తూ, నా రాజీనామాను వెనక్కి తీసుకుంటున్నాను' అని పార్టీ క్యాడర్‌ను ఉద్దేశించి శరద్ పవార్ తెలిపారు.

కాగా, అంతకు ముందు శుక్రవారం ఉదయం ముందుగా జరిగిన ఎన్‌సిపి కమిటీ సమావేశం శరద్ పవార్ రాజీనామాను ఏకగ్రీవంగా తిరస్కరించింది. పార్టీ అధ్యక్ష పదవిలో కొనసాగాలని శరద్ పవార్‌ను కోరాలని కూడా నిర్ణయం తీసుకుంది. ముంబయిలోని ఎన్‌సిపి ప్రధాన కార్యాయలంతో ఈ కమిటీ సమావేశం 30 నిమిషాలకు పైగా కొనసాగింది. సమావేశం అనంతరం మీడియాతో పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు ప్రఫుల్ పటేల్ మాట్లాడుతూ 'ఎన్‌సిపి జాతీయ అధ్యక్ష పదవి నుంచి వైదొలగాలన్న శరద్ పవార్ నిర్ణయాన్ని కమిటీ ఏకగ్రీవంగా తిరస్కరిస్తూ ప్రతిపాదనను ఆమోదించింది. ఎన్‌సిపికి పవార్ మూలస్తంభం. ఈ పదవిలో ఆయన శాశ్వతంగా ఉండాలన్నదే మా కోరిక' అని చెప్పారు.అనంతరం కమిటీ నిర్ణయాన్ని శరద్ పవార్ 'సిల్వర్ ఓక్' నివాసంలో పవార్‌కు పటేల్, అజిత్ పవార్, జయంత్ పాటిల్, సుప్రియా సూలే తదితర పార్టీ సీనియర్ నాయకులు తెలియ చేశారు.

భారత్, చైనా సరిహద్దుల వద్ద సాధారణ పరిస్థితులు

- చైనా విదేశాంగ మంత్రి వెల్లడి
- జై శంకర్‌తో ద్వైపాక్షిక చర్చలు

బెనాలిమ్, గోవా : భారత్-చైనా సరిహద్దు పొడవునా పరిస్థితి సాధారణంగా స్థిరంగానే వుంటుందని చైనా విదేశాంగ మంత్రి కిన్ గాంగ్ తెలిపారు. చరిత్ర నుండి ఇరు పక్షాలు గుణపాఠాలు నేర్చుకోవాలంటూ గురువారం భారత విదేశాంగ మంత్రి జై శంకర్‌తో చర్చల సందర్భంగా వ్యాఖ్యానించారు. ఇరువురు మంత్రులు జరిపిన చర్చలపై శుక్రవారం చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటన చేసింది. సాధారణంగా సరిహద్దుల వద్ద పరిస్థితులు స్థిరంగానే వుంటాయని అయితే, ఇరు దేశాల నేతల మధ్య కుదిరిన కీలకమైన ఏకాభిప్రాయాన్ని అమలు చేయడాన్ని ఇరు పక్షాలు కొనసాగించాలని కిన్ పేర్కొన్నారు. ఇప్పటివరకు సాధించిన విజయాలను సంఘటితం చేస్తూ, సంబంధిత ఒప్పందాలు, ప్రొటోకాల్స్‌కు కచ్చితంగా కట్టుబడి వుంటూ, సరిహద్దుల వద్ద పరిస్థితులను మరింత సాఫీగా వుండేందుకు చర్యలు తీసుకోవాలని, సరిహద్దు ఏరియాలో నిలకడగా శాంతి భద్రతలు కొనసాగేలా చూడాలని కోరారు. వ్యూహాత్మక, దీర్ఘకాలిక దృక్పథం నుండి ద్వైపాక్షిక సంబంధాలను చూడాలని కోరారు సామరస్య సహజీవనం పంథాను అనుసరించాలని సూచించారు. ఇరుగు పొరుగు దేశాల మధ్య శాంతియుత అభివృద్ధి, సాధారణ పునరుజ్జీవనం వుండాలన్నారు. అప్పుడే ప్రపంచ శాంతి, అభివృద్ధిలో స్థిరత్వం, సానుకూల శక్తిని చొప్పించగలుగుతామని అన్నారు. ద్వైపాక్షిక సంబంధాలపై కిన్ గాంగ్‌తో సవివరమైన చర్చలు జరిపామని జై శంకర్ తెలిపారు. అపరిష్కృత సమస్యల పరిష్కారంపై దృష్టి కొనసాగించాలని, సరిహద్దు ప్రాంతాల్లో శాంతి భద్రతలకు హామీ కల్పించాలి అన్నారు. గోవాలోని బెనాలిమ్‌లో షాంఘై సహకార సంస్థ (ఎస్‌సిఓ) విదేశాంగ మంత్రుల సమావేశం సందర్భంగా ఇక్కడకు వచ్చిన కిన్ గాంగ్, జైశంకర్‌తో భేటీ అయ్యారు. సరిహద్దు వద్ద పరిస్థితి సాధారణ నిర్వహణ దిశగా సాగుతోందని కిన్, ఇతర చైనా అధికారులు పేర్కొన్నారు. భారత్ కూడా ఈ అంశానికి సముచితమైన స్థానం ఇవ్వాలని కోరారు. అయితే చైనాతో సంబంధాలు ఇంకా అసాధారణంగానే వున్నాయని భారత అధికారులు పునరుద్ఘాటిస్తున్నారు.

తీవ్రవాదం ఏ రూపంలో వున్నా నిర్మూలించాల్సిందే !

ఆర్థిక సాయం అందే మార్గాలను కూడా మూసివేయాలి

- ఎస్‌సిఓ సదస్సులో జై శంకర్ స్పష్టీకరణ

బెనాలిమ్ (గోవా): సరిహద్దు ఆవలి తీవ్రవాదంతో సహా ఏ రూపంలోని తీవ్రవాదాన్నైనా నిర్మూలించాల్సిందేనని విదేశాంగ మంత్రి జై శంకర్ అన్నారు. తీవ్రవాద కార్యకాలాపాలకు ఆర్థిక సాయం అందే మార్గాలను కూడా మూసివేయాల్సిందే నన్నారు. గోవాలో జరుగుతున్న షాంఘై సహకార సంస్థ (ఎస్‌సిఓ) సదస్సుకు అధ్యక్షత వహించిన ఆయన శుక్రవారం మాట్లాడారు. పాకిస్తాన్ విదేశాంగ మంత్రి బిల్వాల్ భుట్టో సమక్షంలోనే ఆయన తీవ్రవాదంపై తమ వైఖరిని గట్టిగా వినిపించారు. ఒకపక్క ప్రపంచం కోవిడ్ మహమ్మారితో, తదనంతర పర్యవసానాలతో సతమతమవుతున్నా కూడా తీవ్రవాద ముప్పు అడ్డూ అదుపు లేకుండా సాగిందని విమర్శించారు. పరో క్షంగా పాకిస్తాన్‌ను ప్రస్తావిస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. తీవ్రవాదం నుండి దృష్టి మళ్ళించడం వల్ల భద్రతా ప్రయోజనాలకు విఘాతం కలుగు తుందని హెచ్చరించారు. తీవ్రవాదానికి ఎలాంటి సమర్ధింపు వుండరాదని భారత్ దృఢంగా విశ్వసిస్తోందన్నారు. ఈ ముప్పును ఎదుర్కొనడమనేది ఎస్‌సిఓ ఆదేశాల్లో ఒకటని ఆయన పేర్కొన్నారు. ప్రగతికి అనుసంధానత అనేది చాలా కీలకమని ఆయన నొక్కి చెప్పారు. అన్ని సభ్య దేశాల సార్వభౌమాధికారాన్ని, ప్రాదేశిక సమగ్రతను తప్పనిసరిగా గౌరవించాలని అన్నారు. ఈ సమావేశానికి చైనా, రష్యా విదేశాంగ మంత్రులతో సహా ఇతర సభ్య దేశాల విదేశాంగ మంత్రులు కూడా హాజరయ్యారు. ఆఫ్ఘనిస్తాన్‌లో పరిస్థితులను కూడా జైశంకర్ ప్రస్తావించారు. ఎస్‌సిఓలో సంస్కరణలు తీసుకువచ్చి, ఆధునీకరించాలని, అప్పుడే మరింత సమకాలీన దృక్పథం రావడానికి దోహదపడుతుందని, దాని కోసం భారత్ తీవ్రంగా కృషి చేస్తుందని చెప్పారు. ఇంగ్లీషును ఎస్‌సిఓ మూడవ అధికార భాషగా తీసుకు రావడానికి నిర్మాణాత్మక చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఇప్పటివరకు చైనీస్, రష్యన్‌లు మాత్రమే అధికార భాషలుగా వున్నాయి. స్టార్టప్‌లు, వినూత్న అన్వేషణలపై, సాంప్రదాయ మెడిసిన్‌పై కొత్తగా రెండు వర్కింగ్ గ్రూపులను ఏర్పాటు చేయాలన్న భారత్ ప్రతిపాదనకు సభ్య దేశాలు మద్దతివ్వడాన్ని ఆయన అభినందించారు. కాగా ఈ సదస్సు సందర్భంగా భారత్‌తో ఎలాంటి ద్వైపాక్షిక సమావేశం వుండబోదని ముందుగానే చెప్పిన పాక్‌మంత్రి బిల్వాల్‌తో మర్యాదపూర్వకంగా జై శంకర్ కరచాలనం చేశారు.



సెర్బియాలో మూకుమ్మడి హత్యలు

- 8 మందిని కాల్చి చంపిన సాయుధుడు

బెల్గ్రేడ్ : సెర్బియాలో రెండు రోజుల వ్యవధిలో మూకుమ్మడి హత్యలు చోటు చేసుకున్నాయి. ఒక బాలుడు 8మంది విద్యార్థులను కాల్చి చంపిన ఘటన మరువక ముందే మరో దారుణం చోటు చేసుకుంది. సాయుధుడైన ఒక వ్యక్తి మూడు గ్రామాల్లో మొత్తంగా 8మందిని కాల్చి చంపాడని, 14మందిని గాయపరిచారని పోలీసులు తెలిపారు. వెంటనే ఆ వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆ వ్యక్తిని యు.బి.గా గుర్తించామని, శుక్రవారం తెల్లవారు జామున అరెస్టు చేశామని పోలీసులు తెలిపారు. బెల్గ్రేడ్‌కు దక్షిణంగా వంద కిలోమీటర్ల దూరంలో క్రజువెక్ గ్రామానికి సమీపంలో ఆ వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. గురువారం అర్ధరాత్రి దాటాక కాల్పులు జరిగిన ఆ ప్రాంతాన్ని మూసివేశారు. వందలాదిమంది పోలీసులు రాత్రంతా గాలింపు చర్యలు చేపట్టగా తెల్లవారు జామున పట్టుబడ్డాడు. అంతకుముందు గ్రామంలో ఏదో వాదన జరిగిందని, ఆ వ్యక్తి వెంటనే ఇంటికి వెళ్ళి, తుపాకీ తీసుకుని, తిరిగి వచ్చి కాల్పులు జరిపాడని అక్కడున్న వారు చెబుతున్నారు కానీ దాన్ని తాను నమ్మడం లేదని దుబోనా వాసి మిలాన్ ప్రొకిక్ వ్యాఖ్యానించారు. అదే నిజమైతే ఆ వ్యక్తి పొరుగు గ్రామాలకు కూడా వెళ్లి ఎందుకు చంపుతాడని ప్రశ్నించారు.